
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
అనంతపురం
16
శుక్రవారం 5 జనవరి 2018





కాసేపు విద్యార్థులతో ముచ్చట..

» ఉపాధ్యాయుడిగా మంత్రి కాలవ

రాయదుర్గం, జనవరి 4 : సమాచారపౌరసంబంధాలు, గ్రామీణగృహనిర్మాణ శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు గురువారం గుమ్మఘట్ట మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ఉపాధ్యాయుడి అవతారమెత్తారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమం అనంతరం గ్రామంలోని ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. 7వ తరగతి విద్యార్థినుల పాఠ్య పుస్తకాలు తీసుకుని విద్యార్థులకు ప్రశ్నలు వేశారు. కాసేపు వారితో గడిపిన మంత్రి విద్యాబోధన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

12లో

మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట: మంత్రి కాలవ



సినీ పరిశ్రమకు మూలం

ప్రజా కళారూపకాలే

సినీ దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ

మాట్లాడుతున్న తమ్మారెడ్డి..


» ఘనంగా ముగిసిన రాఘవ సాంస్కృతిక ఉత్సవాలు

వివరాలు 2లో



సంక్రాంతి కానుకల పంపిణీకి

అంతరాయం..!





అనంతపురం కలెక్టరేట్, జనవరి 4 : చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీకి అంతరాయం ఏర్పడింది. సర్వర్ డౌన్ కావడంతో ఈ పోస్ యంత్రాలు మొరాయిస్తున్నాయి. ఈ పోస్ యంత్రం ద్వారానే వాటిని పంపిణీ చేయాలని షరతు పెట్టారు. పీడీఎస్ బియ్యం తీసుకునేందుకు ఒకసారి, సంక్రాంతి కానుకలకు మరోసారి వేలిముద్రలు వేస్తేనే సరుకులు తీసుకునేందుకు అవకాశం ఉంటుంది. సాధారణంగా పీడీఎస్ బియ్యం పంపిణీ సమయంలోనే సర్వర్ సమస్యతో నిత్యావసర సరుకుల పంపిణీలో జాప్యం .జరుగుతోంది. దీనికితోడు సంక్రాంతి కానుకలు అ దనం కావడంతో సర్వర్ పూర్తిగా పనిచేయడం లేదనే విమర్శలున్నాయి. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చంద్రన్న

......మిగతా 12లో

» మొరాయిస్తున్న ఈపోస్ యంత్రాలు
» సర్వర్ డౌన్‌తో ప్రజలకు తప్పని తిప్పలు
» పట్టించుకోని ఉన్నతాధికారులు
» నగరంలో సగానికిపైగా షాపుల్లో అందని సరుకులు

'ఛీ'ఏఎస్!

» బీఏఎస్ అమలులో వింతలు..
» విద్యా సంవత్సరం చివర్లో సీట్ల కేటాయింపుపై విమర్శలు
» తలలు పట్టుకుంటున్న అధికారులు..
» పేద విద్యార్థులకు దక్కని కార్పొరేట్ విద్య..
» అంగీకరించని యాజమాన్యాలు
» ప్రైవేటుతోనే సరిపెట్టుకుంటున్న వైనం..



అనంతపురం సెంట్రల్, జనవరి 4: ఇది జనవరి నెల. విద్యార్థులకు ఎంతో విలువైన నెల. పరీక్షలకు సన్నద్ధమవాల్సిన సమయం. ఇప్పుడు పాఠశాలల్లో ప్రవేశాలు చేపడతామంటున్నారు అధికారులు. ఇదేం చోద్యమంటే..

....మిగతా 12లో

చాగల్లు ముంపు గ్రామాలకు

నష్టపరిహారం

» పీఏబీఆర్ కుడికాలువ ఆధునికీకరణకు నిధులు
» సీబీఆర్ నిర్వాసితుల పునరావాసానికి చర్యలు
» హెచ్చెల్సీ ఎస్ఈ సురేంద్రరెడ్డి

3

2018 పోరాటాల ఏడాది

» సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ

12




అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో మందుల కొరతపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి

కథలు చెప్పకండి..

» ప్రజల ప్రాణాలంటే లెక్కలేదా..?
» మందుల్లేకపోయినా.. ఉన్నాయంటే ఎలా?
» రోగులకు ఒకే చీటీ రాయడమేమిటి?
» ఆన్‌లైన్ విధానం పటిష్ఠపరచాలి
» బాధ్యతగా పని చేయకపోతే చర్యలు
» వైద్యాధికారులపై ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి ఆగ్రహం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

వివరాలు 6లో





విధులకు హాజరయ్యేందుకు వచ్చిన కొరియన్లు

కొరియన్ కొండ!

పెనుకొండ టౌన్, జనవరి 4: కియా కార్ల పరిశ్రమ నిర్మాణ పనుల పర్యవేక్షణకు దక్షిణ కొరియా వాసులు పెద్ద ఎత్తున పట్టణానికి చేరుకున్నారు. దీంతో ఎటుచూసినా.. కొరియన్ల సందడి కనిపిస్తోంది. ఎవరు కలిసినా వారి గురించే చర్చించుకుంటున్నారు. దీంతో పెనుకొండ కాస్తా.. కొరియన్ కొండగా మారింది. కియా పరిశ్రమ పనులు జోరుగా సాగుతున్నాయి. వీటి పర్యవేక్షణకు సంస్థ ఉద్యోగులు, ప్రతినిధులు 150 మందికిపైగా పెనుకొండకు వచ్చారు. వీరు పెనుకొండతో పాటు అనంతపురం, బెంగుళూరు, పాలసముద్రం, పుట్టపర్తి ప్రాంతాల్లో అద్దె గృహాల్లో నివాసముంటూ రోజూ రాకపోకలు సాగిస్తున్నారు. ఇందులో కొరియన్లు వంద మందికిపైగా పెనుకొండలోని పలు ప్రాంతాల్లో అద్దె ఇళ్లలో ఉంటున్నారు. పరిశ్రమ సమీపంలోని దుద్దేబండ క్రాస్ వద్ద 32 ఎకరాల్లో నిర్మిస్తున్న తాత్కాలిక టౌన్‌షిప్‌లో 60 వసతి గృహాల్లో కొందరు నివాసముంటున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో కొరియన్లు రాకపోకలతో పెనుకొండలో సందడిగా మారింది. పట్టణంలో నివాసముంటున్న కొరియన్లు చుట్టుపక్కల వారిలో సఖ్యతగా మెలుగుతున్నారు. ఇరుగుపొరుగు వారితో కలిసిపోతున్నారు. హాయ్.. హలో.. అంటూ పలకరిస్తున్నారు. భాష వేరైనా.. హావభావాలు, సైగలతో స్థానికులతో మాట్లాడుతున్నారు.



విధులు నిర్వర్తిస్తున్న కొరియన్లు

జలవనరుల శాఖ డీసీఈ బాధ్యతల స్వీకరణ

అనంతపురం సప్తగిరిసర్కిల్, జనవరి 4: జలవనరుల శాఖ డిప్యూటీ చీఫ్ ఇంజినీర్‌గా హరిప్రసాద్ గురువారం హెచ్చెల్సీ కాలనీలోని ఆశాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. నంద్యాలలో డీఈగా పనిచేస్తున్న ఆయన పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న కమతం శ్రీనివాసులు రిలీవయ్యారు. నంద్యాల తెలుగుగంగ ప్రాజెక్టుకు బదిలీపై వెళ్లారు.





డప్పు వాయిస్తున్న తమ్మారెడ్డి భరద్వాజ, సాంస్కృతిక కార్యక్రమాల్లోని దృశ్యాలు

సినీ పరిశ్రమకు మూలం ప్రజా కళారూపకాలే

- సినీ దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ
- ఘనంగా ముగిసిన బళ్లారి రాఘవ సాంస్కృతిక ఉత్సవాలు



అనంతపురం టౌన్, జనవరి 4: ప్రస్తుత సమాజంలో సినీ పరిశ్రమ ఉందంటే దానికి మూలం ప్రజాకళారూపకాలేనని సినీ దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ పేర్కొన్నారు. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఈనెల 2 నుంచి స్థానిక ఆర్ట్స్ కళాశాల మైదానంలో బళ్లారి రాఘవ స్మారక రాష్ట్రస్థాయి సాంస్కృతిక ఉత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. ముగింపు సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను రూపుమాపాలంటే యువత ఉత్తేజితులు కావాలన్నారు. సినీ పరిశ్రమ ఆవిర్భావానికే మూలమైన ప్రజానాట్యమండలి కార్యక్రమాలు నేడు సన్నగిల్లుతున్నాయని, కళల గౌరవం, భారత సంస్కృతి పెరగాలంటే ప్రజానాట్యమండలి తన కార్యక్రమాలు దేశమంతటా విస్తృతంగా నిర్వహించాలన్నారు. సినిమారంగంలో చక్రం తిప్పిన నందమూరి తారకరామారావుతోపాటు అల్లు రామలింగయ్య, టీ కృష్ణ, నారాయణమూర్తి లాంటివారు ఎందరో ప్రజానాట్యమండలి నుంచి వచ్చినవారేనన్నారు. అనంతరం వివిధ ప్రాంతాలనుంచి హాజరైన కళాకారులు.. నెల్లూరు జిల్లావారు గిరిజన కళారూపకం, అనంతపురం చిన్నారి అల్లూరి సీతారామరాజు ఏకపాత్రాభినయం, కర్నూలు జిల్లా - ఏది నిజం నాటిక, అనంతపురం జిల్లా ఉరుములు జానపద కళారూపకం, కీలుగుర్రాలు, కోలాటం, చెక్కభజన, చిత్తూరు జిల్లా కళాకారులు జానపద నృత్యంతో వీక్షకులను అలరించారు. అనంతరం కళాకారులకు ముఖ్య అతిథి తమ్మారెడ్డి భరద్వాజ చేతులమీదుగా మెమెంటోలు అందించి సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు ఉద్దండం చంద్రశేఖర్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి, ఏపీ మాతృభాషా సేవా పురస్కార గ్రహీత రమేష్ నారాయణ, ప్రజా కళాకారుడు లెనిన్‌బాబు, విద్వాన్ విశ్వం విజ్ఞానకేంద్రానికి చెందిన రాజ్‌మోహన్, సీఆర్ఎస్‌డీ సత్యబోస్, అస్లాం, ఖాన్, రాయలసీమ అభివృద్ధి కమిటీ కన్వీనర్ ఓబులు, సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, ఐద్వా జిల్లా కార్యదర్శి సావిత్రి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి క్రిష్ణమూర్తి, ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లన్న, సహాయ కార్యదర్శులు జైనబీ, శ్రీరాములు, డీవైఎఫ్ఐ ఆంజనేయులు, వివేకానంద యేగాకేంద్రకు చెందిన కృష్ణవేణి, సాహితీవేత్తలు యంగన్న, యమున, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పాశ్చాత్య నాగరికత వల్లే సమాజం నాశనం

- దిగజారుతున్న సంస్కృతీసంప్రదాయాలు
- విలాసాలతో యువత పక్కదారి..
- తల్లిదండ్రులపై పెరుగుతున్న ఒత్తిడి
- పురుషుల ఆలోచన, దృష్టి మారాలి
- పిల్లలకు విలువలు, సంస్కృతీ సంప్రదాయాలు నేర్పాలి
- సినీ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ్

అనంతపురం ప్రెస్‌క్లబ్, జనవరి 4: పాశ్చాత్య నాగరికత, అలవాట్లతో సమాజం నాశనమవుతోందని సినీనిర్మాత, దర్శకుడు, అభ్యుదయవాది తమ్మారెడ్డి భరద్వాజ్ ఆవేదన వ్యక్తంచేశారు. సంస్కృతీసంప్రదాయాలు దిగజారిపోతున్నాయన్నారు. యువత విలాసాలకు అలవాటుపడి పక్కదారి పడుతోందన్నారు. తల్లిదండ్రులపై ఒత్తిడి పెరిగిపోతోందన్నారు. పురుషుల ఆలోచన, దృష్టి మారాలన్నారు. విలువలు, సంస్కృతీసంప్రదాయాలు నేర్పించినపుడే పిల్లలు సన్మార్గంలో నడుస్తారన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విద్వాన్ విశ్వం విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సాంస్కృతిక రంగం-నేటి సవాళ్లు అనే అంశంపై గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. దీనికి డాక్టర్ ప్రగతి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా దర్శకుడు, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాశ్చాత్య నాగరికత వల్ల సమాజం ప్రభావితమై దేశంలో సంస్కృతీసంప్రదాయాలు దిగజారిపోతున్నాయన్నారు. డబ్బులు, పార్టీలంటూ యువత పక్కదారి పడుతూండడంతో పిల్లల భవితపై తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని, ఫలితంగా వారిపై ఒత్తిడి పెరుగుతోందన్నారు. తమ తండ్రి, సోదరుడు సంస్కృతీసంప్రదాయాలకు విలువ ఇస్తూ.. ప్రజాచైతన్య దిశగా.. అభ్యుదయ సినిమాలు తీశారన్నారు. సోషల్ మీడియా వచ్చాక బూతు సంస్కృతి బాగా పెరిగిందన్నారు. నిర్మాతలు, దర్శకులందరికీ సామాజిక స్పృహ ఉండదన్నారు. అయినా మన వాదనను ప్రజలకు వినిపిస్తున్నామన్నారు. దేశ సంస్కృతిని పెంపొందించేలా ప్రతిఒక్కరూ నడుచుకోవాలన్నారు. జిల్లాకు మొదటిసారిగా వచ్చానని, జిల్లా ప్రజల అభిమానానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సినిమాల్లో రాయలసీమ ప్రాంతాన్ని ఫ్యాక్షన్ పంథాలో చూపిస్తున్నారని, దీనివల్ల ఈ ప్రాంతంపై ప్రజల్లో చెడు అభిప్రాయం ఏర్పడుతోందన్నారు. సినిమావారికి ఈ ప్రాంత ప్రజల బాధలు, కరువు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. పేదలను సినిమాలు, సారా నాశనం చేస్తున్నాయన్నారు. తెలంగాణ ప్రజానాట్యమండలి అధ్యక్షుడు దేవేంద్ర మాట్లాడుతూ.. ఉపనిషత్తులు, వేదాలు, సంస్కృతీసంప్రదాయాలకు మన దేశం నిలయమన్నారు. అనంతరం కళాకారుడు సుధాకర్ నాయక్ ఆలపించిన గీతం సభికులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి, రచయిత సింగమనేని నారాయణ, సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, నగర కార్యదర్శి నాగేంద్రకుమార్, ఐద్వా నాయకురాలు లక్ష్మీదేవి, చంద్రకళ, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు చంద్రశేఖర్ యాదవ్, ఆంజనేయులు, ఆలాం, సీపీఎం నాయకుడు చంద్రాయుడు, రైతు సంఘం నాయకుడు పెద్దిరెడ్డి, రచయితలు, కవులు, కళాకారులు, ప్రజాసంఘాలు తదితర నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీకి వలసలు

కొత్తచెరువు, జనవరి4: మండలంలోని లోచర్ల గ్రామంలో వైసీపీకి ఆది నుంచి దండుగా ఉన్న బీసీలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ప్రభుత్వ చీఫ్ విప్ పల్లె రఘునాథరెడ్డి.. గురువారం ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం నిర్వహిస్తుండగా, వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అంజి, వెంకటరమణప్ప, వెంకటేశు, గోపి, తిప్పన్న, కేశప్ప, ఓబిలేశు, రాము మరో 20 కుటుంబాలు టీడీపీలోకి చేరాయి. పల్లె రఘునాథరెడ్డి వారికి టీడీపీ కండువాలు వేసి, పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ వాణిశ్రీనివాస్, టీడీపీ మండల కన్వీనర్ దామోదర్, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, మాజీ జడ్పీటీసీ లక్ష్మీనారాయణ, ఆస్పత్రి కమిటీ చైర్మన్ వేణు పాల్గొన్నారు.



టీడీపీలోకి చేర్చుకుంటున్న చీఫ్ విప్ పల్లె

టీడీపీలోకి గోనిపేట తండావాసులు

పెనుకొండ, జనవరి 4: పెనుకొండ మండలం గోనిపేట తండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు పార్టీకి గుడ్‌బై చెప్పి.. ఎమ్మెల్యే పార్థసారధి సమక్షంలో టీడీపీలోకి చేరారు. గురువారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో గోనిపేట మాజీ సర్పంచ్ సుబ్బానాయక్, శంకర్‌నాయక్, అచ్చేనాయక్, రమేష్‌నాయక్, లాయర్ వినోద్‌కుమార్, సునీతాబాయి, చామంతీబాయితోపాటు 50 మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి, ఎమ్మెల్యే సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ అశ్వత్థనారాయణ, కన్వీనర్ శ్రీరాములు పాల్గొన్నారు.



టీడీపీలోకి చేరిన గోనిపెంట వాసులు



ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గోనుగుంట్ల, జేసీ-2

సీఎం రాకకు ఏర్పాట్లు సిద్ధం చేయండి

సభాస్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే గోనుగుంట్ల, జేసీ2

కృష్ణాజలాలతో చెరువును నింపిన సందర్భంగా పైలాన్ ఏర్పాటు

ధర్మవరం, జనవరి 4: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధర్మవరం విచ్చేస్తున్న సందర్భంగా ఎలాంటి లోటుపాట్లూ లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ అధికారులు, పార్టీ శ్రేణులకు సూచించారు. జేసీ2 ఖాజామొహిద్దీన్, నీటి పారుదలశాఖ ఈఈ బాలరాజు తదితరులతో కలిసి సీఎం పర్యటన ఏర్పాట్లను గురువారం సాయంత్రం ఆయన పర్యవేక్షించారు. వాహనాల పార్కింగ్, హెలిప్యాడ్, సభావేదిక, జలహారతి ప్రాంతాలను పరిశీలించారు. సీఎం పర్యటనకు వచ్చే ప్రజానీకానికి అక్కడే ఆయన భోజన వసతి ఏర్పాటు చేస్తున్నారు. సుమారు లక్షమందికి భోజన వసతి కల్పిస్తున్నట్టు ఆయన స్వయంగా పేర్కొన్నారు. ధర్మవరం చరిత్రలోనే మొదటి సారిగా కృష్ణాజలాలతో చెరువును నింపినందున జలహారతి వద్ద ఓ పైలాన్, మొదటి మరవ వద్ద మరో పైలాన్ ఏర్పాటు చేయడానికి మైనర్ ఇరిగేషన్ అధికారులు కృషి చేస్తున్నారు. చెరువు చుట్టూ సీరియల్ సెట్లు ఏర్పాటు చేస్తున్నారు. సభావేదిక వద్దకు వెళ్లడానికి ఒకదారి, తిరిగి రావడానికి ఒకదారి ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ బాలానాయక్, డీఎస్పీ రామవర్మ, మార్కెట్‌యార్డ్ చైర్మన్ కాటమయ్య, పట్టణాధ్యక్షుడు చిప్పల మల్లికార్జున, సాగునీటి సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు శ్యామరావు, రేనాటి శీనా, నాయకులు మార్కెట్ రహీం, న్యాయవాది ప్రసాద్, టైలర్ కుళ్లాయప్ప, రాంపురం శీనా, బాబుఖాన్, రాము తదితరులు పాల్గొన్నారు.

చాగల్లు ముంపు గ్రామాలకు నష్టపరిహారం

పీఏబీఆర్ కుడికాలువ ఆధునికీకరణకు నిధులు

సీబీఆర్ నిర్వాసితుల పునరావాసానికి చర్యలు

హెచ్చెల్సీ ఎస్ఈ సురేంద్రరెడ్డి



పీఏబీఆర్ కుడికాలువను పరిశీలిస్తున్న ఓఎస్డీ, ఎస్ఈ

అనంతపురం సప్తగిరిసర్కిల్, జనవరి 4: చాగల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు గ్రామాల నిర్వాసితులకు, పెన్నహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (పీఏబీఆర్) కుడికాలువ ఆధునికీకరణకు నిధులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం అంగీకరించినట్లు హెచ్చెల్సీ ఎస్ఈ సురేంద్రరెడ్డి తెలిపారు. జలనవరుల శాఖ ఓఎస్డీ రాజేంద్రప్రసాద్‌తో కలిసి గురువారం తాను పీఏబీఆర్ కుడికాలువను సందర్శించినట్లు తెలిపారు. జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్‌కుమార్, ఈఎన్‌సీ వెంకటేశ్వరరావు నిధుల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్నారు. చాగల్లు రిజర్వాయర్ బ్యాక్‌వాటర్‌తో ఉల్లికల్లు గ్రామం పూర్తిగా మునిగిపోనున్నందున ఆ గ్రామానికి నష్టపరిహారం చెల్లించేందుకు సుముఖత వ్యక్తం చేశారన్నారు. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్(సీబీఆర్) కింద తాడిమర్రి, ముదిగుబ్బ మండలాల పరిధిలోని 7 గ్రామాలు పెద్దకోట్ల, మొడుగకుంట్ల, చిన్నకోట్ల, పీసీ రేవు, రాఘవపల్లి, ఉప్పలపాడు, సీసీ రేవు ముంపు బాధితులకు 140 ఎకరాల భూసేకరణ చేసి పరిహారం అందజేస్తామన్నారు. అలాగే ఆ 7 గ్రామాల్లో 580 ఇళ్లకు నష్టపరిహారం చెల్లిస్తామన్నారు. 1500 నిర్వాసితుల కు టుంబాలకు పునరావాసం కింద ఇంటి స్థలాలు, ఇళ్ల నిర్మాణాలకు రూ.6.80లక్షల ప్రకారం మొత్తం రూ.192కోట్లు ఇచ్చేందుకు అనుమతించారన్నారు.

పీఏబీఆర్‌కు పూర్వవైభవం..

పీఏబీఆర్‌కు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టనున్నట్లు ఎస్ఈ సురేంద్రరెడ్డి తెలిపారు. డ్యాం లీకేజీ నివారించేందుకు జియో మెంబ్రేన్ కవచం ఏర్పాటుకు రూ.85కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. అలాగే సెకండరీ గ్రౌటింగ్‌కు రూ.8కోట్లు, పాతబడిన గేట్లు, బ్రేక్‌ల మరమ్మతులకు రూ.6కోట్లు, హెచ్‌ఎల్ఎంసీ నుంచి నేరుగా పీఏబీఆర్‌కు 11కిలోమీటర్ల మేర లింక్ కాలువ ఏర్పాటుకు రూ.80కోట్లతో ప్రతిపాదించామన్నారు. పీఏబీఆర్ కుడికాలువ (112 కిలోమీటర్ల మేర) ఆధునికీకరణకు, 50వేల ఎకరాల ఆయకట్టుకు డిస్ట్రిబ్యూటరీల ఏర్పాటుకు రూ.60కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. చెరువులకు నీరిచ్చేందుకు రూ.40కోట్లతో పైపులైన్ ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు. రెండుమూడు రోజుల్లో సాగునీటి పర్యవేక్షణ కమిటీ సభ్యులు కృష్ణారావు, సత్యనారాయణ పీఏబీఆర్, సీబీఆర్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిధులు మంజూరు చేయనున్నారన్నారు. పీఏబీఆర్ పరిశీలన కార్యక్రమంలో హెచ్చెల్సీ ఈఈ మోహన్‌మూర్తి, పీఏబీఆర్ డీఈ పక్కీరప్ప పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న డీఎస్పీ

మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ క్యాలెండర్ ఆవిష్కరణ

గుంతకల్లుటౌన్, జనవరి4: స్థానిక డీఎస్పీ కార్యాలయంలో గురువారం డీఎస్పీ శ్రీధర్ రావు మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ చమన్, జిల్లా అధ్యక్షుడు ఎస్ఎండీ నజీర్ హుసేన్ హాజరయ్యారు. అనంతరం పట్టణ కమిటీని ఎన్నుకున్నారు.

సంక్షిప్తం

ఎస్పీకి గుంతకల్లు మున్సిపల్ చైర్‌పర్సన్ శుభాకాంక్షలు



ఎస్పీని కలిసిన మున్సిపల్ చైర్‌పర్సన్ అపర్ణ

గుంతకల్లుటౌన్, జనవరి4: స్థానిక వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో గురువారం ఎస్పీ అశోక్‌కుమార్‌కు నూతనసంవత్సర శుభాకాంక్షలను మున్సిపల్ చైర్‌పర్సన్ కే అపర్ణ తెలిపారు. రిసెప్షన్ కౌంటర్‌ను ప్రారంభించడానికి గుంతకల్లుకు విచ్చేసిన ఎస్పీకి పూలబోకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీని కలిసిన వారిలో కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్ కోడెల చంద్రశేఖర్, గిడ్డయ్య ఉన్నారు.

మందకృష్ణను విడుదల చేయాలి

గుంతకల్లుటౌన్, జనవరి4: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగను బేషరతుగా వెంటనే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ భీమలింగ డిమాండ్ చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ అరెస్టుకు నిరసనగా ధర్నా నిర్వహించారు. ఎర్రి స్వామి, పక్కీరప్ప, రామాంజినేయులు, సంపత్, లాలప్ప, దేవేంద్ర పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు ల్యాబ్ సౌకర్యాలు కల్పించాలి

గుత్తిరూరల్, జనవరి4: ఇంటర్ విద్యార్థులకు ల్యాబ్ సౌకర్యాలు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాన్సన్‌బాబు పేర్కొన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఫిబ్రవరి 1 నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్ నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ల్యాబ్ పరికరాలు, గదులు నామమాత్రంగా ఉన్నాయన్నారు. వెంటనే ప్రభుత్వ కళాశాలల్లో ల్యాబ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు బాబావఖృద్దీన్, సుమంత్‌నాయుడు, ఆనంద్, మహేష్, వంశీ పాల్గొన్నారు.

టీచర్లకు సన్మానం



టీచర్లను సన్మానిస్తున్న హెచ్ఎం

గుత్తిరూరల్, జనవరి4: మండలంలోని తొండపాడు ప్రాథమిక పాఠశాలలో గురువారం టీచర్లను సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు మధుబాబు మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని టీచర్లు పవనకుమారి, శైలజకుమారి, అరుణాదేవిలకు శాలువా వేసి పూలమాలలతో సన్మానించామన్నారు. ఉపాధ్యాయులు బాలరాజు, రాజేంద్ర, పాల్గొన్నారు.

ఆస్పత్రిలో పారిశుధ్య కార్మికుల ధర్నా

గుత్తి, జనవరి4: రోడ్డు ప్రమాదంలో గాయపడిన మున్సిపల్ పారిశుధ్య కార్మికురాలు వెంకటమ్మకు ఆసుపత్రి సిబ్బంది వైద్య చికిత్సలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు నిరసనగా ఆసుపత్రి ఎదుట గురువారం పారిశుధ్య కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ప్రభుత్వఆసుపత్రిలో ఓ ప్రైవేట్ అంబులెన్స్ వ్యక్తి తన ఇంటికి మునిసిపాలిటీ సిబ్బంది నీటి ట్యాంకర్‌ను సరఫరా చేయడం లేదన్న కారణంతో వెంకటమ్మకు కట్టు కట్టకుండా అడ్డు చెప్పాడన్నారు. దీంతో సిబ్బంది బాధితురాలికి కట్టు కట్టలేదన్నారు. దీంతో ఆందోళనకు దిగినట్లు మున్సిపల్ పారిశుధ్య కార్మికులు పేర్కొన్నారు. వైద్యులు వచ్చి పారిశుధ్య కార్మికురాలు వెంకటమ్మకు కట్టు కట్టించడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు రామాంజనేయులు, కమలాకర్, ఆంజనేయులు, నాగేంద్ర పాల్గొన్నారు.



గుత్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ధర్నా చేస్తున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులు

రైల్వే ఇంటర్ డివిజన్ వాలీబాల్ టోర్నమెంటు ప్రారంభం

గుంతకల్లు, జనవరి 4: రైల్వే ఇంటర్ డివిజన్ వాలీబాల్ టోర్నమెంటును ఏడీ ఆర్ఎం కేఆర్కే రాజు గురువారం లాంఛనంగా ప్రారంభించారు. స్థానిక రైల్వే ఇన్‌స్టిట్యూట్ ఆవరణలో ఈ టోర్నమెంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడీఆర్ఎం మాట్లాడుతూ వివిధ శాఖల ఉద్యోగులు కలిసి స్నేహపూర్వక వాతావరణంలో ఆటలు ఆడటం వల్ల ఆయా శాఖల మధ్య సఖ్యత ఏర్పడుతుందని తెలిపారు. రైల్వే ఇన్‌స్టిట్యూట్ కార్యదర్శి మేఘశ్యాం, మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి విజయకుమార్, వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.



టోర్నీని ప్రారంభిస్తున్న ఏడీఆర్ఎం, రైల్వే ఇనిస్టిట్యూట్ కార్యదర్శి

విద్యార్థి సేన కేలండర్ విడుదల

గుంతకల్లుటౌన్, జనవరి4: స్థానిక అర్బన్ సీఐ కార్యాలయంలో గురువారం విద్యార్థిసేన 2018 సంవత్సరం కేలండర్‌ను అర్బన్ సీఐ రాజు విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సమాజం కోసం అనేక సామాజిక కార్యక్రమాలను విద్యార్థి సేన చేపట్టడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ బాసిద్, డివిజన్ ఉపాధ్యక్షులు సత్తార్, అనిల్‌కుమార్, నాయకులు సుధాకర్, నరేష్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో గొర్రెల దొంగలు

గుంతకల్లురూరల్, జనవరి4: మండలంలోని గొల్లలదొడ్డి గ్రామ శివారులో ముగ్గురు గొర్రెల దొంగలను రూరల్ పోలీసులు గురువారం సాయంత్రం అదుపులోకి తీసుకున్నారు. వైటీ చెరువు గ్రామానికి చెందిన పెద్దన్న అనే గొర్రెల కాపరికి చెందిన ఆరు గొర్రెలను 2017 డిసెంబర్ 28 అర్ధరాత్రి మంద నుంచి దుండగులు ఎత్తుకెళ్లారని బాధితుడు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దొంగల కదలికలపై నిఘా ఉంచారు. సాయంత్రం అనుమానంగా తిరుగుతున్న ముగ్గురు గొర్రె కాపారులను అదుపులోకి తీసుకుని వారి నుంచి ఆరు గొర్రెలను స్వాధీనం చేసుకున్నట్లు తీసుకున్నట్లు సమాచారం.

జన్మభూమి-మాఊరు కార్యక్రమంపై విద్యార్థులకు పోటీలు

గుంతకల్లుటౌన్, జనవరి4: స్థానిక శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో గురువారం జన్మభూమి- మాఊరు కార్యక్రమంపై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వపు పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కే రామకృష్ణనాయుడు మాట్లాడుతూ సమాజాన్ని చైతన్య పరచడంలో విద్యార్థుల పాత్ర ప్రముఖమైందన్నారు. సమాజంపై అవగాహన ఏర్పరచుకోవడంతో పాటు, తాను చక్కటి సంపజీవిగా మారడానికి జన్మభూమి లాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి పోటీలు ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు బీ క్రిష్ణయ్య, ఆద్యాపకులు రాజేష్, సూల్తాన్‌బాషా, చంద్రన్న, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ఆర్కే నాయుడు

వేరుశనగ తూకాలపై రైతుల ఆగ్రహం

గుత్తి, జనవరి4: పట్టణంలోని మార్కెట్‌యార్డులో కొనుగోలు చేసిన వేరుశనగ కాయల బస్తాలను నిల్వ ఉంచి తిరిగి రెండవసారి తూకాలు వేయడంపై గురువారం రైతులు ఆందోళన చేపట్టారు. మండలంలోని గొందిపల్లి, కొత్తపేట, తొండపాడు, జక్కలచెరువు తదితర గ్రామాలకు చెందిన రైతులు నారాయణరెడ్డి, సూరిడు, ఆది, కదిరప్పలు మాట్లాడుతూ తమ వేరుశనగ కాయలను 20 రోజుల కిందట కొనుగోలు చేశారన్నారు. అయితే లారీల్లో లోడ్ ఎత్తడానికి రెండవ సారి తమ నుంచి కొనుగోలు చేసిన వేరుశనగకాయల బస్తాలను తూకాలు వేశారన్నారు. దీంతో ఒక బస్తాకు 150 గ్రాములు తక్కువ వస్తున్నాయని బస్తాకు అరకిలో కాయలు ఇవ్వాలని లేకపోతే లోడ్ ఎత్తమని చెప్పడంతో ఆందోళనకు దిగామన్నారు. కొనుగోలు చేసిన సరుకు నిల్వ ఉంచి తక్కువ వచ్చాయని తమను మోసం చేస్తున్నారని ఆరోపించారు. తమకు న్యాయం చేయాలంటూ రైతులు డిమాండ్ చేశారు.



మార్కెట్‌యార్డులో ఆందోళన చేస్తున్న రైతులు

లోకల్ గైడ్

ఎమ్మెల్యే డైరీ

గుంతకల్లు: స్థానిక ఎమ్మెల్యే ఆర్ జితేంద్రగౌడ్ శుక్రవారం గుత్తి, పామిడిలో జరిగే జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కార్యకర్తలు, ప్రజలకు అందుబాటులో ఉంటారు.

కూరగాయల ధరలు

కిలో.. టమోట రూ. 5, మిరప రూ. 30, బీరకాయ రూ. 30, ఉర్లగడ్డ రూ. 20, వంకాయ రూ. 20, బెండకాయ రూ. 30, క్యారెట్ రూ. 40, ఉల్లిగడ్డ రూ. 50



సినిమా గైడ్

గుంతకల్లు

వాసవి	: ఎంసీఏ
చైతన్య	: ఒక్క క్షణం
కేపీఎస్	: హలో

గుత్తి

అమృత్	: హలో
కేపీఎస్	: 2కంట్రీస్

పామిడి

మంజు	: ఎంసీఏ
హనుమాన్	: ఇంద్రసేన

ద్విచక్ర వాహనం దగ్ధం

గుత్తి, జనవరి4: గుత్తి ఆర్ఎస్‌లో గోపాల్ అనే వ్యక్తికి చెందిన సూపర్ ఎక్సెల్ ద్విచక్ర వాహనానికి బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు. ఇంటి బయట నిలిపి ఉన్న ఏపీ జీరో02 ఏప 0881 టీవీఎస్ సూపర్‌ఎక్సెల్ వాహనానికి గుర్తు తెలియని దుండగులు నిప్పంటించడంతో వాహనం దగ్ధమైంది. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

రోగులకు అన్నదానం

గుత్తి, జనవరి4: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్నదానం చేశారు. అనంతరం స్థానిక మార్కెట్‌యార్డులో హమాలీలు, రైతులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జోనల్ అధ్యక్షురాలు రుకీయా బేగం, జిల్లా నాయకులు వీరుపాక్షి రెడ్డి, సభ్యులు జిలాన్, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌కేపీ కళాశాల స్వర్ణోత్సవాలు నిర్వహించాలి

గుంతకల్లుటౌన్, జనవరి4: స్థానిక ఎస్‌కేపీ డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవాలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ నాయకులు గురువారం కళాశాల ప్రిన్సిపాల్ జ్ఞానేశ్వర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు సీ రమేష్ మాట్లాడుతూ ఎస్‌కేపీ కళాశాల 1968న ప్రారంభించారన్నారు. ఈ కళాశాల విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. 1968వ సంవత్సరం నుంచి 2018వ సంవత్సరం మధ్యలో చదివిన విద్యార్థులను ఆహ్వానించి కళాశాలలో స్వర్ణోత్సవాలను నిర్వహించాలన్నారు. ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి పరమేష్, ప్రధాన కార్యదర్శి తిక్కస్వామి, నాయకులు కైలాష్, పవన్, బాబు, హరి, మదన్ పాల్గొన్నారు.

మరుగుదొడ్లను నిర్మించుకోండి

పామిడి, జనవరి 4 : ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరహరిప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో గురువారం బీసీసీ రోడ్డుపై ర్యాలీ నిర్వహించారు. ఎద్దులపల్లి రోడ్డు అంబేద్కర్ సర్కిల్‌లో విద్యార్థులు మానవహారంగా ఏర్పడ్డారు. మల్లికార్జున, సుబ్రహ్మణ్యం, రామాంజనేయులు, సురేష్, అక్కులన్న, ప్రతాప్ పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

-ఎమ్మెల్యే జితేంద్రగౌడ్

గుంతకల్లురూరల్,జనవరి4: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ పేర్కొన్నారు. మండలంలోని తిమ్మాపురం, నక్కనదొడ్డి, గుండాల గ్రామాల్లో గురువారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాలను నిర్వహించారు. తిమ్మాపురం గ్రామంలో సర్పంచు సుగుణమ్మ అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తోందన్నారు. నియోజకవర్గంలో 66 మంది రైతులకు సబ్సిడీ ట్రాక్టర్లను మంజూరు చేశామన్నారు. తిమ్మాపురంలో ప్రాథమిక పాఠశాల స్థాయిని పెంచి హైస్కూల్‌గా తీర్చిదిద్దటానికి కృషి చేస్తామన్నారు. నక్కనదొడ్డిలో సర్పంచు తులసీరామ చౌదరి అధ్యక్షతన జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ శంకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గుండాల గ్రామంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి విజయలక్ష్మి, తహసీల్దారు హరిప్రసాద్, ఈఓఆర్డీ శ్రీకాంత్‌చౌదరి, ఎంపీపీ రాయలరామయ్య, మార్కెట్‌యార్డు చైర్మన్ జీ వెంకటేశ్, సింగిల్‌విండో అధ్యక్షుడు పాల మల్లికార్జున, జడ్పీటీసీ మాత్రునాయక్, మార్కెట్‌యార్డు డైరక్టర్ నాగపుల్లయ్య, మండల ఏఈ లక్ష్మీనారాయణ, నరసాపురం టీడీపీ మాజీ సర్పంచు సంజప్ప చౌదరి, టీడీపీ నాయకులు రామాంజినేయులు, మారుతీప్రసాద్‌చౌదరి పాల్గొన్నారు.

గుంతకల్లుటౌన్: అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయని ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ పేర్కొన్నారు. పట్టణంలోని 13, 16, 17, 19వ వార్డుల్లో గురువారం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. శ్రీ శంకరానందగిరిస్వామి డిగ్రీ కళాశాల విద్యార్థులు ఏకపాత్రాభినయం, ఆట, పాటలతో అలరించారు. అనంతరం సంక్రాంతి కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కే అపర్ణ, వైస్‌చైర్మన్ శ్రీనాథ్‌గౌడ్, మార్కెట్ యార్డు చైర్మన్ వెంకటేశులు, పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్, ప్రచార కార్యదర్శి వీ రాముడు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈ చంద్రశేఖర్, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ వై సత్యనారాయణ, మున్సిపల్ ఇంజనీర్ ఈశ్వరయ్య, డీఈలు హనుమన్న, వెంకటాచలపతి, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగపరచుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తులశమ్మ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వెంకటశివుడు యాదవ్, మున్సిపల్ కమిషనర్ ఇబ్రహీంసాబ్ పేర్కొన్నారు. మున్సిపాలిటీలో గురువారం 3, 13, 23వ వార్డుల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా 3వ వార్డులో సమస్యల పరిష్కారం కాని జన్మభూమి కార్యక్రమం ఎందుకని కౌన్సిలర్ వరలక్ష్మి, ప్రజలు అధికారులను నిలదీశారు. కాలనీలో రోడ్లు, డ్రైన్లు అధ్వానంగా ఉన్నాయని, కాలనీకి మంజూరైన రోడ్డును సైతం వేయలేదని అధికారులతో వాదనకు దిగారు. దీంతో జన్మభూమి కార్యక్రమం గందరగోళంగా మారింది. 13, 23వ వార్డుల్లో జన్మభూమి కార్యక్రమాల్లో రేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీడీపీఓ సుగుణమ్మ, డిప్యూటీ తహసీల్దారు మునివేలు, టౌన్ బ్యాంకు అధ్యక్షుడు అబ్దుల్ జిలాన్, పట్టణ కన్వీనర్ రవిశంకర్‌గౌడ్, డీఓ శేఖర్, ప్రభుత్వ వైద్యులు శ్రీనివాసబాబు, ప్రశాంత్‌వర్ధన్, పీఈటీ అధికారులు పాల్గొన్నారు.



గుంతకల్లులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జితేంద్రగౌడ్

గుత్తిరూరల్: అర్హులం దరికీ సంక్షేమ పథకాలను మంజూరు చేస్తామని ఎంపీడీఓ జలజాక్షి, తహసీల్దారు విజకుమారి పేర్కొన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి, చెర్లోపల్లి గ్రామాల్లో గురువారం జన్మభూమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ శశికళ, పీఆర్‌జేఈ కృష్ణజ్యోతి, ఏఓ వెంకటరాముడు, ఆర్ఐ కృష్ణయ్య, సర్పంచులు కొండయ్య, మల్లికార్జున, ఎంపీటీసీలు జయలక్ష్మి, వెంకటలక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పామిడి: రాష్ట్రంలో మహిళలకు ప్రాధాన్యత కల్పించి వారికి పెద్దపీట వేసిన ఘనత సీఎం చంద్రబాబునాయుడుకే దక్కుతుందని మున్సిపల్ చైర్మన్ గౌస్‌పీరా పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పీ కొండాపురం, మండలంలోని సౌరకాయలపేట, ఎద్దులపల్లిలో గురువారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. కొండాపురంలో మున్సిపల్ చైర్మన్ గౌస్‌పీరా మాట్లాడుతూ మహిళలకు పెద్దపీట వేస్తూ వారిని లక్షాధికారులను చేసింది టీడీపీ ప్రభుత్వమేనన్నారు. ఎద్దులపల్లిలో ఎంపీపీ గుర్రం సుమిత్రమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘ రుణాలను మాఫీ చేసి వారిని ఆర్థికంగా మరింత బలోపేతం చేస్తోందన్నారు. సౌరకాయలపేటలో జడ్పీటీసీ సభ్యురాలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్క కుటుంబానికి మరుగుదొడ్డిని మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమణారెడ్డి, ఎంఈఓ జయానాయక్, మున్సిపల్ కమిషనర్ నాసీర్‌హుసేన్, ఏఓ ఆదిలక్ష్మి, ఏఈలు అబ్దుల్‌మన్నన్, దీపిక, అశ్వర్థ, సర్పంచులు శంకరమ్మ, నాగరాజు, కౌన్సిలర్లు మునగల ప్రసాద్, మారుతి, వైయూ రామాంజనేయులు, డీఆర్ శ్యాం రావు, టీటీ రమణారావు, మహబూబ్‌బాషా, కో ఆప్షన్ సభ్యులు రంగస్వామిరావు పాల్గొన్నారు.


రైతులకు మంజూరైన సబ్సిడీ ట్రాక్టర్‌ను నడుపుతున్న ఎమ్మెల్యే జితేంద్రగౌడ్


చెర్లోపల్లిలో జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్న అధికారులు



మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యురాలు జయలక్ష్మి(పామిడి)

రూ. లక్ష అపహరణపై ఫిర్యాదు

గుత్తి, జనవరి4: మండలంలోని బాచుపల్లికి చెందిన ఆదిలక్ష్మి అనే మహిళకు చెంది న రూ. లక్ష అపహరణకు గురైనట్లు గురువా రం స్థానిక పోలీసులకు బాధితురాలు ఫిర్యాదు చేసింది. స్థానిక సిండికేట్ బ్యాంకులో తన కుమారుడు రామకృష్ణతో కలిసి రూ. లక్ష డ్రా చేసుకుని బ్యాంకు సమీపంలోని ఓ హోటల్‌లో టిఫెన్ చేయడానికి వెళ్లారు.

అయితే ఆ డబ్బును ద్విచక్రవాహనంలోని బ్యాగులో ఉంచి వెళ్లడంతో గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. టిఫెన్ చేసి బండిలో ఉంచిన డబ్బు బ్యాగును చూడగా కనిపించలేదు. దీంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

పాఠశాలకు బీరువా అందజేత

గుంతకల్లుటౌన్, జనవరి4: స్థానిక పొట్టిశ్రీరాములు మున్సిపల్ ప్రాథమిక పాఠశాలకు ఎస్ఎల్‌వీ థియేటర్ యజమాని విజయ్‌భాస్కర్ బీరువాను అందజేశారు. పాఠశాలలో ప్రాధానోపాధ్యాయురాలు సుజాత అధ్యక్షతన గురువారం పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడి రుణం తీర్చుకుందాం అనే నినాదంతో దాతలు ప్రభుత్వ పాఠశాలకు వివిధ రూపాలలో సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎస్ఎల్‌వీ థియేటర్ యజమాని విజయ్‌భాస్కర్ కుమారుడు ప్రణిత్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా బీరువాను అందజేశారన్నారు.

కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు ఆర్‌హెచ్‌ఎం కాశినాథ్, పాఠశాల కమిటీ చైర్మన్ సుకన్య, తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

పామిడి, జనవరి 4 : పట్టణంలోని ఎమ్మార్సీ భవనంలో గురువారం సాయంత్రం ఎస్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో ఆ సంఘం క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గుర్రం సుమిత్రమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు జయలక్ష్మి క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం, హక్కుల కల్పనకు ఎస్‌టీయూ ముందుంటుందని మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి నాగభూషణం, డేనియల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ మునలిరెడ్డి, సీనియర్ నాయకులు రామాంజనేయులుయాదవ్, ఆ సంఘం ఉపాధ్యాయులు శివయ్యఆచారి, ఆదినారాయణ, ఆనందరెడ్డి, గోవింద్‌రెడ్డి, వెంకటనారాయణ, రూపా, యాస్మిన్, రాణిసంయుక్త, సుభాషిణి, పద్మజ, శశికళ తదితరులు పాల్గొన్నారు.

ఆటో, బైక్ ఢీ : నలుగురికి తీవ్ర గాయాలు

గుత్తి,జనవరి4:పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం సమీపంలో గురువారం మధ్యాహ్నం ఆటో, బైక్ ఢీకొన్న సంఘటనలో నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. రాయల్‌చెరువుకు చెందిన భాస్కర్, రవి గుత్తి ఆర్ఎస్ నుంచి రాయల్‌చెరువుకు బైక్‌లో వెళుతుండగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సమీపంలో రాగానే ఎదురుగా వస్తున్న ఆటోను ఢీ కొంది. ఈ సంఘటనలో భాస్కర్, రవి తో పాటు ఆటోలో ప్రయాణిస్తున్న సుంకన్న, కోటయ్య తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్రవాహనం బోల్తా
ఇద్దరికి తీవ్ర గాయాలు

గుత్తి,జనవరి4: పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రమాదవాశాత్తు ద్విచక్రవాహనం అదుపుతప్పి బోల్తా పడటంతో వెంకటమ్మ, హరికృష్ణ తీవ్రంగా గాయపడ్డారు. పారిశుధ్య కార్మికులుగా పని చేస్తున్న వెంకటమ్మ, హరిక్రిష్ణ పనులు ముగించుకుని ద్విచక్రవాహనంలో ఇంటికి వెళుతుండగా ఎన్టీఆర్ సర్కిల్ వద్ద రాగానే ప్రమాదవశాత్తు అదుపు తప్పి కిందపడ్డారు. ఈ సంఘటనలో ఇద్దరూ గాయపడ్డారు. చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

త్రుణప్రాయంగా!

ప్రాణాలు తీసుకున్న వైనం..

ఒకే రోజు ఐదుగురి ఆత్మహత్య..

ఒకరి ఆత్మహత్యాయత్నం

అనంతపురం జిల్లాపరిషత్తు/నార్పల/లేపాక్షి/ గుత్తి రూరల్/బుక్కపట్నం, జనవరి4: పిల్లాపెద్దా తేడా లేకుండా అందరూ త్రుణప్రాయంగా ప్రాణాలు తీసేసుకుంటున్నారు. పిట్టల్లా రాలిపోతున్నారు. జిల్లాలో ఒకే రోజు ఐదుగురు ఆత్మహత్య చేసుకున్నారు. ఒకరు బలవన్మరణానికి యత్నించారు. జిల్లా కేంద్రంలోని కోవూరునగర్‌లో గల నారాయణ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న జ్ఞానసాగర్ (14) బలవంతంగా ప్రాణం తీసుకున్నాడు. రుద్రంపేటకు చెందిన రవీంద్ర, వెంకటేశ్వరమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు. జ్ఞానసాగర్ కోవూరునగర్‌లోని నారాయణ స్కూల్‌లో 9, మరో అబ్బాయి ఏడో తరగతి చదవుతుండేవారు. జ్ఞానసాగర్ గురువారం స్కూల్‌కెళ్లాడు. మధ్యాహ్నం భోజనానికి ఇంటికొచ్చాడు. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేరు. లోపలి గదిలోకెళ్లి తలుపులేసుకుని ఫ్యాన్‌కు ఉరేసుకుని, మరణించాడు. ఆ తర్వాత ఇంటికొచ్చిన తల్లిదండ్రులకు ఫ్యాన్‌కు వేలాడుతున్న కొడుకు కనిపించాడు. బోరుమని విలపించారు. విషయం తెలుసుకున్న నాలుగో పట్టణ ఎస్‌ఐ శేఖర్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని సర్వజనాస్పత్రికి తరలించారు. తమ కుమారుడి ఆత్మహత్యకు పాఠశాల యాజమాన్య ఒత్తిళ్లే కారణమని తల్లిదండ్రులు ఆరోపించారు. ఫీజు, ఇతర విషయాల్లో ఒత్తిడి చేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కడుపునొప్పితో వివాహిత..

నార్పలకు చెందిన వివాహిత లక్ష్మి (20) కడుపునొప్పి భరించలేక ఉరేసుకుని, మరణించింది. ఈమె నాలుగేళ్లుగా కడుపునొప్పితో బాధపడుతుండేది. పలు చోట్ల చూపించినా.. నయం కాలేదు. కడుపునొప్పి తీవ్రమవటంతో మనస్తాపం చెందిన ఆమె ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరేసుకుంది. లక్ష్మికి నాలుగు నెలల క్రితమే వివాహమైంది. ఈమె తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ శ్రీనివాసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేపట్టారు.

భర్త తాగుడుతో విసిగి..

లేపాక్షి మండలం చోళసముద్రం బీసీ కాలనీకి చెందిన కన్నయ్య భార్య రుక్మిణి (43).. భర్త తాగుడుతో విసిగి ఉరేసుకుని, మరణించింది. భర్త తాగుడుకు బానిసై రోజూ గొడవ పడుతుండేవాడు. పలుమార్లు బతిమలాడినా తాగుడు మానలేదు. దీంతో మనస్తాపం చెందిన రుక్మిణి ఇంట్లోనే ఉరేసుకుని, మరణించింది. లేపాక్షి పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.




ఆత్మహత్య చేసుకున్న లక్ష్మి, చికిత్స పొందుతున్న సత్యనారాయణ

కుటుంబ కలహాలతో యువకుడు..

లేపాక్షి ఎస్సీ కాలనీకి చెందిన సురేష్(26) మనస్తాపంతో గురువారం ప్రాణం తీసుకున్నాడు. ఇతడు ఎమ్మార్సీలో అటెండర్‌గా పని చేస్తుండేవాడు. ఇతడి భార్య అక్షయ, కుమారుడు ఉన్నారు. రెండు రోజుల క్రితం భార్య పుట్టింటికెళ్లింది. కలహాలతో విసిగి ఉరేసుకుని, ప్రాణం తీసుకున్నాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ రామాంజనేయులు తెలిపారు. మృతదేహాన్ని హిందూపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

విషపు గుళికలు మింగి వ్యక్తి..

గుత్తిరూరల్ మండలం ఈశ్వరపల్లికి చెందిన నారాయణస్వామి (42) విషపు గుళికలు మింగి, ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతడు తాగుడుకు బానిసై, జులాయిగా తిరుగుతుండేవాడు. పనిచేయాలని చెప్పడంతో మనస్తాపం చెంది, విషపుగుళికలు మింగాడు. బంధువులు అతడిని స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆత్మహత్యపై పోలీసులు కేసు నమోదు చేసుకుని, విచారణ చేస్తున్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం..

బుక్కపట్నం మండలంలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన సత్యనారాయణ అరెస్టు చేస్తారేమోనన్న భయంతో బుధవారం రాత్రి ఆత్మహత్యకు యత్నించాడు. ఇతడు తెలుగుదేశం పార్టీ వాట్సాప్‌లో అసభ్య పదజాలం వాడాడు. దీనిపై టీడీపీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారనీ, తనను అదుపులోకి తీసుకుంటారనే వదంతులకు సత్యనారాయణ భయపడి ఉన్నత పాఠశాల ఆవరణలో విషపు గుళికలు మింగి, అపస్మారక స్థితికి చేరుకున్నాడు. గ్రామస్థులు గమనించి బత్తలపల్లి ఆర్డీటీ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం అనంతపురం తీసుకెళ్లారు. అతడి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.

సంక్షిప్తం

కన్నకూతురిపై అత్యాచారం కేసులో యావజ్జీవం

రూ.లక్ష జరిమానా కూడా..

అనంతపురం లీగల్, జనవరి4: కన్నకూతురిపైనే అత్యాచారానికి ఒడిగట్టిన కామాంధుడికి స్థానిక అదనపు జిల్లా సెషన్స్ కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఓ బాలిక కంబదూరులోని కేజీబీవీలో చదువుతుండేది. బాలిక పట్ల తండ్రి అసభ్యంగా ప్రవర్తించేవాడు. విషయం తల్లికి తెలపటంతో ఆమె భర్తతో గొడవపడింది. 2017 ఆగస్టు 6న బాలిక తల్లి, మిగతా పిల్లలు ఇంట్లోలేని సమయంలో తండ్రి.. కూతురున్న హాస్టల్‌కు వెళ్లాడు. పెళ్లికి వెళ్లాలని హాస్టల్ వార్డెన్‌కు చెప్పి, కూతురిని తీసుకుని ఇంటికెళ్లాడు. ఇంట్లో తల్లి గురించి అడగ్గా.. ఊరికెళ్లారనీ, తనకు వంట చేయమని కోరాడు. మధ్యాహ్న సమయంలో కూతురిపై బలాత్కారం చేశాడు. మరుసటి రోజు ఉదయం వచ్చిన తల్లికి బాధితురాలు విషయం తెలిపింది. ఆమె కూతురిని తీసుకుని కంబదూరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి, కోర్టులో హాజరు పరిచారు. 16 మంది సాక్షులను విచారించిన ఇన్‌చార్జి ప్రధాన న్యాయమూర్తి.. నిందితుడిని ముద్దాయిగా పరిగణిస్తూ.. యావజ్జీవ కారాగార శిక్ష, రూ.లక్ష జరిమానా విధిస్తూ.. తీర్పు వెలువరించారు.

సీసీఎస్ డీఎస్పీగా ఈ శ్రీనివాసులు

అనంతపురం జిల్లాపరిషత్తు జనవరి 4: అనంతపురం సీసీఎస్ డీఎస్పీగా ఈ శ్రీనివాసులును నియమిస్తూ.. గురువారం రాష్ట్ర డీజీపీ మాలకొండయ్య ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న నాగసుబ్బన్నను మహిళా పోలీసు స్టేషన్ డీఎస్పీగా బదిలీ చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా డీఎస్పీల బదిలీల్లో భాగంగా ఖాళీగా ఉన్న ఆ స్థానానికి వెయిటింగ్‌లో ఉన్న శ్రీనివాసులును కేటాయించారు. శ్రీనివాసులు జిల్లాలో ఎస్‌ఐ, సీఐ హోదాల్లో పనిచేశారు. 1991వ బ్యాచ్‌కు చెందిన ఈయన గతంలో చెన్నేకొత్తపల్లి, గాండ్లపెంటలో ఎస్‌ఐగా, గుంతకల్లులో సీఐగా పనిచేశారు.

నూతన సంవత్సర వేడుకల్లో మద్యం తాగిన వారికి జరిమానా

అనంతపురం జిల్లాపరిషత్తు జనవరి 4: నూతన సంవత్సర వేడుకల్లో మద్యం తాగి వాహనాలు నడిపిన 42 మందిని గురువారం ట్రాఫిక్ పోలీసులు కోర్టులో హాజరుపరిచారు. స్థానిక అదనపు జ్యుడీషియల్ కోర్టు జడ్జి గీతావాణి ఒక్కొక్కరికి రూ.1500 చొప్పున జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఇన్‌చార్జి డీఎస్పీ నాగసుబ్బన్న తెలిపారు. డిసెంబరు 31న రాత్రి నగరంలో ట్రాఫిక్ ఎస్‌ఐలు నాగేంద్ర, గణేష్, సతీష్‌కుమార్, జయరాంనాయక్, ఎంవీఐలు రవిశంకర్‌నాయక్, తిమ్మరుసు నాయుడు.. ట్రాఫిక్ సిబ్బందితో కలిసి బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షలు నిర్వహించారన్నారు. మద్యం తాగినట్లు 42 మందిని గుర్తించామన్నారు. వారిని స్థానిక ట్రాఫిక్ ఎడ్యుకేషన్ సెంటర్‌కు తీసుకెళ్లి, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించామన్నారు. పంచసూత్రాల గురించి వివరించామన్నారు.

మౌజన్ హత్యపై సమగ్ర దర్యాప్తు చేయించాలి



ర్యాలీ చేస్తున్న ముస్లిం సంఘాల నాయకులు

అనంతపురం టౌన్, జనవరి 4: రాజమహేంద్రవరంలో మౌజన్ ఫారూక్ హత్యపై హైకోర్టు న్యాయమూర్తితో సమగ్ర దర్యాప్తు చేయించాలని ముస్లిం మైనార్టీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం అనంతపురం ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ముస్లింలు సప్తగిరి సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్‌ను కలిసి, వినతిపత్రం సమర్పించారు. నాయకులు మాట్లాడుతూ.. రాజమహేంద్రవరంలో జాతీయ రహదారి పక్కనే ఉన్న మసీద్‌లో నిద్రిస్తున్న మౌజన్ ఫారూక్‌ను హత్య చేయటం ముస్లిం మనోభావాలను దెబ్బతీసేలా ఉందన్నారు. దోషులు ఎంతటివారైనా ఉపేక్షించకుండా త్వరితగతిన గుర్తించాలని డిమాండ్ చేశారు. ఫారూక్ కుటుంబానికి ప్రభుత్వం రూ.25లక్షల పరిహారం, ఇల్లు, ఒకరికి ఉద్యోగం, పెన్షన్, ఐదెకరాల భూమి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకుడు నదీమ్, సీపీఐ జాఫర్, ఐఎంఎం మహబూబ్‌బాషా, ఆవాజ్ ఇంతియాజ్, హాలి ఖుల్లాఖాన్, అమ్మ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

ఇద్దరు మత్తు పౌడర్ విక్రేతల అరెస్టు

గుత్తి, జనవరి 4: స్థానిక ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని 44వ జాతీయ రహదారిపై కాశేపల్లి టోల్‌ప్లాజా వద్ద గల పంజాబీ డాబా నిర్వాహకుల నుంచి 2.54 కేజీల మత్తు పౌడర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ రాజశేఖర్‌గౌడ్ గురువారం తెలిపారు. జాతీయ రహదారిలో ఉన్న దోస్త్ మెస్ పంజాబీ ధాబా నిర్వహిస్తున్న అన్నదమ్ములు హర్మీధర్ సింగ్ అలియాస్ దీపక్, గురుప్రీత్ సింగ్ పాప్ హుక్ పౌడర్‌ను తయారు చేసి గార్లదిన్నె మండలం కల్లూరు వద్ద పంజాబ్, హర్యానా, మహారాష్ట్ర, తదితర ప్రాంతాలకు చెందిన లారీ డ్రైవర్లకు 200 గ్రాముల మత్తు పౌడరు ప్యాకెట్‌ను వెయ్యి రూపాయల చొప్పున విక్రయిస్తున్నారు. సమాచారం అందటంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించి ధాబాలో నిల్వ ఉంచిన 2.44 కేజీల మత్తు పౌడర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్‌ఐలు ప్రపాద్‌రావు, పృధ్వీ రాజ్, సిబ్బంది పాల్గొన్నారు.



నిందితుల అరెస్టు వివరాలు వెల్లడిస్తున్న గుత్తి ఎక్సైజ్ పోలీసులు

పట్టణాల్లో ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి




మాట్లాడుతున్న ఎస్పీ

గుంతకల్లుటౌన్, జనవరి4: జిల్లాలోని పెద్ద పట్టణాల్లో ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని వన్ టౌన్ పోలీసుస్టేషన్‌లో గురువారం రిసెప్షన్ కౌంటర్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. కమ్యూనిటీ వలంటీర్లను ట్రాఫిక్ విధులకు వినియోగించుకుంటామన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చేపట్టిన పంచసూత్రాలపై వాహనదారులకు అవగాహన కల్పిస్తామన్నారు. పర్మినెంట్‌గా ఉన్న పికెట్‌లోని సిబ్బందికి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ట్రాఫిక్ పోలీసుస్టేషన్ల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. శిథిలావస్థలో ఉన్న క్వార్టర్స్ మరమ్మత్తుల నిమిత్తం టెండర్లు పిలిచామన్నారు. నేరాల నియంత్రణకు జిల్లాలో సీసీ కెమెరాల సంఖ్య పెంచుతామన్నారు. మద్యం షాపుల వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టకూడదనీ, రహదారి సర్కిల్‌లో చేపట్టాలన్నారు. పోలీసు స్టేషన్‌లో మహిళా కౌన్సెలింగ్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. చోరీలపై జీఆర్పీ పోలీసులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. అనంతరం పెండింగ్‌లో ఉన్న కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను తనిఖీ చేశారు. సమావేశంలో డీఎస్పీ శ్రీధర్‌రావు, అర్బన్, రూరల్ సీఐలు రాజా, గురునాథ్‌బాబు, వన్‌టౌన్, టూటౌన్ ఎస్‌ఐలు వెంకటప్రసాద్, చాంద్‌బాషా పాల్గొన్నారు.

ఆనాడే నాడి పట్టాలనుకున్నా!

మనసులో ఏదైనా లక్ష్యం నిర్ధేశించుకుని ఆ దిశగా అడుగులు వేస్తే ఆ ఆశయం నెరవేరుతుంది. పట్టుదల, శ్రమకు ఎప్పుడూ ఫలితం ఉంటుంది. అందుకు ఉదాహరణగా నిలిచారు అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ఆర్ఎంఓ లలితా లగడపాటి. ఆమె ఆరోతరగతి చదివే రోజుల్లో... ఆ స్కూల్ ఇన్‌స్పెక్షన్ కోసం ఆ అధికారిణి రావడం... ఆమె కూతుళ్ళు ఇద్దరికీ డాక్టర్ సీట్లు వచ్చాయంటూ అని స్కూల్ అంతా చెప్పుకోవడంవంటి పరిణామాలు లలితా లగడపాటిలో ఒక బీజం పడింది. నేనెందుకు డాక్టర్ కాలేనని ఆనాడే మనస్సులో లక్ష్యాన్ని నిర్ధేశించుకుంది. ఇంట్లో తనకంటే పెద్దవారైన అన్నయ్యలు, అక్కయ్యలు పదోతరగతితోనే చదువు మానేసినా... ఆమె మాత్రం చదువు మానలేదు. పట్టుదలతో చదువు కొనసాగించింది.

అనంతపురం, జనవరి 4 (ఆంధ్రజ్యోతి)



ఆసుపత్రిలో రిపోర్టులు పరిశీలిస్తూ..

■ ఆర్ఎంఓ లలితా లగడపాటి

- ఆరో తరగతిలోనే బీజం పడింది..
- వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చా
- అమ్మనాన్నల పేరుతో ఆసుపత్రి పెట్టి సేవ చేయాలని ఉంది
- ప్రభుత్వ సర్వజనాస్పత్రి ఆర్ఎంఓ లలితా లగడపాటి

మహిళ

కుటుంబ నేపథ్యం....

మాది నెల్లూరు జిల్లాలోని అమరపునాయుడు కండ్రిగ స్వగ్రామం. మా తల్లిదండ్రులు క్రిష్ణయ్యనాయుడు, కమలమ్మలకు నేను ఆరోసంతానం. 1957 జూన్ 1వ తేదీన కండ్రిగలోనే జన్మించాను. మా నాన్న ప్రైవేట్ బస్సుల ఓనర్. అమ్మ గృహిణి. నాకు ముగ్గురు అన్నయ్యలు, ఇద్దరు అక్కలు. పెద్దవాడు రామానాయుడు. సివిల్ కాంట్రాక్టర్. ఆయన చనిపోయాడు. రెండో అన్నయ్య చంద్రశేఖర్‌నాయుడు వ్యాపారం చేసుకుంటున్నాడు. మూడో అన్నయ్య అమరప్పనాయుడు. ఇతనూ కాంట్రాక్టరే. ఈయన కూడా చనిపోయాడు. అక్కలు రామమ్మ, యశోధమ్మ గృహిణులు. మాది వ్యవసాయ కుటుంబమే.

విద్యాభ్యాసం....

నాకు ముగ్గురు అన్నయ్యలు, ఇద్దరు అక్కలు ఉన్నప్పటి కీ... వాళ్ళు పెద్దగా చదువుకోలేదు. అన్నయ్యలు టెన్త్ వరకే చదువుకున్నారు. ఇక అక్కలు ఒకరు ఆరో తరగతి, మరొకరు తొమ్మిదవ తరగతికే చదువు చాలించారు. నేను ఎంబీబీఎస్ చేయడంతోపాటు స్పెషలైజేషన్ కింద డీజీఓకూడా (గైనకాలజీ, ఆబ్‌స్ట్రిక్స్) చేశాను. ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు కర్నూలు జిల్లాలోని ఆళ్లగడ్డ తాలూక భాగ్యనగరంలో ప్రభుత్వ పాఠశాలలో చదివాను. ఆరు నుంచి పదవ తరగతి వరకు నెల్లూరులోని మూలపేటలో ఉన్న ప్రభుత్వ బాలికల మున్సిపల్ హైస్కూల్‌లో చదివాను. ఇంటర్‌లో బైపీసీ తీసుకున్నాను. నెల్లూరులోని దర్గామిట్టలో ఉన్న డీకేడబ్ల్యు(దొడ్ల కౌశల్యమ్మ ఉమెన్స్ కాలేజి) ఇంటర్ పూర్తిచేశాను. 1975లో ఎంసెట్ రాశాను. తొలిప్రయత్నంలోనే మంచి ర్యాంకు రావడంతోపాటు నెల్లూరులోనే అమ్మాయిల్లో టాప్ ర్యాంక్ సాధించాను. దీంతో తిరుపతి ఎస్‌వీ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్‌లో చేరాను. ఆ తరువాత హైదరాబాద్‌లోని ఉస్మానియాలో డి ప్లొమో చేశాను. నేను స్కాలర్‌షిప్ స్టూడెంట్‌నే.

మాది పెద్దలు కుదిర్చిన వివాహమే....

నెల్లూరు జిల్లా ఉదయగిరి మండలం గండిపాళ్యంకు చెందిన జీసీ మాలకొండయ్య(న్యూరాలజిస్ట్)తో నాకు 1984లో వివాహమైంది. మాది పెద్దలు కుదర్చిన వివాహమే. నాకు ఇద్దరు పిల్లలు. కూతరు సుస్మిత. ఎంబీబీఎస్ ఎండీ జనరల్ మెడిషన్ చేసింది. ఆమెకు ఖమ్మం జిల్లాకు చెందిన రవీష్‌తో వివాహం చేశాం. అల్లుడు కూడా ఎంబీబీఎస్ పూర్తిచేసుకుని రాయచూర్‌లో ఎంఎస్ చేస్తున్నాడు. కుమారుడు సాయిరోహిత్ ఉస్మానియా మెడికల్ కాలేజిలో ఎంబీబీఎస్ పూర్తి చేశాడు. ప్రస్తుతం బెంగుళూరులో వ్యాక్షిన్‌పై పీహెచ్‌డీ చేస్తున్నాడు. ఇంకా వివాహం చేయలేదు.

'ఆరు'లోనే డాక్టర్ కావాలన్న అంకాంక్ష..

నేను నెల్లూరులోని మూలపేట ప్రభుత్వ బాలికల మున్సిపల్ హైస్కూల్‌లో ఆరోతరగతి చదువుతున్నాను. అప్పట్లో స్కూల్ ఇన్‌స్పెక్షన్ ఆఫీసర్(ఇప్పట్లో డీఈఓ లేదా ఎంఈఓ) సావిత్రి మాస్కూల్‌కు వచ్చారు. ఆమె కూతుళ్ళు శాలిని, నలినీలకు ఎంబీబీఎస్ సీటు గుంటూరులో వచ్చిందని స్కూల్ పిల్లలందరు అనుకుంటున్నారు. నాకు ఆ విషయం తెలిసింది. అప్పుడే నేనుకూడా డా క్టర్ కావాలనుకున్నాను. రోజుకు 10గంటలు చదివేదాన్ని. ఎంట్రెన్స్‌లో మంచి ర్యాంకు, ఎస్‌వీ మెడికల్ కాలేజిలో ఎంబీబీఎస్ సీ టురావడంతో నా ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.

అమ్మనాన్నలు ఏడాదికొకరు చనిపోవడం బాధించింది....

నాకు వివాహమైన నాలుగేళ్ళకు అంటే... 1988లో నన్నెంతో అల్లారముద్దుగా చూసుకున్న అమ్మ చనిపోవడం నన్ను ఎంతగానే బాధించింది. ఆ బాధనుంచి తేరుకోకముందే... ఆ మరుసటి ఏడాది 1989లో నాన్న చనిపోయారు. ఈ రెండు సంఘటనలు నన్ను చాలాబాధకు లోనుచేశాయి. మా తల్లిదండ్రులు పెద్దగా చదువుకోలేదు. అయినా మమ్మల్ని బాగాచూసుకున్నారు. పొలం ఉన్నప్పటికీ పనిచేయించేవారు కాదు. పొలాల దగ్గరకు వెళ్ళినప్పటికీ సరదాగా గడిపివచ్చేవాళ్ళం. ఇక సంతోషమంటారా...! నాకు పెద్దగా ఇష్టాఇష్టాలు ఏమీలేవు. ఎప్పుడూ ఏ ఇబ్బంది రాలేదు. అయితే నాభర్త వారి కుటుంబ సభ్యులను ఆయన స్థాయికి తీసుకొచ్చేలా శ్రమించాడు. ఆ గుణం ఆయనలో ఉన్నందుకు సంతోషపడుతుంటాను. ఏనాడు ఆయన నా ప్రొఫెషన్‌కి అడ్డురాలేదు.

స్వయంగా వంటచేయడమే ఇష్టం...

బయట తిండి అంటే ఇష్టంలేదు. స్వయంగా వంటచేసుకుని తింటాను. ఎంత పని ఒత్తిడిలో ఉన్నా... నావంట నేను చేసుకుని తినడమే ఇష్టపడతాను. సగ్గుబియ్యం పాయసమంటే ఇష్టం. నాన్‌వెజ్ తినకపోయినా బాగా వండుతా. పిల్లలు ఇష్టంగా తింటారు. ఏడాది వరకు భర్త పిల్లలతో కలిసి ఉండేదాన్ని. ఇక్కడకు వచ్చిన తరువాత వారికి దూరంగా ఉండాల్సి వస్తోంది. కొంత బాధకలిగించినా ఉద్యోగ బాధ్యత ఆ బాధను దూరంచేస్తోంది. అయితే నా స్కూల్ ఫ్రెండ్స్ రత్నలత, మైథిలితో ప్రతిరోజు ఫోన్‌లో మాట్లాడుతూ ఉంటాను. నా చిన్ననాటి స్నేహితులతో ఖోఖో ఆటబాగా ఆడుతుంటిని. అప్పట్లో చాలా ప్రైజ్‌లు వచ్చాయి.

లక్ష్యం నిర్ధేశించుకోవాలి.....

పుడతానే ఎవ్వరికి లక్ష్యాలు ఉండవు. ఆలక్ష్యాలు మనం నిర్ధేశించుకోవాలి. కొందరిని స్ఫూర్తిగా తీసుకోవాలి. ఆ బీజాన్ని మన మనస్సుల్లో నాటుకోవాలి. అది చదువైనా... ఉద్యోగ బాధ్యతల్లోనైనా.. లేదా వ్యాపారంలోనైనా... ఆ లక్ష్యం దిశగా అడుగులు వేయాలి. శ్రమకు ఎప్పుడూ ఉన్నతమైన ఫలితమే ఉంటుంది. పిల్లలు రాణించేందుకు తల్లిదండ్రులు తమ వంతుగా సహకరించాలి.

ప్లేట్ల తయారీతో కుటుంబానికి చేయూత

- స్వయం ఉపాధితో రాణిస్తున్న మహిళలు

గుత్తి జనవరి, 4 (ఆంధ్రజ్యోతి): పొదుపు సంఘంలోని కొందరు మహిళలు ఒక గ్రూప్‌గా ఏర్పడి బ్యాంకు ద్వారా తీసుకున్న రుణంతో ప్లేట్ల తయారు చేస్తూ ఆర్థికంగా ఎదుగుతున్నారు. డ్వాక్రా పొదుపు సంఘంలో ఉన్న పట్టణానికి చెందిన ఆరుగురు మహిళలు ప్లేట్ల తయారీ పరిశ్రమ నెలకొల్పి ఉపాధితో కుటుంబ పోషణకు చేదోడువాదోడుగా నిలుస్తున్నారు. బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాలను సొంత అవసరాలకు వాడేసుకోకుండా స్వయం ఉపాధి మార్గాన్ని అవలంభించారు ఈ మహిళలు. కస్తూరిబాయి మహిళా సంఘాన్ని 2007లో పదిమంది కలిసి ప్రారంభించారు. ఆ గ్రూపులోని నలుగురు పొదుపు సంఘం ద్వారా తీసుకున్న రుణాన్ని వృథా చేసుకోకూడదన్న ఉద్ధేశ్యంతో ఆలోచించి ఆరు నెలల క్రితం ప్లేట్ల పరిశ్రమ స్థాపించారు. గ్రూపు లీడరు వరలక్ష్మి, మరో ఐదుగురితో కలిసి అనంత ప్రగతి గ్రామీణ బ్యాంకులో రూ. 7.50 లక్షల రుణంతో ఆమె ఇంటి సమీపంలో ఒక కాంప్లెక్సు బాడుగకు తీసుకుని పరిశ్రమను ప్రారంభించారు. గుంటూరు జిల్లా భీమవరం నుంచి రూ.3 లక్షలు వెచ్చించి పేపర్ ప్లేట్ల హైడ్రాలిక్ మిషన్ యూనిట్ కొనుగోలు చేశారు. ముడిసరుకు కోసం రూ. 2 లక్షలు ఖర్చుపెట్టారు. తాము పొందిన శిక్షణతో పేపరుప్లేట్లను తయారు చేసి విక్రయించి పెద్ద మొత్తంలో లాభాలు ఆర్జిస్తున్నారు. అన్ని ఖర్చులు పోను నెలకు రూ. 25 వేలు గిట్టుబాటు అవుతోందని గ్రూపు లీడర్ వరలక్ష్మి పేర్కొన్నారు. దీంతో తాము కుటుంబానికి ఆర్థికంగా ఆదుకుంటున్నామన్నారు.



పేపరు ప్లేట్లను తయారు చేస్తున్న మహిళలు



ప్లేట్లను ప్యాకింగ్ చేస్తూ..

రోజుకు 6 వేల ప్లేట్ల తయారీ

రోజుకు 6 వేల పేపరు ప్లేట్లను తయారు చేస్తున్నారు. ఇలా నెలకు 1.80 లక్షల పేపరు ప్లేట్లను తయారు చేసి విక్రయిస్తున్నారు. ఒక ప్లేటు రూ. 1.50ల రేటుతో హోల్‌సేల్ విక్రయాలు చేస్తున్నారు. తాము తయారు చేసిన ప్లేట్లను పామిడి, యాడికి పెద్దవడుగూరు, ప్యాపిలి, గుత్తి పట్టణ, గ్రామీణ ప్రాంతాల కిరణా షాపులకు అందజేస్తున్నామన్నారు. వివాహ, శుభకార్యాలకు ప్లేట్లను తయారు చేసి ఇస్తున్నామన్నారు. గుంటూరు, తాడిపత్రి నుంచి ముడిసరుకు: పేపర్ ప్లేట్ల తయారీ కోసం గుంటూరు, తాడిపత్రి, ప్రొద్దుటూరు నుంచి ముడిసరుకును కొనుగోలు చేస్తున్నామని పొదుపు సంఘ మహిళలు తెలిపారు. ముడిసరుకుకు రూ. 45 వేలు ఖర్చు చేయగా 30 వేల పేపర్ ప్లేట్లు తయారు చేయవచ్చని తెలియజేశారు. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్లేట్లను తయారు చేస్తున్నామని తెలిపారు.

బ్యాంకులు సబ్సిడీ రుణం అందించాలి



తమలాంటి వారికి ప్రభుత్వ పరంగా సబ్సిడీ రుణాలను అందిస్తే పరిశ్రమను మరిత అభివృద్ధి చేస్తాం. దీంతో మరికొందరు మహిళలకు ఉపాధి కల్పించే అవకాశముంటుంది.

– వరలక్ష్మి, గ్రూపు లీడరు

ఆదుకోవాలి - లక్ష్మిదేవి, సభ్యురాలు



ఆరు నెలల కిత్రం బ్యాంకు రుణంతో పేపర్‌ప్లేట్ల తయారీ పరిశ్రమను నెలకొల్పాము. ఈ ప్రాంతలో పేపర్ ప్లేట్లకు మంచి డిమాండ్ ఉండటంతో పరిశ్రమను మరింత అభివృద్ధి చేయాలనుకుంటున్నాం. అదనపు రుణం కోసం బ్యాంకులను ఆశ్రయిస్తున్నాం. ప్రభుత్వం రుణమందిస్తే పరిశ్రమ మరింత అభివృద్ధి చేస్తాం.

వ్యక్తిగత రుణం ఇప్పించేందుకు కృషి



సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రాం కింద గ్రూపు యాక్టివిటి ద్వారా వీరికి రుణం ఇప్పించి పరిశ్రమను ప్రారంభించడానికి సహకరించాం. పరిశ్రమను మరింత అభివృద్ధి పరచుకోవడానికి సబ్సిడీతో వ్యక్తిగత రుణాలు అందించేందుకు కృషి చేస్తున్నాం.

– మనోప్రియ, మెప్మా టీఎంసీ



జిల్లాలో మైనింగ్ మాఫియా.. ఏకంగా కొండలనే ఉండలుగా మింగేస్తోంది. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఎక్కడ పడితే అక్కడ.. ఎంత లోతు వీలయితే అంత.. తవ్వేస్తున్నారు. నిబంధనలను గాలికొదిలేస్తున్నారు. రవాణాలోనూ అదే పంథా. నామమాత్రపు రాయల్టీతో తరలిస్తున్నారు. ఎంత దొరికితే అంత కంకర తీస్తూ.. కోట్లు కొల్లగొడుతున్నారు. నిబంధనలను బహిరంగంగానే ఉల్లంఘిస్తున్నా.. అడిగే అధికారే కరువయ్యాడు.

- ఇష్టారాజ్యంగా తవ్వకాలు, బ్లాస్టింగ్‌లు..
- నామమాత్రపు రాయల్టీ చెల్లింపు..
- కియా రాకతో కంకరకు పెరిగిన డిమాండ్..
- కర్ణాటకకు అక్రమ రవాణా..
- ప్రభుత్వానికి కోట్లలో టోకరా..
- నిబంధనలకు నీళ్లొదిలి పేలుళ్లు..
- రహదారుల్లో టిప్పర్ల హోరు..
- చప్పుళ్లకు దద్దరిల్లుతున్న గ్రామాలు..



క్వారీ దగ్గర సిద్ధంగా ఉన్న యంత్రాలు

కొండలను మింగేస్తున్నారు!

హిందూపురం, జనవరి 4: జిల్లాలో మైనింగ్ యథేచ్ఛగా సాగుతుండటంతో కొండలు కరిగిపోతున్నాయి. కొండల్ని పిండి చేసి, కోట్ల రూపాయలను కొల్లగొడుతున్నారు. ఇష్టారాజ్యంగా కొండల్లో బ్లాస్టింగ్ చేస్తూ రోజూ వందలాది టిప్పర్లను తరలించి, కోట్ల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. మైనింగ్ శాఖ నుంచి కొన్ని చోట్ల అనుమతులు తీసుకున్నా.. కొలతల్లో మాత్రం ముందుకు దూసుకుపోయి దోచేస్తున్నారు. ఒక చోట అనుమతి తీసుకుని, మరోచోట తవ్వకాలు చేపట్టడంతోపాటు నిర్ణీత లోతుకు మించి మరింతగా తవ్వేస్తున్నారు. బ్లాస్టింగ్ నిబంధనలు పక్కన పెట్టి భారీ పేలుళ్లతో సమీప గ్రామ ప్రజలను భయభ్రాంతులకు లోనుచేస్తున్నారు. ఇటీవల రాతి కంకరకు డిమాండ్ విపరీతంగా పెరగటంతో క్వారీల్లో రాత్రింబవళ్లు తవ్వేస్తున్నారు. ఇవన్నీ తెలిసినా.. మైనింగ్ అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నా.. అధికారులు చర్యలు చేపట్టకపోవటం విమర్శలకు తావిస్తోంది. పెనుకొండ, సోమందేపల్లి, రొద్దం, గోరంట్ల, చిలమత్తూరు మండలాల్లో రాజకీయ పలుకుబడి ఉన్నవారే ఎక్కువ భాగం క్వారీలు నిర్వహిస్తుండటంతో అధికారులు ఏ మాత్రం చర్యలు చేపట్టలేక పోతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్వారీల్లో తవ్వకాల్లో నామమాత్రంగా రాయల్టీ చెల్లించి, కోట్లలో సొమ్ము చేసుకుంటున్నారు.

బాబోయ్ బ్లాస్టింగ్స్!

క్వారీల్లో నిబంధనలకు నీరొదిలి ఇష్టారాజ్యంగా తవ్వకాలు, బ్లాస్టింగ్‌లు చేస్తున్నారు. సమీప గ్రామాల ప్రజలు అడ్డు పడుతున్నా.. ఏమాత్రం పట్టించుకోవట్లేదు. చిలమత్తూరు, గోరంట్ల, సోమందేపల్లి, పెనుకొండ, రొద్దం మండలాల్లో క్వారీల తవ్వకాలతో ప్రకృతి సంపద అంతరించిపోతోంది. అనుమతులు తీసుకున్న చోట కాకుండా.. మరో చోట త్వకాలు చేపడుతున్నారు. క్వారీల్లో బ్లాస్టింగ్‌ల మూలంగా దుమ్ము, ధూళి గాలిలో కలిసి సమీప ప్రాంతాల ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. పేలుళ్ల నిపుణుల పర్యవేక్షణలో చేపట్టాల్సి ఉండగా.. క్వారీ యజమానులు కార్మికులతోనే పని కానిచ్చేస్తున్నారు. సోమందేపల్లి మండలంలోనే అత్యధికంగా ఎనిమిదికిపైగా క్వారీలు వెలిశాయి. ఇక్కడి నుంచి కొండల్ని పిండి చేసి, రోజూ టన్నుల కొద్దీ క్వారీల నుంచి కంకర రవాణా చేస్తున్నారు. క్వారీల చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న పంట భూములు కూడా కొంతకాలంగా బీళ్లుగా మారిపోతున్నాయి. దీంతో చేసేదిలేక రైతులు తమ భూములను క్వారీల యజమానులకే అప్పజెప్పే పరిస్థితి నెలకొంటోంది. క్వారీల పేలుళ్లతో అటవీ ప్రాంతంలోని జంతువులు కూడా భీతిల్లిపోయి, జనావాసాల్లోకి వస్తున్నాయి. రహదారి పక్కన కూడా క్వారీలున్నాయి. వాటి ద్వారా వచ్చే కాలుష్యంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. క్వారీలను పరిశీలించే భూగర్భ గనుల శాఖాధికారులు ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు పోతారో కూడా తెలియని పరిస్థితి నెలకొంది.

రాయల్టీ నామమాత్రం..

క్వారీల్లో రోజూ భారీ తవ్వకాలు చేపడుతున్నా.. నామమాత్రపు రాయల్టీ చెల్లిస్తున్నారు. క్యూబిక్ మీటర్‌కు రూ.75 రాయల్టీతోపాటు డీఎంఎఫ్ 30 శాతం, 2 శాతం మెరిట్ చెల్లించాలి. చాలా క్వారీల్లో రోజుకు వేలాది క్యూబిక్ మీటర్ల కంకరను తరలించేసి, సొమ్ము చేసుకుంటున్నారు. క్వారీల పక్కన అనుమతులు లేకున్నా పనులు చేపడుతున్నారు. ఏ క్వారీలో ఎంత మేరకు తవ్వకాలు చేపట్టారో, నిబంధనలు పాటించారో, లేదోనని మైనింగ్ అధికారులు పూర్తిస్థాయిలో తనిఖీ చేయట్లేదన్న విమర్శలున్నాయి. కంకరకు ఇటీవలిగా జిల్లాతో పాటు కర్ణాటకలో విపరీతమైన డిమాండ్ ఏర్పడటంతో పగలు, రాత్రి తేడా లేకుండా టిప్పర్లతో తరలిస్తున్నారు.

టిప్పర్ల హోరు..

పెనుకొండ, హిందూపురం నియోజకవర్గాల్లో ప్రధాన రహదారులతో పాటు గ్రామీణ రోడ్లలో సైతం కంకర రవాణా చేసే టిప్పర్లు హోరెత్తిస్తున్నాయి. సోమందేపల్లి మండలంలో పాపిరెడ్డిపల్లి, నాగినాయనచెరువు తండా, గుడిపల్లి, వెలగమాకులపల్లి, పెనుకొండ, రొద్దం మండలాల్లో గుట్టూరు, శ్యాపురం, శెట్టిపల్లి, చిలమత్తూరు, గోరంట్ల మండలాల్లో గాడ్రాళ్లపల్లి, దేమకేతేపల్లి, దవళాయిపల్లి, పాలసముద్రం, మల్లాపల్లి తదితర ప్రాంతాల్లో మైనింగ్ క్వారీలున్నాయి. ఈ ప్రాంతాల నుంచి రోజూ వందల కొద్దీ టిప్పర్లు రాత్రింబవళ్లు రవాణా సాగిస్తున్నాయి. ఇటీవల పెనుకొండ వద్ద కియా కార్ల పరిశ్రమ నిర్మాణంతోపాటు రోడ్డు పనులు భారీగా కొనసాగుతున్నాయి. కంకర డిమాండ్‌తో క్వారీ యజమానులు సొమ్ము చేసుకుంటున్నారు. ఈ తరలింపులో సైతం సామర్థ్యానికి మించి కంకరను తరలిస్తున్నారు. పరిమితికి మించి కంకరను తీసుకెళ్లే టిప్పర్ల రాకపోకలతో పలు గ్రామీణ రోడ్లు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. టిప్పర్ల రాకపోకలు చూసి గ్రామీణ ప్రాంతాల్లో ఇంతగా మైనింగ్ జరుగుతుందా అన్న చర్చ మొదలైంది. ఇంత బహిరంగంగా తరలిస్తున్నా.. మైనింగ్ శాఖ తనిఖీ చేసిన దాఖలాలు కనిపించట్లేదు. తమకు ఎవరు అడ్డువచ్చినా.. ఏమీ చేయలేరన్న ధీమాతో అక్రమ మైనింగ్ కొనసాగుతోంది. టిప్పర్లు ఢీకొని ప్రాణాలు కోల్పోయిన వారు అనేకం.





↑ పెనుకొండ వద్ద భారీ క్వారీ..

← పాపిరెడ్డి సమీపంలో బ్లాస్టింగ్‌తో కమ్ముకున్న పొగ

తనిఖీలు చేస్తున్నాం

క్వారీల్లో తవ్వకాలపై తనిఖీలు చేస్తున్నాం. ఎంత మేర తవ్వకాలు చేపట్టారు? రాయల్టీ చెల్లించారో, లేదో.. అని ఆరా తీస్తున్నాం. ప్రతి క్వారీలో తవ్వకాల తనిఖీ ప్రక్రియ కొనసాగిస్తున్నాం.

- వెంకట్రావ్, ఏడీ, మైనింగ్ శాఖ





సంక్రాంతికి

సజ్జరొట్టెలు

ఆ రెండూ ఉండాల్సిందే..!



గుమ్మడి కాయ కూర

పిండి వంటలు

తెలుగువారి సంప్రదాయ వంటకాల్లో సజ్జరొట్టెలు, గుమ్మడి కూర ఎంతో ప్రత్యేకత సంచరించుకున్నాయి. ఒకప్పుడు సంక్రాంతి పండుగ వచ్చిందంటే ఈ రెండు వంటకాలూ ఉండాల్సిందే. సంక్రాంతి పండుగ నాటికి రైతులు ఆరుగాలం కష్టించి, పండించిన పంట కోతలు కోసి, ధాన్యాన్ని ఇంటికి తెచ్చుకుంటారు. పండుగ రోజున ఇంటి ముందు మగ్గులు వేసి, గొబ్బెమ్మ పెట్టి అలంకరిస్తారు. మధ్యాహ్నం పండగ వంటకాల్లో కొత్తగా పండిన ఆవకాయతోపాటు గుమ్మడికాయ కూర, నువ్వులు కలిపిన సజ్జరొట్టెలతో భోజనం ఆరగిస్తారు. ఇవి పండుగ వంటలే కాదు, ఎంతో పుష్టినిస్తాయి కూడా అని పెద్దలు చెబుతున్నారు.

(పెనుకొండ, జనవరి 4)

ఏమి ఆనందమో!

పశు సంపదకు సింగారాలు..

రైతుకు పశుసంపదే.. సర్వ సంపదలకు మూలం. అందుకే పశువులంటే వల్లమాలిన ప్రేమ. పండుగ వచ్చిందంటే.. అన్ని పనులూ పక్కనపెట్టి, ముందుగా పశువులను సింగారించటంపైనే దృష్టి పెడతాడు. వాటిని కాలువలు, చెరువులు, లేదంటే ఇంటి వద్దే వేడి నీటితో శుభ్ర పరుస్తారు. పశుసంపద పుష్కలంగా ఉన్న రోజుల్లో పండగొచ్చిందంటే చెరువుల వద్ద విపరీతమైన సందడి కనిపించేది. ప్రస్తుతం పశువులు తగ్గిపోయినా.. ఉన్న వాటినే అన్నదాతలు అందంగా ముస్తాబు చేస్తున్నారు. ఏపుగా పెరిగిన కొమ్ములను శుభ్రం చేసి, వాటిపై ఉన్న హెచ్చుతగ్గులను కొడవళ్లతో తొలగించి సుందరంగా చెక్కుతారు. ఆ తరువాత వాటికి రంగులను పూస్తారు. రకరకాల రిబ్బన్లను తీసుకొచ్చి కొమ్ములపై కడతారు. గజ్జెలు, గిలకలు, గంటలు అమర్చి కాళ్లకు కూడా గజ్జెలు కట్టి, తమ పశువులు అటూ ఇటు తిరుగుతుంటే రైతులు మురిసిపోతుంటారు. వాటిని ఇంట్లో పిల్లలతో సమానంగా చూసుకుంటారు. వండిన వంటకాలను తప్పనిసరిగా పశువులకు తినిపించి, ఆ తరువాత రైతులు ఆరగించేవారు. అలా పశు సంపదపై ప్రేమను చాటుకునేవారు.



ఎద్దును సింగారిస్తున్న రైతు

(కదిరి ఫీచర్స్, జనవరి 4)

What is Merchant Payment Limit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **'PSB Manthan' is relating to which of the following?**
a) Milk churning
b) Discussions about banks, and their competencies, opportunities to buy or swap loan assets etc. c) Sea Churning
d) Doubts clarification e) None of these

2. **Who are advised to strengthen 'cluster based lending'?**
a) insurance companies b) Banks
c) mutual funds d) NBFCs
e) None of these

3. **Which is called as (Pure) commodity money economy?**
a) where money consists of gold or silver or oxen b) Paper Notes
c) Promissory Notes d) Shares
e) Debentures

4. **'Credit-money economy' consists which of the following?**
a) negotiable debt certificates
b) promises to pay of financial intermediaries which are convertible only in the sense that they can be exchanged into other forms of debt
c) Both (a) and (b) d) Currency Notes
e) None of these

5. **Direct Benefit Transfer (DBT) is Government's major reform initiative to re-engineer the existing delivery processes, ensuring better and timely delivery of benefits using Information & Communication Technology (ICT).DBT focuses on which of the following?**
a) better targeting of beneficiary
b) timely disbursal of benefits
c) curbing of pilferage by de-duplication
d) elimination of ghost beneficiaries etc.
e) All the above

6. **What is the mandatory information required to make an RTGS & NEFT payment?**
a) Amount to be remitted.
b) Remitting customer's account number which is to be debited
c) Name of the beneficiary bank.;Name of the beneficiary.
d) Account number of the beneficiary; Sender to receiver information, if any&IFSC code of the destination bank branch e) All the above

7. **What is Merchant Payment Limit (MPL)?**
a) Merchant Payment Limit is merely a pre-authorization of payment limit where the Corporate can set a limit by pre-approving it for the purpose making payment to any Merchant (Utility bills/taxes) in a single session.
b) Actual payment can take place only if sufficient balance is available in the account. c) Both (a) and (b)
d) Payment to insurance companies
e) None of these

8. **Who are the whole-time members In SEBI?**
a) MadhabiPuriBuch b) G.Mahalingam
c) Sanjeev Kaushik d) All the above
e) None of these

9. **What is the role of Insolvency and Bankruptcy Code (IBC) in the present scenario?**
a) Encourage loans
b) to remove delays in the resolution process
c) promoting advertisements
d) encouraging industrialists
e) None of these

10. **Recenlty Central Government has released the much-required equity capital for which PSBs?**
a) BOI : Rs.2,257 Cr b) BoM : Rs.650 Cr
c) DB: Rs.243 Cr.
d) IDBI Bank: Rs.2729 Cr
e) All the above

11. **Banks are mandated to maintain how much Capital Adequacy Ratio (CAR) (plus a capital conservation buffer 2.5 %)?**
a) 9% b) 5% c) 4%
d) 3% e) 2 %

BANK PO/ CLERKS EXAM SPECIAL

12. **Recently RBI only sold Rs.4,000 Crore bonds and cancelled how much worth bonds?**
a) Rs.11,000 crores (i.e., Rs.3,000 crores in bonds due in 2022, Rs.8,000 crores in bonds due in 2031)
b) Rs.20,000 Crores c) Rs.15,000 Crores
d) Rs.25,000 Crores e) None of these

13. **Which of the following are called as paper - based instruments?**
a) Cheque b) Draft c) Both (a) and (b)
d)Share certificates e) None of these

14. **In India, the payment and settlement systems are regulated by which act?**
a) Banking Regulation Act, 1949
b) Payment and Settlement Systems Act, 2007
c) RBI Act,1934 d) ID Act
e) None of these

15. **Pre-paid payment instruments can be issued in which form?**
a) Smart card b) Magnetic stripe card
c) internet accounts d) internet wallets
e) All the above

16. **In the government securities market, which are introduced?**
a) zero coupon bonds
b) floating rate bonds
c) capital index bonds
d) All the above e) None of these

17. **Who brought out its 'Bankers' Fair Practice' code in June 2004?**
a) IRDAI
b) Indian Banks' Association (IBA)
c) PFRDA d) SEBI e) None of these

18. **Which of the following are credit information companies?**
a) CIBIL
b) Experian Credit Information Company (India) Pvt. Ltd.
c) Equifax Credit Information Services Pvt. Ltd.
d) High Mark Credit Information Company Ltd. e) All the above


19. **What is 'Credit Score'?**
a) It is a number statistically generated which indicates credit worthiness of an individual .
b) It indicates the probability that a person will be able to repay or not a debt extended to him / her on credit.
c) Both (a) & (b) d) Loan limit
e) None of these

20. **When Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act was, originally, enacted in India?**
a) 2000 b) 2002 c) 1999 d) 2006
e) None of these

21. **'Acquisition' of a company is also called as what?**
a) merger b) take over of a company
c) amalgamation d) strategic alliance
e) None of these

22. **How many types of mergers (of companies) are there?**
a) horizontal mergers
b) vertical mergers c) extension mergers
d) conglomerate mergers
e) All the above 4 types

23. **Tier- I capital of a bank consists which of the following?**
a) paid-up equity capital
b) issued and fully paid ordinary shares/ common stock and perpetual non-cumulative preference shares and disclosed reserves
c) authorized capital d) All the above
e) None of these



24. **How may pillars are there in the 'Basel II based Framework '?**
a) 4 b) 2 c) 3 d) 1
e) None of these

25. **Who released 'Basel III : A global regulatory framework for more resilient banks and banking systems (also known as Basel III : capital regulations) in December, 2010?**
a) WB b) Basel Committee on Banking Supervision(BCBS)
c) IMF d) ADB e) OECD

26. **What are the aims / objectives of the Basel III?**
a) Improve the banking sector's ability to absorb shocks arising from financial and economic stress, whenever the source.
b) Improve risk management and governance
c) Strengthen banks' transparency
d) All the above
e) None of these

27. **Tier - 2 capital includes which of the following?**
a) Undisclosed reserves
b) Revaluation reserves
c) General provisions/ general loan - loss reserves
d) Hybrid(debt/equity) capital instruments
e) All the above

28. **'Subordinated term debt' includes which of the following?**
a) conventional b) unsecured
c) subordinated debt capital instruments
d) All the above e) None of these

29. **'Guarantees' can be broadly classified into how manytypes?**
a) Performance guarantees
b) Deferred Payment guarantees
c) Financial Guarantees
d) All the above 3 types
e) None of these

30. **A mutual fund is set up in the form of _______ .**
a) a trust
b) a company incorporated under the Indian Companies Act
c) By an Act of parliament
d) partnership e) None of these

31. **Apart from its sponsors, a mutual fund will have which of the following?**
a) trustees
b) Asset Management company
c) custodian
d) All the above e) None of these

32. **What is the main function of an Asset Management Company (AMC)?**
a) hold the securities of various schemes
b) manage the funds by making investments in various types of securities
c) hold its property for the benefit of the unit holders
d) All the above e) None of these

33. **NAV is required to be disclosed by the mutual fund on which basis?**
a) once in 5 years
b) once in 15 years
c) depending on the type of scheme
d) for every 10 years e) None of these

34. **The aim of 'balanced funds' is to provide _______**
a) growth (capital appreciation)
b) regular income
c) both'growth and regular income'
d) lumpsum income e) None of these

35. **How many 'bancassurance models' are there?**
a) corporate agency model or distribution alliance model
b) Joint venture model
c) Merger between a bank and an insurer
d) Build or buy own insurance operation
e) All the above

Praturi Potayya Sarma

Answers

1) b	8) d	15) e	22) e	29) d
2) b	9) b	16) d	23) b	30) a
3) a	10) e	17) b	24) c	31) d
4) c	11) a	18) e	25) b	32) b
5) e	12) a	19) c	26) d	33) c
6) e	13) c	20) b	27) e	34) c
7) c	14) b	21) b	28) d	35) e

7న 'టైమ్' మోడల్ ఎంసెట్

పోటీ పరీక్షల ప్రముఖ కోచింగ్ సంస్థ 'టైమ్'.. ఎంసెట్‌కు సిద్ధమవుతున్న వారికోసం ఈ నెల 7న హైదరాబాద్‌లో ఉచిత ఆన్‌లైన్ మోడల్ ఎగ్జామ్‌ను నిర్వహించనున్నది. ఈ ఏడాది నుంచి తెలంగాణ ఎంసెట్ కూడా ఆన్‌లైన్‌లో నిర్వహించనున్న విషయం తెలిసిందే. అదే విధంగా విద్యార్థులు ఈ నెల 8న 'టైమ్' వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ మాక్ టెస్టులు కూడా ప్రాక్టీస్ చేసుకోవచ్చు. త్వరలో TIME4EAMCET పేరుతో ఒక మొబైల్ యాప్‌ను టైమ్ ప్రారంభించనుంది. ఆన్‌లైన్ మోడల్ ఎంసెట్‌ను రాయాలనుకునే వారు కింద ఇచ్చిన వెబ్‌సైట్ లింక్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

వెబ్‌సైట్: https://www.time4education.com/local/articlecms/page.php?id=1319

జ్ఞానాత్మక రంగానికి చెందనిది ఏది?

2012 లో అడిగిన ప్రశ్నలు

1. శూన్య పరికల్పనకు ఉదాహరణ
1) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉంది
2) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండే అవకాశం అసలు లేదు
3) నీటి లోతుకు పీడనానికి సంబంధం లేదు
4) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండవచ్చు.

2. కిందివానిలో ప్రయోగాత్మక జ్ఞానానికి ఉదాహరణ కానిది
1) సాపేక్ష సిద్ధాంతం
2) న్యూటన్ గమన నియమం
3) బాయిల్ నియమం 4) అర్కిమెడిస్ సూత్రం

3. 'ప్రపంచంలో లభించే లోహం పాదరసం'- ఇది ఒక?
1) సిద్ధాంతం 2) సత్యం
3) సాధారణీకరణం 4) పరికల్పన

4) చంద్రుని చలనాన్ని వివరించే 27 నక్షత్రాల గురించి వివరించిన వేదం?
1) ఋగ్వేదం 2) యజుర్వేదం
3) అధర్వణ వేదం 4) సామవేదం

5. π విలువను కచ్చితంగా లెక్కించడాన్ని తెలియ జేసిన శాస్త్రవేత్త?
1) భాస్కరాచార్య 2) కోపర్నికస్
3) ఆర్యభట్టు 4) అరిస్టాటిల్

6. ఏ నియమానికి ఐన్‌స్టీన్‌కు ప్రథమ నోబెల్ బహుమతి లభించింది?
1) ద్రవ్యరాశి శక్తి సమతుల్యత
2) రెలెటివిటి సిద్ధాంతం 3) ఫొటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్
4) బ్రౌనియన్ నియమం

7. వినియోగదారునికి సౌఖ్యవంతమైన జీవనాన్ని అందించడానికి దోహదపడే విజ్ఞాన విలువ?
1) ఔపయోగిక విలువ
2) వృత్తి విలువ
3) సౌందర్య విలువ
4) ఉత్తేజాన్ని కలిగించే విలువ

8. సెక్రోటంట్ పరికరం పనిచేసే విధానాన్ని బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు సహ సంబంధాన్ని అవలంభించగల పాఠ్య విషయాలు
1) రసాయన శాస్త్రం, రేఖాగణితం
2) భౌతిక శాస్త్రం, భూగోళ శాస్త్రం
3) రసాయన శాస్త్రం, భూగోళశాస్త్రం
4) భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం

9. విద్యార్థులు 'ప్రయోగానికి కావల్సిన పరికరాలు సమర్థంగా వాడగలిగారు'. వారిలో కింది ఏ నైపుణ్యం పెంపొందుతుంది?
1) పరిశీలన 2) హస్తలాఘవ
3) నివేదన 4) చిత్ర లేఖన

10. కిందివానిలో జ్ఞానాత్మక రంగానికి చెందనిది?
1) విశ్లేషణ 2) సంశ్లేషణ
3) అభిరుచి 4) వినియోగం

11. ఒక విద్యార్థి 'పీడనానికి, ఘనపరిమాణానికి మధ్యగల సంబంధం చూపే గ్రాఫ్‌ను వ్యాఖ్యానం చేయును' అనే ప్రవర్తన మార్పు కింది ఏ లక్షణానికి సంబంధించింది?
1) జ్ఞానం 2) వినియోగం
3) నైపుణ్యం 4) అవగాహన

12. 'లక్ష్యాల సాధన కంటే విద్యార్థుల భాగస్వామ్యం ముఖ్యం' అనే వాదాన్ని లేవదీసిన వారు?
1) ల్యూటమ్ 2) జుకోసన్ 3) కెల్లి 4) సాకట్

13. ఈ కింది పద్ధతిలో విద్యార్థి స్వయం ప్రతిపత్తి కలిగి ఉండడు.
1) చారిత్రక పద్ధతి 2) ప్రయోగశాల పద్ధతి
3) ప్రకల్పన పద్ధతి 4) సమస్యా పరిష్కార పద్ధతి

14. ఈ కింది పాఠంలో దేనిని వ్యక్తిగత ప్రయోగశాల పద్ధతి ద్వారా సమర్థంగా బోధించవచ్చు?
1) నైట్రిక్ ఆమ్లం తయారు చేయుట
2) ధ్వని రికార్డింగ్, పునరుత్పాదన
3) సాపేక్ష సిద్ధాంతం
4) కటకాల్లో ప్రతిబింబ లక్షణాలు

15. 'పాఠ్య విషయాన్ని విద్యార్థి తన సామర్థ్యానికి తగిన వేగంతో అభ్యసిస్తాడు అనేది కార్యక్రమయుత అభ్యసనానికి చెందిన ఈ కింది సూత్రం.
1) క్రియాత్మక ప్రతిస్పందన సూత్రం
2) తక్షణ పునశ్చరణ సూత్రం
3) స్వీయగమన సూత్రం
4) విద్యార్థి పరీక్షా సూత్రం

16. 'సూక్ష్మ బోధన తగ్గించిన బోధనా వ్యూహం'. కానీ దీనిలో ఈ కింది అంశం తగ్గించబడదు.
1) లక్ష్యాత్మక పరిశీలన
2) తరగతి కాలం
3) పాఠ్యాంశ నిడివి
4) తరగతి పరిమాణం

17. ఈ కిందివానిలో సమ్మిళిత కృత్యం కానిది
1) సింహావలోకనం 2) ప్రదర్శన
3) సామాన్యీకరణం 4) నియోజనం

18. ఈ కింది వానిలో ఒకటి పరోక్ష అనుభవం.
1) విద్యార్థి ప్రదర్శనను పరిశీలించుట
2) విద్యార్థి క్షేత్ర పర్యటనకు వెళ్లుట
3) విద్యార్థి మ్యూజియాన్ని దర్శించుట

టెట్ / డిఎస్సీ

ప్రత్యేకం



4) విద్యార్థి దూరదర్శినిలో పాఠాన్ని చూడటం

19. త్రిమితీయ ఉపకరణములను తెరపై ప్రతిక్షేపించడానికి ఏ పరికరాన్ని వినియోగిస్తారు?
1) ఎల్‌సిడి ప్రొజెక్టరు 2) స్లైడ్ ప్రొజెక్టరు
3) ఫిల్మ్ ప్రొజెక్టరు 4) అపార దర్శక ప్రొజెక్టరు

20. కిందివాటిలో ఒకటి గ్రాఫిక్ ఉపకరణము
1) పోస్టర్ 2) డయోరియా
3) మాక్ అప్ 4) రికార్డింగ్

21. ఈ కింది వాటిలో ఏ బోధనోపకరణం విద్యార్థి దృష్టిని ఆకట్టుకోవడంలో ఎక్కువ ఫలవంతంగా ఉంటుంది.
1) చార్ట్ 2) చిత్రం
3) నిజవస్తువు 4) నమూనా

22. ఈ కిందివానిలో ఏ ప్రయోగశాల రిజిష్టరులో విద్యార్థి సంతకం తప్పనిసరి?
1) ఆర్డరు రిజిష్టరు 2) రిక్వయిర్‌మెంట్ రిజిష్టరు
3) స్టాక్ రిజిష్టరు 4) ఇష్యూ రిజిష్టరు

23. ఒక విద్యార్థి ప్రమాదవశాత్తు గాఢ ఆమ్లము తాగినట్లయితే అధిక నీటితో పాటు అతనికి ఇవ్వాల్సిన ద్రావణం?
1) నిమ్మరసం 2) మిల్క్ ఆఫ్ మెగ్నీషియా
3) సోడియం బైకార్బోనేట్ 4) సోడియం క్లోరైడ్

24. రెండు దండయస్కాంతాలు, ఇనుప రజను, సిల్క్ దారం ఉపయోగించి ఈ కింది భావనను ప్రదర్శించలేము
1) విద్యుదయస్కాంతం 2) దిగ్దర్శక ధర్మం
3) అయస్కాంత ధృవాల నియమం
4) అయస్కాంత బలరేఖలు

25. పాఠశాల తన విద్యా లక్ష్యాలు సాధించడానికి విద్యార్థి నిర్వహించే కార్యకలాపాల సమాహార రూపమే పాఠ్య ప్రణాళిక అని ఎవరు అన్నారు?
1) కన్నింగ్ హామ్ 2) సామ్యూల్
3) క్రో అండ్ క్రో 4) ఆల్బర్టి అండ్ ఆల్బర్టి

26. మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను భద్రపరిచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళిక సూత్రం?
1) సమైక్యతా సూత్రం 2) కలిపి ఉంచే సూత్రం
3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం

27. సైన్స్ పాఠంలోని ప్రదర్శన వస్తువులను మూల్యాంకనం చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి వారి నియమావళి ప్రకారం ఈ కింది అంశానికి ఎక్కువ మార్కులు ఇచ్చారు.
1) శాస్త్రీయ పద్ధతి 2) నవీన కల్పనా శక్తి
3) క్రుణత 4) సాంకేతిక నైపుణ్యం

28. సెకండరీ విద్యార్థుల కోసం కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ ప్రచురించే మాసపత్రిక?
1) యురేకా 2) శాస్త్ర కేరళం
3) శాస్త్రగతి 4) పరిషత్ వార్త

29. రసాయన సమీకరణాలు రాయడం, గణించడంలో విద్యార్థులకు గల ప్రత్యేక అడ్డంకులను కనుగొనటానికి ఈ కింది మూల్యాంకనాన్ని వాడతారు?
1) రూపన 2) సంకలన
3) సమస్య నిర్ధారణ 4) స్థాన నిర్దిష్టత

30. ఈ కిందివానిలో ఒకటి సరైన సమాధానాన్ని ఎంపిక చేసే రకం కాదు
1) తప్పు ఒప్పు సమాధాన ప్రశ్నలు
2) జతపరిచే ప్రశ్నలు 3) ఖాళీలను పూరించే ప్రశ్న
4) బహుళైచ్ఛిక ప్రశ్నలు

31. పరిపుచ్చ నిర్వహించే వారు కొన్ని ప్రశ్నలను అడిగి వాటి స్పందనలను స్వయంగా కింది ఏ ఎంక్వయిరీ ఫారమ్‌లో నింపుతారు
1) ప్రశ్నావళి 2) షెడ్యూల్
3) చెక్‌లిస్ట్ 4) ఏదీకాదు

32. ఖాళీలను పూరించే ప్రశ్నలకు రాసే సరైన విధానం?
1) బయోగ్యాస్---------శక్తి వనరు
2) ------------తరగని శక్తి వనరు
3) -----------గ్యాస్------శక్తి------
4) -------గ్యాస్ తరగని-------

2014లో అడిగిన ప్రశ్నలు

33. ఎల్లప్పుడూ ఒక నిజమైన ప్రవచనము శాస్త్రీయ భావనను న్యాయపర్చే పాత్ర పోషిస్తుంది
1) అవి విశ్వజనీనమైన నిత్య సత్యాలు
2) అవి లక్ష్యాత్మకతను కలిగి ఉండవు
3) వాటి హద్దు మీరకుండా స్థాపించిన సత్యాలకు లోబడి ఉంటాయి
4) కాలగమనంలో మార్పులు చెందవు

34. సూర్య చంద్ర క్యాలెండరును రూపొందించిన ఖగోళ శాస్త్రవేత్తలు ఏ దేశస్థులు
1) గ్రీసు 2) ఈజిప్టు
3) ఇంగ్లాండ్ 4) ఇండియా



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

35. 'జ్ఞానం మరింత జ్ఞాన సముపార్జన కోసం' అనే భావాన్ని సాధించడానికి ప్రధానంగా ఉపయోగపడే విలువ?
1) నైతిక 2) బౌద్ధిక
3) సాంస్కృతిక
4) వృత్తిపరమైన

36. 'విలువల వర్గీకరణ అంత సంతృప్తికరంగా లేదు' అని బ్లూమ్ విద్యాలక్ష్యాల వర్గీకరణను విమర్శించిన వారు?
1) సాకెట్ 2) జాక్సన్
3) ల్యూటన్ 4) ఆర్నెల్

37. 'కంపించే ప్రతి వస్తువు ధ్వనిని ఉత్పత్తి చేస్తుంది' అనే భావనాభ్యసనంలో అభివృద్ధి అయ్యే ముఖ్య స్పష్టీకరణ
1) సాధారణీకరించును
2) సరైన ప్రయోగ విధానం సూచించును
3) కారణాలు తెలుపును 4) ప్రాగుక్తీకరించును

38. విద్యార్థులు వివిధ రకాల దారాల మందాలను కనుగొనడానికి చేసే ప్రాజెక్టు?
1) అధ్యయన 2) అన్వేషణ
3) పరిశీలన 4) సృజనాత్మకత

39. రెండు వేర్వేరు పదార్థాలతో తయారు చేసిన రెండు ఏకరీతి కాఫీ కప్పుల్లో ఉష్ణ నిల్వ ధర్మాన్ని పోల్చే ప్రయోగం రకం?
1) ఉదాహరణ 2) ఉత్పాదన3) పరిమాణాత్మక ఫలితాలు కనుగొనడం 4) నిరూపణ

40. అనుకూల శాబ్దిక పునర్బలనం ఎంపిక చేయండి
1) తల ఊపడం 2) ముఖ కవళికలు మార్చడం
3) బహుమానం
4) మాటల ద్వారా ప్రశంసించడం

41. కిందివానిలో అధ్యయన పర్యటనల కన్నా మూర్త అనుభవాన్ని ఇచ్చేవి?
1) ప్రదర్శనలు 2) నాటకీకరణాలు
3) టీవీ కార్యక్రమాలు 4) నిశ్చల చిత్రాలు

సమాధానాలు

1) 3	10) 3	19) 1	28) 2	37) 1
2) 1	11) 4	20) 1	29) 3	38) 3
3) 2	12) 2	21) 3	30) 3	39) 4
4) 2	13) 1	22) 4	31) 3	40) 4
5) 3	14) 4	23) 2	32) 1	41) 2
6) 3	15) 3	24) 1	33) 3	
7) 1	16) 1	25) 4	34) 2	
8) 2	17) 2	26) 3	35) 2	
9) 2	18) 4	27) 1	36) 4	

నోటిఫికేషన్స్

వామ్నికామ్

పుణెలోని వైకుంఠ మెహతా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కో-ఆపరేటివ్ మేనేజ్‌మెంట్(వామ్నికామ్) పీజీ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

పీజీ డిప్లొమా కోర్సు - అగ్రి బిజినెస్ & మేనేజ్‌మెంట్

అర్హత: డిగ్రీ. క్యాట్/మ్యాట్/గ్జాట్/సీమ్యాట్/ఎటిఎంఎ ఉత్తీర్ణత. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 మార్చి 31
వెబ్‌సైట్: https://vamnicom.gov.in/content/post-graduatediplomamanagement

షిప్పింగ్ కార్పొరేషన్

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి అవివాహితుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

సీట్ల సంఖ్య: 40. **అర్హత:** బిఇ, బిటెక్(మెకానికల్)
వయోపరిమితి: 28 సంవత్సరాలు
ఎంపిక: ఆన్‌లైన్ రాత పరీక్ష
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 జనవరి 20
హార్డ్‌కాపీల సమర్పణకు చివరి తేదీ: 2018 జనవరి 23
రాత పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4
వెబ్‌సైట్: http://www.shipindia.com/careers/fleet-personnel.aspx

ఎన్‌పిటిఐ

నైవేలీలోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ)లో గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సు

అర్హత: బిఇ(మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ప్రొడక్షన్/కంట్రోల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్)
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 19
చిరునామా: The Director / Head of Institute National Power Training Institute, Southern Region, Block-14 Neyveli- 607 803, Tamilnadu.

సంక్రాంతి కానుకల పంపిణీకి అంతరాయం..!

(మొదటి పేజీ తరువాయి)

సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తుంటే సంబంధిత ఉన్నతాధికారులు సర్వర్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహించడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. సంక్రాంతి పండుగకు మరో పదిరోజులే గడువుంది. దీంతో ప్రజలు కానుకల కోసం ఎఫ్‌పీ షాపులకు వెళుతున్నారు. సర్వర్ సమస్య వల్ల ఈపోస్ యంత్రాలు పనిచేయకపోవడంతో నిరాశతో వెనుదిరగాల్సి వస్తోంది. సర్వర్ పనిచేస్తుందనే ఆశతో మరికొంత మంది ఎఫ్‌పీ షాపుల వద్దే వేచిచూస్తున్నారు. ఎంతసేపు ఎదురుచూసినా ఫలితం లేకపోవడంతో అధికారులు, డీలర్లపై తిట్లపురాణం అందుకుంటున్నారు. పనిచేయని యంత్రాలు ఎందుకు పెట్టుకున్నారంటూ డీలర్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో వారికి సమాధానం చెప్పలేక డీలర్లు అవస్థలు పడాల్సి వస్తోంది. రాష్ట్రస్థాయిలో సర్వర్ సామర్థ్యం పెంచకుండా కానుకలు పంపిణీ చేయడం కష్టమనే అభిప్రాయం డీలర్ల నుంచి వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే పండుగకు కానుకలు పంపిణీ చేయడం కష్టమేననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై జిల్లాస్థాయి పౌరసరఫరాల ఉన్నతాధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి.

పూర్తి స్థాయిలో సరుకులు సరఫరా చేయని వైనం

చంద్రన్న సంక్రాంతి కానుకల కిట్‌లో కేజీ గోధుమ పిండి, అర్ధ కేజీ బెల్లం, అర్ధకేజీ కంది బేడలు, అర్ధ కేజీ శనగబేడలు, 100 ఎంఎల్ నెయ్యి, అర్ధ లీటరు పామోలిన్ చొప్పున అందజేస్తారు. ఈ ఏడాది జిల్లావ్యాప్తంగా 11,95,485 కార్డుదారులకు సంబంధించి కానుకలు కేటాయించారు. జిల్లాకు 1216 టన్నుల గోధుమ పిండి, 597 టన్నులు చొప్పున శనగబేడలు, కంది బేడలు, బెల్లం, 11,95,485 ప్యాకెట్ల నెయ్యి, పామోలిన్ ప్యాకెట్లు కేటాయించారు. ఇప్పటి వరకు 97 శాతం సరుకులు జిల్లాకు సరఫరా అయ్యాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 1వ తేదీ నాటికి జిల్లాకు కేటాయించిన సరుకులు సరఫరా చేయాల్సి ఉంది. అయితే ఇప్పటికీ ఆ మేరకు సరుకులు సరఫరా చేయలేకపోయారు. అనంతపురం మండల పరిధిలో ఇప్పటివరకు కేవలం సగం ఎఫ్‌పీ షాపులకు మాత్రమే కానుకలు సరఫరా చేశారు. మిగతా వాటికి ఇప్పటికీ సరఫరా చేయకపోవడం గమనార్హం. ఇప్పటికైనా పాలకులు, జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి సర్వన్ సమస్య పరిష్కరించి సకాలంలో కానుకలు అందేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. మరి ఏమేరకు వారు చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

ఇలాగైతే కష్టమే: వెంకటరామిరెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎఫ్‌పీ షాపు డీలర్ల సంఘం

సీఎం చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేయాలని నిర్ణయించారు. అయితే కానుకలు పంపిణీ చేసే సమయంలో సర్వర్ సమస్య తలెత్తుతుందని తెలిసినా సంబంధిత ఉన్నతాధికారులు ముందస్తు చర్యలు తీసుకోకపోవడం దారుణం. సర్వర్ సామర్థ్యం పెంచకుండా సమస్య పరిష్కరించడం ఎవరి తరం కాదు. ప్రజలకు సకాలంలో కానుకలు అందించాలని డీలర్లు కష్టపడుతుంటే.. సర్వర్ సమస్యతో ఇబ్బందులు పడాల్సి వస్తోంది. సంబంధిత ఉన్నతాధికారుల వైఖరేతో ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా సర్వర్ సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి.

ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి

: గ్రంథాలయ శాఖ డైరెక్టర్ మదిరేపల్లి రవీంద్రారెడ్డి



రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న మదిరేపల్లి రవీంద్రారెడ్డి, అధికారులు

ఆకులేడు(శింగనమల), జనవరి 4 : ప్రజాసమస్యల పరిష్కారానికే జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ శాఖ డైరెక్టర్ మదిరేపల్లి రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను జన్మభూమిలో అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. మండలంలోని ఆకులేడు, లోలూరు గ్రామాల్లో గురువారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. రెండు గ్రామాల్లోనూ ప్రజలు రేషన్‌కార్డులు, పింఛన్లు తదితర సమస్యలపై అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు ఆయన వివరించారు. అనంతరం సంక్రాంతి కానుకలు, జాబ్‌కార్డులు, రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సుబ్బమ్మ, పద్మిని, ఎంపీటీసీ సునీత, వైస్ సర్పంచ్ రమాదేవి, తహసీల్దార్ నాగేంద్ర, ఎంపీడీఓ జయరాం, ఏపీఓ నందకిశోర్, డిప్యూటీ తహసీల్దార్ రామాంజనేయులు, ఏఎస్ఓ సాయిప్రసాద్, ఏపీఓ ఓబన్న, ఎంఈఓ సాంబశివారెడ్డి, జేఈలు శ్రీలత, ప్రసాద్, గంగాధర్, శ్రీనివాసులు, ఏపీఎం నీలామణి, హేమావతి, ఏఓ సత్యనారాయణ, ఏఈఓ శైలజ, డాక్టర్లు రమణానాయక్, వినోద్, ఆంజనేయులు నాయక్, క్రిష్ణవేణి, లక్ష్మీదేవి, జ్యోతి, పావని, శ్వేత, శివారెడ్డి, అనిల్, రహంతుల్లా, మసూల చంద్రమోహన్, నాగభూషణ, అనంత చౌదరి, మల్లికార్జున, మహేశ్వరరెడ్డి, నాగమణి, సుబ్రహ్మణ్యం, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట: మంత్రి కాలవ

రాయదుర్గంటౌన్, జనవరి 4: టీడీపీ పాలనలో మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు సమాచార పౌరసంబంధాలు, గ్రామీణగృహనిర్మాణ శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. పట్టణంలోని 10, 7వ వార్డుల్లో గురువారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం వార్డు కౌన్సిలర్ లావణ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. నిరుపేద మైనార్టీ కుటుంబాల పాలిట దుల్‌హన్ పథకం వరంగా మారిందన్నారు. పట్టణంలో సుమారు 300 కుటుంబాలకు ఈ పథకం కింద రూ.50 వేలు చొప్పున మంజూరు చేశామన్నారు. రూ.70 లక్షలతో షాదిఖానా నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే రూ. 40 కోట్లతో మైనార్టీ బాలికల కోసం ఆశ్రమ పాఠశాల నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. మైనార్టీల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తూ అత్యధిక నిధులు వెచ్చిస్తున్నారన్నారు. రాయదుర్గం ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. ప్రజాసంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ప్రభుత్వ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలన్నారు. మరో ఆరేళ్లలో రాయదుర్గం ప్రాంతం అద్భుతమైన ప్రదేశంగా మారనున్నదన్నారు. ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. సీఎం ఆశీస్సులతో ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. అనంతరం ప్రజలకు సంక్రాంతి కానుకలు, లబ్ధిదారులకు రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మెట్టు గోవిందరెడ్డి, వైస్ ఛైర్మన్ నల్లపూల వెంకటేశులు, మాజీ వైస్ ఛైర్మన్ కడ్డిపూడి మహబూబ్ బాషా, కౌన్సిలర్లు టంకశాల హనుమంతు, పొరాళ్లు పురుషోత్తమ్, పట్టణ అధ్యక్షుడు పసుపులేటి రాజు, మున్సిపల్ కమిషనర్ మోతీకృష్ణ, ట్రాన్స్‌కో ఏడీఈ బలసింహారావు, ఏఈ ప్రతాప్, నారాయణరెడ్డి, డాక్టర్ మన్సూర్ అలీఖాన్, బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి కాలవ శ్రీనివాసులు

2018 పోరాటాల ఏడాది

సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ

గుంతకల్లుటౌన్, జనవరి4: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల.. ప్రజా వ్యతిరేక విధానాలపై 2018 సంవత్సరమంతా పోరాటాలు సాగిస్తామని సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. సీపీఐ స్థానిక కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారన్నారు. జనవరి 25న రాష్ట్ర వ్యాప్తంగా మహాసభలు నిర్వహిస్తామన్నారు. ఏప్రిల్ 7, 8, 9 తేదీల్లో కడప వేదికగా రాష్ట్ర మహాసభలు ఘనంగా నిర్వహిస్తామన్నారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు భీమలింగప్ప, నియోజకవర్గ కార్యదర్శి గోవిందు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామకృష్ణ

‘ఛీ’ఏఎస్!

(మొదటి పేజీ తరువాయి)

ఇలాంటివి చాలానే ఉన్నాయి.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీఏఎస్ (బెస్ట్ అవైలబుల్ స్కీమ్) అమలులో. పేదలకు కార్పొరేట్ విద్య అందాలని ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశ పెడితే.. ఆ ఉన్నత లక్ష్యం నెరవేరట్లేదు. బీఏఎస్ కింద విద్యార్థులను చేర్చుకోవటానికి కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు ససేమిరా అంటున్నాయి. దీంతో చేసేదిలేక, అరకొర వసతులున్న ప్రైవేటు పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పిస్తున్నారు తల్లిదండ్రులు.

పేద విద్యార్థులకు కార్పొరేట్ స్కూళ్లలో చదివే అవకాశం కల్పిస్తూ.. ప్రభుత్వం బీఏఎస్‌ను ప్రవేశ పెట్టింది. పేరుపొందిన కార్పొరేట్ స్కూళ్ల యాజమాన్యాలు మాత్రం అందుకు అంగీకరించట్లేదు. దీంతో ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయి. అధికారులు, స్థానిక నాయకుల ఒత్తిళ్లతో చివరికి ప్రవేశాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినా.. వాటిని సింగిల్ డిజిట్‌కే పరిమితం చేస్తున్నాయి. మిగిలిన వందలాది ప్రవేశాలు అరకొర సౌకర్యాలున్న ప్రైవేటు స్కూళ్లకు కట్టబెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. పేరుపొందిన పాఠశాలల్లో సింగిల్ డిజిట్‌తో విద్యార్థులను చేర్చుకున్నప్పటికీ వివిధ రకాల చార్జీల పేరుతో ప్రభుత్వం చెల్లించే రుసుమునకు అదనంగా ముక్కుపిండి వసూలు చేస్తున్నారన్న విమర్శలున్నాయి. దీంతో కొంతమంది గత్యంతరం లేక వారు అడిగిన సొమ్ము చెల్లిస్తున్నారు. కట్టలేక పలువురు వెనుదిరుగుతున్నారు. అధికార యంత్రాంగం మాత్రం ఇలాంటి వాటిపై దృష్టి పెట్టడం లేదు. దీంతో చేతికి అందిన అవకాశాన్ని చేజేతులా వదులుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతోంది.

ఎవరికి లాభం?

బీఏఎస్ ద్వారా లాభం ఎవరికి అన్నది చర్చనీయాంశంగా మారింది. కార్పొరేట్ స్కూళ్లలో చదివే అవకాశం రావటంతో పేద విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సంబర పడుతున్నారు. కోరుకున్న పాఠశాలలో ప్రవేశం రాకపోవటంతో అది కాస్తా.. నీరుగారిపోతోంది. గత్యంతరం లేక, అయిష్టంగానే.. ప్రభుత్వం నుంచి అవకాశం వచ్చిందన్న ఆలోచనతో ప్రైవేటు స్కూల్లోనే చేరుతున్నారు. అక్కడ చేరిన కొద్ది రోజులకే విద్యార్థులు ఉండలేక వెనుదిరుగుతున్నారు. ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతోంది.

సీట్ల కేటాయింపుపై విమర్శలు..

బీఏఎస్ కింద సీట్ల కేటాయింపుపై విమర్శలు వినవస్తున్నాయి. జూన్ 12న విద్యాసంవత్సరం ప్రారంభమవుతుంది. కనీసం బీఏఎస్ ప్రవేశాల ప్రక్రియను జూన్ మొదట్లో ప్రారంభించి, నెలాఖరుకు పూర్తి చేయాలి. జూలై మొదటి నుంచైనా తరగతులకు హాజరయ్యేలా చూడాల్సిన అవసరం ఉంది. ఈ విషయంలో సంబంధిత అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలున్నాయి. ప్రభుత్వం నుంచి వచ్చిన ఉత్తర్వులను అమలు చేస్తూ.. చేతులు దులుపుకుంటున్నారు. దీంతో అర్హులైన విద్యార్థులకు తగిన న్యాయం చేకూరటం లేదు. జూన్ ఆఖరుకు ప్రక్రియ ముగిసేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

తలలు పట్టుకుంటున్న యంత్రాంగం

డిసెంబర్ ఆఖరు వారంలో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా 500 మంది విద్యార్థులను ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లలో చేర్పించేందుకు ప్రభుత్వం నుంచి ఆనుమతి వచ్చింది. 3, 5, 8 తరగతుల్లో చేర్చుకునే అవకాశం ఉంది. మూడు నెలల్లో విద్యా సంవత్సరం ముగుస్తుండటంతో ప్రస్తుతం 3, 5, 8 తరగతులు చదివే విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలా? 2, 4, 7 తరగతుల వారు చేసుకోవాలా.. అన్నది అర్థం కావట్లేదు. కార్యాలయానికి వస్తున్న దరఖాస్తులతో యంత్రాంగం తలలు పట్టుకుంటోంది. మరో మూడు నెలల్లో విద్యా సంవత్సరం ముగుస్తున్నప్పటికీ 3, 5, 8 తరగతుల వారినే చేర్చుకునే అవకాశం ఉంది. వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. డిసెంబర్ 30 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. జనవరి 5తో గడువు ముగియనుంది. తర్వాత లాటరీ ద్వారా జాబితా ప్రకటించనున్నారు.

బీఏఎస్ చాలా ప్రయోజనకరం: రోశన్న, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ

వసతి గృహాల్లో భోజన సౌకర్యం మాత్రమే ఉంటుంది. బీఏఎస్ ద్వారా చేరిన పాఠశాలల్లో భోజనం, విద్య రెండూ ఒకేచోట అందుతాయి. దీంతో పిల్లలను హాస్టళ్లలో చేర్చటానికి ఇష్టపడని తల్లిదండ్రులు కూడా.. బీఏఎస్ కింద చేర్పించడానికి ముందుకొస్తున్నారు. బీఏఎస్ చాలా ప్రయోజనకరం.

స్కూల్లో చేరినప్పట్నుంచే బిల్లులు: రుక్మానందయ్య, గిరిజన సంక్షేమ శాఖ సూపరింటెండెంట్

విద్యా సంవత్సరం ఆఖర్లో సీట్లు కేటాయించినా.. విద్యార్థులు స్కూల్లో చేరినప్పట్నుంచే బిల్లులు మంజూరు చేస్తాం. వీటిని వచ్చే ఏడాదికి కేటాయించే అవకాశం లేదు. ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా అమలు చేయాల్సిందే. ప్రస్తుతం కొంత ఇబ్బంది అయినా.. వచ్చే ఏడాది నుంచి సమస్య ఉండదు.

ఆరేళ్లుగా బీఏఎస్ సీట్ల కేటాయింపు వివరాలివీ..

సంవత్సరం	సీట్లు
2012-13	02
2013-14	54
2014-15	33
2015-16	29
2016-17	277
2017-18	500

స్వచ్ఛభారత్‌పై ర్యాలీ

విడపనకల్లు, జనవరి4: మండలంలోని మాళాపురం గ్రామంలో విద్యార్థులు, అధికారులు, ఉపాధ్యాయులు స్వచ్ఛభారత్‌పై ర్యాలీ నిర్వహించారు. స్థానిక బస్టాండ్ నుంచి ప్రాథమిక పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి బేతాళ్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలన్నారు. వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, అధికారులు

ఉరవకొండను సస్యశ్యామలం చేస్తాం

కూడేరు, జనవరి 4: కరువు కోరల్లో చిక్కుకున్న ఉరవకొండ నియోజకవర్గాన్ని హంద్రీనీవా నీటితో సస్యశ్యామలం చేస్తామని శాశన మండలి చీఫ్ విప్ పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. గురువారం కూడేరు మండలం ముద్దలాపురం, జల్లిపల్లి గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మహిళా సంఘాలకు రుణమాఫీ, వడ్డీలేని రుణాల గురించి మహిళలను అడిగి తెలుసుకున్నారు. తాము తీసుకున్న రుణాలకు వడ్డీలు కడుతూనే ఉన్నామని బ్యాంకర్లు మాత్రం ఎంత సొమ్ముకట్టినా వడ్డీకే సరిపోతోందని చెబుతున్నారని పేర్కొన్నారు. దీంతో సంబంధిత ఏపీఎంతో మహిళా సంఘాల సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ, బీమా, ఉపాధి హామీ, తాగునీరు తదితర వాటిపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హంద్రీనీవా కాలువ ద్వారా ముద్దలాపురం, ఇప్పేరు చెరువులకు నీరిచ్చే ఓట్లు అడుగుతామన్నారు. జిల్లాలో హంద్రీనీవా నీటితో 3లక్షల ఎకరాలు సాగులోకి వస్తే ఒక్క ఉరవకొండ నియోజకవర్గంలోనే 1.5లక్షల ఎకరాలు సాగులోకి వస్తుందన్నారు. కూడేరు మండలంతోపాటు ఉరవకొండ నియోజవర్గంలోని కొన్ని మండలాలకు పీఏబీఆర్ డ్యాం నుండి తాగునీరు సరఫరాకు రూ.56 కోట్లతో పైప్‌లైన్ నిర్మించామని, నీటిసమస్య రాకుండా చేశామన్నారు. ప్రస్తుతం హంద్రీనీవా కాలువ ద్వారా అరు మోటార్లతో నీరు పంపింగ్ జరుగుతోందని, కాలువ వెడల్పు పూర్తి అయిన వెంటనే 12మోటార్లతో నీటిని పంపింగ్ చేస్తామని తెలిపారు. జలవనరలు శాఖ చీఫ్ ఇంజనీర్ జలంధర్ మాట్లాడుతూ హంద్రీనీవా కాలువ నుండి ముద్దలాపురం, ఇప్పేరు చెరువులకు నీరు రావడానికి రూ.2కోట్ల నిధులు మంజూర య్యాయ నిమార్చి నెలాఖరుకు పనులు పూర్తిచేసి నీటిని అందిస్తామని చెప్పారు. ఆర్డీలో మలోల మాట్లాడుతూ.... చుక్కల భూములుపై రైతులకు పూర్తిస్థాయి హక్కు కల్పించి అమ్మకం, కొనుగోలు చేయడం వంటి విధానాన్ని ప్రభుత్వం త్వరలోనే తీసుకొస్తుందని ఆ దిశగానే రెవెన్యూ శాఖ పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో వారితోపాటు జల్లిపల్లి సర్పంచు మేకల నాగరాజు, ముద్దలాపురం సర్పంచు అక్కమ్మ, ఎంపీటీసీ ముత్యాలమ్మ, మండల స్పెషల్ ఆఫీసర్ కోదండరామ్మూర్తి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, జన్మభూమి కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

ఉరవకొండ: అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అం దించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ సుంకురత్నమ్మ పేర్కొన్నారు. మం డలంలోని మోపిడి గ్రామంలో నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని పింఛన్లు అందడం లేదని ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కొత్తరేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను ఎంపీపీ సుంకురత్నమ్మ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శివకుమార్, డిప్యూటీ తహసీల్దారు నాగరాజు, హౌసింగ్ ఏఈ శివారెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్, ఎంపీటీసీ భారతి, స్థానిక టీడీపీ నాయకులు గోవిందు, రాజగోపాల్, ఎర్రిస్వామి, వన్నూరుస్వామి, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రాకెట్లలో వైసీపీ, టీడీపీ నాయకుల మధ్య వాగ్వాదాం

మండలంలోని రాకెట్ల గ్రామంలో గురువారం నిర్వహించిన ఐదవ విడత జన్మభూమి కార్యక్రమంలో వైసీపీ, టీడీపీ నాయకుల మధ్య వాగాదం చోటు చేసుకుంది. పంచాయతీలో పారిశుధ్యం అధ్వానంగా తయారయిందని టీడీపీ నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పంచాయతీ నిధులు ఎక్కడ ఖర్చు చేస్తున్నారో తెలపాలని, వీధి లైట్లు కూడా వెలగడం లేదని టీడీపీ నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. హౌసింగ్ విషయంలో టీడీపీ, వైసీపీ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన తరువాతే సభను నిర్వహించాలని గ్రామస్థులు పట్టుబట్టారు. దీంతో కొంతసేపు గందరగోళం ఏర్పడింది. పోలీసులు గ్రామస్థులకు సర్దిచెప్పటంతో సభను యాథావిధిగా కొనసాగించారు. కార్యక్రమంలో తహసీల్దారు అనిల్ కుమార్, ప్రత్యేక అధికాంరి హిమశైల, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ జగ్గయ్య, సర్పంచు పెన్నయ్య, ఎంపీటీసీ సాలమ్మ, టీడీపీ నాయకులు సిసింద్రీ, నరసింహులు, రాము పాల్గొన్నారు.

విడపనకల్లు: మండలంలోని మాళాపురం, వీకొత్తకోట గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాన్ని ఎంపీపీ ప్రతాప్ నాయుడు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. మాళాపురంలో సీసీ రోడ్లు తాగునీరు, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఆ గ్రామస్థులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి.

ఎస్సీ అని అలుసా? : జడ్పీటీసీ తిప్పయ్య

ఐదవ విడత జన్మభూమి కార్యక్రమం ప్రారంభమై మూడు రోజులైనా రిజిస్టర్లలో తమ పేర్లను రాయడం లేదంటూ జడ్పీటీసీ సభ్యుడు తిప్పయ్య వీకొత్తకోట జన్మభూమి కార్యక్రమంలో ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం వేల్పుమడుగు గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో శాసనమండలి చీఫ్‌విప్ పయ్యావుల కేశవ్ స్వయంగా జడ్పీటీసీ పేరు రికార్డుల్లో రాయాలని అధికారులను ఆదేశించారని, అయినా వీకొత్తకోట జన్మభూమి కార్యక్రమంలో తన పేరు రాయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఎస్సీ సామాజికవర్గానికి చెందినవాడని అలుసా? లేక ప్రతిపక్షనాయకుడని చులకనా? లేదా నేను జడ్పీటీసీ కాదని మీరే నిర్ణయించుకున్నారా? అంటూ అధికారులను ప్రశ్నించారు. గత జన్మభూమిలో ఇచ్చిన అర్జీల్లో ఎన్నింటిని పరిష్కరించారు, ప్రస్తుతం ఇచ్చిన అర్జీలను పరిష్కరించి సమస్యలు తీరుస్తారా లేదా అంటూ ప్రశ్నించారు. వివిధ సమస్యలపై అధికారులను నిలదీశారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి బేతాల్, తహసీల్దారు శంకరయ్య, ఎంపీడీఓ షకిలాబేగం, టీడీపీ నాయకులు ఖాదర్‌బాషా, బీడీ చిన్నమారయ్య, భీమలింగప్ప, జనార్ధనపల్లి రామాంజినేయులు, రాజుస్వామి పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండలంలోని కమలపాడు, చిన్నహోతూరు గ్రామాల్లో గురువారం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. కమలపాడు గ్రామంలో పింఛన్లు, మరుగుదొడ్లు, రేషన్‌కార్డులు కోసం, అంగన్‌వాడీ భవనాన్ని నిర్మించాలని అధికారులకు అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా కమలపాడు గ్రామంలో ఈఓఆర్డీ మద్దిలేటి స్వామి, తహసీల్దారు ఆదిలింగయ్య, విద్యుత్ ఏఈ షఫీ మాట్లాడుతూ గ్రామానికి 52 నూతన పింఛన్లు మంజూరయ్యాయన్నారు. వైద్యుడు శ్రీకాంత్ బాబు వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. చిన్నహోతూరు గ్రామంలో సర్పంచు వెంకటలక్ష్మి అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అజయ్‌భాస్కర్, ఏపీఓ ప్రసాద్, ఏఓ మధుకర్, డిప్యూటీ తహసీల్దారు లక్ష్మీనారాయణరెడ్డి, వైద్యుడు వివేకానంద, వైద్య సిబ్బంది, టీడీపీ నాయకులు పెద్దన్న, లాలుస్వామి, దర్గన్న, ప్రసాద్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

బెళుగుప్ప: మండలంలోని తగ్గుపర్తి, ఎర్రగుడి గ్రామాల్లో సర్పంచ్‌లు వెంకటలక్ష్మి, అనితల అధ్యక్షతన గురువారం నిర్వహించిన జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో ప్రజలు సమస్యలపై అధికారులను నిలదీశారు. జడ్పీవైస్ ఛైర్మన్ సుభాషిణమ్మ, ఎంపీపీ తిరుపతమ్మ, ఎంపీటీసీ యశోదలు ముఖ్య అతిథులుగా పాల్గొన్న జన్మభూమిలో సమస్యలపై కొద్దిసేపు గందరగోళ పరిస్థితి నెలకొంది. ఎర్రగుడిలో ఉపాధి బిల్లులు అందలేదని, పింఛన్లు మంజూరు కాలేదని నిలదీశారు. భూస్వాములకే పింఛన్లు ఇస్తున్నారని తగ్గుపర్తి గ్రామస్థులు అధికారులు, నాయకులను నిలదీశారు. స్వచ్ఛభారత్ అంటున్నారు. గ్రామంలో ఎక్కడ చూసినా మురికినీరు ప్రవహిస్తోంది. చర్యలు తీసుకోవడం లేదని, ఒకసారి గ్రామంలోకి వచ్చి పరిసరాలను పరిశీలించాలన్నారు. అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందించి న్యాయం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని, నిబంధనల మేరకు అర్హులందరికి పింఛన్లు, బియ్యంకార్డులు అందిస్తామని ఉమా మహేశ్వరనాయుడు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మడల కన్వీనర్ ప్రసాద్, నాయకులు రాధాకృష్ణ, పెద్దతిప్పయ్య, రాజన్న, సుంకప్ప, లక్ష్మినారాయణ, సింగిల్‌విండో అధ్యక్షులు వెంకటనాయుడు, ఓబయ్య, ప్రతాప్, శివరామకృష్ణ, మంజు, రాఘవేంద్ర, అధికారులు ఎంపీడీఓ సుధామణి, తహసీల్దార్ వెంకటాచలపతి, ఏపీఓ గోపాల్, ఏపీఎం నాగేంద్రప్ప, ఆర్‌ఐ భాగ్యమ్మ, గ్రామకార్యదర్శి తిప్పేస్వామి, ప్రత్యేక అధికారి రాజన్న, హౌసింగ్ ఏఈ హరినాయక్ పాల్గొన్నారు.

జన్మభూమి సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తూ ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారు. గురువారం ఎర్రగుడి, తగ్గుపర్తి గ్రామాల్లో వైదాధికారులు రాజేంద్రప్రసాద్, పశువైద్యాధికారి దినకరణ్, ఎంపీహెచ్‌ఈవో గురుప్రసాద్, పీహెచ్‌ఎన్ పద్మావతి, సూపర్‌వైజర్లు వెంకటరమణ, శాంతకుమారి, ఏఎన్‌ఎంలు శారద, నారమ్మ, సరోజమ్మ, యశోదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కూడేరు మండల జన్మభూమి కార్యక్రమంలో శాశనమండలి చీఫ్‌విప్ పయ్యావుల కేశవ్


చంద్రన్న కానుకలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ సుంకురత్నమ్మ


మాట్లాడుతున్న ఎంపీపీ ప్రతాప్‌నాయుడు(విడపనకల్లు)


తగ్గుపర్తి జన్మభూమిలో పింఛన్ల సమస్యలపై నిలదీస్తున్న గ్రామస్థులు

మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు

బెళుగుప్ప, జనవరి 4 : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు సర్వశిక్షా అభియాన్ జిల్లా అధికారులు సీఎంఓ ఆనంద్‌బాబు, ఏసీఎంఓ కిష్టప్ప తెలిపారు. గురువారం మండలంలోని తగ్గుపర్తి ప్రాథమిక పాఠశాలను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి రికార్డులను తనిఖీచేసి ప్రధానోపాధ్యాయలు మురళిప్రసాద్‌తో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్ఎస్ఏ కింద రూ. 392కోట్లతో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రానున్న ఐదు సంవత్సరాల్లో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు, తాగునీరు, అదనపు గదులు, ఫర్నిచర్ సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్ విడుదల

వజ్రకరూరు, జనవరి4: స్థానిక ఎమ్మార్సీలో గురువారం ఎంఈఓ ఎర్రిస్వామి ఆధ్వర్యంలో స్టేట్ టీచర్స్ యూనియన్ క్యాలెండర్, డైరీని విడు దల చేశారు. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్న, జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పోరాటం చేస్తా మన్నారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు భాస్కర్, మండల అధ్యక్షుడు నాగేశ్, మండల ప్రధాన కార్యదర్శి రామగోవిందు, కౌన్సిల్ సభ్యుడు శివప్రసాద్‌నాయుడు, హెచ్‌ఎం నాగేంంద్రయ్య పాల్గొన్నారు.

కేశవ్‌కు ఘన స్వాగతం

కూడేరు, జనవరి 4: మండలంలో ముద్దలాపురం, జల్లిపల్లి గ్రామాల్లో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి గురువారం హాజరైన శాశనమండలి చీఫ్‌విప్ పయ్యావుల కేశవ్‌కు తెలుగుతమ్ముళ్లు ఘనస్వాగతం పలికారు. ముద్దలాపురం గ్రామంలో చీఫ్‌విప్ పయ్యావుల కేశవ్ జన్మభూమి స్థల ప్రాంగణం వద్దకు ఎద్దుల బండిపై వెళ్లారు. సమావేశంలో చీఫ్‌విప్‌ను గజమాలతో సత్కరించారు. రుణమాఫీ పత్రాలు, చంద్రంన్న కానుకలు, రైతురథం ట్రాక్టర్లను లబ్ధిదారులకు అందజేశారు. ముద్దలాపురం వద్ద 149 సర్వే నెంబర్‌లో దాదాపు నాలుగు ఎకరాల భూమి ఉందని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇళ్లస్థలాలు కేటాయించాలని ఏఐకెఎంఎస్‌ల జిల్లా కార్యదర్శి నాగరాజు, కోశాధికారి రాయుడు, చీఫ్‌విప్‌కు వినతిపత్రం అందజేశారు.

రెండు గ్రామాల్లో పప్పుశనగ పంట కోత ప్రయోగాలు

విడపనకల్లు, జనవరి4: మండలంలోని డొనేకల్లు, కడదలబెంచి గ్రామాల్లో పప్పుశనగ పంటకోత ప్రయోగాలను ఎస్ఓ కుళ్లాయిస్వామి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఓ మాట్లాడుతూ పప్పుశనగ పంట కోత ప్రయోగాలను కడదలబెంచి, డొనేకల్లు గ్రామాల్లో నలుగురు రైతుల పొలాల్లో నిర్వహించామన్నారు. కడదలబెంచి గ్రామంలో పప్పుశనగ పంటకోత ప్రయోగాలు నిర్వహించగా చిన్నపెన్నయ్య పొలంలో 770 గ్రాములు, వెంకటేశ్వర్లు పొలంలో 2.61 కేజీల దిగుబడి వచ్చిందన్నారు. డొనేకల్లు గ్రామంలో శ్రీరాములు పొలంలో 1.7 కేజీలు, శ్రీనివాసులు పొలంలో 2.1 కేజీల దిగుబడి వచ్చిందన్నారు. ఈ నివేదికలను జిల్లా అధికారులుకు పంపుతామన్నారు. ఎంపీహెచ్ఓ సురేఖ, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.


తుకాలు వేస్తున్న వ్యవసాయ అధికారులు

జిల్లాకు మరో 14,433 ఇళ్లు మంజూరు

- 11 మున్సిపాలిటీలకు పీఎంఏవై కింద కేటాయింపు

అనంతపురం సప్తగిరి సర్కిల్, జనవరి 4: ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం, ఎన్టీఆర్ గృహ అర్బన్, హౌస్ఫర్ ఆల్ స్కీంల కింద జిల్లాలోని మున్సిపాలిటీలకు 2017-19 సంవత్సరాలకు సంబంధించి అదనంగా 14,433 ఇళ్లు మంజూరయ్యాయి. గృ హనిర్మాణ శాఖ ఎండీ కాంతిలాల్దం డే గురువారం జీఓ నెంబర్ 1జారీ చే శారు. రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల్లోని మున్సిపాలిటీలకు 1,02,977ఇళ్లు మం జూరు చేశారు. ఇందులో జిల్లాకు 14, 433 ఇళ్ళు కేటాయించారు. అనంతపు రం నగరపాలక సంస్థకు 2వేలు, ధర్మవరం 2400, గుత్తి 1159, హిందూపురం 819, కళ్యాణదుర్గం 1557, మడకశిర 2116, పామిడి 545, పుట్టపర్తి 1507, తాడిపత్రి 1000, గుంతకల్లు 1330 ఇళ్లు అదనంగా కేటాయించారు. అయితే వీటి యూనిట్ ధర రూ.3.5లక్షలుగా నిర్ణయించారు. ఇందులో కేంద్రం సబ్సిడీ రూ.1.5లక్షలు, రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీ రూ.ఒక లక్ష, లబ్దిదారుడి వాటా రూ.25వేలు, బ్యాంకు రుణం రూ.75వేలుగా ఉంటుంది. ఇప్పటికే ఆయా మున్సిపాలిటీల్లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు, కొత్తగా దరఖాస్తు చేసుకునేవారికి ఇళ్లు కేటాయిస్తారు. ఆసక్తి, అర్హత కలిగిన లబ్ధిదారులు మున్సిపాలిటీ పరిధిలో స్థలం ఉండి, కొత్త ఇళ్లు నిర్మించుకోదలచిన వారు మున్సిపాలిటీ కా ర్యాలయాల్లో నేరుగా సంప్రదించాల్సి ఉంటుంది.

ఎస్కేయూలో ప్రాంగణ నియామకాలకు మంచి స్పందన

ఎస్కేయూ, జనవరి 4 : వర్సిటీలో ప్రాంగణ నియామకాలకు మంచి స్పందన లభించింది. ఫిజిక్స్ విభాగంలో రెడ్డీస్ ల్యాబ్ ఆధ్వర్యంలో గురువారం ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. రసాయనశాస్త్రం రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో పాటు 2017వ సంవత్సరంలో ఉత్తీర్ణత సాధించిన పీజీ విద్యార్థులు మొత్తం 90 మంది హాజరయ్యారు. రాతపరీక్షలో 30 మంది అర్హత సాధించారు. శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించి తుది ఫలితాలు ప్రకటిస్తారని వర్సిటీ ప్లేస్మెంట్ డైరెక్టర్ డాక్టర్ అనిత పేర్కొన్నారు.

సినిమా గైడ్

అనంతపురం

గంగ :	ఒక్కక్షణం
గౌరీ :	జుమాంజీ
గాయిత్రి :	2కంట్రీస్
గౌతమి :	ప్రాజెక్ట్ జెడ్
త్రివేణి :	టైగర్ జిందాహై
తరంగిణి :	ఒక్కక్షణం
తేజస్విణి :	జవాన్
శాంతి :	హలో
సుధ :	2కంట్రీస్
స్వప్న :	సర్వానిక్ రాయ్
ఎస్వీ సినీమ్యాక్స్ :	ఎంసీఏ
నీలిమా :	ఉన్నది ఒక్కటే జిందగీ

ఎంఎస్ఎంఈ పరిశ్రమల స్థాపనకు

ప్రభుత్వ ప్రోత్సాహం

- నియోజకవర్గాల వారీగా అవగాహన సదస్సులు
- నేడు ధర్మవరంలో పారిశ్రామిక ప్రోత్సాహక సభ

అనంతపురం సప్తగిరి సర్కిల్, జనవరి 4: నూతనంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) స్థాపించదలచుకున్నవారిని ప్రోత్సహించేలా నియోజకవర్గాల వారీగా సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల కేంద్రం (డీఐసీ) జనరల్ మేనేజర్ (జీఎం) సుదర్శన్బాబు తెలిపారు. ముఖ్యంగా పరిశ్రమల స్థాపన, స్వయం ఉపాధి అవకాశాలు, భూమి కేటాయింపు, అనుమతులు, వివిధ రకాల రాయితీల మంజూరు, ఈజ్ఆఫ్ డూయింగ్ బిజినెస్పై ఈ అవగాహన సదస్సుల్లో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను, ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించేందుకే సదస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సదస్సుకు జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్, లీడ్బ్యాంకు మేనేజర్, సిండికేట్బ్యాంకు సీనియర్ మేనేజర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైనాన్స్ మేనేజర్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్తో పాటు స్థానిక ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు భాగస్వాములవుతారన్నారు. ఇందులో భాగంగానే శుక్రవారం ధర్మవరంలో నియోజకవర్గ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే గుంతకల్లు నియోజకవర్గంలో పూర్తి చేశామన్నారు. ఈనెల8న శింగనమల, 9న పెనుకొండ, 12న మడకశిర, 18న పుట్టపర్తి, 20న హిందూపురంలో సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఆయా నియోజకవర్గాల ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మూడో రోజు మడకశిర నియోజకవర్గంలో నిరసనలు



మడకశిర మండలం చక్రం గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో మరుగుదొడ్ల బిల్లుల కోసం అధికారులతో వాగ్వాదం చేస్తున్న లబ్ధిదారులు

అనంతపురం, కలెక్టరేట్, జనవరి 4: జిల్లాలోని పలు ప్రాంతాల్లో మూడో రోజు గురువారం ఐదో విడత జన్మభూమి కార్యక్రమం కొనసాగింది. మడకశిర నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో స్థానికుల నుంచి నిరసనలు వ్యక్తమయ్యాయి. అమరాపురం మండలం బసంపల్లిలో ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వకుండా తమకు అన్యాయం చేశారంటూ అధికారులను రైతులు నిలదీశారు. మడకశిర మండలం చక్రం గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లులు ఇవ్వకుండా తిప్పుకుంటున్నారని లబ్ధిదారులు నిరసన తెలిపారు. కాగా..సమాచార, గ్రామీణ గృహనిర్మాణశాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు రాయదుర్గం పట్టణంలోని 7,10 వార్డుల్లో నిర్వహించిన జన్మభూమికి హాజరయ్యారు. గుమ్మఘట్ట మండలం గొల్లపల్లిలో జడ్పీ చైర్మన్ పూలనాగరాజుతో పాటు మంత్రి కాలవ పాల్గొన్నారు. శాసనసభ చీఫ్విప్ పల్లె రఘునాథరెడ్డి కొత్తచెరువు మండలం నాగిరెడ్డిపల్లి, ఇరగంపల్లి, శాసనమండలి చీఫ్విప్ పయ్యావుల కేశవ్ కూడేరు మండలం ముద్దలాపురం, జల్లిపల్లి జన్మభూమి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్చౌదరి, మేయర్ స్వరూప అనంతపురం నగరంలో, పెనుకొండ ఎమ్మెల్యే పార్థసారథి రొద్దం మండలం కోరిగిబత్తంపల్లి, ధర్మవరం ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ధర్మవరం పట్టణం, తాడిమర్రి మండలం మర్రిమేకలపల్లిలోనూ, కదిరి ఎమ్మెల్యే చాంద్బాషా గాండ్లపెంట మండలం వేపరాళ్ల, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి శెట్టూరు మండలం చెర్లోపల్లి, కళ్యాణదుర్గం మండలం దుద్దకుంట, గుంతకల్లు ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ గుంతకల్లు టౌన్, తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్రెడ్డి యాడికిలో, మడకశిర ఎమ్మెల్యే ఈరన్న అగళి మండలం నరసంబుడిలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఇప్పటివరకు కల్పించిన లబ్ధిపై ఆయా ప్రజాప్రతినిధులు ప్రజలకు వివరించారు. పలు సమస్యలపై స్థానికుల నుంచి అర్జీలు స్వీకరించారు. జన్మభూమి మూడో రోజు కూడా సాంకేతిక సమస్యలు వెంటాడాయి. దీంతో అర్జీల స్వీకరణ, ఇతర వివరాల కోసం రాత్రివరకు జిల్లా యంత్రాంగం నిరీక్షించాల్సి వచ్చింది.

రాష్ట్రస్థాయి సైన్స్ఫెయిర్లో అనంత విద్యార్థుల ప్రతిభ





సమీకృత వ్యవసాయం-ఆహారభద్రత ప్రాజెక్టు, బహుళార్థసాధక కత్తిరింపు యంత్ర నమూనాలు

అనంతపురం అర్బన్, జనవరి4: జవహర్లాల్ నెహ్రూ రాష్ట్రస్థాయి సైన్స్ఫెయిర్లో అనంత విద్యార్థులు ప్రతిభ చాటుకుంటున్నారు. నెల్లూరులో ఈనెల 3వ తేదీ నుంచి రాష్ట్రస్థాయి సైన్స్ఫెయిర్ జరుగుతోంది. జిల్లాలోని 12 పాఠశాలల నుంచి ప్రాజెక్టులు తీసుకెళ్లి అందులో ప్రదర్శిస్తున్నారు. జిల్లాకు చెందిన విద్యార్థుల ప్రాజెక్టులు కొన్ని అక్కడి మేధావులను ఆకట్టుకుంటున్నాయి. వాటిలో గుత్తి కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు అనిల్కుమార్, రమేష్కుమార్ ప్రదర్శించిన సమీకృత వ్యవసాయం-ఆహార భద్రత ప్రాజెక్టు ప్రధానమయింది. నీటికుంటల ఏర్పాటు, చేపలు, పశువుల పెంపకం, ఉద్యానపంటలతో ఆహారభద్రత గురించి వారు ప్రాజెక్టులు తయారు చేసి ప్రదర్శిస్తున్నారు. గుంతకల్లు మండలం కసాపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వెంకటరమణ, హేమంత్కుమార్ బహుళార్థ సాధక కత్తిరింపు యంత్రం ప్రాజెక్టు ప్రదర్శిస్తున్నారు. ఇది కూడా అక్కడ విశేష,గా ఆకట్టుకుంటోంది. కాగా.. పాలసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బయాలజీ సెంటర్కు చెందిన కే. మంజుల ఇక్కడ జరిగే ప్రదర్శనలో పాల్గొన్నారు. జీవశాస్త్ర తరగతి గదిలో ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ టెక్నాలజీ ప్రాజెక్టును ఆమె ప్రదర్శిస్తున్నారు. సీ, డీ గ్రేడు విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తి పెంచడానికి ఐసీటీని ఉపయోగించి ఇంటరాక్టివ్ పాఠ్యాంశాలు తయారు చేయడం, వాటిని ఆండ్రాయిడ్ యాప్ ద్వారా అందరికీ అందుబాటులోకి తీసుకురావడం, విద్యార్థుల్లో అభ్యసన సామగ్రి ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించే ప్రయత్నం ఆ ప్రాజెక్టులో చూపిస్తున్నారు. ఈ ప్రాజెక్టు కూడా మేధావులను ఆకట్టుకుంటోంది.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 6, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రకటనలు, బోధన రంగాల వారికి అనుకూలం. చిన్నారుల విషయంలో బాధ్యతను నిర్వర్తిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతములు, చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రయాణాల్లో అసౌకర్యం కలుగుతుంది. వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఉత్సాహం కలిగించే సమాచారం అందుతుంది. సంకల్పం ఫలిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది. విద్య, ప్రయాణాలు, కాంట్రాక్టు వ్యవహారాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రవాణా, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బహుమతులు అందుకుంటారు. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో ఆర్థికంగా లాభిస్తుంది. పెట్టుబడుల్లో నిదానం అవసరం. విలువైన వస్తువులు సేకరిస్తారు. అదనపు అదాయం కోసం చేసే ప్రయత్నాలుఫలిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): ఉద్యోగం, నూతన వ్యాపార విషయాల్లో ప్రోత్సాహకరం. ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. పట్టుదలతో పనిచేసి లక్ష్యాలు సాధిస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి. వ్యాపార వ్యవహారాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ రంగాల వారికి శుభప్రదం. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. దూరంలో ఉన్న ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. గృహ రుణాలు మంజూరవుతాయి. సహకార సంఘాలు, కాలనీ సమావేశాల్లో అసౌకర్యం కలుగుతుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. వేడుకలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో ఆశించిన ఫలితాలు రాకపోవచ్చు. ప్రముఖులతో సమావేశాలు సత్ఫలితాలనిస్తాయి. పెద్దల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తిచేస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో బంధుమిత్రుల సహకారం లభిస్తుంది. సంకల్పం ఫలిస్తుంది. ఆర్థికపరమైన సమావేశాలు, చర్చల్లో నిరాశ తప్పకపోవచ్చు. దూర ప్రయాణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. సంస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పాత వస్తువుల విక్రయంపై దృష్టి సారిస్తారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. పెట్టుబడులపై దృష్టి పెడతారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రత్యర్థులపై కన్నేయండి. బృంద కార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. న్యాయ పోరాటాల్లో విజయం దోబూచులాడే అవకాశం ఉంది. దూరంలో ఉన్న బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సహోద్యోగుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. వృత్తిపరమైన శిక్షణకు అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.బఠానీ

2. PEAS

3. मटर



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. hoscol ▶..............
2. mptele ▶..............
3. lyeolw ▶..............
4. inbraow ▶..............
5. lihodya ▶..............

పద్యం

మిరపగింజచూడ మీద నల్లగనుండు
కొరికిచూడ లోనజురుకు మనును
సజ్జనులగువారి సారమిట్లుండురా!
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : మిరపకాయ నల్లగా ఉన్నా కొరికితే ఎంత కారంగా ఉంటుందో సజ్జనుల ప్రభావం అలాగే ఉంటుంది. దుర్జనులను మార్చే శక్తి వారికి ఉంటుంది.



ఒరటిల్వీ ఎజేహ్లోంగ వానే... దక్షిణాఫ్రికాకు చెందిన ఈ బుడతడి వయసు ఐదేళ్లు. ఇతను ప్రపంచంలోనే అతి చిన్న క్లబ్ డీజేగా చరిత్ర సృష్టించాడు. ఏదో పేరుకు కాదు, అతని బుజ్జి చేతుల్లో డీజే చరిత్రలోని పలు రికార్డులు బద్దలవుతున్నాయి.

డీజే బుడతడు!

ఒరటిల్వీ(డీజేఆర్ఫ్‌జూనియర్)ప్రపంచంలోనే అతి చిన్న వయస్సు డీజేగా గుర్తింపు పొందాడు అతనికి చిన్నతనంలో అతని తండ్రి ఆడుకోవటానికి ఐపాడ్ మిని ఇచ్చాడు. అందులో ఉన్న డీజే యాప్‌లతో ఆడుకోవటం ప్రారంభించాడు. క్రమంక్రమంగా అతనికి డీజే నైపుణ్యాలు అలా చిన్నతనంలోనే అలవాటయ్యాయి. ఆ తరువాత క్లబ్‌ల్లో నేరుగా వేదికలపైనే డీజేను ప్రాక్టీసు చేయటం ప్రారంభించాడు. అలా మూడేళ్ల వయసులోనే పోటీల్లో పాల్గొని పలు బహుమతులు సాధించాడు. అతనికి ప్రేక్షకుల గుంపులు ముందు డీజే ప్రదర్శన చేయటం అంటే చాలా ఇష్టం. కేవలం డీజేగా మాత్రమే కాదు తనదైన స్టైల్స్‌తోనూ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాడు. జొహన్నెస్‌బర్గ్‌లోని ఓ బార్‌లో గంటసేపు డీజేగా ప్రదర్శన కొనసాగించి ప్రపంచంలోనే అతి చిన్న వయస్సు డీజేగా ఘనత సాధించాడు. ఇంతకు ముందు ఈ రికార్డు జపాన్ బాలుడు ఆరేళ్ల బాలుడు త్సుకి మొరిటా పేరు మీద ఉంది. ఒరటిల్వీ తండ్రి అతని గొప్పతనానికి మురిసిపోతున్నాడు.





సూక్తి

అద్దమే నా మంచి మిత్రుడు. ఎందుకంటే నేను ఏడ్చినప్పుడు అది తిరిగి నవ్వదు కనుక!!

- చార్లీ చాప్లిన్






చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



నోరు తిరుగుతోందా?

I Have got a date at a quarter to eight, i will see you at the gate, so don't be late.



పొడుపు కథ

దాస్తే పిడికిలిలో దాగుతుంది....
తీస్తే ఇల్లంతా జారుతుంది.

సామెత

అందరికీ శకునం చెప్పే బల్లి తాను పోయి కుడితిలో పడ్డట్టు!

అవునా?

నాలుకపై సుమారు 9వేల రుచి గ్రంథులుంటాయి.


జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్: 1. school 2. temple 3. yellow 4. rainbow 5. holiday పొడుపు కథ : చీపురు జనరల్ నాలెడ్జ్ : న్యూయార్క్ నీడను గుర్తించండి: 4

జనరల్ నాలెడ్జ్

ఐక్యరాజ్యసమితి ప్రధాన కేంద్ర ఎక్కడ ఉంది?

నీడను గుర్తించండి



టాటా జెమిని టీ ముత్యాల ముగ్గుల పోటీ

TATA TEA జెమిని · ఆంధ్రజ్యోతి · ABN

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో 80కి పైగా కేంద్రాల్లో పోటీలు

గుత్తి తేది : 06-01-2018 శనివారం సమయం : ఉ॥ 9.00 గం॥లకు
వేదిక : ఎం.ఎస్. జూనియర్ కళాశాల గ్రౌండ్, గాంధీ సర్కిల్ దగ్గర, గుత్తి
బుకింగ్ కొరకు : 9985477022, 8247852292, 9704547220
- : బహుమతులు అందించువారు : -
జి.వెంకటశివుడు యాదవ్, టి.డి.పి.రాష్ట్ర కార్యదర్శి
చైర్మన్ : శివ చారిటబుల్ ట్రస్ట్, గుత్తి

గుంతకల్లు తేది : 06-01-2018 శనివారం సమయం : ఉ॥ 9.00 గం॥లకు
వేదిక : శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం, మెయిన్ రోడ్డు, గుంతకల్లు
బుకింగ్ కొరకు : 9985411158, 9948370406
- : బహుమతులు అందించువారు : -
గోపా జగదీష్ — అధ్యక్షులు : అనంతపురం జిల్లా ఆర్యవైశ్య సంఘం, గుంతకల్లు
వంకదారు కమల — అధ్యక్షురాలు : అనంతపురం జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళా మండలి, గుంతకల్లు

అనంతపురం తేది : 07-01-2018 ఆదివారం సమయం : ఉ॥ 9.00 గం॥లకు
వేదిక : ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్
బుకింగ్ కొరకు : 9985410303, 9985410394
- : బహుమతులు అందించువారు : -
మదమంచి వెంకటేష్, శ్రీమతి మదమంచి స్వరూప
కాంట్రాక్టర్, అనంతపురము

ధర్మవరం తేది : 07-01-2018 ఆదివారం సమయం : ఉ॥ 9.00 గం॥లకు
వేదిక : ప్రభుత్వ హైస్కూల్ మైదానము, కాలేజీ సర్కిల్
బుకింగ్ కొరకు : 9985411163, 9441583833
- : బహుమతులు అందించువారు : -
గోనుగుంట్ల సూర్యనారాయణ, (సూరి)
శాసనసభ్యులు, ధర్మవరం

హిందూపురం తేది : 07-01-2018 ఆదివారం సమయం : ఉ॥ 9.00 గం॥లకు
వేదిక : యం.జి.యం. క్రీడా మైదానం
బుకింగ్ కొరకు : 9985411162, 9703618698, 9440286386
- : బహుమతులు అందించువారు : -
రావిళ్ళ లక్ష్మీనాగరాజు, మున్సిపల్ చైర్‌పర్సన్
హిందూపురం

ముఖ్య గమనిక :
- మహిళలు మాత్రమే పాల్గొనాలి.
- చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి.
- ముగ్గు, రంగులు ఎవరికి వారే తెచ్చుకోవాలి.
- ముగ్గు వేయడానికి గరిష్ఠ సమయం రెండు గంటలు మాత్రమే.

ప్రతి కేంద్రంలో

మొదటి బహుమతి	రూ. 5,000/-
రెండో బహుమతి	రూ. 3,000/-
మూడో బహుమతి	రూ. 2,000/-

బంపర్ బహుమతులు

రెండు తెలుగు రాష్ట్రాల్లో ఫైనల్ విజేతలకు

మొదటి బహుమతి	రూ. 30,000 x 2
రెండో బహుమతి	రూ.10,000 x 2
మూడో బహుమతి	రూ. 5,000 x 4

★ ప్రతి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన వారి నుంచి రాష్ట్రస్థాయి ఫైనలిస్టుల ఎంపిక
★ కర్ణాటక, తమిళనాడు విజేతలు ఆంధ్రప్రదేశ్‌లో జరిగే ఫైనల్స్‌లో పాల్గొనాలి.

TATA TEA GEMINI

14వ బెటాలియన్ సిబ్బంది దాతృత్వం

బైబిల్ మిషన్ సొసైటీలో వాటర్‌ప్లాంట్ ఏర్పాటు

అనంతపురం జిల్లాపరిషత్తు, జనవరి 4 : ఏపీఎస్పీ 14వ బెటాలియన్ 2007 బ్యాచ్ సిబ్బంది దాతృత్వం ప్రదర్శించారు. 10 సంవత్సరాల సర్వీస్ పూర్తయిన సందర్భంగా బ్యాచ్‌లోని 39 మంది సిబ్బంది బైబిల్ మిషనరీ సొసైటీ ఆశ్రమంలోని 75 మంది విద్యార్థులకు రూ.లక్ష వ్యయంతో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. గురువారం కమాండెంట్ జగదీష్‌కుమార్ ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం ఆశ్రమంలోని పిల్లలతో సహపంక్తి భోజనాలు చేశారు. సొసైటీ ఆధ్వర్యంలో కమాండెంట్‌ను ఘనంగా సత్కరించారు. విద్యార్థులకు దుస్తులు, స్వీట్లు పంపిణీ చేశారు.

సంక్షిప్తం

యోగా కోర్సులకు దరఖాస్తులు

అనంతపురం టౌన్, జనవరి 4 : జిల్లాలో ఇంటర్మీడియట్ పాసైన నిరుద్యోగుల నుంచి యోగా కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వివేకానంద యోగాకేంద్ర అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సాయి వివేకానంద అనుసంధాన విశ్వవిద్యాలయం బెంగుళూరు వారిచే వైఐసీ కోర్సు, తమిళనాడు విశ్వవిద్యాలయంచే 'పీజీ డిప్లొమా ఇన్ యోగా'కు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా యువజన దినోత్సవం సందర్భంగా ఈనెల 12న 2వ తరగతి నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, భగవద్గీత, యోగాసన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు సెల్ 9963028694 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

కార్పొరేటర్ ఆర్థిక సాయం

అనంతపురం కార్పొరేషన్, జనవరి 04 : రోడ్డు ప్రమాదంలో మరణించిన భాస్కర్ కుటుంబానికి గురువారం 41వ డివిజన్ కార్పొరేటర్ బంగారమ్మ కుటుంబీకులు అండగా నిలిచారు. స్థానిక జనశక్తి నగర్‌కు చెందిన భాస్కర్ బేల్దారి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం రాత్రి జరిగిన రోడ్డుప్రమాదంలో ఆయన మరణించాడు. విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ బంగారమ్మ కొడుకు వెంకటేషులు, కోడలు భవానీ మృతుడి భార్య లక్ష్మీదేవికి తమ వంతుకు రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా చంద్రన్న బీమా కింద తక్షణ సాయం కింద మరో రూ. 5 వేలు అందించారు.

రేపు త్యాగరాజ ఆరాధనోత్సవాలు

అనంతపురం టౌన్, జనవరి 4 : మొదటిరోడ్డు కాశీవిశ్వేశ్వర కోదండ రామాలయంలో శనివారం సాయంత్రం విజయవాణి సంగీత కళానిలయం ఆధ్వర్యంలో త్యాగరాజ ఆరాధన మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సంగీత నిలయం నిర్వాహకుడు మొదలి మురళీకృష్ణ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సాయంత్రం బెంగుళూరు సోదరీమణులచే కర్ణాటక శాస్త్రీయ సంగీ త కచేరీ నిర్వహిస్తామన్నారు. సంగీత కళా భిమానులు జయప్రదం చేయాలని కోరారు.

మందకృష్ణ మాదిగ అరెస్టు అక్రమం

అనంతపురం సెంట్రల్, జనవరి4 : మందకృష్ణ మాదిగను అక్రమ అరెస్టు చేయడం సరికాదని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ప్రకాష్ గురువారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ 24 సంవత్సరాలుగా పోరాటం చేయడం జరుగుతోందన్నారు. శాంతియుత ఉద్యమంలో మాదిగల హక్కుల సాధనకు పోరాటం చేస్తామన్నారు. అలాంటిది తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర కోసం తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు, తెలంగాణ సాధన కోసం కోదండరాములు నాయకత్వంలో తెలంగాణ ఆవిర్భావం కోసం కోట్లాది రూపాయల ఆస్తులను నష్టం చేశారన్నారు. అలాంటి వారిని వదిలి మందకృష్ణ అరెస్టు తగదన్నారు.





జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వైకుంఠం, మేయర్ స్వరూప, వైద్య సిబ్బందికి సామగ్రిని అందజేస్తున్న రీజనల్ డైరెక్టర్ వీణాకుమారి

జన్మభూమి వేదికగా ప్రత్యారోపణలు

- బోగస్ పింఛన్లపై మేయర్ విమర్శలు
- రాజకీయ దురుద్దేశంతోనే విమర్శలన్న కార్పొరేటర్
- టీడీపీతో అనంతలో ప్రగతి
- ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి

అనంతపురం కార్పొరేషన్, జనవరి 04 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి గ్రామసభల వేదికగా టీడీపీ ప్రజాప్రతినిధులే ఒకరిపై ఒకరు పరోక్షంగా ప్రత్యారోపణలకు దిగారు. ఇద్దరూ టీడీపీ ప్రజాప్రతినిధులే. ఒకరు మేయర్ స్వరూప, మరొకరు 43వ డివిజన్ కార్పొరేటర్ దుర్గేష్. ఒకరు బోగస్ పింఛన్లు అంటే... మరొకరు రాజకీయ దురుద్దేశంతోనే విమర్శలు అంటూ వాదనకు దిగారు. ఇందుకు జన్మభూమి సభను వేదికగా చేసుకున్నారు. నగరంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా మూడో రోజు గురువారం నగరంలోని 43వ డివిజన్‌లో జన్మభూమి మా ఊరు కార్యక్రమం జయప్రకాష్ నారాయణ పాఠశాలలో నిర్వహించారు. మేయర్ స్వరూప మాట్లాడుతూ డివిజన్‌లో కొందరు బోగస్ పింఛన్ మాటున స్వాహా చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై విచారణ చేయిస్తానన్నారు. గతంలో రెవెన్యూ విభాగంలో అక్రమాలు జరిగితే విచారణ చేయించి, చర్యలు తీసుకున్నామన్నారు. అదేవిధంగా బోగస్ పింఛన్లపై విచారణ చేస్తామంటూ పరోక్షంగా స్థానిక కార్పొరేటర్‌ను హెచ్చరించారు. నగరంలో 323 కిలోమీటర్ల పైపులైన్లు వేస్తున్నామన్నారు. అన్ని ప్రాంతాల్లో సీసీరోడ్లు, మురుగు కాలువలు, హైమాస్ట్ లైట్లు, ఉద్యానవనాలను ఆధునీకరించామన్నారు. అనంతరం అక్కడి నుంచి మేయర్ వెనుతిరిగారు. తర్వాత మైకు అందుకున్న స్థానిక కార్పొరేటర్ దుర్గేష్ మాట్లాడుతూ మేయర్ స్వరూప వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. తాను నాలుగుసార్లుగా కార్పొరేటర్‌గా గెలిచానన్నారు. ఇదంతా స్థానిక ప్రజల అభిమానంతోనేనన్నారు. అయితే బోగస్ పింఛన్లు అంటూ కొందరు విమర్శలు చేయడం చూస్తుంటే... ఇదంతా రాజకీయ దురుద్దేశంతోనేనన్నారు. పేదలకు పట్టాలు, ఇళ్ల ఇచ్చామన్నారు. ఇదిలా ఉండగా జన్మభూమి సభ మేయర్, కార్పొరేటర్ పరస్పర ఆరోపణలకు వేదికగా మారింది. అదేవిధంగా నగరంలోని 10, 27, 33, 16 డివిజన్లలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. 10, 34 డివిజన్లలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల చేత జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంతోనే అనంత నగర ప్రగతి సాధ్యమైందన్నారు. ఉద్యానవనాల్లో ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గత మూడున్నరేళ్లలో ఏ ప్రభుత్వమూ చేయనంతగా అనంత అర్బన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. దివ్యాంగుల కోరిక మేరకు కేక్ కట్ చేసి, వారికి తినిపించారు. ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఆర్డీ రవీంద్రబాబు, వడ్డెర్ల ఫెడరేషన్ చైర్మన్ దేవళ్ల మురళి, కమిషనర్ మూర్తి, టౌన్ బ్యాంకు అధ్యక్షుడు జేఎల్ మురళి, డిప్యూటీ మేయర్ గంపన్న, డిప్యూటీ కమిషనర్ సన్యాసిరావు, కార్పొరేటర్లు నసీమా, సరిపూటి రమణ, మల్లికార్జున, ఆదినారాయణ, విజయశ్రీ, హేమలత, లోక్‌నాథ్, బంగి సుదర్శన్, సరళ, నటేష్ చౌదరి, రాధాదేవి, లక్ష్మిరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు క్రిష్ణకుమార్, శివబాల, చంద్రశేఖరయ్య, మున్వర్, ఇతర టీడీపీ నాయకులు బుగ్గయ్య చౌదరి, తాజుద్దీన్, రాయల్ కొండయ్య, మధుసూదన్ గౌడ్, మారుతీకుమార్, నెట్టెం బాలకృష్ణ, మార్కెట్ ఖాజా, నాగభూషణం, శ్రీకాంత్, నాయక్‌నగర్ గోపాల్, స్వామిదాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సభలు జరిగే డివిజన్లు ఇవే...

జన్మభూమి-మాఊరు కార్యక్రమం శుక్రవారం 4వ రోజు ఐదు డివిజన్లలో జరగనుంది. 4వ డివిజన్‌కు సంబంధించి ఛత్రపతి శివాజీ స్కూల్స్, 20వ డివిజన్‌కు ప్రభుత్వాస్పత్రి వెనుక ఆంజనేయస్వామి దేవాలయం వద్ద, 28వ డివిజన్‌కు నవోదయ కాలనీ రహమత్ పాఠశాల, 35వ డివిజన్‌కు మంగలవారి కాలనీ ఝాన్సీలక్ష్మీబాయి పాఠశాల, 46వ డివిజన్‌కు 4వ రోడ్డులోని నేతాజీ పాఠశాలలో సభ జరగనుంది.

ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం

ఎస్కేయూ, జనవరి4 : విద్యార్థులను భాగస్వాములుగా చేసి ఆరోగ్య సమాజాన్ని తయారు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎస్కేయూ వీసీ ఆచార్య రాజగోపాల్ పేర్కొన్నారు. ఎస్కేయూలో గురువారం జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఓడీఎఫ్, స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా 300 మంది విద్యార్థులు వర్సిటీలోని పరిసరాలను శుభ్రం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వీసీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి దృఢసంకల్పంతో ముందుకు సాగుతున్నారన్నారు. ఈ సందర్భంగా వర్సిటీలోని 30 విభాగాల విద్యార్థులు తమ పరిసర ప్రాంతాలలో ఎండుగడ్డి, చెత్తా చెదారం తొలగించారు. సాయంత్రం ఆర్డీటీ అంధుల పాఠశాలలో ఎడ్యుకేషన్ విద్యార్థుల భాగస్వామ్యంతో వైస్‌చాన్సలర్ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ సుధాకర్‌బాబు, రెక్టార్ లజపతిరాయ్, ప్రిన్సిపాల్స్ రెడ్డి వెంకటరాజు, రాఘవేంద్రరావు, ఆచార్యులు వెంకటనాయుడు, లక్ష్మయ్య, రవీంద్ర, రవీంద్రారెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

జన్మభూమిలో వైద్యసేవలు పక్కాగా ఉండాలి

- రీజనల్ డైరెక్టర్ వీణాకుమారి

అనంతపురం వైద్యం, జనవరి 4: జిల్లాలో నిర్వహించే జన్మభూమి- మా ఊరు కార్యక్రమాల్లో వైద్య కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని వైద్య ఆరోగ్యశాఖ రీజనల్ డైరెక్టర్ వీణాకుమారి పేర్కొన్నారు. గురువారం స్థానిక డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో వైద్యకార్యక్రమాలకు కావాల్సిన సామగ్రిని ఆమె పంపిణీ చేసి మాట్లాడారు. వైద్య పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏఎన్‌ఎం కళాశాలలో...

ప్రభుత్వ వైద్యకళాశాలలోని ఏఎన్‌ఎం కళాశాలలో గురువారం జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ సుజాత ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో స్వచ్ఛ భారత్ నిర్వహించి పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. అనంతరం 50 మొక్కలను నాటి నీరు పోశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సులోచన, మేరి విజయకుమారి, కౌసర్, ప్రమీలాదేవి, ఈశ్వరయ్య, వార్డెన్ లక్ష్మీనర్సమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ముత్యాలమ్మ ఆలయ వార్షికోత్సవం

అనంతపురం టౌన్, జనవరి 4 : స్థానిక నాలుగో రోడ్డు రంగస్వామి నగర్‌లో వెలసిన నసనకోట ముత్యాలమ్మ ఆలయ 16వ వార్షికోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. వేపమండలు, పట్టువస్త్రాలతో అమ్మవారిని అలంకరించి, నిమ్మకాయల హారాలు సమర్పించారు. భక్తులు సామూహిక లలితాసహస్రనామ పారాయణం, అమ్మవారి కీర్తనలు ఆలపించారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ మూర్తిని ప్రత్యేకంగా అలంకరించిన రథంలో ఆశీనులు చేసి 4, 5వ రోడ్ల మీదుగా కన్యకలు జ్యోతులు పట్టుకుని ముందు సాగుతుండగా... బాణాసంచా పేలుళ్లు, ఉరుముల కళాకారుల విన్యాసాల నడుమ అమ్మవారి నగరోత్సవం కనులపండువగా సాగింది.



పూజలందుకుంటున్న ముత్యాలమ్మ

తాగునీటి సరఫరా విభాగం అధికారులపై కమిషనర్ ఆగ్రహం

అనంతపురం కార్పొరేషన్, జనవరి 4 : పనిచేయాలనుకున్నారా... లేదా...? ఒక పని ఎన్ని సార్లు చెప్పాలి..? ఇష్టం లేకుంటే వెళ్లిపోండి అంటూ కమిషనర్ మూర్తి నగరపాలక సంస్థ వాటర్ సప్లై విభాగం అధికారులపై ఆగ్రహం వ్యక్తం చే శారు. గురువారం కమిషనర్ మూర్తి డీఈ కిష్టప్ప, ట్యాప్ఇన్‌స్పెక్టర్లతో కలసి పీఏబీఆర్ డ్యాం, ముద్దలాపురం ఫిల్టరేషన్ ప్లాంట్‌ను ఆయన తనిఖీ చేశారు. డ్యాం వద్ద పైప్‌లైన్‌ను లీకులు ఉండటంతో పాటు, మోటార్ల మరమ్మతులపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. నగర ప్రజలు తాగునీటికి ఇబ్బందులు కలుగుతున్నా...సమస్యలను ఎన్ని రోజులు నాన్చుతారంటూ అసహనం వ్యక్తం చేశారు. తర్వాత ఆయన కార్యాలయానికి చేరుకుని డీఈ కిష్టప్ప, డ్రాఫ్ట్‌మ్యాన్ కృష్ణాజీరావు, ఈఈ రామ్మోహన్‌రెడ్డిపై మండిపడ్డారు. డ్యాం వద్ద కెపాసిటర్ల ఏర్పాటుకు టెండర్లు పిలిచినా వాటిని ఏర్పాటుచేయడంలో ఎందుకు జాప్యం అవుతోందంటూ వారిపై మండిపడ్డారు.

ఎన్నిసార్లు చెప్పాలని, ఒకసారి చెబితే అర్థం కాదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇష్టం లేకుంటే వెళ్లిపోవాలని, అంతేగానీ ఇలా సమస్యలను నాన్చితే సహించేది లేదంటూ కమిషనర్ మూర్తి నీటి సరఫరా విభాగం అధికారులపై మండిపడ్డారు. ఇప్పటికే పలుమార్లు నగర ప్రజలకు తాగునీటి సరఫరాకు ఆటంకం కలిగిందని, మరోసారి పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవంటూ ఆయన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య : ప్రిన్సిపాల్

ధర్మవరంఅర్బన్,జనవరి4: పదవ తరగతి ఉత్తీర్ణులైన తరువాత ప్రభుత్వ కళాశాలల్లోనే చేరాలని, నాణ్యమైన విద్యను అందిస్తామని 10వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతరెడ్డి సూచించారు. గురువారం బీఎస్సార్ బాలికల, కొత్తపేట బాలికల పాఠశాలల్లో పర్యటించి 10వ తరగతి ఉత్తీర్ణత తరువాత ప్రభుత్వ కళాశాలల్లోనే చేరాలని, నాణ్యమైన విద్యను అందించడంతో పాటు ప్రభుత్వం అందించే పథకాలన్నీ అందిస్తామన్నారు. మధ్యాహ్న సమయంలో ఉచిత భోజన సదుపాయం కల్పిస్తామన్నారు.


ఎమ్మెల్యేను సత్కరిస్తున్న టీడీపీ నాయకులు

ఫ్యాక్షన్‌ను రూపుమాపాం...

ధర్మవరం జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే గోనుగుంట్ల

ధర్మవరంఅర్బన్, జనవరి4: ధర్మవరంలో గతంలో ఫ్యాక్షన్‌తో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యేవారని, ప్రజలు ప్రశాంతంగా జీవించాలని ఫ్యాక్షన్, రౌడీయిజం పూర్తిగా నిర్మూలించామని ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ పేర్కొన్నారు. పట్టణంలో 11,12, 13, 14, 15 వార్డుల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని గురువారం అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ, ఐసీడీఎస్ పీడీ వెంకటేశం, మున్సిపల్, మార్కెట్ యార్‌చైర్మన్‌లు బీరేగోపాలక్రిష్ణ, కమతం కాటమయ్య, వైస్‌చైర్మన్ లడ్డుబాబులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేగోనుగుంట్ల మాట్లాడుతూ గతంలో ప్రభుత్వకార్యాలయాల చుట్టు పనుల కోసం కాళ్ల అరిగేలా తిరిగేవారని, అలాంటి సమస్య ఉండకూడదనే సీఎం చంద్రబాబునాయుడు జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించి అదికారులను మీ దగ్గరకే పిలిపించి సమస్యలను తక్షణమే పరిష్కరించడం జరుగుతుందన్నారు. అర్హులైన పేదలందరికి ఇళ్ల స్థలాలను అందించడం జరుగుతుందన్నారు. ప్యాదిండి నుంచి నాగలూరు వరకు ఫ్లోర్‌లైన్ రోడ్డు మంజూరైందన్నారు. ఇప్పటికే పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు, పింఛన్‌లు పంపిణీ చేశారు. అనంతరం గర్భిణీలకు పసుపు, కుంకుమ అందజేశారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ గుర్రంరవి, డిప్యూటీ డీఎంహెచ్ఓ యుగంధర్, కౌన్సిలర్‌లు అత్తర్ నజియా, అంబటిబద్రి, ఇనయ్‌తుల్లా, కోటం సుశీల, ఉడుములరాము, సాగునీటిసంఘం అధ్యక్షుడు శ్యామరావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చిప్పలమల్లికార్జున, టౌన్‌బ్యాంక్ అధ్యక్షుడు పరిశే సుధాకర్, డైరెక్టర్ గవ్వల నారాయణస్వామి, దుర్గమ్మగుడి అధ్యక్షుడు బుగ్గా నాగరాజు, నాయకులు అత్తర్‌జిలాన్, రంగం రామక్రిష్ణ, పురుషోత్తంగౌడ్, అత్తర్‌రహీం, మార్కెట్‌రహీం, తిప్పానాయుడు తదితరులు పాల్గొన్నారు.


సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గోనుగుంట్ల

అధైర్యపడకండి అండగా ఉంటా...

తాడిమర్రి,జనవరి4: 'మీరెవరు అధైర్యపడవద్దు, మీ గ్రామ సమీపంలోకి సీబీఆర్ నీరు వస్తోందని బాధపడాల్సిన పని కూడా లేదు, మీ గ్రామంలో ఇళ్లకు సంబంధించిన ముంపు పరిహారాన్ని త్వరలోనే ఇప్పిస్తా'నని ఎమ్మెల్యే గోనుగుంట్ల అన్నారు. మండలంలోని మర్రిమాకులపల్లి గ్రామంలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామస్థులు తమకు ముంపు పరిహారం ఇప్పించాలని, అదేవిధంగా చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లోకి మరింత నీరు చేరితే మా ఇళ్లు మునిగిపోతాయంటూ ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ గండికోట నుంచి చిత్రావతికి వస్తున్న నీటి వల్ల మీ గ్రామం ముంపుకు గురయ్యే పరిస్థితి వస్తే నీటి సరఫరాను నిలిపివేయిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఒక్కో ఇంటికి రూ.3.50 లక్షలు వెచ్చించి బాధితులకు పక్కాఇళ్లు నిర్మిస్తామన్నారు. ఇళ్లకు అవసరమైన భూములను ప్రభుత్వం నుంచి ఇప్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి వెంకటేశం, ఆర్డీఓ బాలానాయక్, ఎంపీడీఓ దివాకర్, డీటీ కరుణాకర్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : జడ్పీటీసీ సభ్యుడు

ధర్మవరంరూరల్, జనవరి4: గ్రామాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని జడ్పీటీసీ మేకల రామాంజనేయులు, ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం మండలపరిధిలోని దర్శినమల, వెంకటతిమ్మాపురం గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి హాజరయ్యారు. ముందుగా విద్యార్థులు ప్రార్ధనాగీతం, సాంస్కృతిక కార్యక్రమాలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలను వెలికితీసి వాటి పరిష్కారం కోసం జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా ఫించన్లు, రేషన్, తాగునీరు, సాగునీరు, విద్య, వైద్యం, అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతోందన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరు ఏమైన సమస్యలు ఉంటే జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఆర్జీల రూపంలో సమస్యలను తెలియజేయాలన్నారు. వెంకటాతిమ్మాపురం గ్రామంలో అధికారులు మరుగుదొడ్ల నిర్మాణాలపై ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో అధికారులు ప్రతి ఇంటికి తిరిగి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సాముహిక సీమాంతాలు నిర్వహించారు. ఐసిడిఎస్ ద్వారా పిల్లలకు, గర్భిణీలకు, కిషోరబాలికలకు మంచిపౌష్టికాహారం అందిస్తున్నామని ప్రాజెక్టు అసిస్టెంటు శ్రీదేవి తెలిపారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి విశ్వనాథ్, తహసీల్దార్ మహబూబ్‌భాషా, ఎంపీడీఓ వెంకటరాము, ఎంఈఓ నూర్‌అహ్మద్, వ్యవసాయాధికారి యల్లప్ప, ఏపీఎం శ్రీరాములు, ఐసీడీఎస్ ప్రాజెక్టు అసిస్టెంటు శ్రీదేవి, అధికారులు, నాయకులు, జన్మభూమి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యుడు మేకల రామాంజనేయులు

నీటి ట్యాంక్ వితరణ

ధర్మవరంఅర్బన్, జనవరి4: పట్టణంలోని 9వ వార్డులో గల త్రిలింగేశ్వర ఆలయానికి వంకదారి సుజాతమ్మ జ్ఞాపకార్థం భర్త రామచంద్రగుప్త యువర్స్‌పౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ట్యాంక్ వితరణ చేశారు. ఈ సందర్భంగా దాత రామచంద్ర మాట్లాడుతూ ఇప్పటికే నియోజకవర్గవ్యాప్తంగా పాఠశాలలు, దేవాలయాలకు మొత్తం 50 ట్యాంకుల వరకు ట్యాంకులను వితరణ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు బండ్లపల్లి రంగనాథం, సభ్యులు వైకే శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


ట్యాంక్‌ను ఇస్తున్న సభ్యులు

బీసీ సంఘం పట్టణ శాఖ

నూతన కమిటీ ఎంపిక


లోకేష్


ఏటూరి హరి

ధర్మవరంఅర్బన్, జనవరి4: బీసీ సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షుడు రమేశ్‌గౌడ్ ఆదేశాల మేరకు నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బెస్తశివ, రాముల ఆధ్వర్యంలో గురువారం పట్టణ కమిటీలను ఎంపిక చేశారు. ఆ సంఘం పట్టణ అధ్యక్షుడిగా సి.లోకేశ్, ప్రధానకార్యదర్శిగా ఏటూరి హరి, పట్టణ యువత అధ్యక్షుడిగా చింతామంజునాథ్, ప్రధానకార్యదర్శిగా కాసిగారి రాజులను ఏకగ్రీవంగా ఎంపికచేశారు.త్వరలో రూరల్ కమిటీలను కూడా ఎంపిక చేస్తామని నియోజకవర్గ అధ్యక్షుడు తెలిపారు. నూతనంగా ఎంపికైన వారు మాట్లాడుతూ బీసీల సమస్యలపై పోరాటాలు కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు చలపతి, క్రిష్ణయ్య, బడన్నపల్లి మురళి, ఓబుళేశ్, చెన్నరాయుడు, మున్ని, సాయి తదితరులు పాల్గొన్నారు.


చింతా మంజునాథ్


కాసిగారి రాజు

మారాల రిజర్వాయర్ నుంచి నీరు విడుదల చేయిస్తా : గోనుగుంట్ల

ముదిగుబ్బ,జనవరి4: రైతులను ఆదుకోవడానికి మారాల రిజర్వాయర్ నుంచి కాలువలు తవ్వి నీటిని విడుదల చేస్తామని ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ పేర్కొన్నారు. గురువారం ముదిగుబ్బ మండలంలోని జేకే.పల్లి, బత్తలపల్లి మండలంలోని డీ.చెర్లోపల్లి గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే గోనుగుంట్ల పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ పట్టిసీమను సంవత్సరంలోనే పూర్తి చేసి గోదావరి, కృష్ణా, శ్రీశైలం నుంచి హంద్రీనీవా ద్వారా చెరువులకు నీరిచ్చిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడికే దక్కుతుందన్నారు. గతంలో పక్కా గృహాలు నిర్మించుకుంటే రూ.50 వేలు మాత్రమే ఇచ్చేవారన్నారు. కానీ ప్రస్తుతం ఎలాంటి అవినీతి లేకుండా ఎన్టీఆర్ గృహకల్పన ద్వారా రూ.1.50 లక్షలు మంజూరు చేస్తున్నామన్నారు. అర్హులందరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. చంద్రన్నబీమా సహజమరణానికి రూ.2లక్షలు, ప్రమాద మరణానికి రూ.5 లక్షలు అందిస్తుందన్నారు. లోటు బడ్జెట్ ఉన్నా రైతు, డ్వాక్రా, చేనేత రుణాలు మాఫీ చేశామన్నారు. 24 గంటల విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఫిబ్రవరిలో రూ.4 వేలు డ్వాక్రా మహిళల ఖాతాల్లో జమ అవుతుందన్నారు. పత్యాపురం-డీ.చెర్లోపల్లి రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామన్నారు. అలాగే జేకే.పల్లిలో రూ.95 లక్షలతో సీసీ.రోడ్లు వేశామన్నారు. డీ.చెర్లోపల్లిలో హెల్త్ సబ్‌సెంటర్ నిర్మిస్తామ న్నారు. సమస్యల పరిష్కారానికే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. జేకే.పల్లి, డీ.చెర్లోపల్లిల్లో సామూహిక సీమంతాలు నిర్వహించారు, పిల్లలకు అన్నప్రాసన చేశారు. డీ.చెర్లోపల్లిలో చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్లు మాధవరెడ్డి, సురేశ్, ఎంపీడీఓలు మల్లికార్జున, ప్రభాకర్‌గౌడ్, ఏఓలు మల్లేశ్‌కుమార్, పెన్నయ్య, ఎంఈఓ సుధాకర్‌నాయక్, ఈఓఆర్‌డీ బోయేజ్‌బాబు, టీడీపీ నాయకులు దేవేంద్రరెడ్డి, నారాయణస్వామి, వీరనారప్ప, రమేశ్‌బాబు, అశ్వర్థరెడ్డి, లింగానాయుడు, కోట్ల రమణ, నాగిరెడ్డి, ఆర్వేటి గోపాలరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, జానీ, లింగుట్ల నారాయణస్వామి, జయరాములు, రామచంద్రారెడ్డి, ల్యాబ్ నారాయణస్వామి, వైవీఆర్.నారాయణస్వామి, సింగిల్ విండో సత్యనారాయణరెడ్డి, యర్రాయపల్లి సుబ్బరాయుడు, చల్లా బొజ్జి, సర్పంచ్‌లు సుజాత, చంద్రశేఖర్, రాగిపాటి వెంకటేశు, చల్లా రమేశ్, దరూరు ఓబులనాయుడు, కృష్ణమూర్తి, రామ్మూర్తి, పత్యాపురం పుల్లప్ప, సంగాల సూరి, అనగిరి బాబు, హెచ్‌ఎంలు జాక్టో పోతలయ్య, బాలాజి కుమార్, ఫకృద్దీన్, ప్రభాకర్‌నాయుడు, మహబూబ్‌పీరా, ఇమామ్‌సాబ్ పాల్గొన్నారు.



ముదిగుబ్బ, బత్తలపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ



భవనాల క్రమబద్ధీకరణకు గడువు పొడిగింపు

ధర్మవరంఅర్బన్, జనవరి4: పట్టణంలోని ఆయా వార్డుల ప్రజలు తమ భవనాల క్రమబద్ధీకరణను మార్చి 31 వరకు గడువును పొడిగించినట్లు మున్సిపల్ కమిషనర్ గుర్రం రవి, టీపీఎస్ కృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా లేఅవుట్ క్రమబద్ధీకరణ 2008లో దరఖాస్తు చేసుకున్నవారందరికి కూడా గడువు పొడిగింపు వర్తిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పంటకోత ప్రయోగాలు

తాడిమర్రి,జనవరి4: మండలంలోని కునుకుంట్ల గ్రామంలో రబీ వేరుశనగ పంటలో గురువారం పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. 5ఇంటు5 ప్రయోగం చేయగా 7.850 కిలోల దిగుబడి వచ్చినట్లు ఏఎస్ఓ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ హేమంత్, వీఆర్ఏ శివయ్య, రైతు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సంక్రాంతి కానుకల పంపిణీ

ధర్మవరంరూరల్, జనవరి4: మండల పరిధిలోని గొట్లూరు గ్రామంలో గురువారం స్టోర్ డీలర్ చెన్నప్ప రేషన్‌కార్డుదారులకు గురువారం చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి ఒక్కరు పండుగలు సంతోషంగా జరుపుకోవాలని ఈ పథకాలు ప్రవేశపెట్టాడని ఆయన తెలిపారు.

వృద్ధులకు అన్నదానం

ధర్మవరంరూరల్, జనవరి4: మండల పరిధిలోని గొట్లూరు అనాథ‌ఆశ్రమంలో గురువారం ధర్మవరం పట్టణంలోని నేసేపేటకు చెందిన చేనేత వ్యాపారి దాసరి మునెప్ప జ్ఞాపకార్థం కొరకు దాసరి కుటుంబసభ్యులు వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు దాసరిచెన్నమ్మ, దాసరి నాగరాజు, మురళిమోహన్, హరిబాబు, కామాక్షి, మహలక్ష్మీ, హేమలత, తదితరులు పాల్గొన్నారు. వీరికి ఆశ్రమ నిర్వహకులు ఎల్.పి చంద్ర కృతజ్ఞతలు తెలిపారు.

నీటి సౌకర్యం కల్పించండి

ధర్మవరంఅర్బన్,జనవరి4: మండలంలోని బడన్నపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముత్యాలప్ప, హెచ్ఎం రేవతమ్మ పేర్కొన్నారు. గురువారం పాఠశాలలో మైక్రో ప్లానింగ్ కార్యక్రమంలో భాగంగా గ్రామసభ, ఎస్ఎంసీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని, తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని, పరిష్కరించాలన్నారు. గోడ లేక పాఠశాలలోకి పశువులు, విషపురుగులు వస్తున్నాయన్నారు. దీనివల్ల చెట్లను కాపాడలేకపోతున్నామన్నారు. పాఠశాల ముందు భాగంలో ఉన్న గుంతలను పూడ్చాలని తీర్మానించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ కాంతమ్మ, సభ్యులు బయమ్మ, గంగాధర్, నరసింహులు, పుల్లయ్య, సుబ్రహ్మణ్యం, అంజినమ్మ, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలపై విద్యార్థుల ర్యాలీ

ధర్మవరంరూరల్, జనవరి4: మరుగుదొడ్ల నిర్మాణాలపై పట్టణంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు, అధ్యాపకులు గుట్టకిందపల్లి, తారకరామాపురంలో అవగాహన ర్యాలీ నిర్వహించి మానవహారం కార్యక్రమం చేశారు. గురువారం జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు పోతులయ్య నేతృత్వంలో విద్యార్థులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి మరుగుదొడ్ల వాడాకాన్ని పరిశీలించి, వాటి ఆవశ్యకత గురించి వివరించారు. బహిరంగ మలవిసర్జన చేయరాదన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సతీష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనను జయప్రదం చేయండి

ధర్మవరం,జనవరి4: నాడు శ్రీకృష్ణదేవరాయలు చెరువులు నిర్మిస్తే నేడు చంద్రబాబు నాయుడు ఆ చెరువులన్నింటినీ నింపి మరో కృష్ణదేవరాయలు అయ్యారని, అటువంటి అపర భగీరథుడు ఈనెల 11న ధర్మవరంలో జలహారతి కార్యక్రమం చేపడుతున్నారని, దీనిని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ పిలుపునిచ్చారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేకరులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఈనెల 11న సీఎం చంద్రబాబు ధర్మవరంలో జన్మభూమి-మాఊరు ముగింపు సభకు వస్తున్నారని, ఈసందర్భంగా ధర్మవరం చెరువులో జలహారతి, గంగపూజ నిర్వహిస్తారన్నారు. అందరికీ ఇళ్ల పథకం కింద మంజూరైన 8,836 అపార్టుమెంట్లకు ముఖ్యమంత్రి చేతులమీదుగా పొజిషన్ సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతోందన్నారు. వీటి నిర్మాణం కోసం రూ.600 కోట్లు విడుదలైందన్నారు. ఈ నిర్మాణాలు 9

▸▸ ఎమ్మెల్యే గోనుగుంట్ల



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోనుగుంట్ల

నెలల్లో పూర్తి చేసి లబ్దిదారులకు తాళాలు అందించడం జరుగుతుందన్నారు. వీటితో పాటు సొంత స్థల నిర్మాణాలు 2,400 ఇళ్లు మంజూరయ్యాయని, వీటికి కూడా సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుందన్నారు. ఇంకా ఎవరైనా అపార్టుమెంటు కావాలనుకుంటే రెండురోజుల్లో రూ.500 డీడీ కట్టి నమోదు చేసుకోవాలన్నారు. పట్టిసీమను ఏడాదిలోనే పూర్తి చేసి గోదావరిలోకి వృథాగా వెళ్తున్న 2600 టీఎంసీలను రాయలసీమకు తరలించడం జరుగుతోందన్నారు. హంద్రీనీవా కాలువను వెడల్పు చేయడానికి సీఎం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, ఇది పూర్తి అయితే 100 టీఎంసీలు జిల్లాకు అదనంగా తీసుకు రావడం జరుగుతుందన్నారు. గత కాంగ్రెస్ హయాంలో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేశారన్నారు. వచ్చే ఐదేళ్లలో రాయలసీమను సస్యశ్యామలం చేయడమే సీఎం ధ్యేయమన్నారు. పోలవరం కూడా పూర్తి చేస్తారని, ఈ ఏడాది ఆఖరిలోపు కుడి, ఎడమ కాలువలను గ్రావిటీ ద్వారా నీరు వదిలే అవకాశం కూడా ఉందన్నారు.

ఈ సమావేశంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ కాటమయ్య, పట్టణాధ్యక్షుడు చిప్పల మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి : ఎస్ఎఫ్ఐ

ధర్మవరంఅర్బన్, జనవరి4: హాస్టల్ విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ నాయకులు పట్టణంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు పట్టణంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా చేపట్టారు. గ్రామీణ ప్రాంతాల నుంచి చాలా మంది పేద విద్యార్థులు పట్టణాలకు వచ్చి హాస్టల్‌ల్లో ఉంటూ చదువుతున్నారన్నారు. అలాంటి విద్యార్థుల కోసం ప్రభుత్వం


సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

అనేక సదుపాయాలు కల్పిస్తున్నా వారికి చేరలేదన్నారు. 2011లో మెస్, కాస్మోటిక్స్ పెంచారని, ఆ తరువాత ఇంతవరకు తిరిగి పెంచలేదన్నారు. మెస్, కాస్మోటిక్స్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. అదే విధంగా విద్యార్థులకు హాస్టల్‌ల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ నారాయణమూర్తికి అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి నిరంజన్, ఉపాధ్యక్షుడు దాము, సహాయకార్యదర్శి వెంకటేశ్ నాయక్, నాయకులు దుర్గ, విజయ్, వినయ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గోనుగుంట్ల సమక్షంలో టీడీపీలో చేరిక

ధర్మవరం,జనవరి4: నియోజకవర్గంలోని తాడిమర్రి మండలం ఎం.అగ్రహారం గ్రామానికి చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో వీరందరికీ ఎమ్మెల్యే టీడీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామానికి చెందిన వన్నూరప్ప, చిన్ననారాయణ, నారాయణస్వామి, పెద్దనారాయణ స్వామి, దాసరి గోపాల్, నరసింహులు, వీరార్జునేయ, వెంకటప్ప, తిరుపాలు, సాంబశివుడు, నారాయణ, నాగశేషు, నారాయణప్పతో పాటు మరో ఏడుకుటుంబాలు టీడీపీలోకి చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీలోనే కార్యకర్తలకు సముచిత న్యాయం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు తెలుగుదేశం అభివృద్ధికి కృషి చేయాలన్నారు.


గోనుగుంట్ల సమక్షంలో టీడీపీలోకి చేరుతున్న వైసీపీ మద్దతుదారులు

కష్టపడి చదివితేనే మంచి మార్కులు

ధర్మవరంఅర్బన్,జనవరి4: కష్టపడి చదివితే మంచి మార్కులు సాధించవచ్చని రోటరీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ కుళ్లాయప్ప పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినిలకు పుస్తకాలను దాత గోరకాటి పెద్దారెడ్డి సహకారంతో గురువారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాగా చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. అదే విధంగా చదువు ఎంత ముఖ్యమో ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమన్నారు. ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీరాములు, క్లబ్ ప్రతినిధులు రత్నశేఖర్‌రెడ్డి, రాజశేఖర్, నాగేంద్ర, శివయ్య పాల్గొన్నారు.


పుస్తకాలు పంపిణీ చేస్తున్న క్లబ్ ప్రతినిధులు


వైద్యసేవలను సద్వినియోగం చేసుకోండి

ధర్మవరంఅర్బన్, జనవరి4: జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో అందిస్తే 26 రకాల వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ యుగంధర్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ప్రజలకు బీపీ, షుగర్, రక్తపరీక్షలు తదితర 26 రకాల వైద్యసేవలపై అవగాహన కల్పించి అనంతరం వైద్యసేవలను అందించారు. ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఉమామహేశ్వరి, దీప్తి, సులాహాన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమాచారం

ధర్మవరం: ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ అందుబాటులో ఉంటున్నారు. పట్టణంలోని 13వార్డులో జరిగే జన్మభూమి-మాఊరులో కార్యక్రమంలో పాల్గొంటారు.

సినిమా గైడ్



- **సిద్ధార్థ:** 2 కంట్రీస్
- **లక్ష్మినారాయణ:** జవాన్
- **లక్ష్మీచక్రవర్తి:** ఉన్నది ఒక్కటే జిందగీ
- **విజయలక్ష్మి:** జ్యూమంజి వెల్‌కమ్ టూ జంగిల్
- **వరలక్ష్మి:** ఒక్క క్షణం
- **రంగా సినీ సెంట్రల్:** ఎంసీఏ, రాజాది గ్రేట్, ప్రాజెక్టు, హలో


మార్కెట్‌లో కూరగాయల ధరలు

ధరలు	(కిలో/ రూ.ల్లో)		
పచ్చిమిర్చి	20	బంగాళదుంప	15
వంకాయ	15	ముల్లంగి	30
కాకర	30	క్యాబేజి	30
టమోట	05	చౌలేకాయలు	30
క్యారెట్	50	బీరకాయలు	20
బీన్స్	50	బీట్‌రూట్	40
ఎర్రగడ్డలు	40	బెండ	20

చికెన్ ధరలు

మటన్	340
చికెన్	160
నాటుకోడి	260
చేపలు	120
కోడిగుడ్లు (డజన్)	48

ఆర్టీసీ సమాచారం



ధర్మవరం-హైదరాబాద్
ఉదయం 11.30 గంటలకు, మధ్యాహ్నం 2.30, 3.30, రాత్రి 8.30, 9.30
ధర్మవరం-చెన్నై
రాత్రి 8 గంటలకు
ధర్మవరం-విజయవాడ
సాయంత్రం 4.30, 7.00 గంటలకు
ధర్మవరం-ఒంగోలు
మధ్యాహ్నం 3.30, సాయంత్రం 6.15 గంటలకు
ధర్మవరం-తిరుపతి

గొట్లూరును స్వచ్ఛగ్రామంగా తీర్చిదిద్దుదాం

ధర్మవరంరూరల్,జనవరి4: ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు నిర్మించుకొని వాటిని ఉపయోగించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి స్వచ్ఛగ్రామంగా నిర్మిద్దామని సర్పంచ్ శివయ్య పేర్కొన్నారు. గురువారం స్వచ్ఛభారత్-స్వచ్ఛ విద్యాలయంలో భాగంగా ఆదర్శ పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. పాఠశాలలో సమావేశమైన ఆయన మాట్లాడుతూ మరుగుదొడ్లు నిర్మించుకోని ఓడీఎఫ్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. అదే గ్రామంలో చెత్తా చెదారం ఎక్కడాపడితే అక్కడ వేయకూడదని ఉదయం వచ్చే ట్రైసైకిళ్లలలో మాత్రమే వేయాలన్నారు. పంచాయితీలో పంపిణీ చేసిన బుట్టల్లోనే చెత్తను వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం


దగ్ధమవుతున్న గడ్డివామి

గడ్డివామికి నిప్పు : రూ.70వేలు నష్టం

లేపాక్షి, జనవరి 4 : మండల పరిధిలోని కొండూరు గ్రామంలో గురువారం రాత్రి 8గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు గడ్డివామికి నిప్పంటించారు. కొండూరువాసి బాలచంద్రారెడ్డి దాదాపు 8లోడ్ల వేరుశనగ గడ్డిని ఊరిబయట వామిగా వేశాడు. అయితే గురువారం గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో పూర్తిగా కాలిపోయింది. దీంతో దాదాపు రూ.70 వేలు నష్టం వాటిల్లినట్లు బాధితుడు కన్నీరు మున్నీరుగా విలపించాడు.

పట్టుగూళ్ల ధరలు

కనిష్ఠం (సీబీ) రూ. 302.00, (బైవోల్టీన్) 311. 00, గరిష్ఠం(సీబీ) 485. 00, (బైవోల్టీన్) 650.00, సగటు (సీబీ) 447.00, (బైవోల్టీన్)548.00

సినిమా గైడ్

శ్రీనివాస - జవాన్, **విష్ణు -** ఎంసీఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి, **గురునాథ్-** హలో, **అమృత్ -** టైగర్ జిందా హై, **లక్ష్మి -** సప్తగిరి ఎల్ఎల్‌బీ, **బాలాజీ -** రాజా ది గ్రేట్

మార్కెట్‌లో కూరగాయల ధరలు

ధరలు		(కిలో/ రూ.ల్లో)	
టమోట	7	అనపకాయ	30
ఉల్లి	50	సీమవంకాయ	20
మిరప	60	నెమలికోసు	40
బీరకాయ	30	తొండకాయ	60
ఉర్లగడ్డ	20	బీట్‌రూట్	30
వంకాయ	20	క్యాబేజీ	20
బెండకాయ	40	తెల్లగడ్డలు	80
క్యారెట్	80	కాకరకాయ	40
బీన్స్	30	సొరకాయ	30
కోసు	40	గోర చిక్కుడు	40
మునగ	120	చిక్కుడు	40
ముల్లంగి	20	క్యాప్సికమ్	40
బటాణి	80		

జన్మభూమితోనే సర్వతోముఖాభివృద్ధి : చైర్‌పర్సన్

హిందూపురం టౌన్, జనవరి 4 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జన్మభూమి కార్యక్రమం ద్వారా సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి అన్నారు. గురువారం హిందూపురంలోని 3, 22, 30 వార్డుల్లో జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహకారంతో వచ్చే ఎన్నికల నాటికి అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందివ్వడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. కొత్త రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భాగ్యలక్ష్మి, వైస్‌చైర్మన్ రాము, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హస్నాబాద్‌లో నిరసన : ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి నాలుగు విడతలు జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించినా సమస్యలపై ఫిర్యాదు స్వీకరించి స్లిప్‌లు ఇస్తున్నారే తప్పా సమస్యలు పరిష్కరించలేదని వైసీపీ, కాంగ్రెస్ నాయకులు ఆసిఫ్, రహమత్ తదితరులు నిరసన తెలిపారు. ఎన్నికల వాగ్దానాలు ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. జన్మభూమి కార్యక్రమం వేదిక ముందు నిరసన తెలుపుతుండటంతో పోలీసులు వారిని సర్దిచెప్పి పంపివేశారు. అలాగే మండలంలోని మణేసముద్రంలో ఎంపీడీఓ శ్రీలక్ష్మి, ఎంబీరేపల్లిలో తహసీల్దార్ విశ్వనాథ్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుభద్రమ్మ, జెడ్పీటీసీ ఆదినారాయణ, మండల కన్వీనర్ అశ్వర్థనారాయణరెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. ప్రజా సంక్షేమ పథకాలపై వివరించారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ లక్ష్మి

పరిగి, జనవరి 4 : గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకే జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని చేపట్టినట్లు జెడ్పీటీసీ సూర్యనారాయణ, ఎంపీపీ సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం మండలంలోని పైడేటీ, విట్టాపల్లి గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. వారు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చేపట్టిన ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ప్రజలకు సంబంధించిన సమస్యలను అక్కడిక్కడ పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు అందించేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రన్న సంక్రాంతి కానుకలు లబ్ధిదారులకు అందజేశారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పైడేటిలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ చౌడప్ప, సర్పంచ్ తిప్పమ్మ, ఎంపీటీసీ శిల్ప, ఏఓ చైతన్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయమ్మ, చెరువు సంఘం నాయకులు నర్సప్ప, డా.శ్రీకాంతి, మాజీ జెడ్పీటీసీ నంజుండప్ప, అంజినప్ప, ఇతర అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా విట్టాపల్లిలో జరిగిన కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నాగరంగయ్య, ఎంపీడీఓ బాలమునయ్య, సర్పంచ్ గౌతమి, నాయకులు అంజినప్ప, ఏఈలు గోవిందరెడ్డి, వేణుగోపాల్, డా.ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.


పరిగి : చంద్రన్న కానుకలు అందజేస్తున్న నాయకులు

లేపాక్షి, జనవరి 4 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జన్మభూమి మాఊరు కార్యక్రమం బుధవారం మండల పరిధిలోని కోడిపల్లి పంచాయతీ గ్రామంలో నిర్వహించారు. ఎంపీపీ హనోక్ మాట్లాడుతూ ప్రతి ఇంటికీ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని అప్పుడే ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. అర్హులైన ప్రతిఒక్కరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తహసీల్దార్ ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇళ్లలోని చెత్తను ఎక్కడబడితే అక్కడ వేయరాదన్నారు. పంచాయతీ వారు నిర్దేశించిన స్థలాల్లో చెత్తను వేసి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వైద్యాధికారి శ్రీదేవి మాట్లాడుతూ గర్భిణులు పౌష్టికాహారం తీసుకుని సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలన్నారు. అప్పుడే కడుపులో ఉన్న శిశువు ఆరోగ్యంగా ఉంటుందన్నారు. భోజనానికి ముందు సబ్బుతో చేతులు కడుక్కోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం మరుగుదొడ్లపై విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సులోచన, ఎంఈఓ నాగరాజునాయక్, సర్పంచ్ నాగమ్మ, ఈఓ సురేంద్రనాయక్, అన్నిశాఖల ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు


నగదు లెక్కిస్తున్న అధికారులు

లేపాక్షి, జనవరి 4 : లేపాక్షి దుర్గా వీరభద్ర స్వామి ఆలయ హుండీని గురువారం దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ రామతులసీ, ప్రజాప్రతినిధుల సమక్షంలో హుండీ లెక్కింపును చేశారు. నవంబర్, డిసెంబర్ రెండు నెలలకు సంబంధించి రూ.2,12,885 వచ్చినట్లు ఆమె తెలిపారు. భక్తుల సంఖ్య అధికంగా ఉన్నందున ఆలయ హుండీ ఆదాయం కూడా పెరిగినట్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హనోక్, ఎంపీటీసీలు చలపతి, చిన్న ఓబన్న, నాగభూషణం, ఆలయ ఈఓ నాగేంద్ర ప్రసాద్ రావు, ప్రజలు పాల్గొన్నారు.

పురంలో ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలి

హిందూపురం అర్బన్, జనవరి4: ప్రైవేట్ కళాశాలలో అధిక ఫీజులు చెల్లించలేక విద్యార్థులు చదువు మానేసి కార్మికులుగా మారుతున్నా పట్టించుకోరా అని ఏఐఎస్‌ఎఫ్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. వ్యాపార వాణిజ్య కేంద్రంగా పేరున్న హిందూపురంలో ప్రభుత్వ కళాశాలలు లేకపోవడం శోచనీయమన్నారు. ప్రతి యేడాది దాదాపు 3 వేల మంది విద్యార్థులు పదవ తరగతి నుంచి బయటికొస్తున్నారన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు అధికంగా ఉన్నారని, వీరందరూ చదువుకోవాలని ఆసక్తి ఉన్నా ప్రభుత్వ కాళాశాలలు లేక పోవడంతో ప్రైవేట్ కళాశాలలను ఆశ్రయిస్తున్నారన్నారు. అధిక ఫీజులు చెల్లించ లేక మధ్యలోనే చదువులు ఆపేసి కార్మికులుగా మారుతున్నారని ఆవేద చెందారు. ప్రతి మండల కేంద్రాల్లో కూడా ఇంటర్ కళాశాలలు ఉన్నాయని హిందూపురం ప్రాంతంలో ఇంటర్, డిగ్రీ కళాశాలు ఏర్పాటు చేయకపోవడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కళాశాలలు ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని నాయకులు జిల్లా అధ్యక్షుడు మధు, డివిజన్ నాయకులు భార్గవ్, బెన్నీ, రాజు, నాగార్జున పాల్గొన్నారు. అనంతరంవారు డిప్యూటీ తహసీల్దార్ మైనుద్దీన్‌కు వినతిపత్రం అందించారు.

ఎరక్కపోయి ఇరుక్కుపోయారు

ముగ్గురు దొంగల అరెస్ట్


దొంగలను అరెస్ట్ చూపుతున్న ఎస్ఐ

హిందూపురం టౌన్, జనవరి 4 : మూతకుంట పారిశ్రామికవాడలో దొంగతనం చేయడానికి వెళ్లి పోలీసులకు చిక్కిన వైనం బుధవారం రాత్రి చోటుచేసుకుంది. రూరల్ ఎస్ఐ శేఖర్ తెలిపిన మేరకు గోళ్లాపురంకు చెందిన హరిజన సంజీవరాయప్ప, శివప్ప, శంకర్‌లు, పారిశ్రామికవాడ సమీపంలోని శ్రీపాల్ లైఫ్ సర్వీస్ పరిశ్రమవద్ద తాత్కాలికంగా నిర్మిస్తున్న షెడ్డుకున్న రేకులను ఇనుప సామాగ్రిని దొంగలించడానికి ప్రయత్నించారు. పోలీసులకు సమాచారం రావడంతో వారిని అదుపులోకితీసుకుని రిమాండుకు పంపినట్లు తెలిపారు.

ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన చేపట్టండి

హిందూపురం, జనవరి 4 : మున్సిపాలిటీలో అమలు చేయనున్న పీఎంఏవై, ఎన్టీఆర్ గృహ నిర్మాణం పథకం కింద నిర్మించే ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన చేపట్టాలని మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి సూచించారు. గురువారం మున్సిపల్ కార్యలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి, కమిషనర్ భాగ్యలక్ష్మితో టిడ్కో అధికారులు సమీక్ష నిర్వహించారు. రెండో విడత కింద పట్టణానికి మంజూరైన 2,750 ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు కేటాయించిన స్థలంలో ఎలా చేపట్టాలో చర్చించారు. అందరికి ఇళ్ల పథకం కింద వచ్చిన దరఖాస్తులతోపాటు మంజూరైనా ఇళ్ల నిర్మాణంపై సుదీర్ఘంగా చర్చించారు. కొడిపి వద్ద కేటాయించిన స్థలాన్ని జిల్లా హౌసింగ్ కోఆరిర్డీనేటర్ రవి, టిడ్కో డీఈలు రాజ్‌కూమార్, శ్రీరంగరావు పరిశీలించారు.


టిడ్కో అధికారులతో సమీక్షిస్తున్న చైర్‌పర్సన్

లబ్ధిదారులకు సంక్రాంతి కానుకల పంపిణీ

తలుపుల, జనవరి 4 : తలుపులలోని చౌక ధాన్యపు కేంద్రం-1లో గురువారం తలుపుల సర్పంచు డీఫీ ఫయాజ్ అహ్మద్ రేషన్‌కార్డు దారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీలర్ మహమ్మద్‌గౌస్, కొట్టే బాలకృష్ణ, ఎల్ఐసీ ఖాదర్‌వలి, ఈసూఫ్, రహిమాన్, ఎద్దుల సిద్దయ్య, కొట్టే కిశోర్ పాల్గొన్నారు.

వయో వృద్ధుడి మృతి

పరిగి, జనవరి 4 : పరిగి మండలంలోని ఆనందపాళ్యంకు చెందిన దాళప్ప అనే శతాధిక వృద్ధుడు గురువారం మృతి చెందాడు. ఆయనకు ఐదుగురు కుమారులు, కుమార్తె ఉన్నారు. మొత్తం కుటుంబంలో 85 మంది ఉన్నారు. దాళప్ప ఇన్ని ఏళ్లు వరకు జీవించడం గ్రామంలో అత్యధిక ఏళ్లు బతికిన వ్యక్తిగా చర్చించుకుంటున్నారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

హిందూపురంటౌన్, జనవరి 4 : క్రీడలతోనే మానసిక ఉల్లాసమని మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి అన్నారు. బసవతారకరామ మెమోరియల్ క్రికెట్ టోర్నీ ఎంజీఎం క్రీడా మైదానంలో జరుగుతోంది. ఐదో రోజు గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి, టీడీపీ నాయకులు నాగరాజు ఆటలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని తెలిపారు. అయితే పోటీల్లో పాల్గొనడమే గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా వారు 18వ తేదీన అందజేసే బహుమతులను, ట్రోఫీలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పీడీ లోక్‌నాథ్, పండిట్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో బ్రెయిలీ జయంతి

నంబులపూలకుంట, జనవరి 4 : మండలంలోని ఎన్‌రెడ్డివారిపల్లి గ్రామంలో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐఈఆర్‌టీ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి పాల్గొన్నారు.

సంక్షేమ గురుకులాలకు బాలయోగి గురుకులాలుగా నామకరణం

హిందూపురం అర్బన్, జనవరి4: సాంఘిక సంక్షేమ గురుకులాలను ఇక నుంచి బాలయోగి గురుకుల పాఠశాలలుగా నామకరణం చేయనున్నారు. వెనుకబడిన బడుగు, బలహీన పిల్లల కోసం ప్రభుత్వం సాంఘిక సంక్షేమ గురుకులాలను ప్రారంభించింది. అయితే వాటికి ఇక నుంచి బాలయోగిగా పేరు మార్చినట్లు ఈ మేరు జీఓ వచ్చిందని పురం బాలయోగి పాఠశాల ప్రిన్సిపల్ విజయభాస్కర్ తెలిపారు. ఈ విషయంపై విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

లేపాక్షి, జనవరి 4 : స్థానిక మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న రామ్మోహన్ గురువారం ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. మధ్యాహ్నం 2గంటల సమయంలో సూపర్‌వాస్మల్ సేవించినట్లు స్థానికులు తెలిపారు. వెంటనే సిబ్బంది స్పందించి 108 సాయంతో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలిపారు.

చదువుతోపాటు ఆరోగ్యమూ ముఖ్యమే



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ చినగోవిందు

హిందూపురం అర్బన్, జనవరి4: విద్యార్థులకు చదువుతోపాటు ఆరోగ్యమూ ముఖ్యమేనని వన్‌టౌన్ సీఐ చినగోవిందు పేర్కొన్నారు. గురువారం స్థానిక ముక్కడిపేటలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ విజయభాస్కర్ అధ్యక్షతన, రోటరీక్లబ్ వారి నేతృత్వంలో విద్యార్థులకు ఉచిత రక్త పరీక్షలు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు సంపూర్ణ విద్యను అభ్యసించేలా చర్యలు తీసుకుంటున్నారు. అయితే విద్యతోపాటు ఆరోగ్యమూ ముఖ్యమే అన్నారు. నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులని, ఇక్క చదువుకుంటున్నా వారిలో ఎంతో మంది దేశానికి దిశ నిర్దేశం చేయగల వారు ఉన్నారన్నారు. అందుకే ఆరోగ్యకర సమాజం కావాలంటే విద్యార్థులకు పౌష్టికాహారం అందిండమే కాదు, వారికి ఇలాంటి వైద్య పరీక్షలు చాలా అవసరమన్నారు. రోటరీక్లబ్ వారు చేపట్టడం అభినందనీయమన్నారు. అదేవిధంగా విద్యార్థులు చక్కగా చదివి దేవానికి ఉపయోగపడే వారిగా ఎదగాలన్నారు. చదువుకున్న విద్యాలయానికి, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తెచ్చి పెట్టాలన్నారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షుడు శివయ్య, కార్యదర్శి ఓబుళకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

కొడిగెనహళ్లిలో విద్యార్థుల స్వచ్ఛభారత్

పరిగి, జనవరి 4 : జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా కొడిగెనహళ్లిలో పంచాయతీ సిబ్బంది, ఎంఎంలింగణ్ణ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గురువారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత విద్యార్థులచేత ఓడీఎఫ్ ర్యాలీ నిర్వహించి అనంతరం స్థానిక ప్రాథమిక పాఠశాలలో పరిశుభ్రం చేశారు. పాఠశాలకు ముందున్న రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు తొలగించి చెత్తాచెదారం తొలగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిష్టప్ప, కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, ఎంఎం లింగణ్ణ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ఎన్ఎస్ఎస్ పీఓ తులసమ్మ, పంచాయతీ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా నీటి ట్యాంకర్లు

- ఏడాదిలో 10కిపైగా ప్రమాదాలు
- మద్యం మత్తులో డ్రైవర్లు
- కఠిన చర్యలు తీసుకోకపోతే అంతే
- నిర్లక్ష్యంలో పోలీస్, ఆర్టీఏ అధికారులు


మృతికి కారణమైన నీటి ట్యాంకర్

హిందూపురం టౌన్, జనవరి 4 : ప్రస్తుతం హిందూపురంలో ఎక్కడ ప్రమాదం జరిగినా అందుకు నీటి ట్యాంకర్లే కారణమవుతున్నాయి. నెల రోజుల వ్యవధిలోనే నాలుగు ప్రమాదాలు చోటుచేసుకోగా అందులో ఒకరు మృతి చెందగా నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. పట్టణంలో నీటి ట్యాంకర్లు అధికంగా ఉన్నాయి. సుమారు 300 దాకా ట్యాంకర్లుండగా నిత్యం ఏ వీధిలో చూసినా దర్శనమిస్తుంటాయి. అయితే ట్రాక్టర్లు నీటి ట్యాంకర్ల డ్రైవర్లకు అనుభవం లేకపోవడం, ఒక వేళ ఉన్నా వారికి డ్రైవింగ్ లైసెన్స్ ఉండదు. అంతేకాక పట్టణంలోని ట్రాక్టర్లు, నీటి ట్యాంకర్లకు 70శాతం వరకు ఇన్సూరెన్స్, రోడ్‌ట్యాక్స్ లేకుండా ఎఫ్‌సీకి వెళ్లని వాహనాలే అధికం. . దీనివల్ల ప్రమాదాలు జరగడానికి దోహదపడుతున్నాయి. ముఖ్యంగా ట్యాంకర్ల డ్రైవర్లు ఉదయం నుంచే మద్యం సేవించి డ్రైవింగ్ చేయడంతో ప్రమాదాలు మరింత పెరుగుతున్నాయి. పరిగి రోడ్డు, ముద్దిరెడ్డిపల్లి, మెయిన్‌బజార్, పెనుకొండ రోడ్డు తదితర ప్రాంతాల్లో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. పరిగి రోడ్డులోనే నెలలో నాలుగైదు ప్రమాదాలు జరిగాయంటే ఏ స్థాయిలో నీటి ట్యాంకర్లు డ్రైవర్లు ఎంత అప్రమత్తంగా డ్రైవింగ్ చేస్తున్నారో? తెలుస్తుంది. అయితే పట్టణంలో నీటి ట్యాంకర్లు యమకింకర్లుగా మారుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడంలో అలసత్వం వహిస్తున్నారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీంతోపాటు ట్రాక్టర్ల ఫిట్‌నెస్‌పై నిఘా ఉంచాల్సిన ఆర్టీఏ అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరించడంతో నీటి ట్యాంకర్లు తరచూ ప్రమాదాలకు కారణమవుతున్నాయని పట్టణవాసులు భావిస్తున్నారు. అయితే ఇటీవల కొన్ని ట్రాక్టర్లను ఆర్టీఏ అధికారులు సీజ్ చేసినా రాజకీయ ఒత్తిళ్ల కారణంతో వాటిని వదిలేసినట్లు తెలిసింది. కానీ నిండు ప్రాణాలు తీస్తున్న నీటి ట్యాంకర్లు యజమానులు, డ్రైవర్లపై కఠినంగా చర్యలు తీసుకోకపోతే మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు కోరుతున్నారు. తాజాగా బుధవారం పెనుకొండ రోడ్డులో ద్విచక్రవాహనం ఢీకొనడంతో ఒకరు చనిపోగా మరొకరికి గాయాలయ్యాయి. అదేవిధంగా పరిగి రోడ్డులో కూడా నీటి ట్యాంకర్ ఢీకొని వ్యక్తికి గాయాలయ్యాయి. ఇప్పటికైనా పోలీస్ అధికారులు, ఆర్టీఏ అధికారులు సమన్వయంతో డ్రైవింగ్ లైసెన్స్ లేని, ఇన్సూరెన్స్, రోడ్‌ట్యాక్స్‌లేని వాటిని సీజ్‌చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

హిందూపురాన్ని జిల్లా చేయాలంటూ
సంతకాల సేకరణ


సంతకం చేయిస్తున్న నాయకులు

హిందూపురం టౌన్, జనవరి 4 : హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా మార్పు చేయాలని యువ జేఏసీ, విద్యార్థి విభాగం నాయకులు కళాశాలలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా యువ జేఏసీ నాయకులు ఇందాద్, శివశంకర్‌లు మాట్లాడుతూ హిందూపురంలో రూ.2.5 లక్షలు జనాభా కలిగి ఉన్నారని అంతేకాక జిల్లా కేంద్రానికి అవసరమయ్యే మౌలిక సదుపాయాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. జిల్లా కేంద్రం చేస్తే పరిశ్రమలు వచ్చి మరింత ఉపాధి దొరుకుతుందన్నారు. అంతేకాక మంచి కళాశాలలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం హిందూపురంను జిల్లా కేంద్రం చేయాలని కోరారు. ఇప్పటికే జిల్లా శాఖలకు సంబంధించి కొన్ని ఇక్కడే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, కదిరీష్, లోకేష్, రామకృష్ణారెడ్డి, సంపత్, రవి, రాజు, బన్ని, చిరంజీవి, హర్ష పాల్గొన్నారు.

విపత్తులపై విద్యార్థులకు అవగాహన


అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక అధికారి

హిందూపురం అర్బన్, జనవరి4: విపత్తులు స్పందించనపుడు ప్రతి ఒక్కరూ మానవత్వంతో స్పందించాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, విపత్తు స్పందన సర్వీస్ శాఖ సభ్యులు పేర్కొన్నారు. ఆ శాఖ 3 రోజుల పాటు నిర్వహిస్తున్న అవగాహనా కార్యక్రమాల్లో భాగంగా గురువారం స్థానిక ఎన్ఎస్‌పీఆర్ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపల్ హేమలత అధ్యక్షతన విపత్తులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ విపత్తులు జరిగినపుడు ఏ విధంగా స్పందించాలి, ఏ విధంగా నివారణా చర్యలు చేపట్టాలి తదితర విషయాలు అవగాహన కల్పించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో యువత ముందుకు రావాలన్నారు. ఆరోగ్య వంతమైన సమాజం యువత చేతుల్లోనే ఉందన్నారు. విపత్తులు జరిగినపుడు వెంటనే స్పదించి అవసరమైన ప్రథమ చికిత్సలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ వైస్ ఛైర్మన్ శిర్రప్ప, రీజనల్ కో ఆర్డినేటర్ శంకర్‌రెడ్డి, డిగ్రీ యూత్ కళాశాల రెడ్‌క్రాస్ కోఆర్డినేటర్ నాగమణి తదితరులు ఉన్నారు.

హిందూపురం అర్బన్, జనవరి4: మండల పరిధిలోని బీరేపల్లిలో అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాదాలపై గురువారం రైతులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా అగ్నిమాపక అధికారి అశ్వర్థ, సిబ్బంది పంట పోలాల్లో అగ్నికి ఆహుతైనపుడు ఏవిధంగా స్పందించాలో చేసి చూపించారు. వేసవిలో పంటలు, చెట్లు, పసువుల మేత, గడ్డివాములు అగ్నికి ఆహుతి కాకుండా ఎలా జాగ్రత్తపడాలో వివరించారు. అదేవిధంగా వైర్ల కింద గడ్డి ఉంచరాదని, గడ్డిని చిన్న చిన్న కుప్పలుగా ఉంచుకోవాలన్నారు. ఎండు గడ్డి ఉన్న ప్రాంతంలో బీడి, సిగరెట్, అగ్గిపుల్లలు వేయరాదని సూచించారు. కార్యక్రమంలో సమర్థరాం పాల్గొన్నారు.

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న వ్యాపారులు

పరిగి, జనవరి 4 : అంధులకు విద్య నేర్చుకునేందుకు లిపిని కనిపెట్టిన లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను సేవా మందిరం అంధుల ఆశ్రమ పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్‌రెడ్డి మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ ఫ్రాన్స్ దేశంలో 1809 జనవరి 4న జన్మించారన్నారు. అతని తల్లిదండ్రులు మోనిక్‌బ్రెయిలీ, సైమన్ బ్రెయిలీలు. లూయిస్ బ్రెయిలీ చిన్నతనంలోనే ప్రమాద వశాత్తు రెండు కళ్లను కోల్పోయాడన్నారు. పట్టు వదలకుండా 17 సంవత్సరాల్లోనే చదివిన పాఠశాలలోనే ప్రొఫెసర్‌గా నియమించబడ్డాడన్నారు. అంధుల కోసం ప్రత్యేకంగా లిపిని కనిపెట్టాలన్న ఉద్దేశంతో కష్టపడి ఆరు చుక్కలతో బ్రెయిలీ లిపిని కనిపెట్టాడన్నారు. ఆరు చుక్కల బ్రెయిలీ లిపి ప్రస్తుతం ప్రపంచంలో అంధ విద్యార్థులకు చదువుకోవడానికి ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన యువ వ్యాపారస్తులు నూర్, సల్మాన్, ముజాహిద్, అజీజ్ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అప్పలాం, వెంకటేశ్వర్లు, కరీం, రాఘవయ్య, దాస్‌బాబు, సుబ్రహ్మణ్యం, దేవభూషణం, అపర్ణ, మేరి, తదితరులు పాల్గొన్నారు.

కదిరి

కదిరి - తలుపుల - తనకల్లు - నల్లచెరువు - నంబులపూలకుంట - గాండ్ల పెంట

జూనియర్ ఎన్టీఆర్ కేలెండర్ ఆవిష్కరణ

తలుపుల, జనవరి 4 : సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ ముఖచిత్రంతో ముద్రించిన 2018 నూతన కేలెండర్‌ను గురువారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ బీ వీరభార్గవరెడ్డి తలుపులలో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ యువకులే పార్టీకి వెన్నెముకలాంటి వారన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘ అధ్యక్షుడు జీ.చైతన్య, తలుపుల ఎన్‌బీకే అండ్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు పీ.అజుంతుల్లా, టైలర్ చాంద్‌బాష, టీడీపీ నాయకులు జయచంద్ర, ముబారక్, రమణయ్య, రఘునాథరెడ్డి, ఎద్దుల రాముడు, మహేశ్వర ఉన్నారు.

ఎమ్మెల్యే సమాచారం

ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా నియోజకవర్గ ప్రజలకు శుక్రవారం అందుబాటులో ఉంటారు.

సినిమా గైడ్

సంగం - హలో, **రాధిక** - ఎంసీఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి, **వేమల** - 2 కంట్రీస్, **మౌనిక** - ఆక్సిజన్

మార్కెట్‌లో కూరగాయల ధరలు

ధరలు	(కిలో/ రూ.ల్లో)		
టమోట	6	బీరకాయ	30
పచ్చిమిర్చి	22	బీన్స్	70
వంకాయ	20	కాకర	40
మునగ	40	చౌలేకాయలు	40
ఉల్లిపాయలు	50	కోసుగడ్డ	30
ఉర్లగడ్డ	22	బీట్‌రూట్	42
బెండ	30	క్యారెట్	65

సంక్షిప్తం

ఉలవ పంటకు స్ప్రింక్లర్ల ద్వారా నీటి సౌకర్యం



ఉలవ పంటకు ఏర్పాటు చేసిన స్ప్రింక్లర్లు

తనకల్లు, జనవరి 4 : మండల పరిధిలోని మండ్లిపల్లి వద్ద జాతీయ రహదారి 42ను ఆనుకుని ఓ రైతు ఉలవ పంటను సాగు చేశారు. సాధారణంగా ఉలవపంటను సాగు చేసిన తర్వాత రైతులు ఎలాంటి సస్యరక్షణ కార్యక్రమాలు కానీ, నీటి వసతి కానీ కల్పించారు. పూర్తిగా వర్షాధారం పైనే ఆధారపడి సాగు చేస్తారు. కానీ మండ్లిపల్లికి చెందిన మాధవరెడ్డి అనే రైతు తాను సాగు చేసిన ఉలవ పంటకు స్ప్రింక్లర్ల ద్వారా నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. ఈ విషయం చూసిన జాతీయ రహదారి వెంబడి వెళ్లే ప్రతిఒక్కరూ ఇదేమని ప్రశ్నిస్తున్నారు. ఉలవలో కూడా రెండు తడులు ఇస్తే అధిక దిగుబడి సాధించవచ్చని సదరు రైతు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

కదిరిరూరల్, జనవరి 4 : కదిరి మండలం కరావులకుంట సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓబుళదేవరచెరువు మండలం పుట్లవాండ్లపలికి చెందిన భాస్కర్‌రెడ్డికి తీవ్ర గాయాలు అయ్యాయి. భాస్కర్‌రెడ్డి పుట్లవాండ్లపల్లికి ద్విచక్ర వాహనంలో కదిరికి వచ్చి పనులు చూసుకుని స్వగ్రామానికి వెళ్తుండగా ఎదురుగా వచ్చిన బొలేరో వాహనం ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగింది. బాధితుడి తల, కాళ్లకు తీవ్ర గాయాలు కాగా, 108 వాహనంలో కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారని డాక్టర్లు సిఫార్సు చేశారు.

స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనకు సీఎం కృషి : ఎమ్మెల్యే

కదిరిఅర్బన్, జనవరి 4 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నట్లు కదిరి ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని 7వ వార్డులో జరిగిన ఐదో విడత జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. స్థానిక కౌన్సిలర్ కిన్నెర కళ్యాణ్‌కుమార్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాతూ తెలుగింటి ఆడపడుచులు ఆత్మగౌరవంతో జీవించాలనే ఉద్దేశంతో వంద శాతం బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలే లక్ష్యంగా టీడీపీ ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌లో మొదటి ప్రాధాన్యతలో ఈ అంశాన్ని తీసుకున్నారన్నారు. మహిళలు, పిల్లలు అంటువ్యాధులబారిన పడకుండా ప్రతి కుటుంబం మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి రూ. 15 వేల వరకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. మున్సిపాల్టీలో పరిశుభ్రత కోసం యాంత్రీకరణ విధానాన్ని అమలు చేసి, రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు ఆధునిక యంత్రాలను సమకూర్చుతుందన్నారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్నకానుకలు, పింఛన్‌లు, చంద్రన్న బీమా బాండ్‌లను అందజేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దేవానంద్, సీనియర్ నాయకులు ఎస్ఎండీ ఇస్మాయిల్, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, సీఎస్‌డీటీ కృష్ణమూర్తి, జన్మభూమి టీం లీడరు రహిమాన్, కౌన్సిలర్లు తాతాశ్రీనివాసులు, శివశంకర్‌నాయక్, జగన్, మైనుద్దీన్, నాయకులు కూనకపుల్లయ్య, ఆల్ఫాముస్తఫా, పీకే నాయుడు, జైనుల్లా, కిన్నెర గురురాజు, చిత్ర శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ సురయాబాను ఆధ్వర్యంలో పట్టణంలోని 9, 10 వార్డులలో జన్మభూమి - మాఊరు కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులకు పెన్షన్‌లు, చంద్రన్న కానుకలు, రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా బాండ్లు అందజేశారు. అనంతరం స్వచ్ఛతా పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ లక్ష్మీదేవమ్మ, టీపీఓ విజయభాస్కర్, జన్మభూమి కమిటీ సభ్యులు బాబ్‌జాన్, ఎస్ఎస్ఎస్ పీఓలు ప్రమీల, కవిత, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నల్లచెరువు మండలం పంతులచెరువు గ్రామంలో మండల స్థాయి అధికారులతో కలిసి స్వచ్ఛభారత్‌పై ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే చాంద్‌బాషా

నల్లచెరువు : మండలంలోని పంతులచెరువు గ్రామంలో జన్మభూమి - మాఊరు కార్యక్రమం సర్పంచు పార్వతమ్మ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కదిరి ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా హాజరై మాట్లాడారు. అనంతరం మండల స్థాయి అధికారులు గ్రామస్థులతో కలిసి స్వచ్ఛభారత్‌పై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దేవానంద్, జడ్పీటీసీ నాగరత్నమ్మ, టీడీపీ నాయకులు నాగభూషణం నాయుడు, మాజీ ఎంపీటీసీ లక్ష్మీపతి, మహబూబ్‌బాష, ఎంపీటీసీ శివారెడ్డి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

గాండ్లపెంట : మండలంలోని కటారుపల్లి గ్రామ పంచాయతీలో గురువారం జరిగిన జన్మభూమి - మాఊరు కార్యక్రమానికి ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి, వారి అభివృద్ధికి దోహద పడటమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీరాములు, తహసీల్దార్ శ్రీనివాసులు, స్పెషల్ ఆఫీసర్ వన్నూరుస్వామి, అగ్రికల్చర్ ఏఓ షాదాబ్, పశువైద్యాధికారి ప్రవీణ్‌కుమార్, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు డాక్టర్ మాలతి, ఈఓఆర్‌డీ ఆనందయ్య, ఏపీఓ హారన్‌రషీద్, ఎంఈఓ కృష్ణానాయక్, నాయకులు హరినాథ్‌రెడ్డి, ఫారుక్, హైదర్, అత్తార్ అల్లాబకాష్ తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు: మండలంలోని కోటపల్లి గ్రామంలో గురువారం అధికారులు జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని సర్పంచు కిష్టప్ప అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు వివిధ ప్రభుత్వ పథకాలను వివరించారు. నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులు, ఫించన్‌లు పంపిణీ చేశారు. ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను మండల ప్రత్యేక అధికారి కొండలరావు, గ్రామ సర్పంచు కిష్టప్ప, ఎంపీడీఓ రమేష్‌బాబు ప్రారంభించారు.

తలుపుల: మండలంలోని కుర్లి , గుండువారిపల్లి గ్రామ సచివాలయాల్లో గురువారం గ్రామ సర్పంచులు అరుణమ్మ, పుష్పావతిల అధ్యక్షతన అధికారులు జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. కుర్లిలో నిర్వహిస్తున్న జన్మభూమిని గ్రామస్థులు అడ్డుకున్నారు. డిప్యూటీ తహసీల్దార్ రామచంద్రప్ప జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం అందించి పరిష్కరిస్తామన్నారు. 9 గంటలకు ప్రారంభించాల్సిన జన్మభూమి కార్యక్రమం 12 గంటలకు ప్రారంభమైంది. ఈ గ్రామసభలకు రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు పర్వీన్‌బాను హాజరయ్యారు. సర్పంచు అరుణమ్మ అందించిన చీర, పసుపుకుంకుమలను గర్భిణులకు రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు అందించారు. ఉచిత పశువైద్య శిబిరం, ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మల్లేశ్వరరావు, ఎంపీడీఓ కే.పోలప్ప, డీటీ రామచంద్రప్ప, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు పుష్పావతి, ఉమామహేశ్వరి, మండల స్థాయి అధికారులు, గుండువారిపల్లి గ్రామ సభలో తహసీల్దార్ శివయ్య, మండల స్థాయి అధికారులు, నాయకులు కుర్లి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నంబులపూలకుంట, జనవరి 4 : మండలంలోని ధనియానిచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు గురువారం హెచ్‌ఎం వెంకటాచలం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కదిరి పట్టణానికి చెందిన నూర్‌మహమ్మద్ కందికుంట నారాయణమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యనభ్యసించి, బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరించాలనే ఉద్దేశంతో ఆయన స్టడీ మెటీరియల్స్‌ను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు రమణయ్య, ఆజాంబాష తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న ప్రధానోపాధ్యాయులు

ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో కేలెండర్ ఆవిష్కరణ



కేలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ

గాండ్లపెంట, జనవరి 4 : మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ కార్యాలయంలో గురువారం ఎంఈఓ కృష్ణానాయక్ చేతుల మీదుగా ఏపీటీఎఫ్-2018 నూతన కేలెండర్‌ను ఆవిష్కరించారు. ఏపీటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పట్ల ఏపీటీఎఫ్ ముందు ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి జోన్-2 కార్యదర్శి కే.ఆదిబయన్న, మండల అధ్యక్షుడు ఇమామ్‌ఖాసీం, జిల్లా కౌన్సిల్ సభ్యులు వీ.రమణారెడ్డి, ఏపీటీఎఫ్ మండల సభ్యులు రమేష్, రామమోహన్, సునీల్, బాబావలి, నరసింగనాయక్, వెంకటరమణ, అమర్‌నాథ్, రామప్రసాద్‌నాయక్, హనుమంత్‌రెడ్డి, శీనానాయక్, పీటీఎం మురాద్‌షావలి తదితరులు పాల్గొన్నారు.

విపత్తులపై విద్యార్థులకు అవగాహన

హిందూపురం అర్బన్, జనవరి4: విపత్తులు స్పందించనపుడు ప్రతి ఒక్కరూ మానవత్వంతో స్పందించాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, విపత్తు స్పందన సర్వీస్ శాఖ సభ్యులు పేర్కొన్నారు. ఆ శాఖ 3 రోజుల పాటు నిర్వహిస్తున్న అవగాహనా కార్యక్రమాల్లో భాగంగా గురువారం స్థానిక ఎన్ఎస్‌పీఆర్ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపల్ హేమలత అధ్యక్షతన విపత్తులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ విపత్తులు జరిగినపుడు ఏ విధంగా స్పందించాలి, ఏ విధంగా నివారణా చర్యలు చేపట్టాలి తదితర విషయాలు అవగాహన కల్పించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో యువత ముందుకు రావాలన్నారు. ఆరోగ్య వంతమైన సమాజం యువత చేతుల్లోనే ఉందన్నారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ శిర్రప్ప, రీజనల్ కో ఆర్డినేటర్ శంకర్‌రెడ్డి, డిగ్రీ యూత్ కళాశాల రెడ్‌క్రాస్ కోఆర్డినేటర్ నాగమణి తదితరులు ఉన్నారు.

హిందూపురం అర్బన్, జనవరి4: మండల పరిధిలోని బీరేపల్లిలో అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాదాలపై గురువారం రైతులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా అగ్నిమాపక అధికారి అశ్వర్థ, సిబ్బంది పంట పోలాల్లో అగ్నికి ఆహుతైనపుడు ఏవిధంగా స్పందించాలో చేసి చూపించారు.

పోలీసుల అదుపులో ముగ్గురు ఈవ్‌టీజర్లు

కదిరిటౌన్, జనవరి 4 : పట్టణంలో అమ్మాయిలను వేధిస్తున్న ముగ్గురు ఈవ్‌టీజర్లను అదుపులోకి తీసుకున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల వద్ద అమ్మాయిలను ఈవ్‌టీజర్‌లు వేధిస్తుండటంతో వారిపై నిఘా ఉంచి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. సీఐ గోరంట్ల మాధవ్ వారికి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. ఎవరైనా అమ్మాయిలను వేధించినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు చేపడతామని పోలీసులు తెలిపారు.

పేదరికం లేని సమాజ స్థాపనే ధ్యేయం : కందికుంట

తనకల్లు, జనవరి 4 : పేదరికం లేని సమాజ స్థాపనే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని కదిరి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని మారుమూల గ్రామమైన మలిరెడ్డిపల్లి గ్రామంలో అధికారులు జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని సర్పంచు శెనిగల పద్మావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనన్నారు. వ్యవసాయం లాభసాటి కాదని, వ్యవసాయాన్ని వదిలి వెళ్లిన ప్రతి ఒక్కరూ తిరిగి వ్యవసాయంలోకి వచ్చేలా తెలుగుదేశం ప్రభుత్వం చేసిందన్నారు. హంద్రీనీవా కాలువల ద్వారా ఈ ప్రాంతంలోని చెరువులన్నింటికీ నీటిని తెప్పించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయానికి నిరంతరంగా విద్యుత్‌ను సరఫరా చేసిన ఘనత టీడీపీదేనని అన్నారు. కాంగ్రెస్ పాలనీలో ఎన్ రఘువీరారెడ్డి వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు రైతులు విత్తనాలు, ఎరువుల కోసం క్యూలైన్‌లలో నిలబడేవారని, నేడు రైతులకు అలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. విద్యుత్‌లో లోఓల్టేజీ సమస్యల లేకుండా రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నట్లు వివరించారు. 24 వేల కోట్ల రూపాయలు రైతు రుణాలను మాఫీ చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల హక్కులను చెల్లించారన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి నారాలోకేష్ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుని ఇప్పటికే సిమెంట్ రోడ్ల నిర్మాణాలు చేపట్టినట్లు వివరించారు. గ్రామాలకు మహర్దశ పట్టించడానికి మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పించన్‌లు, బియ్యం కార్డులు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్ష నాయకుడు అభివృద్ధిని అడ్డుకోవడానికి చేయని ప్రయత్నం లేదన్నారు. మలిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో ప్రభుత్వ ఆసుపత్రి మంజూరుకు తన వంతు కృషి చేసి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామన్నారు. పంచాయతీలోని బాబేనాయక్‌తాండా, ఒడ్డుమరువపల్లి, కొత్తకురువపల్లి గ్రామాలకు రోడ్లు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఎంపీపీ భూక్యా లక్ష్మీ, నాయకులు బడారాజారెడ్డి, శంకర్‌నాయుడు, సరోజమ్మ, హరినాయక్, బ్రహ్మానందరెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కందికుంట వెంకటప్రసాద్

కదిరిరూరల్, జనవరి 4 : కదిరి రూరల్ మండలం పట్నం గ్రామంలో జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామసభకు సర్పంచ్ మహేష్‌బాబు అధ్యక్షత వహించారు. ఎంపీపీ పోగునూరి లలితమ్మ, తహసీల్దార్ పీవీ రమణ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఎవరికైనా అందకపోతే ఇక్కడ అర్జీలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం చంద్రన్న కానుక, రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా స్కాలర్‌షిప్‌లు, బాండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ భరత్‌కుమార్, ఎంపీడీఓ ఆదినారాయణ, ఎంఈఓ చెన్నకృష్ణ, వ్యవసాయాధికారి శ్రీహరినాయక్, ఐకేపీ శారదమ్మ వివిధశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం 2,600 మందికి చంద్రన్నబీమా ప్రీమియంను గ్రామ సర్పంచ్ మహేష్‌బాబు చెల్లించారు.


పట్నంలో గ్రామసభను నిర్వహిస్తున్న అధికారులు

సంక్షిప్తం

ఉత్తమ గ్రామ పంచాయతీల ఎంపిక

నంబులపూలకుంట, జనవరి 4 : మండలంలోని వంకమద్ది, మరికొమ్మదిన్నె గ్రామ పంచాయతీలు ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపికైనట్లు ఈఓఆర్ డీ కమలాబాయి పేర్కొన్నారు. పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు వంకమద్ది పంచాయతీకి రూ. లక్ష, మరికొమ్మదిన్నె పంచాయతీకి రూ.75 వేలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఉత్తమ పంచాయతీలుగా ఎంపిక కావడంపట్ల పంచాయతీ కార్యదర్శి ఉమారాణి, సర్పంచులు కుళ్ళాయమ్మ, నాగిరెడ్డిలను అధికారులు అభినందించారు. అనంతరం చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకట్రామిరెడ్డి, ఈఓఆర్‌డీ కమలాబాయి, కార్యదర్శి ఉమారాణి, ఏపీఓ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దన్నవారిపల్లిలో నేడు జన్మభూమి గ్రామసభ

తలుపుల, జనవరి 4 : మండలంలోని పెద్దన్నవారిపల్లిలో శుక్రవారం జరగబోవు ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాష హాజరు కానున్నట్లు తలుపుల సర్పంచు డీఫీ ఫయాజ్ అహ్మద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

జూదరుల అరెస్టు

తనకల్లు, జనవరి 4 : మండలంలోని కొక్కంటిక్రాస్ సమీపంలో జూదం ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.13,150 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు.

స్వచ్ఛభారత్‌పై ర్యాలీ


ర్యాలీలో విద్యార్థులు, అధికారులు

తలుపుల, జనవరి 4 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛభారత్‌పై గురువారం ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు, కుర్లి, గుండువారిపల్లి ఉన్నత పాఠశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు కాలేజీ నుంచి ప్లకార్డులు చేతపట్టుకుని నినాదాలు చేస్తూ మూడు రోడ్ల కూడలికి చేరుకున్నారు. అక్కడ ఓడీఎఫ్ ఇన్‌చార్జి రెడ్డిశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుని స్వచ్ఛభారత్, స్వచ్ఛ తలుపులగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలు పరిష్కరించండి



అధికారులను ప్రశ్నిస్తున్న రైతులు

నంబులపూలకుంట, జనవరి 4 : భూములకు సంబంధించిన 1బీ, పాసుపుస్తకాల విషయంలో రైతులకు సంబంధించి రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని వంకమద్ది, మరికొమ్మదిన్నె గ్రామస్థులు కోరుతున్నారు. మండలంలోని వంకమద్ది, మరికొమ్మదిన్నె గ్రామాల్లో గురువారం అధికారులు జన్మభూమి - మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు, రైతుల నుంచి వినతులు స్వీకరించారు. రైతులకు సబంధించిన రెవెన్యూ సమస్యలు పరిష్కారం కాలేదని రైతులు అధికారులకు ప్రశ్నించారు. గత మూడు సంవత్సరాలుగా ఇన్‌చార్జి వీఆర్‌ఓలు విధులు నిర్వహిస్తుండటంతో రెవెన్యూ సమస్యలు పరిష్కారం కాలేదని రైతులు అధికారులు తెలిపారు. వీఆర్‌ఓలను నియమించాలని ఉన్నతాధికారులకు నివేదికలు పంపుతామని అధికారులు రైతులకు తెలిపారు. అనంతరం అధికారులు పదో తరగతి విద్యార్థులకు చంద్రన్న బీమా పాలసీ కింద రూ. 1,200 చొప్పున 26 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. అదే విధంగా పసుపు - కుంకుమ కింద 15 మహిళా సంఘాలకు రూ. 19,07,817 పంపిణీ చేశారు. రేషన్‌కార్డులు, పాసుపుస్తకాలు, ఎన్టీఆర్ గృహాలు, పించన్‌లపై అర్జీలు స్వీకరించారు. గ్రామాల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచు పేటేటి కుళ్ళాయమ్మ, ఆదిరెడ్డి, ఎంపీటీసీ రమణమ్మ, డీటీ కృష్ణప్రసాద్, ఎంపీడీఓ వెంకట్రామిరెడ్డి, ఈఓఆర్‌డీ కమలాబాయి, ఏపీఎం ఈశ్వరమ్మ, ఏపీఓ రమణారెడ్డి, సూపరింటెండెంట్ రాజేంద్రప్రసాద్, పశువైద్యాధికారి బాలానాయక్, ఆర్‌ఐ మురళీనాయక్, ఏఈఓ వెంకటరమణారెడ్డి, ఎంపీఈఓ కీర్తన, వీఆర్‌ఓలు, కార్యదర్శి ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

27న గిరిజనుల ఆత్మగౌరవ సభ

కదిరిటౌన్, జనవరి 4 : గిరిజన విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 27 న నిర్వహించనున్న గిరిజనుల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలని జీవీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాంప్రసాద్‌నాయక్ తెలిపారు. అనంతపురంలో ఈ నెల 27న ఆర్ట్స్ కళాశాలలో జరిగే గిరిజనుల ఆత్మగౌరవ సభకు గిరిజనులు అందరూ పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. గిరిజనులకు గిరిజన సమస్యల పరిష్కారానికి బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్‌నాయక్, శివశంకర్ వరప్రసాద్‌నాయక్, విజయ్‌కుమార్‌నాయక్, సుదీర్‌నాయక్, రెడ్డినాయక్, మహేష్‌నాయక్, రవీనాయక్, రమేష్‌నాయక్ పాల్గొన్నారు.

ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి సారించిన డీఎస్పీ

కదిరిఅర్బన్, జనవరి 4 : పట్టణంలో ట్రాఫిక్ సమస్యపై డీఎస్పీ శ్రీలక్ష్మి ప్రత్యేక దృష్టి సారించారు. గురువారం సాయంత్రం పట్టణంలో అన్ని ప్రధాన కూడళ్ళలో ఆమె పోలీసు సిబ్బందితో కలిసి కలియతిరుగుతూ ట్రాఫిక్‌ను పరిశీలించారు. వేమారెడ్డి కూడలిలో సీఐ గోరంట్ల మాధవ్, ఎస్‌ఐ హేమంత్‌కుమార్‌లతో డీఎస్పీ మాట్లాడుతూ రహదారి నిబంధనలు పాటించని వాహన డ్రైవర్ల పైన చర్యలు తీసుకోవాలన్నారు. పంచసూత్రాలు అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణంలోని రాయలసీమ సర్కిల్, జీవిమాను సర్కిల్, ఇందిరాగాంధీ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, హిందూపురం క్రాస్, కోనేరుసర్కిల్ తదితర ప్రాంతాల్లో రహదారులలో నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.


సిబ్బందికి సూచనలిస్తున్న డీఎస్పీ శ్రీలక్ష్మి

చంద్రన్న బీమా సాయం పంపిణీ

తలుపుల, జనవరి 4 : తలుపులలోని దిగువపేటకు చెందిన నూర్జహాన్ (47) గురువారం మృతి చెందడంతో నామినీ అయిన మహబూబ్ పీరాకు తక్షణ సాయం కింద రూ. 5 వేలు సర్పంచు ఫయాజ్ అహ్మద్ అందించారు. మృతురాలు నూర్జహాన్ చంద్రన్న బీమా పథకంలో నమోదు కావడంతో చంద్రన్న బీమా వర్తిస్తుందని బీమా మిత్ర పీ.కళావతి తెలిపారు. ఈ కుటుంబానికి రూ. 2 లక్షలు ఆర్థిక సాయం వస్తుందన్నారు.

సంక్రాంతి కానుకల పంపిణీ

తలుపుల, జనవరి 4 : తలుపులలోని చౌకధాన్యపు కేంద్రం-1లో గురువారం తలుపుల సర్పంచు డీఫీ ఫయాజ్ అహ్మద్ రేషన్‌కార్డుదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీలర్ మహమ్మద్‌గౌస్, కొట్టే బాలకృష్ణ, ఎల్‌ఐసీ ఖాదర్‌వలి, ఈసూఫ్, రహిమాన్, ఎద్దుల సిద్దయ్య, కొట్టే కిశోర్ పాల్గొన్నారు.

పాఠశాలలో బ్రెయిలీ జయంతి

నంబులపూలకుంట, జనవరి 4 : మండలంలోని ఎన్‌రెడ్డివారిపల్లి గ్రామంలో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐఈఆర్‌టీ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి పాల్గొన్నారు. లూయిబ్రెయిలీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ బ్రెయిలీ లిపి ద్వారా అంధులు విద్యను సులభంగా అభ్యసించడానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్‌టీ కళావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం

ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై ప్రచారం

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 4: జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా రోజువారి కార్యక్రమ వివరాలను వార్డు సభ్యులకు తెలియచెప్పాలన్న లక్ష్యంతో 7వ వార్డు కౌన్సిలర్ సువర్ణమ్మ వార్డులోని అయ్యప్పస్వామి దేవాలయం వద్ద ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటుచేసి మూడు రోజులుగా విధిగా జన్మభూమి లక్ష్యాలను ప్రజలకు తెలియజేస్తున్నారు. గురువారం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ముఖ్యమంత్రి సందేశాన్ని టీవీ ద్వారా ప్రజలకు తెలియచెప్పారు. జన్మభూమి ముగిసే వరకు ఈ ప్రచారం కొనసాగుతుందన్నారు.

మహిళా ఏఎన్ఎంపై దాడి

బొమ్మనహాళ్, జనవరి 4 : శ్రీధరఘట్ట పీహెచ్‌సీలో పనిచేస్తున్న ఏఎన్ఎం-2 బాల నాగమ్మపై జరిగిన దాడిలో రాజీ కుదిరిందని ఏఎన్ఎం తెలిపారు. ఎటువంటి కారణాలు లేకుండా కేవలం అపోహలతో మాజీ ఎంపీపీ కుటుంబీకులు దాడి చేశారని తదుపరి ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా పెద్దల సమక్షంలో రాజీ చేసినట్లు తెలిపారు.

సిద్ధరాంపురం గ్రామానికి రహదారిని నిర్మించండి



గుంతలమయమై కంపచెట్లతో మూసుకుపోయిన రహదారి

బొమ్మనహాళ్, జనవరి 3 : కర్ణాటక సరిహద్దులో ఉన్న సిద్ధరాంపురం గ్రామానికి రహదారిని నిర్మించాలని గ్రామస్థులు కోరారు. సిద్ధరాంపురం, చంద్రగిరి గ్రామాలకు చెందిన రైతులకు కర్ణాటక సరిహద్దు వరకు పొలాలు ఉన్నాయి. గతంలో తార్ రోడ్డును సిద్ధరాంపురం గ్రామ శివారు వరకు నిర్మించారు. రోడ్డుకిరువైపులా కంపచెట్లు ఏపుగా పెరిగి, రోడ్డు గుంతలమయంగా మారింది. ఈ మేరకు జన్మభూమిలో పాల్గొన్న అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. కర్ణాటక కమ్మరచేడు నుంచి సిద్దరాంపురం సరిహద్దు వరకు కర్ణాటక ప్రభుత్వం రోడ్డును మంజూరు చేసి నిర్మాణం ప్రారంభించింది. జిల్లా మంత్రులు, ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

పైపులైన్ లీకేజీతో నీటి వృథా



ఉంతకల్లు దారిలో లీకేజీతో ప్రవహిస్తున్న నీరు

బొమ్మనహాళ్, జనవరి 3 : నేమకల్లులో తాగునీటి అవసరాలు తీర్చేందుకు మంత్రి కాలవ శ్రీనివాసులు ప్రత్యేక నిధులతో నిర్మించిన తాగునీటి వ్యవస్థ పైపులైన్‌పై అధికారులు, పంచాయతీ పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. నాలుగైదేళ్లుగా తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేమకల్లు వాసులకు మంత్రి ప్రత్యేక నిధులు కేటాయించి సమీప హెచ్చెల్సీ కాలువ వద్ద నుంచి తాగునీటి సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేశారు. నేమకల్లు ఉంతకల్లు దారిలో పైపులైన్ పగిలి నీరు వృథా అవుతోంది. ఉంతకల్లు రోడ్డులోనే ప్రవహిస్తూ మట్టి రోడ్డు పూర్తిగా బురదమయమైంది. తాగునీరు వృథా కాకుండా పైపులైన్ వ్యవస్థకు మరమ్మతులు చేపట్టేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

శ్రమజీవుల కోసం నిరంతరం పోరాటాలు



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు ఎం.వి.రమణ


శెట్టూరు, జనవరి 4: శ్రమజీవుల కోసం భారత్ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామని, రైతు సమస్యల్లో రాజీ పడే ప్రసక్తి లేదని భారత్ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ సభ్యులు ఎం.వి. రమణ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో 13వ మండల మహాసభను నిర్వహించారు. ముందుగా సీపీఐ పతావిష్కరణ చేపట్టిన అనంతరం పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. మండల కార్యదర్శి నరసింహులు అధ్యక్షతన మహాసభ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా హాజరైన ఎం.వి. రమణ, సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి నారాయణస్వామి, తాలూకా కార్యదర్శి సంజీవప్ప, సీనియర్ నాయకులు లక్ష్మన్న, రుద్రప్పలు మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, సబ్సీడీతో ఎరువులు, క్రిమిసంహారక మందులు అందించాలని, హంద్రీనీవా ద్వారా నియోకజకవర్గంలోని అన్ని చెరువులకు నీరందించాలని, రైతు సమస్యల కోసం నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామన్నారు. 1950లో పెత్తందారులతో పోరాటాలు చేసి జిల్లాలో 40వేల ఎకరాల భూమిని నిరుపేదలకు పంపిణీచేశామన్నారు. అందులో భాగంగానే మండలంలోని అయ్యగార్లపల్లి, కమతనహళ్లి, లక్ష్మంపల్లి, మాకొడికి గ్రామాల్లో కూడా భూ పంపిణీచేశామన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక జర్నలిస్టులు, కవులు, కళాకారులకు రక్షణ కరువైందన్నారు. కేంద్రప్రభుత్వం ఇప్పుడిప్పుడు లౌకికవాదాన్ని కూడా రద్దు చేసేందుకు కుట్ర పన్నుతోందని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు శాశ్వత సాగునీరు అందించి రైతు సమస్యల పరిష్కారానికి కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు గోపాల్, మహదేవ, హరిదాసు, రామకృష్ణ, తిరుపాల్, నాగరాజు నాయక్, చన్నమల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

ఎమ్మెల్యే సమాచారం

కళ్యాణదుర్గం టౌన్: ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి శుక్రవారం నియోజకవర్గంలోని పలు పంచాయతీల్లో జరిగే జన్మభూమి- మా ఊరు కార్యక్రమాల్లో పాల్గొంటారు.

సినిమా గైడ్



- **సౌభాగ్య :** హలో
- **వెంకటేశ్వర:** జై లవకుశ
- **నూర్ ముబారక్:** ఎంసీఏ

చికెన్ ధరలు

మటన్	340
చికెన్	160
నాటుకోడి	260
చేపలు	120
కోడిగుడ్లు (డజన్)	48

మార్కెట్‌లో కూరగాయల ధరలు

ధరలు	(కిలో/ రూ.ల్లో)		
టమోట	10	బీరకాయలు	40
పచ్చిమిర్చి	20	బీన్స్	40
వంకాయలు	40	కాకర	40
లావుమిర్చి	50	చౌలేకాయలు	40
ఎర్రగడ్డలు	50	క్యాబేజీ	40
ఆలుగడ్డలు	30	బీట్‌రూట్	40
బెండ	40	క్యారెట్	60

ఆర్డీవో కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయండి : ఎమ్మార్పీఎస్

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 4: దళితుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 22న నిర్వహించతలపెట్టిన ఆర్డీవో కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షులు తిమ్మరాజు పిలుపునిచ్చారు. గురువారం సానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయని, అదేవిధంగా కుందుర్పి, కళ్యాణదుర్గం మండల కేంద్రాల్లో అంబేడ్కర్ భవన్ నిర్మాణాలకు స్థలాన్ని కేటాయించకపోవడాన్ని తీవ్రంగా నిరసిస్తున్నామన్నారు. వీటికితోడు భూపంపిణీని వెంటనే చేపట్టాల తదితర డిమాండ్లను వెంటనే పరిష్కారం కోరుతూ చేపట్టిన ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వన్నూరుస్వామి, అనంతమ్మ, ఓబులపతి, తిప్పేస్వామి, నాగభూషణ, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలపై విద్యార్థుల అవగాహన ర్యాలీ





కైరేవు, కంబదూరులో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు అధికారులు

కంబదూరు, జనవరి 4: ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకుని ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణానాయక్ తెలిపారు. గురువారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి వ్యక్తిగత మరుగుదొడ్లపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ చేపట్టారు. స్థానిక ఉన్నత పాఠశాల నుంచి పోస్టాఫీసు వరకు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోండి - ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చండి అంటూ నినాదాలు చేస్తూ ప్లకార్డులు చేతపట్టుకుని ర్యాలీ చేపట్టారు. అనంతరం పోస్టాఫీసు సర్కిల్ వద్ద విద్యార్థులందరూ మానవహారంగా ఏర్పడ్డారు.

శెట్టూరు: మండల పరిధిలోని చెర్లోపల్లి, కైరేవు గ్రామాల్లో గురువారం జరిగిన జన్మభూమి - మాఊరు కార్యక్రమానికి డివిజనల్ ప్రత్యేక నోడల్ అధికారి ఆర్. వెంకటేశ్వరరావు, తహసీల్దార్ సుబ్రమణ్యం, ఎస్ఐ శ్రీకాంత్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ పథకం కింద నిర్మిస్తున్న వ్యక్తిగత మరుగుదొడ్లను లబ్ధిదారులు కూడా ప్రత్యేక దృష్టిసారించి వేగవంతంగా నిర్మించుకోవాలని సూచించారు. అదేవిధంగా లక్ష్మంపల్లి, శెట్టూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మరుగుదొడ్ల ఆవశ్యకతపై ర్యాలీ నిర్వహించారు.

కుందుర్పి: మండలలోని ప్రతిఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలనా ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఆరాధ్య పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని కరిగానపల్లిలో వ్యక్తిగత మరుగుదొడ్లపై విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ శ్రీనివాసులు, ఇంజనీరు నవీన్, అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి గ్రామోత్సవం

కుందుర్పి, జనవరి 4: మండల కేంద్రంలో అయ్యప్పస్వామి భక్తులు గ్రామోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మొదటగా అయ్యప్పస్వామి చిత్రపటాన్ని ట్రాక్టర్‌పై ఉంచి జ్యోతులు పట్టుకుని మేళతాళాలతో ఆంజనేయస్వామి దేవాలయం నుంచి ప్రధాన రహదారి గుండా ఊరేగించారు. అయ్యప్ప మాలాధారులు భక్తి కీర్తనలు ఆలపిస్తూ ఊరేగింపుగా అయ్యప్ప ఆలయానికి చేరుకున్నారు.

ఎనుములదొడ్డిలో వైసీపీ పల్లెనిద్ర

శెట్టూరు, జనవరి 4: మండల పరిధిలోని ఎనుములదొడ్డి గ్రామంలో వైసీపీ నాయకులు గురువారం పల్లెనిద్ర కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఉషాశ్రీచరణ్, కుందుర్పి మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమన్వయకర్త మాట్లాడుతూ వెనుకబడిన ప్రజలను అన్ని రకాలుగా ఆదుకోవడానికి వైఎస్ జగన్ పాదయాత్ర చేపడుతున్నారన్నారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు, వృద్దులకు, ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడతామని అధినేత జగన్ పాదయాత్రలో ప్రకటించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు 42హామీలు ప్రకటించి ఇప్పటికీ ఏఒక్క పథకం పూర్తిస్థాయిలో ప్రజలకు అందలేదని ఆరోపించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు బొమ్మలింగ, తిప్పేస్వామి, నరేష్ పాల్గొన్నారు.

'అక్కమాంబ కొండలో అక్రమ తవ్వకాలపై చర్యలు చేపట్టండి'

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 4: పట్టణంలో చారిత్రాత్మక గుర్తింపు కలిగిన అక్కమాంబ కొండలో కొందరు వ్యక్తులు ఇళ్ల స్థలాల పేరుతో చదును చేసే పనులతో పాటు అక్రమ తవ్వకాలు చేపడుతున్నారని, వాటిని వెంటనే నిలిపివేయాలని ఆర్డీవో కార్యాలయ ఏఓ రవీంద్రకు పూజారులు, ప్రజా సంఘాల నాయకులు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్కమాంబ కొండలో ఇదివరకే తవ్వకాలపై హైకోర్టును కూడా ఆశ్రయించడం జరిగిందని, కేసు విచారణలో ఉన్నప్పటికీ కొందరు స్వార్థపరులు ఆలయ చరిత్రను, ఆనవాళ్లను చెరిపివేసే ప్రయత్నాలు చేస్తున్నారని, వాటికి అడ్డుకట్ట వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు జయరాం పూజారి, దాదాఖలందర్, నాగప్ప, ప్రసాద్, సురేష్, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కళ్యాణదుర్గం రూరల్: అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే దిశలో ప్రభుత్వం బయోమెట్రిక్ విధానాన్ని అమలుచేస్తోందని ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని దురదకుంట, కొండాపురం గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్‌యార్డు చైర్మన్ రామాంజనేయులు, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ షాహీనాషా, జడ్పీటీసీ కొల్లాపురప్ప, ఎంపీపీ మంజులాకొల్లప్ప, మాజీ ఎంపీపీ చౌళం మల్లికార్జున, సర్పంచ్‌లు అనిల్ చౌదరి, టీడీపీ నాయకులు మల్లిపల్లి నారాయణ, రమేష్, చన్నమల్ల చౌదరి, దొణతిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.


కంబదూరులో వినతిపత్రం ఇస్తున్న దృశ్యం


సంక్రాంతి కానుకలు ఇస్తున్న మార్కెట్‌యార్డ్ చైర్మన్

అందరికీ రుణమాఫీ వర్తింపు

» కుందుర్పి జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉన్నం

కుందుర్పి: రుణమాఫీ, ఇన్‌పుట్ సబ్సిడీ రాని రైతులకు త్వరలో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని కరిగానపల్లిలో సర్పంచ్ చిత్రలింగ అధ్యక్షతన జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ఉన్నం హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభిస్తుండగా వైసీపీ, కాంగ్రెస్ నాయకులు ఇన్‌పుట్, సబ్సిడీ చాలామంది రైతులకు అందలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ రుణమాఫీ ఇప్పటికే మూడు విడతల్లో మంజూరుచేశామని, ఇన్‌పుట్ సబ్సిడీ, రుణమాఫీ కాని రైతులు సంబంధిత అధికారులతో మాట్లాడి అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడమే టీడీపీ ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. అర్హులైన వారందరికి రేషన్‌కార్డులు, పింఛన్లు అందజేసేందుకు చర్యలు చేపడుతామన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా చంద్రన్న కానుకలను అందిస్తున్నామన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. ప్రతిఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ. 15వేలు అందిస్తోందన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలకు సామూహిక సీమంతాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మల్లికార్జున, ఎంపీపీ దీనమ్మ, వైస్ ఎంపీపీ రవి, మండల కన్వీనర్ ధనుంజయ, తహసీల్దార్ రమేషన్, ఎంపీడీఓ ఆరాధ్య, ఆర్‌డబ్ల్యుఎస్ ఏడీ శ్రీనివాసులు, జేఈ నవీన్, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.


కుందుర్పి మండలం కరిగానపల్లిలో సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం : ఉన్నం


10వ వార్డులో సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉన్నం

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 4: అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని 10, 11 వార్డుల్లో కౌన్సిలర్లు అబ్దుల్ రెహమాన్, నాగరాజుల అధ్యక్షతన జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి మున్సిపల్ చైర్‌పర్సన్ బిక్కి రామలక్ష్మి, వైస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, కమీషనర్ వెంకటేశ్వర్లు, సీఎస్‌డీటీ విజయలక్ష్మి, డీఈఈ వెంకటసుబ్బయ్యలతో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ వైపీ రమేష్, నాయకులు దొడగట్ట నారాయణ, డిష్ మురళి, బీకే గోవిందప్ప, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలతో లబ్ధి కల్పించడమే ధ్యేయమన్నారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిఒక్కరు భాగస్వామ్యులు కావాలన్నారు. ప్రభుత్వం విరివిగా మరుగుదొడ్లను మంజూరుచేయడం జరిగిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమగ్రంగా వివరించారు. అదేవిధంగా మెప్మా, అంగన్‌వాడీ అధికారులు ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను పరిశీలించడంతో పాటు గర్భిణీలకు సామూహిక సీమంతాలను నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జయం విశ్వనాథ్, కొల్లాపురప్ప, నాయకులు చంద్రశేఖర్‌యాదవ్, జీపీ నారాయణ, అన్వర్, డిష్ రమణ, తదితరులు పాల్గొన్నారు.

కైరేవు, చెర్లోపల్లిలో 'జన్మభూమి-మాఊరు'

శెట్టూరు, జనవరి 4: మండల పరిధిలోని కైరేవు, చెర్లోపల్లి గ్రామాల్లో గురువారం ఆయా గ్రామ సర్పంచ్‌లు గొర్ల జయమ్మ, మారుతమ్మల అధ్యక్షతన జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. చెర్లోపల్లిలో జన్మభూమి కార్యక్రమానికి ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి హాజరయ్యారు. చాలామంది రైతులకు పంటనష్ట పరిహారం అందలేదని, అర్హులకు పక్కా మంజూరుకాలేదంటూ కొద్దిసేపు వాగ్వివాదం చోటుచేసుకుంది.అనంతరం చంద్రన్న కానుకలను పంపిణీచేశారు.

ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కవిత, ఎంపీపీ తిమ్మక్క, టీడీపీ నాయకులు ఆర్‌జీ శివశంకర్, చిత్తప్ప, మండల కన్వీనర్ తిప్పారెడ్డి, మాజీ మండల కన్వీనర్ రామరాజు, రంగప్ప, మండలస్థాయి అధికారులు తహసీల్దార్ సుబ్రమణ్యం, ఎంపీడీఓ రామచంద్ర, హౌసింగ్ ఏఈ రామమోహన్, వ్యవసాయాధికారి దిలీప్‌కుమార్, పశువైద్యాధికారి ప్రసాద్, డీలర్లు ప్రకాష్, జన్మభూమి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


శెట్టూరులో చంద్రన్న కానుకలను పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ సభ్యుడు

బ్రహ్మసముద్రం జన్మభూమిలో గందరగోళం

బ్రహ్మసముద్రం, జనవరి 4: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఐదవ విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని చేపట్టి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్న సంగతి విధితమే. అయితే గురువారం మండలంలోని పిల్లలపల్లిలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో గందరగోళం నెలకొంది. గ్రామస్తులు ఒక్కసారిగా సమస్యలపై అధికారులను నిలదీయడంతో కొద్దిసేపు అంతరాయం ఏర్పడింది. ప్రభుత్వం అన్ని వర్గాలకు న్యాయం చేస్తామని చెబుతున్నా తమకు ఇళ్లు, పింఛన్లు, సబ్సిడీ రుణాలు అందడం లేదని వారు అధికారులను నిలదీశారు. అలాగే గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, గత ఏడాది జరిగిన జన్మభూమి కార్యక్రమంలో కూడా తాగునీటి సమస్యపైనే అధికారులను నిలదీయడం జరిగిందని, ఇప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో పట్టాదారు పాసుపుస్తకాలు కావాలని వెళితే అదిగో ఇదిగో అంటూ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారని ఆరోపించారు. కొద్దిసేపు ప్రశాంతంగా ఉండాలని అధికారులు కోరినా ప్రజలు వినకపోవడంతో గందరగోలం నెలకొంది. దీంతో పోలీసులు జోక్యం చేసుకుని ఆందోళనకారులను శాంతింపచేశారు. అనంతరం సభను నిర్వహించారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు పసుపు, కుంకుమ కింద కేటాయించిన నిధులను సంఘాలకు అందజేశారు. ముప్పలకుంటలో గురువారం జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు ప్రభుత్వ సందేశాన్ని వినిపించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కారం చేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజలు తమ సమస్యలను అర్జీ రూపంలో అందజేస్తే వాటిని పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి పక్కీరప్ప, తహసీల్దార్ వెంకటశేషు, కన్వీనర్ శ్రీరాములు, అధికారులు పాల్గొన్నారు.


పిల్లలపల్లిలో ఆందోళనకారులను అడ్డుకుంటున్న పోలీసులు

పేద ప్రజల సంక్షేమానికే చంద్రబాబు ప్రాధాన్యత : జడ్పీటీసీ సభ్యుడు

కంబదూరు, జనవరి 4: పేద ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాధాన్యమిస్తున్నారని జడ్పీటీసీ సభ్యుడు కరణం రామమోహన్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని రాళ్ల అనంతపురంలో సర్పంచ్ ఆదెప్ప అధ్యక్షతన జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడు తూ గత జన్మభూమిలో మూడు హామీలను గ్రామస్తులకు ఇవ్వడం జరిగిందన్నారు. ఓహెచ్ఆర్ ట్యాంకును మరో రెండు నెలల్లో ప్రారంభిస్తామని తెలిపారు. అదేవిధంగా పక్కా గృహాల బిల్లుల పెండింగ్‌లో అర్హులందరికి బి ల్లులు మంజూరు చేయిస్తామని, ఈ గ్రామం లో 85మందికి బిల్లులు రావాలని, వారందరికి గ్రామస్తులందరూ ఏకతాటిపైకి వచ్చి పార్టీలకు సంబంధం లేకుండా బిల్లులు మంజూరుచేయించే బాధ్యత తనదేనన్నారు. సభ మధ్యలో ఎంపీటీసీ సభ్యుడు భీమేష్ సమస్యలపై ప్రస్తావించడాకి సభ వద్దకు వస్తుండగా కాసేపు గందరగోలం చోటుచేసుకుంది. జడ్పీటీసీ సభలో సమస్యలపై ప్రస్తావించగా, ఆందోళనకారులందరూ శాంతించి సభను ఆఖరిలో సాఫీగా ముగించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి అమిలినేని లక్ష్మినారాయణ, జిల్లా కార్యదర్శి దండా వెంకటేశులు, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు ఆవుల తిప్పేస్వామి, ఎంపీపీ దండా గోవిందచౌదరి, సర్పంచ్ శ్రీరాములు, వైస్ ఎంపీపీ తలారి ఎర్రిస్వామి, మండల కన్వీనర్ కె. శివన్న, మార్కెట్‌యార్డు డైరెక్టర్ నాగరాజు, ఎంపీడీఓ శివారెడ్డి, తహసీల్దార్ రఫీక్ అహ్మద్, ఉద్యానశాఖ అధికారి ఉమాదేవి, ఏఓ విజయ్‌కుమార్, ఏపీఓ హనుమంతరాయుడు, నాయకులు రాళ్లపల్లి రామకృష్ణ, భాస్కర్, ఆయకట్టు దారుల సంఘం అధ్యక్షుడు బాపూజీ పాల్గొన్నారు.


చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ సభ్యుడు రామ్మోహన్

గురుగుండ బ్రహ్మేశ్వరస్వామి ఉత్సవాలు ప్రారంభం

రొళ్ల, జనవరి 4: మండల సరిహద్దులోని కర్నాట క ప్రాంతం శ్రీ క్షేత్ర పట్టనాయకనహల్లి పీఠాధిపతి నంజావధూత స్వామీజీ ఆధ్వర్యంలో గురుగుండ బ్రహ్మేశ్వరస్వామి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. జనవరి 1 నుంచిప్రతి రోజు గంగపూజా, పూలరథోత్సవం, కైలాసోత్సవం, పూర్ణకుంభం, నంది ఉత్సవం వంటి పూజలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 7న ఆదివారం కన్నుల పండువగా ఓంకారేశ్వరస్వామి రాతిగాలి రథోత్సవం, కల్యానోత్సవం వంటి పూజలు నిర్వహించేం దుకు అన్ని ఏర్పాటుచేశారు. రైతులు పండించిన వివిధ ధాన్యాలు, పశువులను ప్రదక్షిణగా ఉంచనున్నారు.

చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రం సుభిక్షం : ఎమ్మెల్యే



సామూహిక సీమంత కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఈరన్న



జన్మభూమిలో వినతి పత్రం ఇస్తున్న యువత

అగళి, జనవరి 4: రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుతోనే రాష్ట్రం అన్ని విధాల సుభిక్షంగా ఉంటోందని ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న పేర్కొన్నారు. గురువారం మండలంలోని నరసంబూది గ్రామంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. సర్పంచు గిరిజమ్మనాగరాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులెదుర్కొంటున్నప్పటికి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రేషన్‌కార్డులు, పింఛన్లు, ఎన్టీఆర్ గృహాలు, రైతు రుణమాఫీ, మహిళా సంఘాల రుణమాఫీ వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రముమాలను చేపడుతున్నార న్నారు. అనంతరం నరసంబూది గ్రామానికి చెందిన మంజునాథ్‌కు రూ.5 లక్షల చంద్రన్నబీమా చెక్కును పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కుమారస్వామి, జడ్పీటీసీ శైలజారామకృష్ణయాదవ్, ఎంపీపీ తనయుడు బసవరాజు,మాజీ ఎంపీపీ రామకృష్ణప్ప, స్థానిక నాయకులు సీతరన్న, మండల తెలుగుయువత ప్రధానకార్యదర్శి జయన్న, పలువురు అధికారులు పాల్గొన్నారు.

గుడిబండ, జవనవరి 4: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే ఈరన్న పేర్కొన్నారు. మండలంలోని మోరుబాగల్, గుణేమోరుబాగల్ పంచాయతీ గ్రామాలలో గురువారం జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు హయాంలోనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందు తోందన్నారు. అనంతరం గర్భవతులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాసమూర్తి, ఎంపీపీ సన్నీరప్ప, టీడీపీ మండల కన్వీనర్ మద్దనకుంటప్ప, ఎంపీ టీసీలు మంజమ్మ, ఉమాదేవి, కిష్టప్ప, రాజన్న, గుండేగౌడు, పురుషోత్తం, కోఆప్షన్ మెంబరు సత్యనారాయణ, సీడీపీఓ ఇందిరాదేవి, ఎంపీడీఓ శివయ్య, తహసీల్దార్ మోహన్‌దాస్, ఏఓ బాలానాయక్, ఏఈ రామకృష్ణ పాల్గొన్నారు.

మడకశిర రూరల్: అర్హులైన వారందరికి సంక్షేమ ఫలాలు అందించడం కోసమే జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ బొజ్జప్ప, వైస్ ఎంపీపీ నర్సేగౌడు, సర్పంచు జయపాల్ తెలిపారు. గురువారం బుళ్లసముద్రం, ఛత్రం గ్రామాలలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, డాక్టర్ నీరజ,విద్యుత్ ఏడీ రవి, ఎస్‌ఐ లింగన్న, హార్టికల్చర్ ఎంపీఓలు హిమబిందు, దివ్య, పద్మావతి, శ్రీధర్, వైస్ సర్పంచు రాధాకృష్ణ, మాజీ సర్పంచు సంజీవప్ప, నాయకులు పాల్గొన్నారు.

అమరాపురం: ప్రజా సమస్యల పరిష్కారానికి వేధిక జన్మభూమి అని సెరికల్చర్ జేడీ రామసుబ్బయ్య తెలిపారు. గురువారం మండలంలోని బసవనపల్లి గ్రామంలో నిర్వహించిన జన్మభూమిమా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమం సర్పంచు శివలింగమ్మ అధ్యక్షతన నిర్వహించారు. జడ్పీటీసీ రత్నమ్మన రసిం హమూర్తి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలోనే ప్రతి కుటుంబానికి సంక్షేమ పథ కాలు అందుతున్నాయన్నారు. బుళ్లేపల్లి గ్రా మానికి చెందిన నవీన్‌కుమార్‌కు రూ.2 లక్షల చంద్రన్నబీమా చెక్కును పంపిణీ చేశారు. చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీపీ గోవిందరాయ, ప్రత్యేకాధికారి రామేశ్వర, ఎంపీడీఓ రామారావు, ఎంఈఓ సత్యనారాయణ, ఎంపీటీసీ క్రిష్ణారెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రొళ్ల: ప్రజా సమస్యల పరిష్కారమే జన్మభూమి యొక్క ముఖ్య ఉద్దేశమని జడ్పీటీసీ వీఎం పాండురంగప్ప, ఎంపీపీ రాజన్న, ప్రత్యేకాధికారి మల్లికార్జున, ఎంపీడీఓ సరస్వతీ, ఇన్‌చార్జ్ తహసీల్దార్ రాజాలు పేర్కొన్నారు. గురువారం మండలంలోని గుడ్డుగురికి గ్రామంలో సర్పంచు వెంకటేష్ ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. రైతులకు ట్రాక్టర్లను పంపిణీ చేశారు. గర్భవతులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ డీఎస్ ఛైర్మన్ గురుమూర్తి, ఎంపీటీసీ పాండురంగప్ప, కోఆప్షన్ సభ్యుడు మంజునాథ్, వెలుగు ఏసీ శ్రీదేవి, ఈఓఆర్డీ చంద్రశేఖర్, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం: ఛైర్‌పర్సన్

మడకశిర టౌన్, జవనవరి 4: అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యమని, పార్టీలకు అతీతంగా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ ఫలాలు అందించి పేదల అభ్యున్నతి కోసం తెలుగు దేశం ప్రభుత్వం కృషి చేస్తోందని ఛైర్‌పర్సన్ శరణ్య పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని 5,6 వార్డులలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సంఘం శ్రీనివాసులు, పట్టణాధ్యక్షుడు మనోహర్, వైస్ ఛైర్మన్ పూలతోట పరమేష్, కౌన్సిలర్లు క్రిష్ణానా యక్, నాగిరెడ్డి, దాసప్ప తదితరులు పాల్గొన్నారు.

మూడోరోజు జన్మభూమిలో వాగ్వాదాలు, నిరసనలు

మడకశిర, జవనవరి 4: నియోజకవర్గంలో మూడో రోజు గురువారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో మూడు చోట్ల ప్రశాంతంగా కార్యక్రమం జరిగింది. రెండు చోట్ల వాగ్వివాదం, నిరసనలు చోటుచేసుకున్నాయి. గుడిబండ మండలం గుణేమోరుబాగల్‌లో ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని రైతులు అధికారులను డిమాండ్ చేశారు. అమరాపురం బసవనపల్లిలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఇన్‌పుట్ సబ్సిడీ కొంత మందికి ఇప్పటికీ అందలేదని వెంటనే అందించాలని రైతులు అధికారుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. మడకశిర మండలం ఛత్రం పంచాయతీలో కూడా వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లులు సకాలంలో అందడం లేదని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అగళి మండలం నరసంబూది గ్రామంలో నిర్వహించిన ఎమ్మెల్యే మద్దనకుంట ఈర న్న, నాయకులు,ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. మడకశిర మున్సిపాల్టీ పరిధిలో 5వ వార్డు చీపులేటి, వడ్రపాళ్యం, చౌటిపల్లి గ్రామాలలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో కన్నడ పాత్రికేయుడి మృతి



శంకరప్ప

పావగడ, జవనవరి 4: పావగడ పట్టణంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కన్నడ పత్రిక విలేకరి శంకరప్ప అలియాస్ శంకర్‌ఖడ్గ (55) తీవ్రంగా గాయపడ్డారు. బెంగుళూరు నిమాన్స్‌లో చికిత్సపొందుతూ గురువారం మధ్యాహ్నం మృతి చెందాడు. తొలుత శంకర్‌ఖడ్గ అనే పత్రికకు ఎడిటర్‌గా పనిచేశారు. ప్రస్తుతం సంయుక్త కర్ణాటక పత్రి కలో పనిచేస్తున్నాడు. విలేకరి మృతిపై కర్ణాటక పత్రికా విలేకరుల సంఘం ప్రగాఢసాను భూతిని తెలియజేశారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

రొళ్ల, జవనవరి 4: మండలంలోని హొట్టేబెట్ట గ్రామసమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో లక్ష్మీపురం గ్రామానికి చెందిన సుబ్బరాయప్పకు తీవ్రగాయాలయ్యాయి. స్వగ్రామం నుంచి రొళ్లకు వస్తుండగా హొట్టేబెట్ట దగ్గర బైకు అదుపుతప్పి కిందపడింది. బాధితుడిని బెంగళూరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.

కర్ణాటక రాష్ట్ర యువ జేడీఎస్ కార్యదర్శిగా జయంత్ నాగణ్ణ ఎంపిక

పావగడ, జవనవరి 4: కర్ణాటక రాష్ట్ర జేడీఎస్ యువకార్యదర్శిగా గుండార్లపల్లి గ్రామానికి చెందిన జయంత్‌నాగణ్ణను ఎంపికచేసినట్లు రాష్ట్ర జేడీఎస్ యువ అధ్యక్షుడు మధు బంగారప్ప గురువారం ఆదేశాలు జారీ చేశారు. గత నెలలో పావగడ నుంచి మున్సిపల్ కౌన్సిలర్ మను మహేష్‌ను కూడా జేడీఎస్ యువ కార్యదర్శిగా ఎంపిక చేసిన విషయం విదితమే. అదేవిధంగా జయంత్‌నాగణ్ణను కూడా రాష్ట్ర యువ కార్యదర్శిగా ఎంపికచే యడంతో ఆ పార్టీకి మరింత బలం చేకూరిందని ఆ పార్టీ నా య కులు అభిప్రాయం వ్యక్తం చేశారు. డీఎస్ యువ కార్యదర్శిగా ఎన్నుకోవడం పట్ల జయంత్ నాగణ్ణ పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి, మధుబంగారప్ప,సహకరించిన జేడీఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా ఉట్లపరుష



ఉట్లమాను ఎక్కుతున్న యువకులు

పావగడ, జవనవరి 4: తాలూకా పరిధిలోని పెద్దపల్లి భయలాంజనేయస్వామి ఉట్లపరుష జాతర మహోత్సవం గురువారం సాయంత్రం వేలాది మంది భక్తుల నడుమ వైభవంగా జరిగింది. ప్రతి యేడు పుష్యమాసం మూడవ రోజున స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఉట్లపరుష నిర్వహించడం ఆనవాయితీ. ఉట్లమానునుఎక్కేందుకు యువకులు ఉత్సాహంగా ఒకరిపై ఒకరు ఎగబడి ఉట్లమాను అంచున ఉన్న పసుపు కుండను కొట్టారు.

స్వచ్ఛత సేవపై విద్యార్థుల ర్యాలీ

మడకశిర అర్బన్, జనవరి 4: స్థానిక ప్రభుత్వం జూనియర్, ఒకేషనల్ కళాశాలల విద్యార్థులచే గురువారం స్వచ్ఛత సేవపై ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి తప్పని సరిగా నిర్మించుకో వాలని, చెంబులు తీసుకుని బహిరంగ మలవిసర్జనకు స్వస్తి పలకాలన్నారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పీఓలు మంజునాథ్,శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

అమరాపురం: మండల పరిధిలోని హాలుకూరు ఆదర్శ పాఠశాల విద్యార్థులు గురువారం స్వచ్ఛభారత్‌పై ర్యాలీనిర్వహించారు. వ్యక్తిగత మరుగుదొడ్లను ప్రతి ఒక్కరు నిర్మించుకుని ఆరోగ్యానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మంజునాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రొళ్ల: బహిరంగమల విసర్జన నిర్మూలనపై గురుకుల పాఠశాల విద్యార్థులు మండల కేంద్రంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. స్థానిక గురుకుల పాఠశాల ఆవరణం నుంచి పుర వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుజాత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అమరాపురంలో విద్యార్థులతో ర్యాలీ

నేడు వెండి రథోత్సవం

రొళ్ల, జవనవరి 4: మండలంలోని బీజీహళ్లి, హెచ్‌టీహళ్లి, కాలువేపల్లి, మల్లినమడుగు గ్రామాలలో శుక్రవారం అయ్యప్ప మాలధారులచే వెండిరథోత్సవం నిర్వహించ నున్నట్లు అయ్యప్ప భక్తులు తెలిపారు. పడిపూజా, మెట్టపూజా, వీరగాస్యనృత్యం, ఊరేగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

నేడు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ రాక

అమరాపురం, జవనవరి 4: మండలంలోని మద్దనకుంట గ్రామంలో నిర్వహించే 5వ విడత జన్మభూమి కార్యక్రమానికి ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న, ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు హాజరవుతున్నట్లు సర్పంచు శకునప్ప, ఎంపీడీఓ రామారావులు తెలిపారు. అన్నిశాఖల అధికారులు అభివృద్ధి నివేదికలతో హాజరు కావాలని కోరారు.

కాంగ్రెస్ మహాసభకు ఏర్పాట్లు పూర్తి

పావగడ, జవనవరి 4: మే నెలలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం నిర్వహించే కాంగ్రెస్‌మహాసభకు ఏర్పాట్లుపూర్తయ్యాయి. మాజీ మంత్రి వెంక టరమణప్ప, తనయుడు జడ్పీటీసీ సభ్యుడు వెంకటేష్‌ల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గురు భవన్ పాఠశాల ఆవరణంలో జరిగే కాంగ్రెస్ మహాసభకు కేంద్ర మాజీమం త్రులు,రాష్ట్ర మంత్రులు, ఆంధ్రప్రదేశ్ పీసీసీచీఫ్ రఘువీరారెడ్డితో పాటు ప్రముఖులు సభకు హాజరు కానున్నట్లు మాజీమంత్రి వెంకటర మణప్ప తెలిపారు. విజయవంతం చేయాలని కోరారు.

తాగునీటి పైప్‌లైన్ ధ్వంసం

రొళ్ల, జనవరి 4: మండలంలోని రంగనపల్లి గ్రామ సమీపంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తాగునీటి పైపులైన్‌ను ధ్వంసం చేసి నట్లు సర్పంచు లక్ష్మీనరసమ్మ ఈరన్నలు తెలిపారు. రంగనపల్లి గ్రామ చెరువు సమీప బోరు నుంచి దొడ్డేరి ఎస్సీకాలనీకి తాగునీటి పైపులైన్ ఏర్పాటుచేసి దాహార్తిని తీరుస్తున్నామన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు పైపులైన్ ధ్వంసం చేయడంతో తాగునీటి సమస్య నెలకొందని వాపోయారు. సంఘటనలకు పాల్పడే వారిని గుర్తించి పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

36 లక్షలతో సాలిడ్ వేస్ట్‌మేనేజ్‌మెంట్ యార్డు నిర్మాణాలు

మడకశిర రూరల్, జవనవరి 4: ప్రతి పంచాయతీ కేంద్రంలో వేస్ట్ చెత్తను ఉపయోగపడేవిధంగా సాలిడ్ వేస్ట్‌మేనేజ్‌మెంట్ యార్డు నిర్మాణాలను చేపడుతున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఏపీఓ సంజీవరెడ్డిలు తెలిపారు. గురువారం నిర్మాణంలో ఉన్న యార్డు నిర్మాణాలను పరిశీలించారు.

యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ

అమరాపురం, జవనవరి 4: యూటీఎఫ్ నూతన డైరీ,క్యాలెండర్లనుఎంఈఓ సత్యనారాయణ గురువారం స్థానిక ఎంఆర్సీ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల కోసం యూటీఎఫ్ రాజీలేని పోరాటం చేస్తోందన్నారు. యూటీఎఫ్ అధ్యక్షులు ఎంజేరప్ప, కార్యదర్శి గుమ్మణ్ణ, నాయకులు కేబీనాగరాజు, విశ్వేశ్వర, హనుమంతరాయప్ప, చంద్రశేఖర్ ,ప్రకాష్, తిప్పేస్వామి, చంద్రమోహన్, వాసుదేవ్,అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అందరూ భాగస్వామ్యం వహించాలి

పెనుకొండ, జనవరి 4 : బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు తల్లిదండ్రులతోపాటు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్‌ఐ జనార్దన్ తెలిపారు. గురువారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో బర్డ్‌ప్లాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల కార్మికులుగా పనిచేస్తూ పాఠశాలలో చేరిన పిల్లలు వారి తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్‌ఐ జనార్దన్ కార్మికశాఖ అధికారిణి రమాదేవి, ప్రధానోపాధ్యాయులు, ఆర్టీఓ ఏటీఓవీ గిరిజ, తదితరులు హాజరై ప్రసంగించారు. చిన్న పిల్లలు బడికి పంపించకుండా పనులకు పంపడం నేరమన్నారు. బాల కార్మికుల చట్టం ప్రకారం ఆరునెలల జైలుశిక్ష, జరిమానా విధిస్తామన్నారు.

పేదల అభ్యున్నతే టీడీపీ ధ్యేయం

జన్మభూమి- మా ఊరు సభలో ఎమ్మెల్యే పార్థసారథి

రొద్దం, జనవరి 4 : పేదల అభ్యున్నతికి టీడీపీ ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తుందని ఎమ్మెల్యే బీకే పార్థసారథి పేర్కొన్నారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలో కోగిర, బొక్సంపల్లి గ్రామాల్లో ఎంపీడీఓ యాదవేంద్ర, తహసీల్దార్ రామశంకర్ ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. కోగిర గ్రామంలో ఏర్పాటుచేసిన గ్రామసభలో సర్పంచ్ నాగమణి అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. త్వరలో చెరువుకు నీరందించి రైతాంగాన్ని ఆదుకుంటామన్నారు. ప్రతి గ్రామానికి తారురోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓ రామ్మూర్తి, జెడ్పీటీసీ చిన్న ప్పయ్య, మార్కెట్‌యార్డ్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు టైలర్ ఆంజనేయులు, మాధవనాయుడు, తదితర నాయకులు అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

గోరంట్ల, జనవరి 4 : మండలంలోని గౌనివారిపల్లి, మలసముద్రంలో గురు వారం జరిగిన జన్మభూమి మాఊరు గ్రామసభలో ప్రజలు తమసమస్యలను వెల్లవెత్తారు. స్థానిక సర్పంచ్‌లు విజయలక్ష్మి, మంగమ్మ, అధ్యక్షతన సమావేశాలను అధికారులు నిర్వహించారు. ఉపాధి పనులు పూర్తిచేసి ఎనిమిది నెలలు గడుస్తున్నా బిల్లులు అందలేదని చెట్ల మొరంపల్లికి చెందిన కూలీలు ఎద్దుల నారాయణప్ప, నర్సింహులు ఆరోపించారు. మాజీ ఎంపీటీసీ నాగభూషణం మాట్లాడుతూ కొత్త బోరువేసి నీరూ సమృద్ధిగా పడినప్పటికీ పైపులైన్‌ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలకు ప్రయోజనం చేకూరలేదన్నారు. ప్రస్తుతం మరుగుదొడ్ల కోసం ఎవరికి దరఖాస్తు చేసుకోవాలో తెలియని పరిస్థితి ఏర్పడిందని మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ ఉత్తంరెడ్డి తెలిపారు. గతంలో జరిగిన మరుగుదొడ్ల పనుల గురించి తనకు తెలియదని వీఆర్‌ఓలకు దరఖాస్తుచేసుకుని మూడు రోజులుగా పనులు జరుగుతున్నాయని ఎంపీడీఓ ఆజాద్ సమాధానం ఇచ్చారు. టీడీపీ నాయకులు ఉత్తంరెడ్డి, రవి, కన్వీనర్ సోమశేఖర్, రంగనాయకులు, శ్రీనివాసులు, కిష్టప్ప, స్పెషల్ ఆఫీసర్ రత్నం, తిరుపాల్, తహసీల్దార్ మసూద్‌వలి, ఎంపీడీఓ ఆజాద్, ఈఓఆర్డీ అంజినప్ప, తదితర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

జన్మభూమి గ్రామసభను తనిఖీచేసిన రాష్ట్ర పరిశీలకుడు

మండలంలోని గౌనివారిపల్లిలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తుండగా గురువారం మధ్యాహ్నం 3గంటల సమయంలో అమరావతి నుంచి రాష్ట్ర పరిశీలకుడు అగ్రికల్చర్ అడిషనల్ డైరెక్టర్ రవికుమార్ పరిశీలించారు. ఆయనతోపాటు హిందూపురం ఏడీఏ రవి, ఏఓ విజయభారతి పాల్గొన్నారు. గ్రామసభలో అధికారులతో విడివిడిగా శాఖ లవారీగా సమీక్షించారు. పలు సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహిళలతో మ్యూజికల్ చైర్స్ ఏర్పాటుచేసి, పాటలు పడించి గ్రామసభలో చైతన్యం పంచిపెట్టారు. కార్యక్రమంలో స్పెషల్‌ఆఫీసర్ రత్నం, తహసీల్దార్ మసూద్‌వలి, ఎంపీడీఓ ఆజాద్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.


కోగిర గ్రామసభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే బీకే


రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ విజయలక్ష్మి

జూనియర్ కళాశాలలో జన్మభూమి ..

పెనుకొండ, జనవరి 4 : ప్రభుత్వంచేపట్టిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, ప్రిన్సిపాల్ శంకరయ్య ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. గురు వారం ఎన్ఎస్ఎస్ విద్యార్థులతోపాటు ప్రిన్సిపాల్ శంకరయ్య, పీడీలు శివన్న, ఉమాశంకర్, అధ్యాపకులు గురుమూర్తి, శంకరప్ప, రవికుమార్ ఆధ్వర్యంలో బ్యానర్లు, ప్లకార్డులు పట్టి భారీ ర్యాలీనిర్వహించారు.

సోమందేపల్లి, జనవరి 4 : జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని కేతగానిచెరువు, నడింపల్లిలో అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. ఎంపీడీఓ నాగన్న ఆధ్వర్యంలో నడింపల్లిలో గ్రామ సభలు నిర్వహించారు. పంచాయతీ కార్యాలయమేలేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. స్పందించిన అధికారులు రూ.12 లక్షలతో పంచాయతీ కార్యాలయాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అలాగే కేతగానిచెరువులో జరిగిన గ్రామ సభలో నీటి సమస్యపై గ్రామస్థులు వాగ్వాదానికి దిగారు. నీటి సమస్య పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. శుక్రవారం చాలకూరు, బ్రాహ్మణపల్లిలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించ నున్నట్లు ఎంపీడీఓ తెలిపారు.

పెనుకొండ రూరల్, జనవరి 4 : ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడమే లక్ష్యంగా తెలుగుదేశం ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే బీకే పార్థసారథి పేర్కొన్నారు.గురువారం మండలంలోని వెంకటరెడ్డిపల్లిలో సర్పంచ్ సరస్వతి గోపాల్ అధ్యక్షతన జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రాజెక్టులకు పెద్దపీట వేస్తూ జిల్లా రైతులను కరువు నుంచి కాపాడాలనే ఉద్దేశ్యం తో ఎక్కడోఉన్న కృష్ణాజలాలు ఈరోజు గొల్లపల్లి రిజర్వాయర్‌కు వచ్చాయన్నారు. ఆ నీటితోనే మన ప్రాంతానికి పరిశ్రమలు వచ్చాయన్నారు. ఇంటి స్థలాలు పంపిణీచేసి, ఐసీడీఎస్ ఏర్పాటు చేసిన సామూహిక సీమంతాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ రేవతిజ్యోత్స్న, హౌసింగ్ ఈఈ చంద్రమౌళి, జెడ్పీటీసీ నారాయణస్వామి, కేశవయ్య, సింగిల్ విండో అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ సిద్దయ్య, మండల కన్వీనర్ శ్రీరాములు, వెలుగు ఏపీఎం రాజు, తదితరులు పాల్గొన్నారు.

విప్రో, సంతూర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు


బహుమతులు అందజేస్తున్న హెచ్‌ఎం జనార్దన్‌రెడ్డి

గోరంట్ల, జనవరి 4 : మండలంలోని బూదిలి ఉన్నత పాఠశాలలో గురువారం విప్రో, సంతూర్‌సోప్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో మొత్తం 55మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హెచ్‌ఎం జనార్దన్‌రెడ్డి పాల్గొనగా పోటీల్లో న్యాయనిర్ణేతలుగా మహాలక్ష్మీ, అరుణకుమారి, వ్యవహరించారు. పోటీల్లో గాయత్రి సుజాత, పద్మావతిలు వేసిన ముగ్గులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు లభించాయి. పోటీల్లో పాల్గొన్న వారికి ప్రోత్సాహక బహు మతులు అందజేశారు. విప్రో కంపెనీ డిస్ట్రిబ్యూటర్ నూర్, ఏజెన్సీ జబీర్, సేల్స్ ఆఫీసర్లు మహేష్, ఆదినారాయణ, ఉపాధ్యాయులు శంకర్‌నారాయణ, పాల్గొన్నారు.

గోరంట్లలో సీపీఐ మహా సభలు

గోరంట్ల, జనవరి 4 : పార్టీని మరింత బలోపేతం చేయడానికిగాను గోరం ట్లలో ఈనెల 8న నియోజకవర్గ స్థాయి సీపీఐ మహాసభలు నిర్వహిస్తున్నట్లు పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి అమీనా తెలిపారు. ఆమె పెనుకొండ డివిజన్ కార్యదర్శి శ్రీరాములుతోపాటు గురువారం గోరంట్ల మండలంలో పర్యటించారు. వారు విలేకరులతో మాట్లాడుతూ తమ పార్టీ రైతులు, విద్యార్థుల సమస్యలపట్ల ప్రత్యేక దృష్టితో పనిచేస్తుందన్నారు.కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆంజనేయులు, బ్రహ్మాచారి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల విడుదల


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డీఎస్పీ కరీముల్లాషరీఫ్

పెనుకొండ, జనవరి 4 : గిరిజన విద్యార్థి సమ్మెఖ్య సంఘం 2018కి ముద్రించిన క్యాలెండర్‌ను డీఎస్పీ కరీముల్లాషరీఫ్ ఆవిష్కరించారు. గురువారం డీఎస్పీ కా ర్యాలయంలో గిరిజన విద్యార్థి సమ్మెఖ్య సంఘం నాయకులు హరిలాల్ నాయక్, వరనా యక్, శ్రీనివాసనాయక్, మధునాయక్, తదితరుల ఆధ్వర్యంలో డీఎస్పీ క్యాలెండర్ ఆవిష్కరించారు.

పది మంది జూదరుల అరెస్ట్

సోమందేపల్లి, జనవరి 4 : మండలంలో కొలిమిపల్లి సమీపంలో పేకాట ఆడుతున్న వారిని గురువారం సాయంత్రం పోలీసులు అరెస్ట్‌చేశారు. ఎస్‌ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది పేకాట స్థావరంపై దాడులు నిర్వహించారు. గత కొంతకాలంగా భారీ స్థాయిలో ఇక్కడ పేకా ట ఆడుతున్నారన్న సమాచారంతో అటవీ ప్రాంతంలో సిబ్బంది దాడిచేశారు. దీంతో అక్కడ జూదమాడుతున్న 10మందిని అదుపులోకి తీసుకున్నారు. రూ.43,040 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ ప్రసాద్ తెలిపారు.

విద్యార్థులూ జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొనండి

గోరంట్ల, జనవరి 4 : అనంతపురం అశోక్‌నగర్‌లోని వివేకానంద పార్కులో ఈనెల 12న భగవత్‌గీత, యోగా, వ్యాసరచన, తదితర పోటీలు నిర్వహిస్తున్నారని యోగా శిక్షకులు హరినాథ్ తెలిపారు. స్వామివివేకానంద జయంతి సందర్భంగా స్థానిక యోగా కేంద్రం ఈ పోటీలను ఏర్పాటుచేశారన్నారు. జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన 2నుంచి 10వ తరగతి విద్యార్థులు ఉదయం 8గంటలకు హాజరవ్వాలన్నారు.

ఉపాధ్యాయుల కృషి ఎంతో అవసరం


నూతన క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈఓ కలీముల్లా

గోరంట్ల, జనవరి 4 : విద్యావ్యవస్థ పటిష్టం చెందడానికి గ్రామాల్లోని పాఠశాలల్లో ఉపాధ్యాయులు సమిష్టిగా కృషిచేయడంవల్లే అభివృద్ధి చెంద గలదని ఎంఈఓ కలీముల్లా తెలిపారు. గోరంట్లలోని ఎమ్మార్సీ భవనంలో గురువారం ఏపీటీఎఫ్ నూతన డైరీ క్యాలెండర్ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులందరూ సమన్వయంతో పూర్వపు వైభవాన్ని తీసుకురావాలని వక్తలు కోరారు.

పంచసూత్రాల అమలుపై అవగాహన

పెనుకొండ, జనవరి 4 : రోడ్డు ప్రమా దాల నివారణలో భాగంగా పోలీసులుఅమలు చేస్తున్న పంచసూత్రాలపై వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. బుధవారం స్థానిక ఆర్టీసీ డిపోవద్ద ఎస్‌ఐ జనార్దన్ వారి సిబ్బంది వాహనదారులకు ఎల్ఎల్ఆర్, డ్రైవింగ్‌లైసెన్స్, సీటుబెల్ట్, ఓవర్‌లోడింగ్‌వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల రాస్తారోకో



రోడ్డుపై బైఠాయించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

రొద్దం, జనవరి 4 : మాదిగల రిజర్వేషన్ పోరాటంలో భాగంగా ఏబీసీడీ వర్గీకరణ బిల్లు కోసం పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగను అరెస్ట్ చేయడంపై ఎమ్మార్పీఎస్ నాయకులు గురువారం రాస్తారోకో నిర్వహించి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. వైఎస్ఆర్‌సర్కిల్‌లో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. వాహనాల రాకపోకలను నిలిపివేశారు. కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మంద కృష్ణ మాదిగను తెలంగాణ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసింది. సం ఘటనా స్థలానికి ఎస్‌ఐ మునీర్‌అహ్మద్ చేరుకుని రాస్తారో కోను విరమింపజేసి వాహన రాక పోకలను యథావిధిగా కొనసాగించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులను స్టేషన్‌కు తరలించి సొంత పూచీకత్తుపై పంపించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాయలసీమ జిల్లాల కార్యదర్శి నల్లూరు నాగరాజు, రాజు, బైలాంజనేయులు, చిన్నా, సోము, గోపాల్, శంకర్, నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతపై విద్యార్థుల ర్యాలీ

రొద్దం, జనవరి 4 : స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణంపై స్థానిక కళాశాల ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుంచి వైఎస్ఆర్ సర్కిల్, అంబేద్కర్‌సర్కిల్ బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, బహిరంగమూత్ర విసర్జన చేయరాదన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాప కులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తూనికలపై ప్రశ్నించినందుకు మహిళపై డీలర్ దాడి

పెనుకొండ రూరల్, జనవరి 4 : ప్రభుత్వ చౌకధాన్య డిపోలో తూనికలపై ప్రశ్నించినం దుకు ఓ మహిళను డీలర్ విచక్షణారహితంగా చితకబాదిన సంఘటన మండలంలోని మునిమడుగులో గురువారం చోటుచేసుకుంది. మునిమడుగుకు చెందిన లక్ష్మీనర్సమ్మ గ్రామంలోని డీలర్ ఆంజనేయులు, కుమార్తె అనిత, బియ్యం తక్కువతూకం వేస్తున్నారని ప్రశ్నించింది. దీంతో డీలర్, కుమార్తెలు కలిసి ఆమెను దురుసుగా మాట్లాడి చితకబాదినట్లు బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. లక్ష్మీనర్సమ్మ తల్లిదండ్రులతో కలిసి పెనుకొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. ఈ విషయం సోషల్ మీడియాలో హల్‌చల్ చేయగా తూనికలు కొలతలశాఖ అధికారి శంకర్, రాష్ట్ర వినియోగదారుల రక్షణ మండలిసభ్యులు సురేష్‌కుమార్‌ల ఆధ్వర్యంలో మునిమడుగు స్టోర్ నంబర్ 23పై దాడులు నిర్వహిం చారు.

ప్రభుత్వం నిషేధించినటువంటి 1, 2, 5కేజీల రాళ్లు దుకాణంలో వినియోగి స్తు న్నందున దుకాణాన్ని సీజ్‌చేసి కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

ఘనంగా భద్రతా వారోత్సవాలు

కొత్తచెరువు,జనవరి4: సత్యసాయి వాటర్‌ప్లాంటులో పని చేస్తున్న సిబ్బంది భద్రతా వారోత్సవాలు నిర్వహించారు. గురువారం స్థానిక సత్యసాయి వాటర్ ప్రాజెక్టులో దుర్గాప్రసాద్ అధ్యక్షతన బోర్డ్ డీఈ రాజ్‌కుమార్, ప్రాజెక్టు మేనేజర్ మోహన్‌దాస్, సేఫ్టీ ఇంజనీర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సిబ్బందికి ఈ వారోత్సవాలు నిర్వహించారు. కార్మికులు ఏవిధంగా పనులు చేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, కొండయ్య, రంజిత్, సూపర్‌వైజర్లు జయకుమార్, రమేశ్ పాల్గొన్నారు.


నగదు అందజేస్తున్న వెలుగు సిబ్బంది

చంద్రన్నబీమా పంపిణీ

ఓబుళదేవరచెరువు , జనవరి 4 : ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన సీనియర్ విలేకరి కృష్ణంరాజు కుటుంబానికి గురువారం చంద్రన్న బీమా క్రింద తక్షణ సాయంగా రూ. 5 వేలు పంపిణీ చేశారు. మృతడి భార్య గీతమ్మకు ఏపీఎం నాగమణి, బీమామిత్ర గంగాదేవీ అందజేశారు. మిగిలిన మొత్తాన్ని నామినీ ఖాతాలో జమ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇందిరమ్మ, టీడీపీ పార్టీ కన్వీనర్ శంకర్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి జయచంద్ర, మండల కోఆప్షన్ సభ్యులు నిజాం, నాయకులు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు పరిశీలించిన ఏపీడీ

ఓబుళదేవరచెరువు , జనవరి 4 : మండల పరిధిలోని తొట్లివారిపల్లి తదితర గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లను గురువారం ఉపాధి హామీ పతకం ఏపీడీ జ్యోతి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నిర్మాణదశలో ఉన్న మరుగుదొడ్లను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. ఆమెతో పాటు సాంకేతిక సహాయకులు రామలింగారెడ్డి, లక్ష్మీకర్‌రెడ్డి, ఏపీడీ సహాయకులు ప్రతాప్‌రెడ్డి, సీనియర్ మేట్‌ల సంఘంఅధ్యక్షులు మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

స్వచ్ఛతకు సమష్టి కృషి


స్వచ్ఛర్యాలీలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

పుట్టపర్తిలో, జనవరి 4 : :స్వచ్ఛ పుట్టపర్తి కోసం సమిష్టి కృషి చేయాలని మున్సిపల్ ఛైర్మన్ బెస్త చలపతి పిలుపునిచ్చారు. గురువారం అధికారులు, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో విద్యార్థులు స్వచ్ఛత ర్యాలీ చేపట్టారు. అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రంలో అదేస్థాయిలో పరిశుభ్రత కోసం సమిష్టి కృషి చేయాలని ఛైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పుడా ఛైర్మన్ కడియాల సుధాకర్, డాక్టర్ నాగరాజు నాయక్, చెన్నకేశవులు, రామాంజినేయులు, చింతా దామోదర్, కోటేశ్వరరావు, శివయ్య పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

అనంతపురం రూరల్, జనవరి4 : ఆర్టీసీలోని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. గురువారం పర్సనల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన అశ్విన్‌కుమార్‌ను ఎన్‌ఎంయూ రీజినల్ నాయకులుకలిశారు. ఈ సందర్భగా పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రీజియన్‌లో పెండింగ్‌లో ఉన్న గ్రేడ్-1 పదోన్నతులు, బదిలీలు, క్లరికల్ సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు

జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్‌విప్ పల్లె రఘునాథరెడ్డి



కొత్తచెరువులోసంక్రాంతి సరుకులు పంపిణీ చేస్తున్న చీఫ్‌విప్ పల్లె , డబుకవారిపల్లిలో చంద్రన్న కానుకలను అందజేస్తున్న నాయకులు

కొత్తచెరువు,జనవరి4: రేషన్‌కార్డు లేని ప్రతి పేదవాడికి నూతనంగా రేషన్‌కార్డులు మంజూరు చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తామని ప్రభుత్వ చీఫ్‌విప్ పల్లె రఘునా థరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని నాగిరెడ్డిపల్లి, ఇరగంపల్లి పంచాయతీల్లో జన్మభూమి -మాఊరు కార్యక్రమంలో పల్లె పాల్గొన్నారు. అంతేకాక పేదవారి కోసం సంక్రాంతి కానుకలు అందజేయడంతో పాటు చంద్రన్నబీమా కింద రూ.15 చెల్లిస్తే రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించామ న్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ వాణిశ్రీనివాస్, సర్పంచ్‌లు సుబ్రహ్మణ్యం, లక్ష్మీదేవి, ప్రత్యేకా ధికారి ఓబులపతి, తహసీల్దార్ వసంత కుమార్, ఎంపీడీఓ రఘునాథగుప్తా, జిల్లా కార్యదర్శి సాలక్కగారి శ్రీనివాసులు, మండల కన్వీనర్ దామోదర్, కొండసాని సురేశ్‌రెడ్డి, సూపర్‌వైజర్ ప్రశాంతి, ఏఓ సతీశ్‌బాబు, ఏపీఎం సూర్యనా రాయ ణ, డాక్టర్ సునీల్, పశు వైద్యాధికారి సత్యనారాయణ, ఎస్‌ఐ రాజేశ్, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు , జనవరి 4 : ప్రజా సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని చేపడుతోందని ఎంపీపీ ఇస్మాయిల్ , మండల ప్రత్యేక అధికారి శివప్రసాద్‌రాజులు పేర్కొన్నారు. గురువారం మండలంలోని మామిళ్ళకుంట్లపల్లి , డబురువారిపల్లి గ్రామాల్లో సర్పంచు భాస్కర్‌రెడ్డి, బిందుమాధవి అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాలను , అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.

ఆకట్టుకున్న అంగన్‌వాడీ ఎగిబిషన్ : జన్మభూమి కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అంగన్‌వాడీ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగరత్నమ్మ , లలితమ్మల, కార్యకర్తలు ఆధ్వర్యంలో కా ర్యాక్రమం జరిగింది. మండల ప్రత్యేక అధికారి శివప్రసాద్‌రాజు, ఎంపీపీ ఇస్మాయిల్, జడ్పీటీసీ ఓబుళరెడ్డి, తహసీల్దార్ ఎల్‌రెడ్డి, ఎంపీడీఓ కావలినాగరాజు, వైస్ ఎంపీపీ ఎద్దుల ఇందిరమ్మ, తదితరులు సందర్శించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

అమడగూరు , జనవరి 4 : మండల పరిధిలోని జౌకలకొత్తపల్లి గ్రామంలో సర్పంచు ప్రభావతమ్మ ఆధ్వర్యంలో అధికారులు జన్మభూమి - మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి ధులుగా ప్రత్యేక అధికారి రామసుబ్బారెడ్డి, తహ సీల్దార్ సుబ్బలమ్మ, ఎంపీడీఓ చంద్రా రెడ్డిలు హాజర య్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మార్కెట్‌యార్డు ఛైర్మెన్ క్రిష్ణమూర్తి మాట్లాడారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమం తాలు, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ ప్రభా కర్‌రెడ్డి, ఎంపీపీ వెంకటరమణమ్మ, మండల ప్రత్యేక అధికారి రామ ‍సుబ్బారెడ్డి, ఎంపీడీఓ చంద్రారెడ్డి, తహసీల్దార్ సుబ్బలక్ష్మి, ఐసీడీఎస్ , సూపర్ వైజర్ లక్ష్మీదేవమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం,జనవరి4 : ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలని ఎంపీపీ చింతకాయల రవి, ప్రత్యేకాధికారి చంద్రశేఖర్ అధికారులకు తెలిపారు. మండలంలోని అగ్రహారంలో గురువారం జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఎంపీపీ, ప్రత్యేకాధికారి మాట్లాడుతూ..ప్రజల నుంచి వచ్చే వినతులను పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ వెంకటనారాయణరెడ్డి, ఇన్‌చార్జ్ తహసీల్దార్ ఈశ్వరయ్య, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎంఈఓ గోపాల్‌నాయక్, ఏఓ నటరాజ్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

పుట్టపర్తిరూరల్,జనవరి4: జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిందని, సద్వినియోగం చేసుకోవాలని మంగళకర డిగ్రీ కళాశాల విద్యార్థులు పిలుపునిచ్చారు. కరస్పాండెంట్ స త్యప్రకాశ్, ప్రిన్సిపాల్ మహేశ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పుట్టపర్తిలో: -ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి- మాఊరు వేదిక అయిందని పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని 5, 6 వార్డుల్లో గురువారం జన్మభూమి కార్యక్రమం నిర్వహిం చారు. లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బెస్త చలపతి, వైస్‌ఛైర్మన్ కడియాల రాము, పుడా ఛైర్మన్ కడియాల సుధాకర్, కౌన్సిలర్లు లక్ష్మీదేవ మ్మ, నారాయణరెడ్డి, చెన్నకృష్ణమ్మ, ఏఈ మురళీ ధర్, డాక్టర్లు కృష్ణయ్య, వీరభద్రరావు, నాయ కులు చెన్నకేశవులు, రామాంజినేయులు, చింతా దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

నల్లమాడ , జనవరి 4 : ఇది రైతుల ప్రభుత్వమని , 67 ఏళ కాంగ్రెస్ పార్టీ చేయలేని అభివృద్ధి పనులను మూడేళ్ళలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని ప్రభుత్వ చీఫ్‌విఫ్ పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలం లోని రెడ్డిపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద జన్మభూమి - మాఊరు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చీఫ్‌విఫ్ పల్లె రఘునాథరెడ్డి పాల్గొన్నారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఆధ్వర్యంలో గర్భవతులకు సా మూహిక సీమంతాలుజరిపారు.కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ ఛైర్మెన్ కేశవరెడ్డి, రెడ్డిపల్లి సర్పంచు సూర్య నారాయణ, మండల టీడీపీ కన్వీనర్ మైలే శివశంకర్, మాజీ కన్వీనర్ కేశవరెడ్డి, నాయకులు మంజునాథరెడ్డి, గడ్డం రమణారెడ్డి, సలాంఖాన్, హరిక్రిష్ణ, ఎల్ఐసీ నరసింహులు, పాపారాయుడు, తదితరులు పాల్గొన్నారు.

హంద్రీనీవా కాలువ నిర్మాణ పనుల అడ్డగింత

కోర్టు ఆదేశాలతో పనులు ప్రారంభం - ప్రతిఘటించిన రైతులు

పుట్టపర్తిరూరల్,జనవరి4: పుట్టపర్తి పట్టణ సమీపంలోని 9వ ప్యాకేజిలో పెండింగ్‌లో ఉన్న హంద్రీనీవా కాలువ నిర్మాణ పనులను హైకోర్టు ఆదేశా లతో అధికారులు గురువారం ప్రారంభించారు. 9వ ప్యాకేజికి సంబం ధించి రైతుల భూమి 14 ఎకరాలకు పైగా భూమిలో దాదాపు 500 మీటర్ల పనులు జరుగుతున్నాయి. ఈ భూమికి ప్రభుత్వం ఇచ్చే పరిహారం చాలా తక్కువని, మార్కెట్ ధర సక్రమంగా ఇవ్వాలని రైతులు ముమ్మనేని వెంకటరాముడు, కిష్టప్ప, శ్రీనివాసులు తదితరులు హైకోర్టుకు వెళ్లారు. ఈ వివాదం కోర్టులో ఉండగా భూమికి తూర్పు, పడమటి వైపు హంద్రీనీవా కాలువ పనులు పూర్తీ చేశారు. మధ్యలో కాలువ నిర్మాణం ఇంకా మొదలు పెట్టలేదు. 5 నెలల క్రి తం రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు,పోలీసు బందోబస్తుతో కాలువ పనులకు శ్రీకారం చుట్టగా, రైతులు పెద్దఎత్తున ప్రతిఘటించారు. హైకోర్టు నుంచి స్టే తెచ్చి పనులు ఆపివేశారు. డిసెంబర్ 29న హైకోర్టు ఉత్తర్వులు మంజూరు చేయగా, అధికారులు సమయంచూసి గురువారం పనులు చేయడానికి యంత్రాలతో తరలి రాగా, సంబంధిత రైతులు ఆందోళన చేపట్టారు. కాలువ


పనులను అడ్డుకుంటున్న గ్రామస్థులు

నిర్మాణంలో తూర్పువైపు భూములకు ఎక్కువ పరిహారం ఇచ్చారని, తమకు తక్కువ పరిహారం చెప్పడం న్యాయం కాదని అధికారు లను నిలదీశారు. హైకోర్టు నుంచి తాము స్టే తెచ్చే వరకు పనులు చేపట్టరాదని అడ్డగించారు. అక్కడున్న ట్రైనీ కలెక్టర్, కదిరి ఆర్డీఓ రామ్మోహాలు మాట్లాడు తూ హైకోర్టు ఆదేశా లతో తాము పనులు చేస్తున్నామని, మీకు అం దాల్సిన పరిహారాన్ని కోర్టులో ప్రభుత్వం జమ చేసిందని, పనులు జరుగుతుండగానే మీరు కోర్టులో వాదించుకోవచ్చని రైతులకు తెలిపారు. పనులను అడ్డుకోబో యిన రైతులను పోలీసులు అక్కడి నుంచి తరలించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రామవర్మ, ఈఈ శ్రీనివాసులు, డీఈ విశ్వనాథం, తహసీల్దార్ సత్యనారాయణ, పుట్టపర్తి, కొత్తచెరువు సీఐలు పాల్గొన్నారు.

నేడే చీఫ్‌విప్ , ఎంపీ రాక

ఓబుళదేవరచెరువు , జనవరి 4 : నేడు కొండకమర్లలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత ఎన్‌టీ రామారావు విగ్రహావిష్కరణకు ప్రభుత్వ చీఫ్‌విప్ పల్లె రఘునాథరెడ్డి, హిందూపురం ఎంపీ నిమ్మలకిష్టప్పలు , జడ్పీఛైర్మెన్ నాగరాజులు వస్తున్నట్లు రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ అల్లాబకష్ , ఎంపీపీ ఇస్మాయిల్, మండల పార్టీ కన్వీనర్ శంకర్ నాయుడులు తెలిపారు. విగ్రహావిష్కరణతో పాటు జన్మభూమి - మాఊరు కార్యక్ర మానికి హాజరవుతారన్నారు. కార్యక్రమానికి టీడీపీ నాయ కులు, కార్యకర్తలు , అభిమానులు , ప్రజా ప్రతినిదులు హాజరు కావాలని వారు కోరారు.

ఆరునెలలుగా రేషన్ లేదు

పుట్టపర్తి, జనవరి 4: ఆరునెలలుగా రేషన్ సరుకులు ఇవ్వడం లేదని రమావతి అనే మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. వేలిముద్రలు పడటం లేదని రేషన్ నిరాకరించారని తెలిపింది. ఎన్నిసార్లు అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేదని వాపోయింది. 6వ వార్డులో నివాసముంటున్నానని, తన గోడును ఎవరూ పట్టించుకోవడం లేదని అధికారు లు, ప్రజాప్రతినిధులు న్యాయం చేయాలని కోరుతోంది.

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

కణేకల్లు , జనవరి 4 : మహిళా సమతా సొసైటీ ఆధ్వర్యంలో గురువారం గెణిగెర, బ్రహ్మసముద్రం గ్రామాల్లో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కల్పించినట్లు ఆ సంఘం సభ్యులు గీత, రుక్మిణి, భాగ్య తెలిపారు. ఆడపిల్లలకు చదువు ఆవశ్యకతపై మల్లె మొగ్గ అనే నాటకం ప్రదర్శించారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ప్రమీళ, అంజినమ్మ, నాగమ్మ, లక్ష్మీదేవి, సురేఖ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమాచారం

రాయదుర్గం : శాసనసభ్యులు, గ్రామీణ గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు నియోజకవర్గంలో ఉంటారు. ఉదయం కణేకల్లు మండలం గెణిగెర, జక్కలవడికి గ్రామాల్లో నిర్వహించే జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో పాల్గొంటారు.

సినిమా గైడ్

రాయదుర్గం
మధు : ఎంసీఏ
కేవీ ప్యాలెస్ : హలో
ఎస్‌వీ సినిమాక్స్ : టూ కంట్రీస్
కణేకల్లు
శ్రీ చిక్కణ్ణేశ్వర : ఎంసీఏ
ఉద్దేహాళ్ : తాజ్ : ఎంసీఏ

నేటి జన్మభూమి-మాఊరు

రాయదుర్గం పట్టణం : 11, 12, 13, 14 వార్డులు
రాయదుర్గం మండలం : ఆవులదట్ల, నాగిరెడ్డిపల్లి
గుమ్మఘట్ట : గలగల, కేపీ దొడ్డి
బొమ్మనహాళ్ : బొల్లనగుడ్డం, కళ్లుహోళ
కణేకల్లు : గెణిగెర, జక్కలవడికి
డీహీరేహాళ్ : నాగలాపురం, సోమలాపురం

టీడీపీ నాయకుల దోపిడీకి ప్రజలే అడ్డుకట్ట వేయాలి



ప్రజలతో మాట్లాడుతున్న కాపు

డీ హీరేహాళ్, జనవరి 4: అధికార తెలుగుదేశం పార్టీ నాయకులు దోపిడీ, దౌర్జన్యాలకు ప్రజలే అడ్డుకట్టు వేయాలని రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి కోరారు. గురువారం డీ హీరేహాళ్ మండలం తిమ్మలాపురంలో వైసీపీ రచ్చబండ నిర్వహించింది. కాపు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో నాయకులు ప్రజాధనం దోచుకుంటున్నారన్నారు. జగన్ మోహన్‌రెడ్డి సీఎం అయితే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ వన్నూరుస్వామి, సోమలాపురం సర్పంచ్ సుదర్శనరెడ్డి, మండల నాయకుడు సందీప్, అంజి, శివ, సిద్దాపురం రవి, మంజునాథ్, బోజరాజ్‌నాయక్, కాదలూరు హనుమంతరెడ్డి పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

బొమ్మనహాళ్, జనవరి 4 : ప్రభుత్వం అమలు చేస్తున్న సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. ఈ మేరకు దేవగిరిలో జన్మభూమి సందర్భంగా మండల ప్రత్యేకాధికారికి వినతిపత్రం సమర్పించారు. సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి ఉపాధ్యాయులకు పెన్షన్లు పూర్వ పద్ధతిలో అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆదినారాయణ, నాగరాజు, రామలక్ష్మీ పాల్గొన్నారు.



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న మంత్రి కాలవ, జడ్పీ చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ తదితరులు



విద్యార్థినికి స్కాలర్‌షిప్‌ను అందజేస్తున్న మంత్రి కాలవ శ్రీనివాసులు

చంద్రబాబు పాలనలోనే స్వయంసమృద్ధి సాధ్యం : మంత్రి

గుమ్మఘట్ట, జనవరి 4 : రాష్ట్రంలో చంద్రబాబు పాలనతోనే స్వయం సమృద్ధి సాధ్యపడుతుందని సమాచార పౌర సంబంధాలు, గ్రామీణ గృహ నిర్మాణ శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం గొల్లపల్లి గ్రామంలో నిర్వహించిన జన్మభూమి-మా ఊరు గ్రామసభలో మంత్రితో పాటు జడ్పీ చైర్మన్ పూల నాగరాజు, మాజీ ఎమ్మెల్సీ మెట్టు గోవిందరెడ్డి పాల్గొన్నారు. మొదట కార్యక్రమం వద్ద ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను తిలకించి గొర్రెల పెంపకం దారుల కోసం డీఆర్‌డీఏ, వెలుగు ద్వారా కొనుగోలు చేసిన పొట్టేళ్లను పరిశీలించారు. రైతురథం ట్రాక్టర్‌ను రైతులకు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పేద రైతులకు, మహిళలకు రుణ సౌకర్యాలు కల్పించడంతో పాటు పేదలకు పక్కా ఇళ్లు, పింఛన్లు అందించి అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. బిడ్డ పుట్టినప్పటి నుంచి ఎదిగి విద్యాభ్యాసం పూర్తయ్యేదాకా ప్రభుత్వం ఆరోగ్య, విద్య ఖర్చులను భరిస్తుందన్నారు. పేదల కోసం ఎన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నా ముఖ్యమంత్రిని ఆశీర్వదించమని కోరడమే తప్ప ప్రజల్ని తామేమీ కోరుకోమన్నారు. గొల్లపల్లి గ్రామంలో ప్రజలు చాలాకాలంగా వెనుకబాటుతనానికి గురవుతున్నారని, ప్రజలకు అవసరమైన సౌకర్యాలన్నీ కల్పించేందుకు నిధులు మంజూరు చేస్తామన్నారు. జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ప్రజాసంక్షేమం కోసం ప్రభుత్వం నిర్విరామంగా కృషి చేస్తుందని, అందుకు మనమందరం సహకారం అందించాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణంలో గ్రామం వెనుకబడి ఉందని, వీటి ఆవశ్యకతపై గ్రామానికి చెందిన విద్యార్థి లోకేష్ సమావేశంలో అనర్గళంగా ప్రసంగించి ప్రజలను చైతన్యపరిచారు. రూ. వెయ్యి కోట్లకు పైగా నిధులతో మండలంలో భైరవాన్‌తిప్ప ప్రాజెక్టుకు త్వరలోనే హంద్రీనీవా జలాలను మళ్లించే పనులను ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయేంద్ర, ఎంపీపీ పాలయ్య, మాజీ ఎంపీపీ గిరిమల్లప్ప, జగదీష్, ఓబానాయక్, డీఆర్‌డీఏ పీడీ రామారావు, అగ్రికల్చర్ ఏడీ శ్రీరామమూర్తి, హౌసింగ్ పీడీ సెల్వరాజ్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కళా ప్రదర్శన : జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం గొల్లపల్లి గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంపై కళాబృందం ఆలపించిన జానపద గేయాలు పలువురిని ఆకట్టుకున్నాయి. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడే విధంగా మరుగుదొడ్లు నిర్మించుకుని, వినియోగించుకునేందుకు కళాకారుల బృందం సభ్యులు హరికృష్ణ ఆధ్వర్యంలో డప్పువాయిద్యాలతో నృత్యం చేస్తూ ఆకట్టుకున్నారు.

రాయదుర్గంరూరల్‌లో : ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో శ్రీనివాసులు కోరారు. గురువారం బీఎన్‌హళ్లి, టీ వీరాపురం గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని సర్పంచ్‌లు సుంకన్న, కుళ్లాయప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా పింఛన్లు, రేషన్‌కార్డులు అందించామన్నారు. బీఎన్‌హళ్లి గ్రామంలో వీధి దీపాలు లేవంటూ గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో కొందరు యువకులు చందాలు వేసుకుని వీధి దీపాలు ఏర్పాటు చేసుకున్నారని సర్పంచ్ కుళ్లాయప్పపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పశువైద్యులు శిరీష, ఎంపీపీ భారతి, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ నందకిషోర్, హెచ్‌ఎం నారాయణ, ఏవో విజయ్ జ్యోద్ కుమార్, సూపర్‌వైజర్లు భారతి, పద్మావతి, ఏపీవో అప్పస్వామి నాయుడు, ఎంపీటీసీ రామాంజనేయులు పాల్గొన్నారు.

కణేకల్లులో : పూలచెర్ల, గోపులాపురం గ్రామాల్లో గురువారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ వాణిశ్రీ ఆధ్వర్యంలో పూలచెర్లలో నిర్వహించిన కార్యక్రమంలో 194 అర్జీలు వచ్చాయి. అనంతరం 24 నూతన రేషన్ కార్డులు, 158 స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశారు. గోపులాపురం గ్రామంలో ఎంపీడీవో రెహానాబేగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎంపీపీ షేక్ ఫాతిమాబీ, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బసవరాజు, టీడీపీ కన్వీనర్ లాలెప్ప హాజరయ్యారు.

బొమ్మనహాళ్‌లో : ఐఎస్‌ఎల్ బిల్లుల చెల్లింపుపై స్పష్టత లేదని కాంట్రాక్టర్లు అగ్రిమెంట్ ద్వారా లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరడం లేదని, నిర్మాణాలు ఆగిపోయాయని హరేసముద్రంలో లబ్ధిదారులు ఆందోళనకు దిగారు. గురువారం తహసీల్దార్ శివయ్య ఆధ్వర్యంలో హరేసముద్రంలోను, ప్రత్యేకాధికారి సనావుల్లా ఆధ్వర్యంలో దేవగిరిలోను జన్మభూమి మా ఊరు కార్యక్రమాలు నిర్వహించారు. మరుగుదొడ్ల నిర్మాణాలకే బిల్లులు చెల్లించారని గ్రామంలో ఎన్టీఆర్ ఇళ్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని లబ్దిదారులు కోరారు. అనంతరం ఆయా గ్రామాల్లో రేషన్‌కార్డులు, స్కాలర్ షిప్‌లు, డ్వాక్రా మహిళల రుణాలు, సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు భాగ్యమ్మ, తిప్పేస్వామి, ఎంపీటీసీ టీవీఎస్ భారతి, అప్పారావు, ఎంఈవో భీమప్ప, ఈవోఆర్డీ కొండయ్య, ఏఈలు హమీదుల్లాబేగ్, సుధాకర్, లక్ష్మీనారాయణ, ఆర్ఐ రామాంజినేయులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

డీ హీరేహాళ్‌లో : మండలంలోని హులికల్లు(కల్యం), మల్లికేతి గ్రామాల్లో గురువారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. హులికల్లులో ఎంపీడీవో టీం, మల్లికేతిలో తహసీల్దార్ టీం నేతృత్వంలో కొనసాగింది. కల్యంలో 20 మంది గర్భిణులకు కల్యం సర్పంచ్, టీడీపీ నాయకుడు తిప్పేస్వామి చీరలు, పసుపూ కుంకుమ ఇచ్చి సీమంతం చేశారు. హులికల్లు, మల్లికేతి గ్రామాల్లో జరిగిన జన్మభూమి మా ఊరు సభల్లో ముందుగా సీ.ఎం. సందేశం చదివి వినిపించారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ గొడిశలపల్లి హనుమంతరెడ్డి, కల్యం సర్పంచ్ తిప్పేస్వామి, కాదలూరు మోహన్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ పాల్తూరి పుష్పావతి, తహసీల్దార్ కుప్రా, ఎంపీడీవో శివయ్య, ఈవోపీఆర్‌డీ శ్రీనివాసులు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ హరికృష్ణా, పీఆర్ జేఈ ఫజులుల్లా, వ్యవసాయశాఖ ఏవో నిర్మల్ కుమార్, ఐకేపీ ఏపీఎం జయచంద్రారెడ్డి, ఇరిగేషన్ జేఈ చెన్నారెడ్డి, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి, వీఆర్‌వో శ్రీకాంత్, సాక్షరాభారత్ ఎంసీవో మారుతి, పశువైద్యాధికారి రమేష్, వైద్యులు రామాంజనేయులు, కెంచె లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

బహిరంగ మలమూత్ర విసర్జనకు స్వస్తి పలకాలి

రాయదుర్గంటౌన్, జనవరి 4 : ప్రజలు బహిరంగ మలమూత్ర విసర్జనకు స్వస్తి పలకాలని బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి పేర్కొన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జన నివారణపై అవగాహన కల్పిస్తూ గురువారం బాలికల జూనియర్ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కళాశాల వద్ద నుంచి ప్రభుత్వాస్పత్రి, పాత బస్టాండు, గాంధీ సర్కిల్ మీదుగా వినాయక సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగింది. అక్కడ మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ప్రసాద్, రాజయ్య, శ్రీరాములు, వెంకటేశులు, రాధాదేవి, ట్రాఫిక్ ఎస్ఐ హైదర్‌వలీ, విద్యార్థినులు పాల్గొన్నారు.

రాయదుర్గంరూరల్‌లో : ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ప్రతి ఇంటికి మరుగుదొడ్డి అవసరమని ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రామలింగప్ప పేర్కొన్నారు. గురువారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి ఉడేగోళంలో మానవహారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మరుగుదొడ్ల ఆవశ్యకతను గ్రామప్రజలకు వివరించామన్నారు. చిత్రలేఖనంలో శిరీష, వ్యాసరచనలో విశాలాక్షి, శిరీష, జవహర్‌బాబు గెలుపొందారు. వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తిరుమలేష్, అధ్యాపకులు గురుమూర్తి, జనార్ధన, వెంకటస్వామి, రవీంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్‌లో : స్వచ్ఛభారత్‌పై హరేసముద్రంలో పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. గురువారం పాఠశాల హెచ్‌ఎం యూసుఫ్‌ఖాన్, వాసు ఆధ్వర్యంలో విద్యార్థులు గ్రామవీధులలో ప్లకార్డులు చేతపట్టి ర్యాలీ చేశారు. గ్రామ, ఇళ్ల పరిసరాలు, మురుగుకాలువలు శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ప్రతి కుటుంబం మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఆర్పీ ఇస్మాయిల్, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థినులు



బొమ్మనహాళ్‌లో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

మార్కుల జాబితా ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు

రాయదుర్గంరూరల్, జనవరి 4 : మండలంలోని 74 ఉడేగోళం ఎంపీయూపీ పాఠశాల, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు 5, 7వ తరగతి మార్కుల జాబితా ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని గ్రామానికి చెందిన విజయ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ప్రభుత్వం బ్యాక్‌లాగ్ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ఉద్యోగ ఖాళీలకు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం 5, 7 తరగతి మార్కుల జాబితా తప్పనిసరిగా ఇవ్వాలని చెప్పడంతో రెండు రోజుల నుంచి ఆయా తిరిగినా హెచ్‌ఎంలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. విషయాన్ని ఎంఈవో నాగమణి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకపోయిందన్నారు. దరఖాస్తు గడువు 12వ తేదీన ముగియనుండటంతో త్వరితగతిన మార్కుల జాబితాను ఇవ్వాలని కోరారు.

రాప్తాడు

రాప్తాడు - అనంతపురం రూరల్ - ఆత్మకూరు - చెన్నేకొత్తపల్లి - కనగానపల్లి - రామగిరి

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

అనంతపురం టౌన్, జనవరి 4 : స్థానిక కృష్ణకళామందిర్‌లో ఏర్పాటు చేసిన జన్మభూమి సాంస్కృతిక కేంద్రంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కళాకారులు ప్రదర్శించిన కళారూపాలు రంజింపజేశాయి. ప్రభుత్వ పథకాలపై సందేశాలు, జానపద గేయాలు ప్రజలను ఆలోచింపజేశాయి. యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, సాయితేజ డ్యాన్స్ అకాడమీ, పలు పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు.

జన్మభూమితో సమస్యల పరిష్కారం

రాప్తాడు, జనవరి 4: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమి-మాఊరు కార్యక్రమం ద్వారా గ్రామాల్లోని ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని ఏపీఎంఐపీ పీడీ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం మండలంలోని బుక్కచెర్ల, బొమ్మేపర్తి గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. బొమ్మేపర్తిలో చంద్రన్న సంక్రాంతి కానుకలు, చంద్రన్న బీమా పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి గురుమూర్తి, తహసీల్దార్ నాగభూషణం, ఎంపీడీఓ శ్రీనివాసులు, సర్పంచులు మధుసూదన్‌రెడ్డి, ఎర్రిస్వామి, మండల టీడీపీ కన్వీనర్ నారాయణస్వామి పాల్గొన్నారు.

కనగానపల్లి,జనవరి4:అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించి ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ పద్మగీత పేర్కొన్నారు. వేపకుంట గ్రామంలో తహసీల్దార్ కుమారస్వామి అధ్యక్షతన గురువారం నిర్వహించిన జన్మభూమిలో ఆమె పాల్గొన్నారు. కొండపల్లి పంచాయతీలో ఎంపీడీఓ కుళ్లాయిస్వామి ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓఆర్‌డీ మమతాదేవి, వైద్యాధికారి లక్ష్మీప్రసాద్, సీడీపీఓ గాయత్రి, సర్పంచ్ సల్లక్క, ఎంపీటీసీ మల్లక్క, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ కిరణ్‌తేజ్, టీడీపీ మాజీ కన్వీనర్ సుధాకర్‌చౌదరి పాల్గొన్నారు.

అనంతపురం రూరల్, జనవరి 4: తెలుగుదేశం పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని జడ్పీటీసీ వేణుగోపాల్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని కొడిమి గ్రామంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయాధికారి వాసుప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జడ్పీటీసీ మాట్లాడారు. అనంతరం కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందించారు. ఇటీవల గ్రామంలో ఈతకు వెళ్లి మృతిచెందిన విద్యార్థి కుటుంబానికి బాల బీమా పథకం కింద వచ్చిన రూ.25వేలు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు యల్లప్ప, ఆదినారాయణ, సర్పంచు పద్మావతి, మండల అధికారులు లోక్‌నాథ్ చౌదరి,వీఆర్‌ఓ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో సామాన్యులకు ఉన్నత జీవన ప్రమాణాలు పెంపొందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని గురువారం రాజీవ్‌కాలనీ, రుద్రంపేట పంచాయతీల్లో నిర్వహించారు. కార్యక్రమంలో వడ్డెర ఫెడరేషన్ చైర్మన్ దేవళ్ళ మురళి, రాజీవ్‌కాలనీ సర్పంచు పెదయ్య, బ్రాహ్మణ సంఘం అసోసియేషన్ సభ్యులు రఘునాథరావు, ఎంపీడీఓ ఓబుళమ్మ, ఏఈ శివప్రసాద్, ఎంపీటీసీలు అబ్దుల్ రహీం, జయమ్మ, తహసీల్దార్ అన్వర్ హుస్సేన్, జిల్లా కాఆర్డినేటర్ అధికారి అరుణకుమారి, హౌసింగ్ డీఈ లక్ష్మినారాయణమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ మద్దయ్య పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి,జనవరి4:తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతోందని టీడీపీ సీనియర్ నాయకులు ఎల్.నారాయణచౌదరి పేర్కొన్నారు. మండలంలోని న్యామద్దల, ముష్టికోవెల గ్రామాలలో గురువారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామసభలు సర్పచ్‌లు బండారు వందన, నీరుగంటి గోపాల్ అధ్యక్షతన జరిగాయి. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ధ్యేయంగా మంత్రి పరిటాల సునీత కష్టపడి పని చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ వైస్‌చైర్మన్ దండు ఓబిలేశు, ఎంపీపీ అంకే అమరేంద్ర, ఎంపీడీఓ రామాంజినేయులు, తహసీల్దార్ నాగరాజు, కన్వీనర్ రామకృష్ణారెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీరాములు పాల్గొన్నారు.

రామగిరి: మండలంలోని పోలేపల్లిలో గురువారం జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఎంపీపీ పరంధామయాదవ్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు ఎంతో శ్రమించి అభివృద్ధి చేస్తున్నారని, మనం ఆయనకు సహకరించాలన్నారు. ఉచిత వైద్య, పశువైద్య శిబిరాలు, పౌష్టికాహార స్టాల్స్, సామూహిక సీమంతాలు, చంద్రన్న కానుకల పంపిణీ చేపట్టారు. ప్రత్యేకాధికారి వెంకటరావు, ఎంపీడీఓ నరసింహులు, తహసీల్దార్ ఆదినారాయణ, టీడీపీ మండల కన్వీనర్ సుబ్బరాయుడు, సర్పంచ్‌లు ముత్యాలమ్మ, శ్రీనివాసులు, ట్రాన్స్‌కో ఏఈ నాగరాజు, ఏఓ ఉదయకుమార్ పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ, జనవరి4 : జన్మభూమి కార్యక్రమంలో ప్రతి విద్యార్థి భాగస్వాములై మాతృరుణం తీర్చుకోవాలని జేఎన్‌టీయూ వీసీ ఆచార్య శ్రీనివాస్‌కుమార్ పిలుపునిచ్చారు. జన్మభూమి కార్యక్రమం పురస్కరించుకుని జేఎన్‌టీయూ నుంచి శారదానగర్ వరకూ గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం చేపట్టిన బృహత్తర కార్యక్రమని, విద్యార్థులు చురుకుగా పాల్గొని ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో రెక్టార్ సుబ్బారావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య, డైరెక్టర్లు సత్యనారాయణ, మేనేజ్‌మెంట్ విభాగాధిపతి నారాయణరెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు జితేంద్రగౌడ్, లక్ష్మన్న, బసయ్య, జయరామిరెడ్డి, రాజేష్, శ్యామ్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



కనగానపల్లిలో స్టాళ్లను పరిశీలిస్తున్న అధికారులు



మాట్లాడుతున్న ఎల్.నారాయణచౌదరి

సంక్షిప్తం

బ్యాంకు ఉద్యోగుల వితరణ

కనగానపల్లి,జనవరి4: ఆర్డీటీ చేపడుతున్న స్పందించు-సాయమందించు కార్యక్రమానికి మామిళ్లపల్లి ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఉద్యోగులు స్పందించారు. అనాథపిల్లల విద్య కోసం ఆర్డీటీ చేస్తున్న కృషికి తమవంతు సహకారం అందిస్తామన్నారు. మేనేజర్ రామ్మోహన్, సిబ్బంది విరాళాలు ఇస్తున్నట్టు అంగీకార పత్రాన్ని ఏటీఎల్ కిష్టకు గురువారం అందించారు. ప్రతినెలా తమ జీతంలోకొంత మొత్తాన్ని అందిస్తామన్నారు.

రుణమాఫీ పత్రాల పంపిణీ

రాప్తాడు, జనవరి 4: మండలంలోని బండమీదపల్లి పంచాయితీ కార్యాలయంలో గురువారం రైతులకు రుణమాఫీ పత్రాలు పంపిణీ చేశారు. సర్పంచ్ శ్రీనివాసులు, గ్రామ రెవెన్యూ కార్యదర్శి గోవిందు నాయక్‌లు దాదాపు 750 మంది రైతులకు పత్రాలు పంపిణీ చేశారు. పత్రాలను బ్యాంకు అధికారులకు అందించాలని తెలిపారు.

జేఎన్‌టీయూఏ క్రికెట్ జట్టుకు పీవీకేకే విద్యార్థి ఎంపిక

అనంతపురం రూరల్,జనవరి4 : జేఎన్‌టీయూఏ క్రికెట్ జట్టుకు పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల ఎంబీఏ విద్యార్థి హరీష్ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్‌రమేష్‌బాబు తెలిపారు. ఈ మేరకు గురువారం విద్యార్థిని కళాశాల యాజమాన్యం మెమెంటో అందించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థి ఈ నెలలో విశాఖపట్టణం ఆంధ్ర యూనివర్శిటీలో జరిగే దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయం పోటీల్లో పాల్గొంటున్నట్లు చెప్పారు. కళాశాల యాజమాన్యప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, వ్యాయామాధికారి ధనుంజయ పాల్గొన్నారు.

ఎస్కేయూ ఆచార్యునికి జీవన సాఫల్య పురస్కారం

ఎస్కేయూ, జనవరి4 : ఎస్కేయూ మేనేజ్‌మెంట్ విభాగాధిపతి ఆచార్య వేణుగోపాల్‌రావుకు భారతిదాసన్ యూనివర్శిటీ (తమిళనాడు) జీవన సాఫల్య పురస్కారం అందించనుంది. న్యూజిల్యాండ్ నుంచి డా ఇర్షాద్ అలీ, ఇండియా నుంచి ఎస్కేయూ ఆచార్యుడు వేణుగోపాల్‌రావు అందుకోనున్నారు. భారతిదాస్ యూనివర్శిటీ (తమిళనాడు)ఫైనాన్సియల్ మార్కెట్ ఇష్యూస్ అండ్ చాలెంజెస్ అంశం మీద జరిగే సదస్సులో ఈ నెల 6న పురస్కారం అందించనున్నారు.

అంగన్‌వాడీలకు వాటర్ క్యాన్ల పంపిణీ

రామగిరి,జనవరి4:మండలంలోనిఅంగన్‌వాడీ కేంద్రాలకు పుట్టపర్తి విశ్వనాథ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పరమహంస ఆధ్వర్యంలో వాటర్‌క్యాన్లు పంపిణీ చేశారు. గురువారం రామగిరి అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఎంపీపీ పరంధామయాదవ్, సర్పంచ్ శ్రీనివాసులు చేతులమీదుగా అంగన్‌వాడీ కేంద్రాలకు వాటర్‌క్యాన్లు, స్టాండ్లను అందించారు. 52 అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిణీ చేశారు. 36 మండలాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలకు ఉచితంగా పంపిణీ చేయనున్నట్టు ఫౌండేషన్ సిబ్బంది రాఘవేంద్ర తెలిపారు. దాతలను గ్రామస్థులు అభినందించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ లీలావతి, ఆయా గ్రామాల అంగన్‌వాడీ కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

చెన్నేకొత్తపల్లి,జనవరి4:స్వచ్ఛాంధ్రప్రదేశ్ ధ్యేయంగా ప్రభుత్వం మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత కల్పిస్తోందని, ప్రతి ఒక్కరు నిర్మించుకుని సద్వినియోగం చేసుకోవాలని జేఎన్‌టీయూ విద్యార్థులు ప్రజలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని బీసీ కాలనీలో మరుగుదొడ్ల ఆవశ్యకతపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 30 మందితో కూడిన బృందం లీడర్ భావన మాట్లాడుతూ..బహిరంగ మలవిసర్జన వల్ల ఎన్నో అనర్థాలు జరుగుతాయని, మరుగుదొడ్ల వాడకాన్ని తప్పనిసరిగా ఎంచుకోవాలన్నారు. కార్యక్రమంలో వీఆర్‌ఓ నజీర్, ఫీల్డ్ అసిస్టెంట్ శివ, ఆర్‌డబ్ల్యుఎస్ వర్క్ ఇన్స్‌పెక్టర్ గోవిందు పాల్గొన్నారు.

రామగిరిలో:-మండలంలోని పేరూరు మహాత్మాజ్యోతిరావ్‌పూలే బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు స్వచ్ఛభారత్‌పై ర్యాలీ చేపట్టారు. గురువారం ఉదయం విద్యార్థులు పాఠశాల నుంచి గ్రామంలోకి ర్యాలీగా వెళ్లారు. 5వ విడత జన్మభూమి-మాఊరులో పాల్గొని జరిగిన అభివృద్ధి, సమస్యల గురించి చర్చించుకోవాలని ప్రజలకు వివరించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంగీతకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కనగానపల్లి,జనవరి4:ప్రతి ఇంటి వద్ద మరుగుదొడ్లు నిర్మించుకుని వాటిని ఉపయోగించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి స్వచ్ఛభారత్‌ను నిర్మిద్దామని విద్యార్థులు నినదించారు. స్వచ్ఛభారత్-స్వచ్ఛ విద్యాలయంలో భాగంగా ఆదర్శ పాఠశాల విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడ్డారు. మరుగుదొడ్లు నిర్మించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రజనీప్రియ పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతోనే అధిక దిగుబడులు

గొందిరెడ్డిపల్లి(రాప్తాడు), జనవరి 4: సేంద్రియ ఎరువులు వాడకంతోనే అధిక దిగుబడనే వస్తాయని వ్యవసాయ శాఖ ఏఈఓ భాగ్యశ్రీ తెలిపారు. గురువారం మండలంలోని గొందిరెడ్డిపల్లి గ్రామంలో పుష్పావతి, కోసనప్ప పొలంలో వరిలో పంట కోత ప్రయోగాలు చేపట్టారు. పంటల సాగుకు తప్పనిసరిగా వ్యవసాయ మెలకువలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఈఓలు శ్రీ హర్ష, శ్రీరాములు, గ్రామ రెవెన్యూ కార్యదర్శి నాగేంద్రబాబుపాల్గొన్నారు.

సమాజ సేవతోనే గుర్తింపు

అనంతపురం రూరల్, జనవరి 4: సమాజ సేవతో గుర్తింపు దక్కుతుందని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. గురువారం మండలంలోని కక్కలపల్లి గ్రామంలో ఎస్కే యూనివర్శిటీ గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్రప్రదేశ్, మరుగుదొడ్ల ప్రాముఖ్యత గ్రామంలో ప్రజా సమస్యలపై సర్వే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పరిటాల మహేంద్ర, జడ్పీటీసీ వేణుగోపాల్, మండల కన్వీనర్ చల్లా జయక్రిష్ణ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నారాయణస్వామి, టీడీపీ నాయకులు శంకర్, పూజారప్ప పాల్గొన్నారు.

పాపంపేటలో.... ఏ నారాయణపురం పంచాయితీ పరిధిలోని పాపంపేటలో కెఎస్ఎన్ విద్యార్థులు స్వచ్ఛభారత్, మరుగుదొడ్లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని జడ్పీటీసీ వేణుగోపాల్ హాజరై ప్రారంభించారు. మండల కన్వీనర్ చల్లాజయక్రిష్ణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు



పూలమాలలు వేస్తున్న దివ్యాంగులు

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

అనంతపురం సెంట్రల్, జనవరి4 : 2018ని అంధుల ఆరోగ్య సంవత్సరంగా ప్రకటించి మెడికల్ క్యాంపులు నిర్వహించి అంధులను ఆదుకోవాలని జాతీయ అంధుల సమాఖ్య నాయకులు డిమాండ్ చేశారు. గురువారం లూయీబ్రెయిలీ 209వ జయంతి వేడుకలను స్థానిక 4వ రోడ్డులోని అంధుల సమాఖ్య కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ అంధుల సమాఖ్య అధ్యక్షుడు విజయ్‌భాస్కర్, రాష్ట్ర అధ్యక్షుడు పామయ్య, కెనరాబ్యాంకు రాష్ట్ర ఉద్యోగుల సంఘం కార్యదర్శి అరుణ్‌బాబులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అంధుల లిపి రూపకర్త లూయీబ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిమ్ పరికరాల కోసం రూ.5 వేలు విరాళం ప్రకటించారు. కార్యక్రమంలో నాయకులు మధుసూదన్, ఉమామహేశ్వర్‌రావు, రామకృష్ణ, రామాంజనేయులు, లక్ష్మినారాయణ, రవి తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం రూరల్, జనవరి 4: అంధుల లిపి నిర్మాత లూయీబ్రెయిలి చిర స్మరణీయుడని ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. గురువారం ప్రభుత్వ అంధుల శరణాలయం ఆధ్వర్యంలో నగర శివార్లలోని శిల్పారామంలో ఏర్పాటు చేసిన లూయీస్ బ్రెయిలి 209వ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే హాజరయ్యారు.

బ్రెయిలీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ చేశారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖాధికారి రవీంద్ర, వడ్డెర ఫెడరేషన్ దేవళ్ళ మురళి, ఎంపీడీఓ ఓబుళమ్మ, సంఘం నాయకులు జలంధర్, నాగరాజు, విజయభాస్కర్,వెంకటనారాయణ పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి,జనవరి4:అంధులలిపి నిర్మాత లూయిస్‌బ్రెయిలీ జయంతి వేడుకలను చైతన్య ప్రతిభ వికలాంగుల సొసైటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక చిల్డ్రన్స్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్‌ను కట్ చేశారు. నలుగురు దివ్యాంగమహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చే శారు.

రామగిరి:మండల కేంద్రంలో స్వర్ణగిరి ప్రతిభావికలాంగుల సొసైటీ ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ జయంతి గురువారం జరిగింది. దివ్యాంగ చిన్నారులతో కేక్ కట్ చేయించారు. బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కార్యక్రమంలో ప్రతిభ సీఈఓ శ్రీ ధర్, తులసి, కుళ్లాయమ్మ పాల్గొన్నారు.

పేద ముస్లిం యువతి పెళ్లికి ఆర్థికసాయం

శింగనమల, జనవరి 4: స్థానిక మసూద్ కమిటీ సభ్యులు మండల కేంద్రానికి చెందిన మస్తాన్ కుమార్తె పెళ్లికి రూ.20 వేలు గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. నిరుపేద అయిన మహ్మద్ కుమార్తె పెళ్లి 7వ తేదీన జరగనుంది. పేదవాడు కావడంతో మసూద్ ముతవల్లి బాషా కమిటీ సభ్యులు సాదిక్‌వలి, అక్బర్‌వలి, పిల్లుసాబ్ ఆర్థిక సహాయం చేశారు.



సంక్షిప్తం

గర్భిణులకు సామూహిక సీమంతాలు

శింగనమల, జనవరి 4: మండలంలోని ఆకులేడు, లోలూరు అంగన్‌వాడీ సెంటర్లలో గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్న ప్రాసన చేసినట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీదేవి తెలిపారు. ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్లలో అందించే పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ లక్ష్మీదేవి, జ్యోతి, సర్పంచులు పద్మిని, సుబ్బమ్మ, ఎంపీటీసీ సునీత, తహసీల్దార్ నాగేంద్ర, ఎంపీడీఓ జయరాములు, ఏఈఓ శైలజ, నీలామణి, హేమావతి, ఉమా, పావని, శ్రీలతతో పాటు అంగన్‌వాడీ సిబ్బంది, విజయలక్ష్మి, కవిత, హరిత, అరుణ, శివమ్మ, జయలక్ష్మి, వెంకటలక్ష్మి, రవీంద్రరెడ్డి, చంద్రమోహన్, నాగభూషణ, రహంతుల్లా పాల్గొన్నారు.

జన్మభూమి గ్రామసభలో మార్పులు

యల్లనూరు, జనవరి 4 : మండలంలో జరుగుతున్న జన్మభూమి గ్రామసభల షెడ్యూల్ మారినట్లు ఎంపీడీఓ విష్ణుప్రసాద్ తెలిపారు. మార్పుల ప్రకారం 5వ తేదీ కల్లూరు, నిట్టూరు, 6న గొడ్డుమర్రి, చింతకాయమంద, 7న బొప్పేపల్లి, చిలమకూరు, 8న తిరుమలాపురం, పెద్దమల్లేపల్లి, పాతపల్లి, 9న వెన్నపూసపల్లి, మేడికుర్తి, 10న వేములపల్లి, కూచివారిపల్లి, 11న యల్లనూరులో గ్రామసభలు ఉంటాయన్నారు.

చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ

యల్లనూరు, జనవరి 4 : మండలకేంద్రంలోని బీసీ కాలనీలో ఉన్న రేషన్ షాపులో గురువారం చంద్రన్న సంక్రాంతి కానుకలను ఎంపీటీసీ తాయన్న పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్రాంతి కానుకలతో ప్రజలు పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో డీలర్ వెంకటలక్షుమ్మ, వీఆర్వో హనుమంతరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

వాహనాల తనిఖీ

పుట్లూరు, జనవరి 4 : మండలంలోని ఏ కొండాపురం గ్రామశివార్లలో గురువారం వాహనాలు తనిఖీ చేసినట్లు ఎస్‌ఐ సురేష్ తెలిపారు. హెల్మెట్లు, లైసెన్సులు, రికార్డులు, సీటు బెల్టు లేని 17 వాహనాలకు రూ.2,695 జరిమానా విధించామన్నారు. అధికలోడుతో వెళుతున్న ఆటోడ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే ఆటోలను సీజ్‌చేస్తామని హెచ్చరించారు.

గర్భవతులకు అవగాహన సదస్సు

నార్పల, జనవరి4 : మండల కేంద్రంలోని సుల్తాన్‌పేట అంగన్‌వాడీ సెంటర్‌లో గురువారం గర్భవతులకు, బాలింతలకు అన్నఅమృత హస్తంపై అవగాహన కల్పించారు. సర్పంచ్ ఆకుల నాగలలిత, అంగన్‌వాడీ టీచర్ రేణుక మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు అన్న అమృత హస్తం ద్వారా అందించే పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు, వార్డుమెంబర్లు పాల్గొన్నారు.

వైద్యసేవలు సద్వినియోగం చేసుకోండి

శింగనమల, జనవరి 4: గ్రామాల్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను రోగులు సద్వినియోగం చేసుకోవాలని తరిమెల మెడికల్ ఆఫీసర్ రమణానాయక్ కోరారు. గురువారం ఆకులేడు, లోలూరులో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధచూపాలని కోరారు కార్యక్రమంలో తిరుపాలునాయక్, వెంకటరమణ, సుధాకర్, సరోజమ్మ పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ యామినీబాల



నార్పలలో ప్రజల నుంచి అర్జీ స్వీకరిస్తున్న ఆలం శిరీష



బీకేఎస్‌లో బాధితుడికి చెక్‌ను అందజేస్తున్న రామలింగారెడ్డి

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : విప్

గార్లదిన్నె, జనవరి 4 : రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ యామినీ బాల అన్నారు. రైతులను అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. మండల పరిధిలోని పెనకచెర్ల, పెనకచర్ల డ్యాం గ్రామాల్లో గురువారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి విప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ వ్యవసాయంలో నష్టపోతున్న రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. నీటితో పంటలను కాపాడుకునేందుకు 90 శాతం సబ్సిడీతో బిందు సేద్యం పరికరాలు అందిస్తున్నారన్నారు. నిరుపేదలకు చంద్రన్న బీమా ప్రవేశపెట్టి ఆదుకున్నారన్నారు. పేదలు పండుగను సంతోషంగా చేసుకోవాలని చంద్రన్న కానుకలు అందజేస్తున్నారన్నారు. అర్హులైన నిరుపేదలకు రూ.1.50 లక్షలతో, రూ.1.75లక్షలతో ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేస్తున్నామన్నారు. అనంతరం పెనకచెర్ల డ్యాంలో ఓ విద్యార్థికి సీఎం సహాయనిధి కింద రూ.5లక్షల చెక్కును అందజేశారు. అనంతరం సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు.

హెచ్చెల్సీ లైనింగ్ పనులను ఆపండి : హెచ్చెల్సీకి చేపట్టిన లైనింగ్ పనులను నిలిపివేయాలని సీపీఐ జిల్లా సభ్యుడు ప్రసాద్ ప్రభుత్వ విప్ యామినీబాల దృష్టికి తీసుకెళ్లారు. లైనింగ్ వేస్తే కాలువ చుట్టుపక్కల బోరుబావులన్నీ ఇంకిపోతాయన్నారు. రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. అదే విదంగా మర్తాడు, కోటంక చెరువులకు లిఫ్ట్ ద్వారా నీటిని అందించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకుడు ముంటిమడుగు శ్రీనివాస రెడ్డి, ఎంపీపీ నాగరాజు, జడ్పీటీసీ సభ్యురాలు విశాలాక్షి, మండల కన్వీనర్ జయరాం, స్పెషల్ ఆఫీసర్ హీరానాయక్, తహసీల్దార్ గోపాల్‌రెడ్డి, ఎంపీడీఓ భాస్కర్‌రెడ్డి, సర్పంచులు సుధాకర్‌రెడ్డి, పద్మావతి, ఎంపీటీసీలు ఈశ్వరయ్య, శ్రీనివాసులు, ఇల్లూరు రామాంజనేయులు, వడ్లరాము, రామచంద్రారెడ్డి, చితంబరప్ప, క్రిష్టయ్య, నరసింహారెడ్డి, వెంకట్రామిరెడ్డి, సురేష్‌శెట్టి, హనుమంతురెడ్డి, వెంకటేష్, చల్లా నాగరాజు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రంలో : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు ప్రజలవద్దకు చేర్చేందుకు జన్మభూమి కార్యక్రమం ఎంతో ఉపయోగ పడుతుందని జడ్పీటీసీ సభ్యుడు రామలింగారెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని చెన్నంపల్లి, బొమ్మలాటపల్లి గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఆయన ప్రతి గ్రామంలో అభివృద్ధి కనపడే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారన్నారు. గ్రామసభ ప్రారంభం కాగానే రెవెన్యూ అధికారులు 1బీ అడంగల్ సక్రమంగా నమోదు చేయలేదని టీడీపీ నాయకులు మండిపడ్డారు. అనంతరం ఎస్‌ఐ జోక్యం చేసుకుని సమస్యను పరిష్కారిస్తామని నచ్చజెప్పారు. చంద్రన్న బీమా పథకం కింద మంజూరైయిన చెక్కులు, డ్వాక్రా రుణాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రదీప్, తహసీల్దార్ రామక్రిష్ణయ్య, ఏఓ చిన్నమ్మ, ఉద్యాన అధికారి శైలజా, ఎంఈఓ గురుప్రసాద్, మండల కన్వీనర్ అశోక్ కుమార్, కుళ్లాయిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

శుద్ధినీటి ప్లాంట్ ఏర్పాటుకు భూమిపూజ : మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో రూ.4 లక్షల తన సొంత నిధులతో ఉచితంగా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు జడ్పీటీసీ సభ్యుడు రామలింగారెడ్డి తెలిపారు. గురువారం ప్లాంట్ ఏర్పాటుకు భమి పూజ చేశారు. త్వరలో బుక్కరాయసముద్రం, గోవిందంపల్లి గ్రామాల్లో ఉచిత మినరల్ నీటి ప్లాంట్‌లును ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

యల్లనూరులో : మండలంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం గురువారం జంగంపల్లి, మల్లాగుండ్ల గ్రామాల్లో నిర్వహించారు. ఆయా సభల్లో అధికారులు కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. ఉపాధిపనులు, వ్యక్తిగత మరుగుదొడ్లపై అధికారులు గ్రామసభలో వివరించారు. డ్వాక్రాకు సంబంధించి వడ్డీ మొత్తానికి సంబంధించిన వివరాలను ఏపీఓ సాంబశివుడు తెలియచేశారు.

పుట్లూరులో : మండలంలోని కందికాపుల, కొండేపల్లి, అరకటవేముల గ్రామాల్లో గురువారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా అధికారులపై ప్రజలు మండిపడ్డారు. కందికాపులలో ట్రాన్స్‌కో అధికారి షెక్షావలితో వాగ్వాదానికి దిగారు. 15 రోజులుగా విద్యుత్ లేక పోవడంతో తాగడానికి కూడా నీరులేక ఇబ్బందులు పడ్డామన్నారు. ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకునే అధికారే కరువయ్యాడని వాపోయారు. తాగునీటిపై సీపీఐ నాయకులు నిరసన తెలిపారు. తాగడానికి నీరు లేక హెచ్చెల్సీ నీరు తాగుతున్నామని గ్లాసులో తెచ్చి చూపించారు. సమస్యను పరిష్కరిస్తామని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ నెహమ్య తెలపడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పుల్లన్న, ఏపీఓ గంగరాజు, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ శ్రీనివాసులు, ఎంఈఓ శ్రీదేవి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

నార్పలలో : జన్మభూమితోనే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని జడ్పీ స్టాండింగ్ కమిటీ ఛైర్‌పర్సన్ ఆలం శిరీషా, టీడీపీ సీనియర్ నాయకులు ఆలం వెంకటనరసానాయుడు పేర్కొన్నారు. గురువారం మండలంలోని కేశేపల్లి, గడ్డంనాగేపల్లి గ్రామాలలో ఎంపీడీఓ సాల్మన్ రాజ్ అధ్యక్షతన జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. సభ మధ్యలో సీపీఐ నాయకులు నూర్‌బాషా, సూరి, సుధాకర్ ప్రజాసమస్యలపై అర్జీలు ఇస్తున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని వాదనకు దిగారు. ఏదైనా ఉంటే అర్జీలు ఇవ్వాలని చెప్పడంతో వారు శాంతించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నాగరాజు, తహశీల్దార్ శ్రీధర్‌బాబు, ఏఓ వెంకట్‌కుమార్, ఏపీఎం శ్రీనివాసులు, హౌసింగ్ ఏఈ జయచంద్ర, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మనోనాయక్ పాల్గొన్నారు.



జంగంపల్లిలో ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు



పుట్లూరులో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

స్వచ్ఛభారత్‌పై విద్యార్థుల ర్యాలీ

శింగనమల, జనవరి 4: మండలంలోని శింగనమల, ఆకులేడు గ్రామాల్లో పాఠశాలల విద్యార్థులు స్వచ్ఛభారత్‌పై ర్యాలీ చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం... రోగాలను తరిమేద్దాం అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సుజాత, రామసుబ్బారెడ్డి, శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యల్లనూరులో : వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని గురువారం మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. యల్లనూరు జడ్పీ పాఠశాల నుంచి విద్యార్థులు ర్యాలీగా బయలుదేరి మెయిన్‌బజార్, బీసీ కాలనీ, కోట వీధుల్లో బహిరంగ మలవిసర్జన నిర్మూలిద్దాం, గ్రామాన్ని స్వచ్ఛంగా మారుద్దాం అంటూ నినాదాలు చేశారు. అనంతరం తేరు వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. మల్లాగుండ్లలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంఈఓ చంద్రశేఖర్ పాల్గొన్నారు.



శింగనమలలో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

కడవకల్లు పాఠశాలలో పాము

పుట్లూరు, జనవరి 4 : మండలంలోని కడవకల్లు దళితవాడ ప్రాథమిక పాఠశాలలో గురువారం ప్రహరీ మీద పాము కనిపించి విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేసింది. ఉపాధ్యాయులు గమనించి పామును ముళ్లపొదల్లోకి పంపించారు. పాఠశాల చుట్టూ ముళ్ల పొదలు ఉండడం వల్ల పాము వచ్చిఉంటుందని ఉపాధ్యాయులంటున్నారు. అధికారులు స్పందించి ముళ్లపొదలను తొలగించాలని కోరుతున్నారు.



ప్రహరీపై ఉన్న పాము

తాడిపత్రి



మహిళలకు చీరల పంపిణీ

తాడిపత్రి, జనవరి 4 : రూరల్ పరిధిలోని రమేష్‌రెడ్డి కాలనీలో గురువారం వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్‌రెడ్డి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ గ్యార్మీ పండుగను పురస్కరించుకొని చీరలు పంపిణీ చేశామన్నారు. ప్రతిఏడాది గ్యార్మీ పండుగను పురస్కరించుకొని వంద మందికి పైగా మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు.

యథేచ్ఛగా జబ్బుపడ్డ మేకల విక్రయం!

- ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతర్
- మాంసం విక్రేతల ఇష్టారాజ్యం
- పట్టించుకోని అధికారులు

తాడిపత్రి, జనవరి 4 : పట్టణ ప్రజలకు నాణ్యమైన మాంసాన్ని విక్రయించాలన్న ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి ఆదేశాలు బేఖాతరయ్యాయి. ఆయన మాటలు మూన్నాళ్ల ముచ్చటే అయ్యాయి. అందుకు ప్రత్యక్ష ఉదాహరణ పట్టణంలోని పాత కూరగాయల మార్కెట్ వద్ద బుధవారం జరిగిన సంఘటన అద్దం పడుతోంది. మార్కెట్ సమీపంలో ఉన్న వాటర్ ట్యాంకు వద్ద జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లిన ఆంధ్రజ్యోతికి జబ్బుతో ఉన్న మేకపిల్లను మాంసం విక్రయ వ్యాపారులు కొనుగోలు చేయడం కంటపడింది. కేవలం రూ.300 ఇచ్చి మేకపిల్లను కొనుగోలు చేసేందుకు వ్యాపారి సిద్ధమయ్యాడు. ఈ మొత్తం గిట్టుబాటు కాదని మేకపిల్లను తీసుకొచ్చిన ఇరువురు వ్యక్తులు వెనక్కు తీసుకువెళ్లేందుకు ప్రయత్నించగా వారి చేతుల్లో బలవంతంగా మరికొంత డబ్బు పెట్టేందుకు వ్యాపారి ప్రయత్నించాడు. ఈ సంఘటనను ఫొటోలో బంధించే ప్రయత్నాన్ని పసిగట్టిన వ్యాపారి భయంతో మేకపిల్లను తిరిగి ఇచ్చివేశాడు. దీంతో ఆ ఇరువురు మేకపిల్లను తీసుకుని పరిసర ప్రాంతాల్లోని వ్యాపారుల వద్ద విక్రయించే ప్రయత్నం చేసి ఎవరూ కొనుగోలు చేయకపోవడంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు. దీన్ని బట్టి చూస్తే అత్యాశతో వ్యాపారులు కలుషిత మాంసాన్ని విక్రయించేందుకు జబ్బుపడ్డ, చనిపోతున్న మేకలను, మేకపిల్లలను అతి



జబ్బు పడిన మేకపిల్లను కొనుగోలు చేస్తున్న వ్యాపారి

తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని అర్థమవుతోంది. ఈ విషయం అధికారులకు తెలిసినా పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఎల్లవేళలా అలాంటి వారికి కాపలా ఉండాలా అంటూ అధికారులు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు.

జబ్బుతో ఉన్న గొర్రెలు, మేకలతోనే లాభాలు : పట్టణంలోని పాత కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న పలువురు మాంసం వ్యాపారులు జబ్బుతో ఉన్న గొర్రెలు, మేకల కొనుగోళ్ల ద్వారా మాత్రమే పెద్దఎత్తున లాభాలు వస్తాయన్న దురాశతో అటువైపు మొగ్గుచూపుతున్నారు. గతంలో వీరి బండారాన్ని ఆంధ్రజ్యోతి బయటపెట్టింది. అప్పట్లో ఎమ్మెల్యే జేసీ స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఆయన ఆదేశాలతో బెంబేలెత్తిన మున్సిపల్ అధికారులు చర్యలకు ఉపక్రమించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరసింహారెడ్డి మాంసం విక్రయ కేంద్రాలపై దాడులు జరిపారు. కలుషిత ఆహారాన్ని స్వాధీనం చేసుకొని నిప్పంటించారు. జబ్బుపడ్డ వాటిని విక్రయించేందుకు వచ్చినవారిని పోలీసులకు అప్పగించి జరిమానాలు విధించారు. కానీ ఇవన్నీ మూన్నాళ్ల ముచ్చటే అయ్యాయి.



మాంసం ధర కనిపించకుండా బోర్డును తిప్పేసిన దృశ్యం

వ్యాపారుల నుంచి బాండ్లు రాయించుకునే ప్రయత్నం : జబ్బుపడ్డ మేకలు, గొర్రెలు కొనుగోలు చేయం అని, కలుషిత మాంసాన్ని విక్రయించమని, నిబంధనల మేరకు విక్రయాలు జరుపుతామని, కిలో గొర్రె మాంసం రూ.300లకు అమ్ముతామని ప్రామిసరీ నోట్లపై రాయించి సంతకాలు పెట్టాలని మున్సిపల్ వైస్ ‌చైర్మన్ జిలాన్‌బాషా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరసింహారెడ్డి ఆదేశించారు. అప్పట్లో ప్రామిసరీ నోట్లను రాయించడంపై వ్యాపారులు మల్లగుల్లాలు పడ్డారు. నోట్లు రాయించేవరకు విక్రయాలు నిలుపుదల చేయాలని ఆదేశించారు. పలురకాల ఒత్తిళ్ల అనంతరం ఎట్టకేలకు గొర్రె మాంసం కిలో రూ.300లకు అమ్ముతామని ఆమోదం తెలిపి బోర్డులు పెట్టారు. కానీ పేరుకే బోర్డులున్నాయి తప్ప మాంసం విక్రయాలకు సంబంధించిన ధర ఉండడం లేదు. మరోవైపు దుమ్ము, ధూళితో నిండిన మాంసం విక్రయాలు జరుగుతున్నాయి. ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టకుండా రోడ్లపక్కన విక్రయాలు జరపడం వల్ల పెద్దఎత్తున దుమ్ము చేరుకుంటోంది.

రోగాలతో భయం : కలుషిత మాంసం తినడం వల్ల ఆంత్రాక్స్ వంటి రోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. జిల్లాలో ఈ మధ్యకాలంలో కలుషిత మాంసం తినడం వల్ల ప్రజలు ఆంత్రాక్స్ బారిన పడ్డ విషయం విదితమే. అప్పట్లో కలెక్టర్‌తో పాటు వైద్యశాఖ అధికారులు స్పందించి జిల్లాలో ఎక్కడైకా కలుషిత మాంసం విక్రయిస్తే కఠినచర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అయినా ఇక్కడ మాత్రం వీటి విక్రయాలు కొనసాగుతండటం గమనార్హం.

ఎమ్మెల్యే సమాచారం

తాడిపత్రి : ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం ప్రజలకు అందుబాటులో ఉంటారు.

సినిమా గైడ్

తాడిపత్రి

బీహెచ్ మహల్ : మాతంగి
(సెల్ ఫోన్ :08558 222772)
లక్ష్మీనారాయణ : ఎంసీఏ
(సెల్‌ఫోన్: 984895 7005)
విజయలక్ష్మి: సప్తగిరి ఒక్క క్షణం
(సెల్‌ఫోన్: 08558- 223078)
వరలక్షి: రాజా ది గ్రేట్
(సెల్‌ఫోన్:08558- 223078),
జయలక్ష్మి: టూ కంట్రీస్
(సెల్‌ఫోన్: 08558- 223078)
సాయి తేజ: హలో
(సెల్‌ఫోన్: 08558 -221100),
దాదా: ఆక్సిజన్

మార్కెట్‌లో కూరగాయల ధరలు

ధరలు	(కిలో/ రూ.ల్లో)		
టమోట	10	బీరకాయలు	30
పచ్చిమిర్చి	15	బీన్స్	30
వంకాయలు	15	కాకర	34
లావుమిర్చి	30	మొట్టికాయలు	36
ఎర్రగడ్డలు	40	క్యాబేజీ	40
ఆలుగడ్డలు	15	బీట్‌రూట్	30
బెండ	30	క్యారెట్	50

చికెన్ ధరలు

మటన్	440
చికెన్	170
నాటుకోడి	300
చేపలు	120
కోడిగుడ్లు (100)	445

గ్యాస్ సమాచారం

ఇండేన్	360
హెచ్‌పీ గ్యాస్	340

రేషన్ దుకాణాల్లో
సర్వర్ సతాయింపు



రేషన్ దుకాణం వద్ద క్యూలో ఉన్న లబ్ధిదారులు

యాడికి, జనవరి 4 : మండలంలోని రేషన్ దుకాణాల్లో సర్వర్ సరిగా పనిచేయకపోవడంతో లబ్ధిదారులు గురువారం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జనవరి నెలకు సంబంధించిన రేషన్ సరుకులు, సంక్రాంతి కానుకలు తీసుకోవడానికి లబ్ధిదారులు రేషన్ దుకాణాలకు పెద్ద ఎత్తున రావడం, సర్వర్ పనిచేయకపోవడంతో పలు రేషన్ దుకాణాల వద్ద ప్రజలు బారులు తీరి కనిపించారు. చాలామంది వెనక్కు తిరిగి వెళ్లడం కనిపించింది. నెట్‌వర్క్ సరిగా పనిచేసేటట్లు చూడాలని లబ్ధిదారులు, డీలర్లు కోరుతున్నారు.

17న రుణ ఉపశమన అర్హత పరిష్కార వేదిక

పుట్లూరు, జనవరి 4 : శింగనమల కేంద్రంలో మండలానికి సంబంధించి 17వ తేదీన రుణ ఉపశమన అర్హత పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు గురువారం మండల వ్యవసాయాధికారి అన్వేష్ తెలిపారు. రుణమాఫీ కాని రైతులు, బాండ్లు లేకపోతే అర్జీలు రాసుకొని సంబంధిత పరిష్కారవేదికలో ఇవ్వాలన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఓఎస్డీ

తాడిపత్రిటౌన్, జనవరి 4 : పట్టణ పోలీస్‌స్టేషన్‌ను గురువారం ఓఎస్డీ ఐశ్వర్య రస్తోగి తనిఖీ చేశారు. సీఐ భాస్కర్‌రెడ్డితో సమావేశమై తాడిపత్రి సబ్‌డివిజన్‌లోని పరిస్థితులపై చర్చించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, పేకాటలను పూర్తిస్థాయిలో రూపుమాపేందుకు పోలీసుశాఖ కృషి చేస్తోందన్నారు. దొంగతనాలపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. తాడిపత్రి మూడు జిల్లాల కేంద్రంగా ఉండడం వల్ల అసాంఘిక కార్యకలాపాలకు ఆస్కారముంటోందని, దీనిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామన్నారు. పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది కొరతపై విలేకరులు అడగ్గా తగినంత సిబ్బందిని నియమించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సమస్యలేవైనా ఉంటే తనకు తెలపాలని సూచించారు. మీడియా సహకారం కూడా తోడైతే అసాంఘిక శక్తులను పూర్తిగా నిర్మూలించేందుకు దోహదపడుతుందన్నారు.



సీఐతో మాట్లాడుతున్న ఓఎస్డీ రస్తోగి

చెంబును తరిమేద్దాం... మరుగుదొడ్డిని ఉపయోగిద్దాం

యాడికి, జనవరి 4 : చెంబు చేతపట్టుకొని ఆరుబయటకు వెళ్లం, చెంబు చచ్చింది, ఆత్మగౌరవం పెంపొందింది.. అంటూ గురువారం మండలకేంద్రంలో చెంబుకు శవయాత్ర నిర్వహించారు. అధికారులు, యాడికి హైస్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో శవయాత్ర చేశారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి రోశన్న మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో కూడా మలవిసర్జనకు ఆరుబయటకు వెళ్లడం అనాగరికమన్నారు. ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని, అందుకోసం ప్రభుత్వమందిస్తున్న ప్రోత్సాహకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి పవన్‌కుమార్, ఎంపీడీఓ యోగానందరెడ్డి, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంఈఓ కాశప్ప, పంచాయతీ కార్యదర్శి నరసింహారెడ్డి పాల్గొన్నారు.

పెద్దవడుగూరులో : మండలంలోని ముప్పాలగుత్తి గ్రామంలో ఎంపీడీఓ వెంకటాచలపతి, ఏపీఓ రామక్రిష్ణారెడ్డి, గ్రామప్రజలు చెంబుకు శవయాత్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామపురవీధుల్లో చెంబులు చేతపట్టుకొని చెంబును వదిలేద్దాం, మరుగుదొడ్డిని వాడుదాం అంటూ నినాదాలు చేశారు. అనంతరం చెంబులను గొయ్యి తవ్వి అందులో పూడ్చారు. కార్యక్రమంలో చిన్ననీటి పారుదల శాఖాధికారి డాక్యానాయక్, గ్రామప్రజలు పాల్గొన్నారు.

తాడిపత్రిటౌన్‌లో : బహిరంగ మల మూత్ర విసర్జను ఆపేద్దాం, చెంబును పాతిపెడదాం, స్వచ్ఛభారత్ నిర్మిద్దాం.. అంటూ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో విద్యార్థులు, మహిళా సంఘాలు, మున్సిపల్ ఉద్యోగులచే గురువారం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీగా వెళ్లి గొయ్యి తీసి చెంబులను పాతిపెట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరసింహారెడ్డి, అధికారులు చాంద్‌బాషా, రాంబాబు, నాగరాజు, భరత్, తిరుపాల్‌రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.







యాడికి, పెద్దవడుగూరులో చెంబు శవయాత్ర చేస్తున్న విద్యార్థులు, ప్రజలు, తాడిపత్రిలో చెంబును ఖననం చేస్తున్న మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు

వాణిజ్య భవన నిర్మాణాలు పూర్తయ్యేనా?



అసంపూర్తిగా వాణిజ్య భవనం

పెద్దవడుగూరు, జనవరి 4 : మండలకేంద్రంలోని పీర్లచావిడి వద్ద ఉన్న ప్రభుత్వ స్థలంలో వాణిజ్య భవనాలు నిర్మిస్తే పంచాయతీకి అదనపు ఆదాయం సమకూరుతందనే ఉద్దేశంతో 2014లో అప్పటి మండల అధికారులు రూ.2లక్షలు వెచ్చించి నిర్మాణాలు చేపట్టారు. నేటికీ పూర్తిస్థాయిలో నిర్మించకపోవడంతో ఆదాయం మాట అటున్నా, నిధులు మాత్రం నిరుపయోగమయ్యాయి. వీటిని త్వరితగతిన నిర్మించి వాణిజ్య అవసరాల నిమిత్తం బాడుగలకు ఇస్తే పంచాయతీ ఆదాయం పెంచడానికి ఆస్కారముంటుంది. ప్రస్తుతమున్న అధికారులు వాటిని పూర్తి చేసేందుకు దృష్టి సారించకపోవడంతో మొండిగోడలుగా దర్శనమిస్తున్నాయి. అధికారులు స్పందించి నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని గ్రామప్రజలు కోరుతున్నారు.

తాడిపత్రి

కిశోర వికాసంపై బాలికలకు అవగాహన

తాడిపత్రిరూరల్ , జనవరి 3 : పట్టణంలోని కేజీబీవీలో బుధవారం ఎస్‌ఓ మునెమ్మ అధ్యక్షతన కౌమార దశలో ఉన్న బాలికలకు కిశోర వికాసంపై అవగాహన కల్పించారు. లైజన్ ఆఫీసర్ బృంద ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్‌ఐ రాఘవరెడ్డి హాజరయ్యారు. ఎస్‌ఐ మాట్లాడుతూ కౌమారదశ చాలా ముఖ్యమైనదని, శారీరక మార్పుల కోసం ఆటపాటలు ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో లక్ష్మి, భవాని, రామక్రిష్ణ, రామ్మోహన్, పీజీటీలు దీప్తి, రాజేశ్వరి, కళ్యాణి, జహరున్, పుష్పలత, ఓబుళమ్మ, సరోజమ్మ, చైతన్య, వీరభద్రమ్మ, శ్రీదేవి, నూర్జహాన్, పాల్గొన్నారు.

సంక్షిప్తం

అంకాల్‌రెడ్డి ఆరోగ్యం కోసం బీజేపీ నాయకుల పూజలు

తాడిపత్రిటౌన్, జనవరి 4 : రోడ్డుప్రమాదంలో గాయపడ్డ బీజేపీ జిల్లాధ్యక్షుడు అంకాల్‌రెడ్డి కోలుకోవాలని స్థానిక నాయకులు గురువారం బుగ్గరామలింగేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. శివలింగానికి జలాభిషేకం చేసి 101 టెంకాయలు కొట్టారు. కార్యక్రమంలో ఆంజనేయులు, రంగనాథరెడ్డి, నాగేంద్రబాబు, రాంబాబు, రామాంజనేయులు, వీరభద్రయ్య, శేషఫణి పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ విద్యార్థి సంఘం ఎన్నిక

తాడిపత్రిటౌన్, జనవరి 4 : స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రామాంజినేయులు ఆధ్వర్యంలో దళిత విద్యార్థి సంఘాన్ని ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా సంజుకిశోర్‌ను ఎన్నుకున్నారు. తాడిపత్రి మండల మహాజన సంఘర్షణ సమితి అధ్యక్షుడిగా బాబా, ఉపాధ్యక్షుడిగా వెంకటరాముడు, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసులు, యువసేన అధ్యక్షుడిగా హాజీలను ఎన్నుకున్నామన్నారు. కార్యక్రమంలో గణేష్‌బాబు, ఓబయ్య, రాజా, బాలనాగన్న, రామాంజి, మల్లికార్జున పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

తాడిపత్రిటౌన్, జనవరి 4 : పట్టణంలోని నంద్యాల రోడ్డులో గురువారం ఎస్‌ఐ శ్రీధర్ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేశారు. హెల్మెట్లు, లైసెన్సులు, రికార్డులు సరిగా లేని వాహనాలకు జరిమానా విధించామని ఎస్‌ఐ తెలిపారు.

అందుబాటులో రాయితీ విత్తన వేరుశనగ

పెద్దవడుగూరు, జనవరి 4 : బోరుబావుల కింద పంటను సాగుచేసే రైతులకు రాయితీపై కే6 విత్తన వేరుశనగను పంపిణీ చేస్తామని వ్యవసాయాధికారి రూఫస్‌రొనాల్డ్ తెలిపారు. 30 కేజీల బస్తా రూ.1,170 అని, కావాల్సిన రైతులు విద్యుత్ అధికారి ధ్రువపత్రం, పట్టాదారు పాసుపుస్తకాలతో వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అసోసియేషన్ సభ్యుడు

పుట్లూరు, జనవరి 4 : మండలకేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో గురువారం ప్రగతి పథం యూత్ అసోసియేషన్, అనంతపురం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త జీవన్, హెడ్మాస్టర్ నరసింహులు, ఉద్యోగ ఉపాధ్యాయ సేవాసమితి అధ్యక్షుడు శంకర్, సభ్యులు నాగేంద్ర, అశోక్, నవీన్, కిశోర్ పాల్గొన్నారు.



జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జేసీ జేసీ ప్రభాకరరెడ్డి



రైతుకు ట్రాక్టర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే



ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే జేసీ

యాడికి, జనవరి 4 : ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి కోరారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా గ్రామసభను నిర్వహించారు. సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం ప్రజాసంక్షేమం కోసం ఐదు రెట్ల పింఛను, ఎన్టీఆర్ ఇళ్లు, రైతు రుణమాఫీ వంటి ఎన్నో పథకాలను ప్రజలకు అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తోందన్నారు. సభా ప్రాంగణం వద్ద ఏర్పాటుచేసిన వైద్యశిబిరం, పశువైద్యశిబిరం, ఆహార పంటల ప్రదర్శనను ఆయన తిలకించారు. అనంతరం రూ.30లక్షల వ్యయంతో నిర్మించిన నీటి సంపు, వాటర్ ట్యాంకులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రభుత్వం సబ్సిడీ కింద మంజూరు చేసిన 21 రైతరథం ట్రాక్టర్లను రైతులకు అందజేశారు.

ఎంపీడీఓ కార్యాలయ సిబ్బందికి చీవాట్లు : ఎంపీడీఓ కార్యాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే అక్కడ చెత్త పేపర్లన్నీ గుట్టలుగా పడిఉండడాన్ని గమనించి సిబ్బందికి చీవాట్లు పెట్టారు. మీ ఇంటినైతే ఇలాగే ఉంచుతారా అని ఆగ్రహించారు. వారంలో ఒకరోజు కార్యాలయంలో పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ వేలూరు రంగయ్య, మాజీ ఎంపీపీ బాలాజీ చంద్రశేఖర్‌చౌదరి, టీడీపీ నాయకులు ఎస్వీ రవీంద్రారెడ్డి, చవ్వాగోపాల్‌రెడ్డి, బాలారమేష్ బాబు, మండల కన్వీనర్ మాదాల అనిల్, ఎంపీటీసీ ఆదినారాయణ, అధికారులు ఎంపీడీఓ యోగానందరెడ్డి, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ ప్రవీణ్‌కుమార్, మండల ఇంజనీర్ యల్లమనాయుడు, ఏపీఓ మద్దిలేటి, హౌసింగ్ ఏఈ రంగనాయకులు, ఏఓ లీనావ సుంధర, ఏపీఎం హేమలత, నియోజకవర్గ ప్రత్యేకాధికారి రోశన్న, మండల ప్రత్యేకాధికారి పవన్‌కుమార్ పాల్గొన్నారు.

తాడిపత్రిటౌన్‌లో : పట్టణంలోని 9, 11, 13, 15వ వార్డుల్లో గురువారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు నిర్వహించారు. చింతలవెంకటరమణస్వామి దేవాలయం వద్ద, సాయినగర్‌లోని డీపీఈపీ స్కూలు, తూర్పుపాలెంలోని జమ్మిచెట్టు, అంబేద్కర్‌నగర్‌లోని కమ్యూనిటీ హాలులో సభలు ఏర్పాటు చేశారు. పలు సమస్యలపై ప్రజలు ఇచ్చిన అర్జీలను స్వీకరించారు. అనంతరం టైలర్స్‌కాలనీలోని ప్రకాశం హైస్కూల్, ఏపీఎల్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు స్వచ్ఛతపై ర్యాలీ నిర్వహించారు. ప్రతిఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాలని తెలిపారు.

అర్జీలను పరిష్కరించాలి : జన్మభూమిలో ప్రజలిచ్చిన అర్జీలన్నింటినీ పరిష్కరించాలని గురువారం సీపీఐ నాయకులు పోరాటకాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎస్‌డీటీ రాజశేఖర్‌కు వినతిపత్రం ఇచ్చారు. పట్టణ కార్యదర్శి చిరంజీవి మాట్లాడుతూ కాలనీలో అనేకమంది అర్హులైన వృద్ధులకు, వితంతువులకు పింఛన్లు, ఇళ్లు లేవన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి రంగయ్య, వెంకటరాముడుయాదవ్, రమణ, నాగేంద్ర, రామాంజనేయులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరులో : మండలంలోని గుత్తిఅనంతపురం, రావులుడికి, ముప్పాలగుత్తి గ్రామాల్లో గురువారం తహసీల్దార్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీడీఓ వెంకటాచలపతిలు జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించారు. అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు ఎంపీపీ దేవమ్మ, డిప్యూటీ తహసీల్దార్ సౌజన్యలక్ష్మి అన్నప్రాసన చేశారు. పలు సమస్యలపై 212 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్‌ఓ రాజ్యలక్ష్మి, ఈఓఆర్‌డీ అలివేలమ్మ, ఏపీఓ రామక్రిష్ణారెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ కొండూరు కేశవరెడ్డి, బాలిరెడ్డి, సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకటరెడ్డి, పద్మావతి, మాజీ జడ్పీటీసీ మెంబర్ చిరంజీవులు పాల్గొన్నారు.

తాడిపత్రిరూరల్‌లో : మండలంలోని భోగసముద్రం, బ్రాహ్మణపల్లి, వెలమకూరు గ్రామాల్లో గురువారం అధికారులు జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పథకాల గురించి అధికారులు గ్రామస్థులకు వివరించారు. అనంతరం అర్హులైనవారికి పింఛన్లు, రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నెహమ్మ, సూపరిండెంట్ చలపతి పాల్గొన్నారు.



ఆటల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు



పెద్దవడుగూరులో అన్నప్రాసన చేస్తున్న ఎంపీపీ

స్టేట్ బ్యాంక్ మినీ సెంటర్ ప్రారంభం



మినీ బ్యాంక్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మేనేజర్

బుక్కరాయసముద్రం, జనవరి 4 : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం భారతీయ స్టేట్ బ్యాంక్ మినీ సెంటర్‌ను మేనజర్ జాకబ్ గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు బ్యాంకు నుంచి మరిన్ని సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇక్కడ అన్ని సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రతి రోజూ ఉదయం 7 నుంచి రాత్రి 10 గంటల వరకు కేంద్రం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది వెంకటేష్ పాల్గొన్నారు.

చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ



కానుకలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

యాడికి, జనవరి 4 : మండలంలోని రాయలచెరువులో గురువారం చంద్రన్న సంక్రాంతి కానుకలను ఎంపీపీ వేలూరు రంగయ్య పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలని ప్రభుత్వం సంక్రాంతి కానుకలను పంపిణీ చేస్తోందన్నారు. వీటిని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్‌నాయుడు, టీడీపీ మండల కన్వీనర్ మాదాల అనిల్, గ్రామపంచాయతీ అధ్యక్షుడు నెట్టికంటయ్య, రషీద్, షెక్షావలి పాల్గొన్నారు

అబాకస్‌లో తాడిపత్రి విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

తాడిపత్రిటౌన్, జనవరి 4 : అనంతపురంలో జరిగిన అబాకస్ జోనల్ లెవెల్ పోటీల్లో స్థానిక అంబేద్కర్‌నగర్‌లో ఉన్న శ్రీసాయి అబాకస్ అకాడమీ, చిన్నపప్పూరులోని అబాకస్ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు నిర్వాహకులు కసిరెడ్డి గజ్జంరెడ్డి, సువర్ణ తెలిపారు. చాంపియన్లుగా సతీష్‌కుమార్, భార్గవి నిలిచారన్నారు. ఫస్ట్ రన్నర్‌ఎగా 15 మంది, సెకెండ్ రన్నరప్‌గా 12 మంది, థర్డ్ రన్నరప్‌గా 8 మంది పతకాలు సాధించారన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారు అభినందించారు.

అనంతపురం



యోగానంద డబుల్ సెంచరీ

అనంతపురం సప్తగిరిసర్కిల్, జనవరి 4: జిల్లాకు చెందిన యోగానంద డబుల్ సెంచరీతో చెలరేగాడు. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో బీసీసీఐ ఆధ్వర్యంలో అండర్ 16 ప్రీక్వార్టర్ పోటీలలో నాగాల్యాండ్‌పై జరిగిన ఆంధ్రా జట్టు తరపున యోగానంద్ ఈ ఘనత సాధించాడు. యోగానంద 217పరుగుల సాధించడం పట్ల క్రికెట్ సంఘం జిల్లా అధ్యక్షుడు మాంఛోఫెర్రర్, కార్యదర్శి షాబుద్దీన్ అభినందనలు తెలిపారు.



సిబ్బంది లేకపోవడంతో బంధువులే తరలిస్తున్న స్ట్రెచర్లు, పోలీసులకు తప్పని అవస్థలు, వైద్యం అందకపోవడంతోనే ఎండలోనే ఓ బాధితురాలి నిరీక్షణ

అయ్యో ఎంత కష్టం... వైద్యం కోసం తప్పని నిరీక్షణ

అనంతపురం వైద్యం, జనవరి 4 : ప్రభుత్వ సర్వజనాసుపత్రిలో వైద్యం కోసం వచ్చే రోగులకు ఎంఎన్ఓ, ఎఫ్ఎన్ఓ ఉద్యోగుల కొరత వేదిస్తోంది. ఫలితంగా వారి బంధువులే తీసుకెళ్లాల్సి వస్తోంది. ఆసుపత్రిలో అడ్మిట్ అయిన రోగులు ఎక్స్‌రే, స్కానింగ్, ఇతర వైద్య పరీక్షల కోసం తీసుకెళ్లాల్సి వస్తే సిబ్బంది లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా కేంద్రంలోని సర్వజనాసుపత్రిలోని పరిస్థితి ఇలా ఉంటే గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వాసుపత్రుల్లో పరిస్థితి ఇంకెలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. చిన్నారులు, వృద్ధులు, బాలింతలు, గర్భిణులు నడవలేనిస్థితిలో ఉన్నా తగిన సదుపాయం కల్పించాల్సిన అధికారులు ఏ మాత్రం పట్టించుకోకపోవడం గమనార్హం. సెంట్రల్ జైలు నుంచి అనారోగ్యంతో వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చిన ఓ ఖైదీ వృద్ధురాలికి కూడా ఇదే దుస్థితి ఏర్పడింది.

రెండు గంటల పాటు ఎండలోనే నిరీక్షణ

అనారోగ్యంతో నిరుపేద రోగి ఆస్పత్రికి వస్తే ఇక్కడి వైద్యులు చుక్కలు చూపించారు. నడవలేని స్థితిలో ఉన్నా రోగి అడ్మిషన్ అవసరం లేదని, మందులు రాసి బయటకు వెళ్లమని ఉచిత సలహాలు ఇచ్చారు. దీంతో రోగి ఎటూ వెళ్లలేక రోగితో పాటు భార్య కూడా ఎండలోనే సుమారు 2గంటల పాటు ఆస్పత్రిలో ప్రాంగణం లోనే ఎండలోనే నిరీక్షించారు. ఈ ఘటన గురువారం స్థానిక సర్వజనాస్పత్రిలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. అనంతపురం రూరల్ మండలం నందమూరినగర్‌కు చెందిన రోగి వెంకటేశులు తన భార్యతో కలిసి సర్వజనాస్పత్రికి వచ్చారు. ఓపీ చీటీ తీసుకుని 3వ నెంబర్ గది వెళ్లారు. ఇక్కడి వైద్యులు అడ్మిషన్ అవసరం లేదని.. మందులు వాడితే సరిపోతుందని చెప్పారని బాధితులు ఆరోపించారు. కానీ భర్త పూర్తిగా నడవలేని దుస్థితిలో ఉన్నాడని..పైగా అనారోగ్యంతో కొట్టుమిట్టాడుతున్నాడని అయినా ఇక్కడి వైద్యులు అడ్మిట్ చేసుకుని వైద్యమందించాల్సి ఉన్నా ఏమాత్రం స్పందించడం లేదని వాపోయింది. అడ్మిషన్ కావాలంటే మధ్యాహ్నం అత్యవసర చికిత్స విభాగానికి రావాలని సూచించారే కానీ అడ్మిట్ చేసుకోలేదని అవేదన వ్యక్తం చేసింది. ఏది ఏమైనా నడవలేని స్థితిలో ఉన్న రోగికి కూడా అడ్మిషన్ అవసరం లేదో..లేక వైద్యులు చూసేకి ఓపిక లేక అలా చెప్పారో దిక్కుతోచక బాధిత రోగి ఎండలోనే నిరీక్షించారు.

సంక్షిప్తం



బళ్లారి రాఘవ అవార్డుతో అంజన్‌బాబు

రాఘవ సాంస్కృతిక ఉత్సవాలు

జిల్లాకే గర్వకారణం

అనంతపురం టౌన్, జనవరి 4 : కళాప్రపూర్ణ బళ్లారి రాఘవ స్మారక రాష్ట్రస్థాయి సాంస్కృతిక ఉత్సవాలను అనంతపురం జిల్లాలో నిర్వహించడం జిల్లాకే గర్వకారణమని విశ్రాంత డిప్యూటీ ఇన్‌స్పెక్టర్, బళ్లారి రాఘవ అవార్డు గ్రహీత అంజన్‌బాబు పేర్కొన్నారు. గురువారం ఆయన తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో విలేకరులతో మాట్లాడారు. బళ్లారి రాఘవతో కలిసి తన తండ్రి కాశీ కిష్టప్ప భక్తరామదాసు నాటకంలో నటించారని, ఆనాటి నుంచి రాఘవ అంటే తనకు ఎనలేని అభిమానమన్నారు. ఈ నేపథ్యంలోనే నాటకాలపై మక్కువ పెంచుకుని పలు నాటకాల్లో నటిస్తుండేవాడినని, ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ ఆధ్వర్యంలో 1980లో స్థానిక లలితకళాపరిషత్‌లో డిసెంబర్ 22 నుంచి 25వ తేదీ వరకు నిర్వహించిన బళ్లారి రాఘవ శతజయంత్యుత్సవాల్లో తాను పాల్గొని, బళ్లారి రాఘవ అవార్డును పొందినట్లు తెలిపారు. అలాంటి మహోన్నతుడిని స్మరించుకుంటూ నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సాంస్కృతిక ఉత్సవాలను ప్రజానాట్యమండలి అనంతలో నిర్వహించడం జిల్లావాసిగా గర్విస్తున్నానన్నారు.

అనంత అకాడమీ జట్టు శుభారంభం

అనంతపురం సప్తగిరిసర్కిల్, జనవరి 4: న్యూజిల్యాండ్‌తో జరుగుతున్న క్రికెట్ పోటీల్లో అనంతపురం అండర్ 14 అకాడమీ జట్టు 87 పరుగుల తేడాతో గెలుపొంది శుభారంభం అందించింది. స్థానిక అనంత క్రీడాగ్రామంలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అండర్ -14 ఆహ్వాన క్రికెట్ పోటీలను గురువారం ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛోఫెర్రర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణించేందుకు తమవంతుగా ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. క్రీడలు, క్రీడాకారులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలన్నారు. అనంతరం జరిగిన మ్యాచ్‌లో న్యూజిల్యాండ్ హాట్‌హాక్ అండర్ 15 వర్సెస్ అనంతపురం అకాడమీ జట్టు తలపడగా అనంతపురం జట్టు నిర్ణీత 50ఓవర్లలో 9వికెట్లు కోల్పోయి 273 పరుగులు చేసింది. రాకేష్ 71, జయక్రిష్ణ 68 పరుగులు సాధించారు. అనంతరం బరిలోకి దిగిన న్యూజిల్యాండ్ జట్టు అనంతపురం బౌలర్ల ధాటికి 46.3 ఓవర్లలో 186పరుగులకు ఆలౌటైంది. దీంతో అనంతపురం జట్టు 87పరుగుల తేడాతో గెలుపొందింది. అంతకు ముందు జరిగిన వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఆర్డీటీ హాస్పిటాలిటీ డైరెక్టర్ విశాలఫెర్రర్, రవి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

వైద్య కళాశాలలో అగ్నిప్రమాదాలపై అవగాహన

అనంతపురం వైద్యం, జనవరి 4 : ప్రభుత్వ వైద్యకళాశాలలోని మైక్రోబయాలజీ విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో అగ్నిమాపక ప్రమాద భద్రతపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వైస్ ప్రిన్సిపాల్ ఉషాదేవి, మైక్రో బయాలజీ హెచ్ఓడీ రేణుకాదేవి హాజరయ్యారు. ముందుగా విద్యార్థులు, సిబ్బందికి ఫైర్ సేఫ్టీ అవేర్‌నెస్ ప్రోగ్రాంపైఅవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు శ్రీకృష్ణశశి, ఆదిరెడ్డి పరదేశినాయుడు, మైక్రో బయాలజీ సహాయ ఆచార్యులు శైలజ, ప్రవీణా, చంద్రశేఖర్, పీజీ విద్యార్థులు చక్రధర్, ఎస్ఆర్ఎల్ టెక్నికల్ ఆఫీసర్ పరిటాల అనురాధ, అసోసియేట్ ప్రొఫెసర్ రావ్‌ప్రకాష్, 2కె16,2కె17 బ్యాచ్‌లకు చెందిన వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

గిరిజన శంఖారావాన్ని జయప్రదం చేయండి

అనంతపురం సెంట్రల్, జనవరి4 : గిరిజనుల ఆత్మగౌరవం కాపాడుకోవడంలో భాగంగా ఈ నెల 27న జిల్లా కేంద్రంలో గిరిజన శంఖారావం చేపట్టడం జరుగుతోంది. రాష్ట్రంలోని నలుమూలల నుంచి గిరిజనులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని గిరిజన ప్రజా సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు వడిత్యాశంకర్ నాయక్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక జిల్లా కేంద్రంలోని బాలాజీ రెసిడెన్సీలోని కన్వెన్షన్‌లోని హాల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన బోయ, వాల్మీకులను ఎస్టీల్లోకి చేర్చడం ద్వారా గిరిజనులు తీవ్రంగా నష్టపోతారన్నారు. వెంటనే నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు మల్లికార్జున నాయక్, క్రిష్ణానాయక్, శ్రీరాములు నాయక్, రవికుమార్ నాయక్, రమేష్ నాయక్, వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

అనంతపురం సప్తగిరిసర్కిల్, జనవరి 4: రిజర్వేషన్లపై భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలను నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి నాయకులు మండిపడ్డారు. రాజ్యాంగం పట్ల కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా గురువారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. జాతీయ అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడుల పై ప్రధాని నరేంద్రమోదీ మౌనం వీడీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, కార్యదర్శి బోనాల రవీ, జాతీయ నాయకులు చక్రధర్ యాదవ్, బాలరాజు, రామ్మోహన్, ఉజ్వల్ పాల్గొన్నారు.



కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ఆర్‌పీఎస్ నాయకులు

మాంటిస్సోరీలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న విద్యార్థినులు

అనంతపురం అర్బన్, జనవరి 4 : స్థానిక మాంటిస్సోరీ విద్యాలయాల్లో సంక్రాంతి శోభ సంతరించుకుంది. గురువారం సంఘమేష్‌నగర్, గుత్తిరోడ్డు బ్రాంచులలో సంక్రాంతి సంబరాలు అట్టహాసంగా జరిపారు. పండుగ సాంప్రదాయానికి అనుగుణంగా విద్యాలయాల ఆవరణలను ముగ్గులతో ముంచెత్తారు. అమ్మాయిలు కొత్త బట్టలు ధరించి ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేస్తూ కనిపించారు. హరిదాసు, గంగిరెద్దుల వేషధారణలు ప్రదర్శించారు. దాదాపు 3 గంటల పాటు సంక్రాంతి శోభ ఉట్టిపడింది. విద్యాసంస్థల అధినేత సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సాంప్రదాయాలు మరిచిపోతున్నారన్నారు. అందుకే పిల్లలకు వాటి విశిష్టతను తెలియజేయడం కోసం సంక్రాంతి సంబరాలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు రమాదేవి, పద్మావతి, మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేద రోగికి పలువురు ఉద్యోగుల చేయూత

అనంతపురం వైద్యం, జనవరి 4 : సర్వజనాస్పత్రిలో చికిత్స పొందుతున్న పేద రోగికి పలువురు ఉద్యోగుల విరాళంతో సంజీవని హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో గురువారం సుమారు రూ.12000 విలువ చేసే మందులు బాధితునికి గురువారం టీపీఎన్ ఎలక్ట్రోలైట్స్ మందులు అందజేశారు. ధర్మవరానికి చెందిన ఆటో డ్రైవర్ బాబు గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరాడు. ఆపరేషన్ చేసేందుకు రోగికి ఖరీదైన మందులను టీపీఎన్, సంజీవనీ హెల్పింగ్ హ్యాండ్స్ రమణారెడ్డి, రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నీలకంఠారెడ్డి, హెచ్ఎల్‌సీ ఉద్యోగి రమాదేవి, నార్పల సంజీవరెడ్డి, అశోక్‌నగర్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అమర్‌ల ఆర్థిక సహాయంతో సుమారు రూ.12000 విలు వచే మందులను అందజేశారు. సంజీవనీ హెల్పింగ్ హ్యాండ్స్ దాతలకు ప్రత్యేకకృతజ్ఞతలు తెలియజేశారు.

నగర పాలక సంస్థ ఎలక్ట్రికల్ కార్మికుడి మృతి

అనంతపురం కార్పొరేషన్, జనవరి 4 : నగర పాలక సంస్థలో ఎలక్ట్రికల్ కార్మికుడిగా పనిచేస్తున్న నాగేంద్ర (54) అనారోగ్యంతో మృతి చెందాడు. స్థానిక జీసస్ నగర్ సమీపంలో నివాసముంటున్న నాగేంద్ర నగరపాలక సంస్థలో ఎలక్ట్రికల్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. అయితే గత కొంతకాలంగా షుగర్, బీపీతో బాధపడుతున్నాడు. పరిస్థితి విషమించడంతో నాలుగురోజుల కిందట తిరుపతిలోని స్విమ్స్‌కు తీసుకెళ్లారు.

అయితే అనారోగ్యం విషమించి తిరుపతిలో బుధవారం సాయంత్రం నాగేంద్ర మరణించినట్లు కార్యాలయ వర్గాలు తెలిపారు. మృతుడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.